తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-1-2019 సోమవారం సంపుటి : 24 సంచిక : 346 పేజీలు :16 వెల : 6.50

కరెంటు 9గంటలు ఉచితం

పండుగ సందర్భంగా రైతులకు సిఎం మరికొన్ని వరాలు

వ్యవసాయ రంగానికి రూ.7,230కోట్ల సబ్సిడీ

ఉచితంగా 42వేల ఇంధన సామర్థ్య పంపుసెట్ల పంపిణీ



అమరావతి,జనవరి13,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి వరాలను ఆదివారం అనూహ్యారీతిలో ప్రకటించారు.ప్రస్తుతం రైతులకు ఇస్తున్న 7గంటల ఉచిత విద్యుత్‌ను 9గంటలు ఉచితంగా ప్రకటించారు. వ్యవసాయ రంగానికి రూ.7,230కోట్ల సబ్సిడీతో 9గంటల విద్యుత్ కోసం రూ.1200కోట్లు ప్రభుత్వానికి అదనంగా భారం పడనుంది. అలాగే రైతులకు ఉచితంగా 42వేల ఇంధన సామర్థ్యంగల పంపుసెట్లు ఒక్కొక్కటి రూ.40వేలు చొప్పున పంపిణీచేశారు. ఒక్కొక్క వ్యవసాయ పంపుసెట్టుపై సబ్సిడీ రూ.1లక్ష పెరిగినా ప్రభుత్వం భారం మోయనున్నది. రాష్ట్రవ్యాప్తంగా 17లక్షల మంది రైతులు లబ్ధిపొందనున్నారు.ముందు రైతుల నినాదం పేరిట బాబు రైతాంగానికి పెద్దపీటవేయడానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.9గంటల ఉచిత విద్యుత్ సరఫరాకు 2,800మిలియన్ యూనిట్లు అదనంగా విద్యుత్ కావాల్సి ఉంటుంది.ఒక్క వ్యవసాయానికే 10,831మిలియన్ యూనిట్లు అదనంగా విద్యుత్ అవసరం ఉంటుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి అదనంగా మరో రూ.1200కోట్లు వ్యయం కానుంది. ఉచిత విద్యుత్ కొత్త కనెక్షన్లు వ్యవసాయ రంగానికి రాయితీ క్రింద రూ.6,030.17కోట్లు ఖర్చుకాగా 9గంటల ఉచిత విద్యుత్ కోసం రూ.7,230.17కోట్లు పెరుగుతోంది.1994-2004మద్యకాలంలో 9గంటల ఉచిత విద్యుత్ అమలు అప్పటి టిడిపి ప్రభుత్వంలో అమలు చేశారు.జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 15రోజుల క్రితమే 9గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి నిర్ధారించినట్లు తెలిసింది. 2019మార్చి చివరినాటికి వ్యవసాయ కనె ≫2

భోగభాగ్యాలనిచ్చే భోగి పండుగ నేడే

పేదల కళ్లలో వెలుగే నిజమైన సంక్రాంతి

తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు శుభకాంక్షలు



భోగిమంటల దృశ్యం

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతింటికి పెద్దకొడుకుగా పెన్షన్లను రెట్టింపు చేసి సంక్రాంతి కానుకలిచ్చామని, ఇది తనకెంతో సంతృప్తినిస్తుందని, నిరుపేద ప్రజల కళ్లల్లో వెలుగు చూడడమే తనకు నిజమైన సంక్రాంతి అని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రస్తుతం ≫2

కత్తులు దూస్తున్న 'పుంజు'లు తెర వెనుక బడా నేతలు!



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కోడి పందాలు జోరుగా సాగుతున్నాయి. గత వారం రోజులుగా రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కోడి పందాలు ప్రారంభమయ్యాయి. ప్రధానంగా ఈనెల 14 నుండి నాలుగు రోజుల పాటు పూర్తి స్థాయిలో కోడి పందేలను నిర్వహించనున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించు కుని గత పది రోజులు ముందుగానే కోడి పందాలు వేసేందుకు సన్నాహాలు చేశారు. ఇందుకుగాను తెరవెనుక కొందరు బడా నేతలు వీటిని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని లోని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీఎత్తున కోడి పందాలను నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, ≫2

దారులన్నీ కార్ల బారులే



ఆదివారం విజయవాడ జాతీయ రహదారిపై బారులుతీరిన వాహనాలు

పండుగ సంబరాలకోసం పల్లెలకు జనం

జాతీయ రహదారిపై 4 కి.మీ.మేర నిలిచిన ట్రాఫిక్

నందిగామ,జనవరి13,ప్రభాతవార్త:ఆంధ్రా ప్రాంత జాతీయరహదారులపై పండుగ సందడి కొట్టొచ్చినట్లు కన్పడుతుంది.దారులన్ని కార్లతో రద్దీరద్దీగా ఉన్నాయి.65వ,16వ జాతీయరహదారులను గమనిస్తే కార్లు బారులుతీరి మారథాన్ పరుగు తరహాలో ముందుకు సాగుతున్నాయి. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఈ నెల 16వ తేది వరకు టోల్‌ప్లాజా వద్ద టోల్‌లేకుండా ఉచితంగా అనుమతినిస్తున్నట్లు ఆదివారం ఉదయానికి ఉత్తర్వులు జారీ చేసాయి.తొలుత ఈ ఉత్తర్వులను టోల్‌ప్లాజా నిర్వహకులు ఖాతరు చేయలేదు.ప్రజల నుంచి తీ వ్ర వ్యతిరేక వ్యక్తం కావటంతో వాహనాల ఉచిత ప్రవేశానికి ఓకే చేసారు.తెలంగాణా నుంచి భారీగా అక్కడి ఆంధ్ర ప్రాంతం నుంచి వెళ్ళి స్థిరనివాశితులుగా వున్నవారు తమతమ సొంత ఊర్లకు కార్లలో,ఆపై స్థాయివాహనాల్లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొనే నిమిత్తం భారీగా తరలివెళ్ళటంతో 65వ జాతీయరహదారిపై నందిగామ,గట్టు భీమవరం టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ నిలిచివుంటుంది. కీసర టోల్‌ప్లాజా ≫2



గురుగోవింద్‌సింగ్ జయంతి సందర్భంగా స్మారక నాణెం విడుదల చేస్తున్న ప్రధాని మోడీ, మాజీ ప్రధాని మన్మోహన్ చిత్రంలో ఉన్నారు

అది 1947 తప్పిదం

కర్తార్‌పూర్ పాక్‌కు పోవడానికి కాంగ్రెసే కారణం: ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 13: దేశ విభజన సమయంలో ఇపుడు పాకిస్తాన్‌లో ఉన్న కర్తార్‌పూర్‌ను అప్పటి కాంగ్రెస్ పాలకులు భారత్‌లోనికి తీసుకురావడంలో విఫలం అయ్యారని ప్రధాని నరేంద్రమోడీ ధ్వజమెత్తారు. సంత్ గురుగోబింద్‌సింగ్ 350వ జయంతి సందర్భంగా తపాలాబిళ్లను విడుదలచేసిన మోడీ అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అంతేకాకుండా 1984లో సిక్కులపై జరిగిన దాడులు ఆనాటి పాలకుల పుణ్యమేనని దుయ్యబట్టారు. ప్రధాని ఇందిర హత్యానంతరం రాజధానిలో చెలరేగిన అల్లర్లపై ఆయన మాట్లాడుతూ సిక్కుల ఊచకోత ఇప్పటికీ ఆ కుటుంబాలను పట్టి పీడిస్తుందని, తమ ≫2

4 మొక్కలైనా లేవు.. రూ. 4 కోట్లు స్వాహా!

భారీగా నిధులు మింగిన 'కాలుష్యం'

కాకిలెక్కలు చూపిన కార్పొరేషన్ యాజమాన్యం

మంగంపేట బెరైటీస్ ఖనిజం ఆదాయంలో ప్రపంచ స్థాయి అవినీతి ఉందని అనుమానాలు

కడప జిల్లా ఓబులవారిపల్లె మండలం మంగంపేట ప్రాంతంలో ఉన్న బెరైటీస్ ముగ్గురాయి ఖనిజం ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచింది. కేవలం గ్రామాల ప్రజలు కాలుష్యంబారిన పడుతున్నారనిసాకుచూపి మొక్కలునాటేపనిలో నాలుగుకోట్లు యేడాది లోపే నిలువునా మింగారంటే ఈ ఎండిసి ఏశాఖలోను, ఏ రాష్ట్రంలోను ఏ అధికారి సాటిరారన్న అనుమానాలను గ్రామస్థులు చర్చించుకొంటున్నారు. మొక్కల పెంపకంలోనే ఇంత అవినీతిజరిగి అందరి కళ్లకు కాకిలెక్కలుచూపి కోట్లు మింగా రంటే ఇక్కడ ఈ ప్రాంతంలో ప్రజల కళ్లెదుటచూపిన నాసిరకంపథకాలకు ఎన్నికోట్లు మింగారో అంతుబట్టడంలేదన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. - వివరాలు '3'లో



అనికా చోప్రా

చిరునవ్వుతో పలకరింపు..

ఆపై మొత్తం సమాచారం సేకరణ

హనీట్రాప్‌లో 50మంది భారత్ జవాన్లు

10లో



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌లో ఓ దృశ్యం

9గంటలు ఉచితం

>> క్షన్లు అన్నింటికి ఇవ్వనున్నారు. దీనిబట్టి చూస్తే ప్రతి ఎకరాకు నీరివ్వడమే ప్రభుత్వ ధ్యేయం పెట్టుకొంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే రాష్ట్రం సశ్యశ్యామలమవుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ప్రస్తుతం 24గంటలునిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉండడంతో రైతులంతా సంతోషంగా ఉన్నారని ప్రభుత్వమే ప్రకటించింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు 22మిలియన్ల యూనిట్లు విద్యుత్ సంక్షోభం ఉండగా బాబు సీఎం పగ్గాలు చేపట్టిన తర్వాత 2014లో 9వేల మెగావాట్లుగా స్థాపితమైన విద్యుత్ సామర్థ్యం 18వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరుకొంది. రైతులకు 16లక్షల ఇంధన సామర్థ్యం కల్గిన సోలార్‌పంపు సెట్లను అందజేసి దేశంలోనే ప్రథమస్థానం దక్కించుకొంది. పాతపంపుసెట్లు స్థానంలో ఒక్కొక్కటి రూ.40వేలు విలువైన పంపుసెట్లను నేటికి దాదాపు 42వేల పంపుసెట్లను ఉచితంగా అందజేశారు. పంపుసెట్లకు స్మార్ట్ ప్యానెల్ సిమ్‌కార్డు ఉంటాయి. దీంతో రైతులు ఇంటివద్దనుంచే తమ ఫోన్లద్వారా తమకు అనుకూలమైన సమయాల్లో విద్యుత్‌ను వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం కొత్తగా ఒక్కొక్క వ్యవసాయ పంపుసెట్‌కు ఉన్న రూ.35వేల రాయితీ రూ.1లక్షకు పెరిగే అవకాశం ఉంది. ఏపి డిస్కాం ఇప్పటికే రాష్ట్రంలో 42వేల ఇంధన సామర్థ్యం పంపుసెట్లను అమర్చింది. ఈ ఏడాది రూ.2,625కోట్ల వ్యయంతో 75వేల సౌరపంపు సెట్లు 3హెచ్‌పి సామర్థ్యంతో రైతులు రూ.55 వేలు చెల్లిస్తే ఒక్కొక్కరికి రూ.3.5లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. సంక్రాంతి సందర్భంగా అన్నదాతకు ఈవరాలు ప్రకటించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ, సీఎం ప్రత్యేక చీఫ్ సెక్రటరీ సతీష్‌చంద్ర, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, సీఆర్డీఎ, ఇంధన ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, ఏపి ట్రాన్స్‌కో సీఎండి కె.విజయానంద్, విద్యుత్ సలహాదారు కె.రంగనాథ్, తదితర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

1947 తప్పిదం

>> ప్రభుత్వ హాంలోనే అప్పటి బాధితులకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఇక పాకిస్తాన్‌లోని కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్‌పైమాట్లాడుతూ పాకిస్తాన్‌లో ఉంటవంవల్లనే ఇప్పటివరకూ సందర్శకులు బైనాక్యులర్లు ఉపయోగించి మాత్రమే చూసేవారని, ఇపుడు ఎలాంటి వీసా లేకుండానే కారిడార్‌ను సందర్శించగలుగుతున్నారని అన్నారు. 1947 ఆగస్టుముందే ఒక తప్పిందం జరిగిపోయిందని, సిక్కుల మత గురువు అయిన గురునానక్ నివసించిన ప్రాంతాన్ని భారత్‌లోనే ఉంచేవిధంగా ఆనాడు కృషిలోపం జరిగిందని మోడీ ఆరోపించారు. అప్పటి కాంగ్రెస్‌ప్రభుత్వం వల్లనే సిక్కులకు పెద్ద నష్టం వాటిల్లిందని అన్నారు. గురునానక్ కర్తాపూర్‌లో 1539 సెప్టెంబరు 22వ తేదీన పరమపదించారు. మాజీప్రధానమంత్రిమన్మోహన్‌సింగ్, మాజీ ఛీఫ్ జస్టిస్‌జెఎస్ ఖేహర్, అనేకమంది సిక్కునాయకులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. సంత్‌గురుగోబింద్‌సింగ్‌అయినా, గురునానక్‌సింగ్ అయినా న్యాయంవైపు నడవాలనే తమకు బోధించారని మోడీ ఈ సందర్భంగా స్పష్టంచేసారు. మహనీయులు చూపించిన మార్గంలోనే కేంద్ర ప్రభుత్వం 1984 సిక్కు దాడుల్లో బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తోందని అన్నారు. 1984లో ప్రారంభం అయినప్పటినుంచి జరిగిన అన్యాయాన్ని తమ ప్రభుత్వం సరిచేస్తోందని మోడీ పేర్కొన్నారు. దశాబ్దాలుగా రాజధానిలో ఆనాడుజరిగిన అల్లర్లలో ఎందరో తల్లులు, సోదరిలు, కుమార్తెలు, కుమారులు ఎంతోమంది కన్నీటితోనే కాపురంచేసారని, ఇపుడు న్యాయం వారిపక్షాన నిలిచి వారి కన్నీళ్లను తుడిచిందని గుర్తుచేసారు. ప్రధాన మంత్రి గురుగోబింద్‌సింగ్ 350వ జయంతి సందర్భంగా రూ.350ల నాణేన్ని విడుదలచేసారు.

ఖల్సా విభాగ వ్యవస్థాపకుడు అయిన గోబింద్‌సింగ్ అవిశ్రాంత యోధుడని, మంచి కవి, ఆధ్యాత్మిక ప్రపంచంపై అపారమైన అవగాహన ఉన్నప్రముఖులని కొనియాడారు. దేశవ్యాప్తంగా సిక్కు మత వ్యవస్థాపకుడు సంత్ గురునానక్ 550వ జయంతిని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లోను, కేంద్ర పాలిత ప్రాంతాలు, భారత రాయబార కార్యాలయాల్లోకూడా ప్రత్యేక కార్యక్రమాలు వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.

గురునానక్ 1469 ఏప్రిల్ 15వ తేదీ ఇప్పుడు పాకిస్తాన్‌లో ఉన్న నన్‌కానా సాహిబ్‌లో జన్మించారు. గడచిన నాలుగేళ్లుగా తమ ప్రభుత్వం భారత సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెపుతున్నదని, యోగనుంచి ఆయుర్వేదవరకూ విశ్వవ్యాప్తంచేసిందన్నారు.

కార్ల బారులే

>> వద్దనాలుగుకిలో మీటర్లు మేరకు ట్రాఫిక్ నిలిచిపోయిందిభారీగా తరలివెళ్ళుతున్న కార్లతో రహదారి సందడిగా ఉంది. బుధవారం ఈ వాతావరణ స్పష్టంగా కన్పించింది. సంక్రాంతి పండుగ తెలుగువారి సాంస్కృతిక ఆచారాల్లో ప్రధానమయిన పండుగయినప్పటికి, ఆంధ్రా ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. బోగినుంచి ముక్కనుమవరకు దాదాపు నాలుగురోజులు పాటుసాగే ఈ పర్వదినం కోసం ఉభయ గోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలకు హైదారాబాద్, వరంగల్, ఇతర తెలంగాణా నగరాలు, పట్టణాలనుంచి తరలివెళ్ళే ఆంధ్ర ప్రాంతస్థిర నివాశితులు ఎక్కువగా విజయవాడ -హైదారాబాద్ రహదారినే ఎన్నుకుంటారు. దాంతో ఈ దారిపై కార్ల సందడి అధికంగా ఉంది. వీటితోడు ఆర్టీసి, ప్రత్యేక సర్వీసు బస్సులు అధికంగానే ఇటువస్తున్నాయి. చిల్లకల్లు వద్ద వున్నటోల్‌ప్లాజా వద్ద ఆరుకుపైగా గేట్లు, కీసరటోల్‌ప్లాజా వద్ద నాలుగు గేట్లు వాహనాలు వేగంగా వెళ్ళేందు వీలుగా నిర్వహిస్తున్నా ట్రాఫిక్ నిలిచిపోతుంది. కీసరనుంచి ఇంచుమించు నందిగామ శివారు వరకు వాహనాలు నిలిచివుంటున్నాయి. పోలీసులు ఎక్కడి కక్కడ దృష్టి కేంద్రికరించి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

వార్తాఫలం

మేషం: అందాన్ని ఆరోగ్యాన్ని పరిరక్షించుకొంటూ పెంపొందుతూ ఉంటారు. ముందడుగు వేస్తారు.

వృషభం: గురుబలం వల్ల సంపూర్ణ ఆనందం, కష్టాలు ఉన్ననూ దైవబలం తోడుగా ఉంటుంది.

మిథునం: ధనాభివృద్ధికి మంచి రోజులు వస్తాయి. వస్తువుల నాణ్యత పాటించండి. సమయస్ఫూర్తి అవసరం.

కర్కాటకం: మీ అందాన్ని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకొంటూ పెంపొందుతూ ఉంటారు. ముందడుగు వేస్తారు.

సింహం: ఆర్థిక పరిస్థితి తగ్గును. ధైర్యసాహసాలతో ముందుకు పోతారు. ధన వ్యయం చేస్తారు.

కన్య: అందాన్ని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకొంటూ పెంపొందుతూ ఉంటారు. ముందడుగు వేస్తారు.

తుల: దైవధ్యానం చేయటం వల్ల అధికమైన ఫలితాలు పొందే అవకాశాలున్నాయి.

వృశ్చిక: మీ అందాన్ని ఆరోగ్యాన్ని పరిరక్షించికుంటూ పెంపొందుతూ ముందడుగు వేస్తారు.

ధనస్సు: ఈ రోజు దైవ ధ్యానము చేయటం వల్ల అధికమైన ఫలితాలు పొందే అవకాశాలున్నాయి.

మకరం: అందాన్ని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకొంటూ పెంపొందుతూ ఉంటారు. ముందడుగు వేస్తారు.

కుంభం: దైవధ్యానం చేయటంవల్ల అధికమైన ఫలితాలు పొందే అవకాశాలున్నాయి.

మీనం: ఈ రోజంతా అధిక శాతం సుఖసంతోషాలతో గడుపుతూ లాభాలు పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఢిల్లీలోని ఆంధ్రాభవన్‌లో

భారీగా సంక్రాంతి సంబరాలు

అమరావతి, జనవరి13, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : మంచుదుప్పటి కప్పుకున్న దేశరాజధాని హస్తినలో హంగామాగా 4రోజులపాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించడానికి న్యూఢిల్లీలోని ఆంధ్రాభవన్ ముస్తాబైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని ఏపి భవన్‌లో అంబరాన్ని తాకేలా సంక్రాంతి సంబరాలను జనవరి 12 నుంచి 15వ తేది మంగళవారం వరకు 4రోజులపాటు ఆహ్లాదకరమైన పల్లె వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏపి భవన్ అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ప్రతిరోజు ఒక ప్రధాన అంశం ఇతివృత్తంగా సంక్రాంతి సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ఏపి భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్‌ప్రకాష్ నేతృత్వంలో అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు పూర్తిచేసింది. మొదటి రోజు హస్తినలో గానకోకిలపాటల పోటీలు, చిన్నారులకు, పెద్దలకు చిత్రలేఖనం, సంగీతం, వ్యాసరచన, వక్తృత్వపోటీలు, పొడుపుకథల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయనున్నారు. ప్రతిరోజు ఉదయం, రాత్రి సమయాల్లో నూతనంగా విడుదలైన చలనచిత్రాల ప్రదర్శనలను అంబేద్కర్ ఆడిటోరియంలో ప్రదర్శించనున్నారు. ఆరుబయట సభాప్రాంగణ వేదికపై వివిధ కళాకారులచే జానపద గీతాలు, నృత్యాలు, డప్పుల విన్యాసాలు, పగటివేషాలు, హారిదాసులు, గంగిరెద్దుల ప్రదర్శన, సినీ సంగీత విభావరి ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. పల్లెకోకిలా బేబీ, జానపద సంగీత కళాకారిణి అరుణా సుబ్బారావులచే జానపద గీతాలు, కోలాట ప్రదర్శనలు చేయనున్నారు.

రెండోరోజు హస్తినలో 2019ఉత్తమ కూచిపూడి నృత్య బృందం పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతిని అందజేయనున్నారు. సాయంత్రం ప్రసిద్ధ నేపద్య గాయకుడు కళారత్న ఎల్.వి.గంగాధర శాస్త్రిచే సంక్రాంతి గీతాంజలి, అనురాధాచే వీణానాదం, డాక్టర్ చింతా రవిబాలకృష్ణ బృందంతో అన్నమయ్య వైభవం కూచిపూడినృత్యరూపకం ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

మూడవ రోజైన భోగిపండుగనాడు కబడ్డి, తొక్కుడు బిళ్ళ, రింగ్‌గేమ్, టగ్ ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్స్, చెస్, క్యారమ్స్, ముగ్గుల పోటీలు, పిండివంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతలు ప్రధానం చేయనున్నారు. పొంగళ్ళు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, డూడూ బసవన్నలు, చిన్నారులకు భోగి పండ్లు పోయడం వంటి సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించడమే కాక ఇండియన్ ఐడియల్, జీ సరిగమప టీమ్ వారిచే సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు రెసిడెంట్ కమీషనర్ తెలిపారు. నాలుగవ రోజైన సంక్రాంతి పండుగనాడుచిన్నారులకు, యువతకు, పెద్దలకు, దంపతులకు, సాంప్రదాయ దుస్తుల పోటీలు, చక్కనైన అమ్మాయి, సొగసైన అబ్బాయి, ఆదర్శ దంపతులు పోటీలను నిర్వహించనున్నారు. సాయంత్రం కూడిపూడి నృత్యం, కృష్ణవేణి జానపద బృందం, విజయవాడ వారిచే జానపద గీతాలు, నృత్యాలు మొదలైనవి ఉంటాయని తెలిపారు.

ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రివరకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి పొందిన వెంకటగిరి, మంగళగిరి, చేనేత వస్త్రాలు, మచిలీపట్నం కలంకారీ, ఏటికొప్పాక బొమ్మలు, వన్ గ్రామ్ గోల్డ్, ఆప్కో, లేపాక్షి, ఆంధ్ర పిండివంటకాల స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్‌ప్రకాష్ తెలిపారు. ఈ నాలుగు రోజులు ఢిల్లీ, ఢిల్లీ చుట్టు ప్రక్కల ఉన్న మన తెలుగువారందరూ విశేషంగా పాల్గొని సంక్రాంతి వేడుకలను ఘనంగా ఆంధ్రప్రదేశ్ భవన్‌లో జరుపుకోవాలని తెలిపారు.



సంక్రాంతి సంబరాలకు ముస్తాబవుతున్న ఢిల్లీలోని ఏపి భవన్

వారం - వర్జ్యం

14-1-2019 సోమవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి పూర్వాషాఢ
అష్టమి రా. 12.37
రేవతి మ. 12.53
వర్జ్యం లేదు
రా. ఉ. 7.30-9.00
యమ ఉ. 10.30-12.00

పార్లమెంట్ ఎన్నికలకు ఇసి రంగం సిద్ధం

అభ్యర్థుల ఎంపికలో పార్టీ అధిష్ఠానాలు బిజీ

ప్రత్యర్థిపార్టీ అభ్యర్థుల ప్రకటనపై గోప్యం

అమరావతి, జనవరి13, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : కేంద్ర ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికలపై అధికారికంగా తేదీలను ఖరారు చేస్తున్న సందర్భంలో ఏపిలోని అన్ని రాజకీయపార్టీలు గెలుపుగుర్రాలను రంగంలోనికి దింపేందుకు ఆయా పార్టీ అధిష్టానాలు కసరత్తు మొదలు పెట్టారు. టిడిపి, వైసీపీలు ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ఇంచుమించు పూరి చేసినట్లు తెలుస్తోంది. అయితే చాలామంది ఎంపి అభ్యర్థిగా పోటీచేయడానికి విముఖత చూపడం లేదని తెలుస్తోంది. ఇక బిజేపి, కాంగ్రెస్, వైసీపీల అభ్యర్థులు ఎవరనేది వారే తేల్చుకునే పరిస్థితులేవన్నట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా ఇరుపార్టీలకు చెందిన అధిష్టానాలు మరింత బలమైన నేతలను రంగంలోనికి దింపేందుకు పరస్పరం తమ పార్టీలోనికి ఇతర అభ్యర్థులను ఆహ్వానించేందుకు ఆకర్ష్ కింద ఎదురుచూపులు పెట్టి పావుల కదుపుతున్నట్లు తెలుస్తోంది.

కేం ద్ర ఎన్నికల సంఘం ఏప్రిల్, మే మాసాల్లో ఎన్నికల నిర్వాహణకు కసరత్తుచేసి అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. రాష్ట్రంలోని 25పార్లమెంట్ స్థానాల్లో టిడిపి, వైసీపీలు అభ్యర్థులను దింపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే పొత్తులపై కూడా యోచిస్తూ పొత్తులు కుదిరిన అనంతరం తమతో వచ్చే పార్టీలకు ఏఏ పార్లమెంట్ నియోజకవర్గాలు ఇవ్వాలని కూడా ఆరెండు పార్టీలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ మాత్రం ఏ పార్టీతో పొత్తు ఉండదని ఇప్పటికే తేల్చిచెప్పింది. టిడిపి ఒకవేళ పొత్తుపెట్టుకుంటే కాం గ్రెస్‌తోనే కలిసొచ్చే అవకాశం కన్పిస్తుంది. కొంతమంది జనసేనతో పొత్తు ఉంటుందని వ్యూహాగానాలు ఉన్నా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యవహారం రోజుకొక ప్రకటన చేస్తుండడంతో టిడిపితో జనసేన పొత్తు ఉంటుందనేది కూడా అనుమానాలు లేకపోలేదు. ఇక బిజేపి అధిష్టానం ప్రత్యేకించి నరేం ద్రమోదీ ఏపిపై ప్రత్యేక దృష్టిసారించి టిడిపి, కాంగ్రెస్ పార్టీల మినహా మిగిలిన పార్టీలపై చూపుపెట్టారు. వీలైనన్ని ఎంపీ స్థానాలలో తమ పార్టీ తరుపున అభ్యర్థులను బరిలోకి దించేందుకు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా ఆపార్టీలు బిజేపితో పొత్తుకు ససేమిరా అన్నట్లు తెలుస్తోంది. వైసీపీ ఏదోవిధంగా సర్దుబాటు చేసుకోలేని పక్షంలో మోదీ జగన్‌పై మరో విధంగా పొత్తుపై ఒత్తిడి చేసినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఇక జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌కు అభిమానులు ఉన్నా అభ్యర్థుల ఎంపికపై ప్రత్యర్థిపార్టీల అభ్యర్థులపైనే ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇక టిడిపి మాత్రం పార్లమెంట్‌లో తమ వాణిని వినిపించాలన్న అధికస్థానాలు దకి ్కంచుకునే దిశగా గెలిచే అభ్యర్థి ఎవరైనా ఏపార్టీనుంచి వచ్చినా వదులుకోనే పరిస్థితుల్లో లేరు. అంతేకాకుండా జాతీయస్థాయిలో మూడో కూటమి ఏర్పాటుచేస్తున్న తరుణంలో కూటమి ఏర్పాటు ముందు అన్నిపార్టీల విపక్షనేతలు కలిసి వచ్చినా పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూటిమి నుంచి ఎంతమంది తప్పించుకు వెళతారోనని అనుమానం బాబుకు లేకపోలేదు. బాబు 25స్థానాల్లో తమ అభ్యర్థులను గెలిపించుకొని తామే ప్రధాని అభ్యర్థిని ఎంపిక చేసే దిశగా పలుమార్లు ప్రకటించారు. ఇక వైసీపీ విషయానికొస్తే ఆపార్టీ అధినేత జగన్మోహనరెడ్డి కూడా తాము అత్యధిక స్థానాలను చేజిక్కుంచుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలో చక్రం తిప్పుతామని ఆయన ఊహించుకొంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకేమారు జరుగుతున్న తరుణంలో తొలుత పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికను కుదుర్చుకుంటే తర్వాత అసెంబ్లీ బరిలో దించే అభ్యర్థుల ఎంపిక సులభంగా ఉంటుందని నేతలు భావిస్తున్నారు. ప్రస్తుతం రా ష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు అన్ని పార్టీలు తమ ఎన్నికల ఎజెండాను ప్రకటిస్తూంటే ఏపి రాజకీయాలు ఎవరికి అంతుపట్టడం లేదు. ముఖ్యంగా పొత్తులపైనే అన్ని రాజకీయ పార్టీ నేతలు జుట్టుపీక్కొంటూ తమ పార్టీ రాజకీయ భవితంపైన అందివచ్చిన అవకాశాలు కల్లా అర్రులు చాస్తూ అధికారమే పరమార్ధంగా భావించి అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టారు. మొత్తం మీద 2019ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల భవితం కాలమే నిర్ణయించాల్సింది.

కత్తులు దూస్తున్న 'పుంజు'లు

>> ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల్లో లక్షలాది రూపాయల మేర చేతులు మారేందుకు అవసరమైన డబ్బును సిద్ధం చేసుకున్నారు. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచేలా ప్రతీఏటా కోడి పందాలు జరుగుతూనే ఉంటాయి. ఈసారి కూడా జోరుగా కోడి పందాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు సిద్ధమవుతున్నారు. సంప్రదాయం పేరుతో కోళ్లకు కత్తులు కట్టకుండా పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు చెబుతున్నా, కత్తులనుకట్టే వారిని ఏర్పాటు చేసుకుంటున్నారు. పందాలను అడ్డుకోవడం ఎవరి తరంకాదని నిర్వాహకులు తేల్చిచెబుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రాజకీయ నేతల ఆధ్వర్యంలో కోడి పందాలు నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకు ముందు నుండి కోళ్లకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ కోడి పందాలకు పందెం రాయుళ్లు సిద్ధం చేశారు. జీడిపప్పు, బాదం, పిస్తాలతో పెంచిన కోళ్లను పందాల రాయుళ్లు బరిలోకి దించేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రముఖులు కొందరు పందాల నిమిత్తం కోళ్లను కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో పుంజు ఖరీదు 2 వేల రూపాయల నుండి 5 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో అయితే 10 వేల రూపాయల వరకూ ధర పలుకుతుందని చెబుతున్నారు. కోడి పందాలకు పెట్టింది పేరైన గోదావరి జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని రాజధాని అమరావతి తదితర ప్రాంతాల్లో కోడి పందాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. చెరకు, అరటి, మామిడి తోటలతోపాటు, శివారు ప్రాంతాల్లో కోడి పందాలు నిర్వహించేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. మరికొందరైతే ఎక్కడ ఖాళీ స్థలం దొరికితే అక్కడ టెంట్లు వేసి మరీ కోడి పందాలు నిర్వహణ ఏర్పాట్లు చేస్తున్నారు. పందెపు కోళ్లను లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి పందాలకు తెగబడుతున్నారు. రాష్ట్రంలోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు కోడి పందాలకు పేరెన్నికగన్న ప్రాంతాలుగా మంచి గుర్తింపు పొందాయి. ఇతర రాష్ట్రాల నుండి సైతం ఈ పందాలకు తరలిరావడం ఏటా సర్వసాధారణమైంది. భీమవరంలో పండుగ మూడు రోజుల్లోనూ కోట్లాది రూపాయల మేర చేతులు మారుతుంటాయి. ఇక్కడి పందాలను చూసేందుకు వచ్చినవారి కోసం భీమవరం పట్టణంలోని అన్ని లాడ్జీల్లో గదులన్నీ ఇప్పటికే బుక్ అయిపోయాయి. పట్టణంలో పేరుమోసిన హెటల్స్, లాడ్జీలు దాదాపు 20 ఉండగా, జనవరి నెల 11వ తేదీ నుండి పండుగ ముందు రోజుల్లోనే గదులను బుక్ చేసుకున్నారు. భీమవరం పట్టణానికి తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో అతిధిలు వచ్చే అవకాశం ఉండడంతో పట్టణంలోని పేరెన్నికగన్న రెస్టారెంట్లలో సరికొత్త వంటకాలను సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా సముద్ర చేపలతో ఎక్కువ రకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిసింది. జిల్లాలోని తీరంతోపాటు, కాకినాడ, విశాఖపట్నం వంటి నగరాల నుంచి సముద్రపు చేపల్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేసి నిల్వ ఉంచేందుకు అవసర మైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

నిజమైన సంక్రాంతి

>> రాష్ట్రంలో 50,61,906 మందికి సామాజిక భద్రత పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. దివ్యాంగులకు నెలకు రు.3వేలు, రెండు చేతులు లేని దివ్యాంగులకు రు.10వేలు నెలకు ఇవ్వనున్నామన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువాకిట వెలుగు ముగ్గులు వేసి మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పే సృజనాత్మక వేడుక సంక్రాంతి పండుగ అన్నారు. సూర్యఉడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే పుణ్యకాలమని అనాదిగా విశ్వాసముందన్నారు. ధనుర్మాసంలో చలివాతావరణం, పల్లె లోగిళ్లలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. జానపదకళా రూపాల సందడి నెలకొంటుందన్నారు. భోగి మంటలతో ప్రారంభమయ్యే సం క్రాంతి సంబరాలు కనుమతో ముగించడం మన సంప్రదాయమనా న్నరు. రంగురంగుల రంగవల్లులు, వైవిద్యమైన ముగ్గులు తెలుగింటి ఆడపడుచుల కళాసృజనకు నిదర్శనమన్నారు. జీవన సమయంలో ఎక్కడో దూరతీరాల్లో వుంటూ పండుగ వేళ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు కలుసుకుంటారని, ఇది మన దేశ కుటుంబ వ్యవస్థయొక్క గొప్పదనమన్నారు. పల్లెసీమల్లో వెల్లివిరిసే ఆత్మీయతకు, సుహృద్భావ సంబంధాలకు నిదర్శనమన్నారు. పంట చేతికొఒచ్చిన సంతోషంతో పండుగే సంక్రాంతి అని అందుకే ఇది రైతులకు నిజమైన పండుగ అన్నారు. నాలుగున ్నరేళ్ళక్రితం తన పరిపాలనా దక్షతకు ప్రజలు పట్టంకట్టారని ఎక్కడ రాజీపడకుండా రాష్ట్ర పురోభివృద్ధికి రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని, ప్రభుత్వ యంత్రాంగం, సిబ్బంది సహకారంతో రాష్ట్రం రెండంకెల వృద్ధిరేటు సాధించిందన్నారు. గత నాలుగేళ్ళుగా సగటు వర్షపాతం తక్కువగా వున్నా వ్యవసాయ రంగం వృద్ధిరేటు 17.18% నమోదైందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతుల ఆదాయం రెట్టింపు అయ్యిందని, 2013-14కు రు.1.28లక్షల కోట్లు వచ్చిందని, 2017-18లో ఇది రు.2.53లక్షల కోట్లకు పెరిగిందని (18.97%) సిఎం వివరించారు. పట్టిసీమ ద్వారా నాలుగేళ్లలో రు.44వేల కోట్ల విలువైన పంట పండిందన్నారు. రాయలసీమకకు కృష్ణాజలాలు తీసుకెళ్ళి కరువు ఛాయలు తొలగించామన్నారు. పట్టిసీమస్ఫూర్తిగా పంచనదుల మహాసంగమ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టు 65%కు పైగా పూర్తయిందని, ఇటివల కాంక్రీట్‌పనుల్లో ప్రపంచ రికార్డు నెలకొల్పామన్నారు. రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తథ్యమన్నారు. కియామోటార్ కార్ల పరిశ్రమను అనంతపురంకు తెచ్చామని గుర్తు చేశారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:187 DrawDate on:13/01/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 569893
2nd Prize Rs.7.000/- 69569
3rd Prize Rs.3.500/-
00033 01318 28367 35643 41110
74284 75035 88356 89143 92540
4th Prize Rs.200/-
0070 0444 1208 2758 2982 5993 6449
6731 7396 9590
5th Prize Rs.100/-
0275 0508 1009 2970 3269 4996 5590
5627 7772 8446
6th Prize Rs.50/-
0023 1820 3370 4660 6596 7886 9163
0208 2074 3402 4997 6755 8189 9196
0324 2167 3405 5062 6896 8207 9198
0375 2181 3495 5129 7091 8374 9444
0408 2270 3851 5145 7101 8436 9547
0441 2281 3889 5172 7156 8495 9626
0564 2294 3977 5212 7306 8542 9628
0686 2519 4010 5325 7322 8662 9779
1130 2522 4134 5600 7337 8763 9784
1155 2822 4144 5659 7662 8869 9798
1181 2865 4182 6080 7700 8978
1324 3061 4232 6092 7749 9003
1367 3281 4279 6324 7788 9012
1645 3316 4430 6365 7834 9049
1754 3358 4653 6388 7835 9100

KUIL SERIES
1st Prize Rs.50.000/- 967174
2nd Prize Rs.7.000/- 37829
3rd Prize Rs.3.500/-
30489 40152 42845 45466 58521
69977 70666 75330 80361 89152
4th Prize Rs.200/-
1127 1569 1983 2568 3284 4939 6114
8181 9445 9828
5th Prize Rs.100/-
0994 1592 1619 1768 2308 4188 5976
6671 7147 8994
6th Prize Rs.50/-
0056 1748 3097 4915 6039 7467 8995
0100 1801 3257 4963 6069 7723 9190
0238 1804 3260 5008 6160 7913 9209
0325 1949 3300 5082 6319 7989 9248
0378 1957 3483 5151 6540 8122 9571
0402 2109 3703 5413 6642 8350 9645
0438 2113 4070 5416 6704 8385 9692
0627 2262 4195 5434 6757 8578 9721
0639 2340 4209 5457 6776 8745 9846
0668 2365 4360 5557 6817 8751 9928
0695 2366 4497 5567 6824 8753
0699 2405 4534 5683 6851 8770
1021 2532 4628 5864 6898 8795
1061 2846 4680 5969 7390 8865
1225 3075 4710 6038 7430 8985

ROSA DEER SILVER SUNDAY
Draw No:187 DrawDate on:13/01/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 884421
2nd Prize Rs.7.000/- 31510
3rd Prize Rs.3.500/-
02426 07375 18221 23804 39993
60585 67948 71753 71891 81600
4th Prize Rs.200/-
0844 2388 2460 4829 4912 4987 8540
9046 9860 9944
5th Prize Rs.100/-
0223 1496 2609 6450 8089 8125 8216
8684 8984 9009
6th Prize Rs.50/-
0213 0932 2178 3341 5321 7266 8980
0372 0954 2327 3444 5997 7373 9159
0407 0969 2344 3604 6060 7507 9216
0425 1022 2352 3742 6073 7739 9226
0435 1067 2518 4345 6087 7742 9256
0462 1113 2533 4383 6174 7763 9352
0539 1326 2720 4600 6402 8233 9406
0570 1358 2773 4728 6487 8327 9552
0657 1424 2894 4859 6489 8362 9875
0670 1620 3047 4880 6711 8378 9982
0706 1667 3055 5013 6721 8448
0718 1691 3108 5184 6766 8484
0745 1779 3228 5256 7017 8536
0861 2041 3279 5264 7053 8728
0896 2144 3289 5267 7071 8974

DEER SERIES
1st Prize Rs.50.000/- 765289
2nd Prize Rs.7.000/- 66598
3rd Prize Rs.3.500/-
08724 15317 18265 22658 41934
57459 75648 84745 85523 94035
4th Prize Rs.200/-
0540 2004 2009 4159 4498 5761 6141
6848 7206 9560
5th Prize Rs.100/-
0267 0555 1177 1675 2007 4028 4384
7031 9473 9517
6th Prize Rs.50/-
0066 1245 2462 4408 6014 7882 9231
0071 1301 2698 4425 6310 7885 9615
0207 1381 2705 4455 6367 7958 9663
0225 1390 2786 4514 6467 7991 9708
0386 1643 2826 4675 6519 8127 9797
0547 1732 3011 4694 6738 8251 9806
0563 1854 3127 4922 6924 8295 9820
0637 1913 3472 5096 6977 8476 9902
0762 1938 3713 5237 6991 8510 9949
0895 2081 3737 5301 7157 8572 9990
0939 2142 3822 5362 7318 8607
0940 2176 3975 5694 7377 8794
1057 2315 4044 5756 7638 8899
1209 2391 4135 5895 7691 8943
1216 2449 4194 5932 7869 9177

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:187 DrawDate on:13/01/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 394924
2nd Prize Rs.7.000/- 66680
3rd Prize Rs.3.500/-
00403 17522 49729 58433 64560
71817 81449 88066 90266 97330
4th Prize Rs.200/-
2676 3185 3942 6258 6271 6547 7785
8328 8867 9658
5th Prize Rs.100/-
0133 0475 0602 1124 2983 6565 6720
7613 8272 9382
6th Prize Rs.50/-
0032 2429 3388 5461 6552 7896 8979
0140 2457 3632 5489 6676 7945 9011
0487 2567 3863 5490 6745 7984 9044
0650 2577 3878 5638 6788 8231 9109
0911 2774 3951 5676 6846 8256 9214
1063 2814 4085 5696 6854 8260 9281
1071 2890 4224 5785 6856 8625 9372
1169 2972 4272 5880 6913 8649 9654
1291 2995 4295 5934 6983 8677 9942
1335 3052 4684 6021 7175 8694 9980
1527 3079 4843 6082 7254 8742
1585 3164 4919 6088 7370 8818
1770 3191 4982 6105 7513 8825
1961 3217 5056 6196 7796 8851
2209 3274 5146 6548 7805 8931

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 721755
2nd Prize Rs.7.000/- 12510
3rd Prize Rs.3.500/-
21538 47981 49281 49925 60381
71554 77543 88582 93937 96568
4th Prize Rs.200/-
0763 1529 1556 1668 2717 3133 3288
4861 5599 8593
5th Prize Rs.100/-
1705 1750 2902 3531 3955 4037 4449
5883 6964 7089
6th Prize Rs.50/-
0199 1915 2866 5135 6764 8317 8982
0245 1947 2871 5153 6799 8321 9258
0299 1968 2918 5230 7105 8392 9354
0394 1977 3032 5252 7588 8417 9447
0452 2011 3038 5493 7658 8489 9481
0498 2054 3238 5505 7692 8491 9558
0646 2059 3622 5517 7716 8614 9716
0826 2119 3780 5556 7792 8630 9725
0862 2204 3787 5633 7827 8637 9766
1081 2354 4199 5970 7895 8652 9832
1261 2371 4248 5994 8009 8730
1357 2530 4264 6085 8056 8780
1426 2631 4304 6121 8155 8813
1490 2790 4364 6140 8175 8843
1898 2845 4689 6379 8258 8926

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:187 DrawDate on:13/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 935134
2nd Prize Rs.7.000/- 22237
3rd Prize Rs.3.500/-
12580 14658 23491 31170 45544
75456 79968 95794 97314 98678
4th Prize Rs.200/-
2634 2687 4562 4935 5686 5984 8185
8561 9562 9588
5th Prize Rs.100/-
1332 1709 1863 2978 5919 6818 8883
9186 9294 9835
6th Prize Rs.50/-
0072 1173 2665 4738 5964 7038 8981
0149 1187 2924 4773 6032 7122 9121
0219 1227 3161 4812 6047 7350 9153
0293 1274 3352 4827 6316 7374 9351
0363 1392 3448 4866 6368 7456 9462
0387 1743 3721 4956 6471 7496 9521
0423 1909 4077 5178 6502 7555 9527
0446 2046 4154 5206 6511 7859 9572
0448 2135 4331 5238 6564 8178 9767
0594 2172 4373 5422 6587 8337 9903
0622 2266 4437 5555 6656 8344
0638 2378 4440 5773 6683 8529
0649 2572 4458 5778 6761 8571
0682 2627 4468 5878 6985 8727
1066 2629 4602 5894 6986 8885

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 869906
2nd Prize Rs.7.000/- 21547
3rd Prize Rs.3.500/-
10657 23687 39686 47432 51222
61494 68311 72435 88087 98811
4th Prize Rs.200/-
0814 1353 1990 4475 5079 5618 7242
7655 7947 9125
5th Prize Rs.100/-
1210 1900 2737 4206 4223 5620 6636
7755 8576 8846
6th Prize Rs.50/-
0415 1861 3307 4752 6522 7400 8807
0429 1920 3312 4818 6623 7452 8874
0504 2049 3323 4910 6655 7616 8997
0590 2052 3372 5105 6714 7725 9042
0608 2126 3771 5272 6719 7876 9263
0748 2174 3774 5380 6798 7889 9606
0850 2321 3834 5496 6822 7906 9723
1078 2453 3918 5572 6841 7912 9749
1104 2612 3950 5732 6881 7996 9811
1182 2836 3956 5820 6993 8139 9825
1232 3141 4083 5941 7034 8300
1486 3143 4269 6182 7115 8544
1528 3145 4396 6244 7205 8574
1575 3227 4453 6363 7297 8600
1720 3290 4556 6485 7354 8702

SWARNALAXMI RUBY SUNDAY
Draw No:187 DrawDate on:13/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 348403
2nd Prize Rs.7.000/- 62324
3rd Prize Rs.3.500/-
14259 19457 37780 62164 64242
74619 81737 89970 90430 95417
4th Prize Rs.200/-
0333 0885 1186 3104 3196 4240 6164
6775 6887 9764
5th Prize Rs.100/-
1587 3416 3478 5124 5662 6008 7455
8618 8688 9852
6th Prize Rs.50/-
0089 2021 3548 5043 6520 7506 8946
0180 2061 3600 5185 6604 7514 8950
0523 2166 3671 5203 6606 7650 9543
0725 2273 3732 5591 6667 7853 9683
0809 2320 3803 5657 6685 7898 9688
0866 2345 3811 5709 6805 7951 9690
1524 2444 3866 5712 6860 8117 9759
1560 2765 3946 5729 6908 8186 9774
1628 2941 3974 5938 6971 8193 9782
1778 3019 4051 6065 7169 8236 9805
1859 3174 4495 6159 7199 8377
1870 3175 4570 6204 7246 8384
1928 3318 4594 6212 7287 8444
1979 3368 4673 6243 7413 8747
2010 3407 4700 6446 7464 8905

4 మొక్కలైనాలేవు, 4 కోట్లు స్వాహా

- కాకిలెక్కలు చూపిన కార్పొరేషన్ యాజమాన్యం
- కోట్లు మింగిన కాలుష్యం

జె.మల్లికార్జున్ / ఓబులవారిపల్లె

కాలుష్యం కోట్లు మింగిందంటే పప్పులో కాలేసినట్లే. కాలుష్యాన్ని నివారిస్తామని దాని పేరుతో కోట్లాది రూపాయలు మింగిన యాజమాన్యం ఏపీఎండిసి అని అనుకోవాలి. కడప జిల్లా ఓబులవారిపల్లె మండలం మంగంపేట ప్రాంతంలో ఉన్న బెరైటీస్ ముగ్గురాయి ఖనిజం ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచింది. అయితే గతంలో ఈ ఖ్యాతికి ఎంతో కష్టపడి చెమటోడ్చిన్న పరిస్థితులు అటు కార్మికుల్లోను ఇటు అధికారుల్లోను ఉన్నాయనడం నూటికి నూరుపాళ్లు నిజం. అయితే ఒకరి కష్టం మరొకరికి సుఖం అన్న చందంగా నేడు మంగంపేట బెరైటీస్ ఖనిజం ఆదాయంలో ప్రపంచ స్థాయిని అంటే అవినీతి కూడా ఉందన్న అనుమానాలు మంగంపేట పంచాయతీ ప్రజల్లో కలుగు తున్నాయి. సాధారణంగా గనులు పనులు చేపట్టే రోజుల్లో పేలుడు పదార్థాలు వాడే పరిస్థితులు వచ్చినప్పుడు వాటికి తగ్గట్టుగా అప్పటి నుంచే మొక్కల పెంపకం కాలుష్య నివారణ కోసం చేపట్టాల్సి ఉంది. అయితే అప్పటి పరిస్థితుల్లో పనులు అంతా ప్రజలకు హాని కలిగించే విధంగా లేకపోవడమేకాకుండా గ్రామాలు కూడా గని ఒడ్డునే ఉండడంతో గ్రామాల చుట్టూ చెట్లు కూడా అంతకు రెండింతలుగానే ఉండేవి. అయితే ఈ గ్రామాలను తరలించి వారికి పునరావాసాలు కల్పించి మైనింగ్ విస్తరణను చేపట్టడం జరిగింది. అప్పటి ఎండిలు ఆదాయం కోసం రాత్రింబవళ్ళ కష్టాలు పడి గ్రామాలకు అత్యంత చేరువుగా ప్రజలను అంటి పెట్టుకొని వారి సహాయ సహకారాలతో వారికి ఎలాంటి కష్ట నష్టాలు కలుగకుండా పనులు చేపట్టి కార్పొరేషన్‌ను ఆదాయ బాటలో నిలిపేందుకు ఎంతో కృషి చేశారు. అయితే పాచి పళ్ళమ్మ కూడబెడితే మాచి పళ్ళమ్మ మాయం చేసిందన్న చందంగా అప్పటి ఎండిలు ఆదాయాలను సంపాదించి ఖర్చులు తగ్గిస్తూ వచ్చాయి. యేటా ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయాన్ని సమ కూర్చి పెడుతూ వచ్చారన్నారు. ఇదంతా ప్రస్తుత ఎండికి కూడబెట్టిన ఆదాయంగా మారిందన్నారు. ఒకటికి నాలుగు పథకాలంటూ ఏదో అభివృద్ధి ఎగబెడతామని కొన్ని దశాబ్దాలుగా దాచిపెట్టిన సంపదకు ఎసరు పెట్టడం జరిగిందన్నారు. కేవలం గ్రామాల ప్రజలు కాలుష్యంబారిన పడుతున్నారని సాకు చూపి మొక్కలు నాటే పనిలో నాలుగు కోట్లు యేడాది లోపే నిలువునా మింగారంటే ఈ ఎండికి ఏశాఖలోను, ఏ రాష్ట్రంలోను ఏ



కోట్లు మింగిన మొక్కలు ఇవే

అధికారి సాటిరారన్న అనుమానాలను గ్రామస్థులు చర్చించుకొంటున్నారు. మొక్కల పెంపకంలోనే ఇంత అవినీతి జరిగి అందరి కళ్లకు కాకిలెక్కలుచూపి కోట్లు మింగారంటే ఈ ప్రాంతంలో ప్రజల కళ్లెదుట చూపిన నాసిరకం పథకాలకు ఎన్నికోట్లు మింగారో అంతు బట్టడంలేదన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గత మూడున్నరేళ్లలో మంగంపేట ప్రాంతంలోనే గాదు కోడూరు నియోజక వర్గంలోని ఆ అధికారిని ఎదిరించి ప్రశ్నించే దిక్కేలేకుండా చేసుకోవడం ఆయన గొప్పతనంగానే అలవరుచుకొన్నారన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం పేరుతో పునరావాస గ్రామానికి సమీపంలో రెండెకరాల పొలంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ మరిచి వాటిని ఎండిపోయేలా చేశారన్నారు. దీన్నిచూపి చెట్టుపేరు చెప్పి కాయలమ్ము కొన్న చందంగా ఆ నాలుగు మొక్కలను చూపి నిలువునా 4 కోట్లు మింగారంటే గ్రామస్థులు ముక్కులో వేలేసుకొని ఆశ్చర్యానికి గురికాక తప్పలేదు.

దీనిని నేటికి ప్రజలను మెప్పించేందుకు నర్సరీ పెట్టి పది నుంచి 15 మందిని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను అక్కడ నిర్మించి అందరి కళ్లకు షో చేస్తున్నారంటే ఆయన అవినీతి అడ్డాకు ఎదురే లేదన్న అనుమానాలు చెప్పకనే తెలుస్తున్నాయి. ఈయన ప్రవేశపెట్టిన పథకాల్లో ఆరా తీస్తే భారీఎత్తున కోట్లల్లోనే కుంభకోణాలు ఉండవచ్చుననే అనుమానాలు కూడా మంగంపేట వాసులు ఎక్కడ పడితే అక్కడ చర్చించుకోవడం చూస్తుంటే అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అభివృద్ధి ముసుగులో ఇంత అవినీతి దాగి ఉందా అని చర్చల్లో విన్న ప్రజలందరికి ముక్కున వేలేసుకొనే ఆశ్చర్యకరమైన అనుమానాలు వస్తున్నాయంటే దీన్ని ఒక్కసారి ప్రభుత్వమే గమనించాల్సిన అవసరం ఉందని కూడా ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సంస్థ అధికారులు కొంత మందితో చర్చిస్తే గత 30 సంవత్సరాలుగా 60 లక్షలు ఖర్చు చేస్తే ఈ ఏడాది మొక్కల పెంపకానికి 4 కోట్లు ఖర్చు చేయడం మొక్కలు ఉన్నాయో లేదో కాని చరిత్ర రికార్డేనని తెలిపారు.

యువత భవిష్యత్తు కోసం జనసేన తపన

- రాజకీయల్లో పెనుమార్పు ఆవశ్యకం
- 30 ఏళ్ల పాలనకాదు, 30 ఏళ్ల భరోసా కోరుతున్నారు
- టిడిపి పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యం
- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

గుంటూరు అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త: దేశంలో అత్యధికంగా ఉన్న యువశక్తిని సరిగ్గా వినియోగించుకుంటే ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రగామిగా నిలుస్తుందనీ, యువత భవిష్యత్తు కోసం జనసేన పార్టీ తపన పడుతుందని ఆ పార్టీ అధినేత కొణిదెల పవన కళ్యాణ్ అన్నారు. ఆదివారం తెనాలి రూరల్ పరిధిలోని పెదరావూరు గ్రామంలో మాజీ స్పీకర్, జనసేన రాష్ట్రనేత నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీబహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ అవినీతిమయంగా మారిందన్నారు. అధికార తెలుగు దేశం, ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ అధినేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ కోట్లాది రూపాయలను కొల్లగొట్టారన్నారు. తెదేపా పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయన్నారు. ముఖ్యంగా రైతు, రైతు కూలీల పరిస్థితులు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు సరైన గిట్టుబాటు ధరలేక అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు తనను తీవ్రంగా కలచి వేశాయన్నారు. వారికి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, అలాగే పంటలకు కావల్సిన బ్యాంకు రుణాలు అందడంలేదని వాపోయారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీల పేరుతో ప్రభుత్వం గత ఎన్నికల్లో ఓట్లు దండుకుని వారికి మొండి చెయ్యి చూపిందన్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా ప్రతిపక్ష వైకాపా ఎమ్మెల్యేలు చోద్యం చూస్తుండగా ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తండ్రి పాలనలో కోట్లాది రూపాయలు దోచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతున్న జగన్‌మోహన్‌రెడ్డి తాను రాష్ట్రాన్ని 30 ఏళ్లు పాలిస్తానని పగటికలలు కంటున్నారన్నారు. ప్రజలు 30 ఏళ్ల పాలన కోరుకోవడంలేదనీ, 30 ఏళ్లకు తగిన భరోసా ఆశిస్తున్నా రన్నారు. అధికారం కోసం అమలు సాధ్యంకాని హామీలిస్తూ తెదేపా, వైకాపాలు రానున్న ఎన్నికల్లో ప్రజలను మరోసారి మోసగించేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని, వారిరువురిపట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యవస్థను వాడుకుని వ్యక్తులు ఎదుగు తున్నారేతప్ప, వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టడంలేదని పేర్కొన్నారు. యువతలో దాగియున్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని పెంపొం దించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసు కోవడంలేదని విమర్శించారు. మామను వెన్నుపోటు పొడిచి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు పూటకో మాట, రోజుకోవేషం వేస్తూ ప్రజలను మభ్యపెడు తున్నా రని ఘాటుగా విమర్శించారు.



ఆదివారం తెనాలి బహిరంగ సభలో మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్

జనసేన ఆధ్వర్యంలో జాగోరే జాగో కార్యక్రమం ద్వారా యువతను చైతన్య పరచి వ్యవస్థను వారి ద్వారా మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. తనకు ఒక్క ఓటు వేయకపోయినా ప్రజాసమస్యల పరిష్కారానికి తాను రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్నాననీ, అదే జనసేకు ప్రజలు ఓటు వేస్తే తన కంఠాన్నైనా కోసిచ్చేందుకు వెనుకాడబోనని పవన్ ఆవేశపూరిత ప్రసంగం చేశారు. తన కడశ్వాస వరకు ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అవినీతిలో పోటీ పడుతున్న తెదేపా, వైకాపాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, రానున్న ఎన్నికల్లో జనసేనకు అన్ని నియోజకవర్గాల్లో గెలుపుకు సహకరించాలని కోరారు. తొలుత మంగళగిరి వద్దనున్న పెదవడ్లపూడి నుంచి తెనాలి వరకు భారీ ర్యాలీ మధ్య పవన్‌కళ్యాణ్ సభావేదికకు చేరుకున్నారు. సభానంతరం మహిళలు, రైతులు, విద్యార్థులతో విడివిడిగా కలిసి వారితో మమేకమయ్యారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి వేడుకల్లో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నేతలు చింతల పార్థసారధి, మాజీమంత్రి రావెల కిషోర్‌బాబు, రాజకీయ వ్యవహారాల రాష్ట్ర చైర్మన్ మాదాసు గంగాధరం, మాజీ మంత్రి బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్తంశెట్టి కృష్ణారావు, రాష్ట కోఆర్డినేటర్లు మాదా రాధాకృష్ణ మూర్తి, సయ్యద్‌బాబు పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎటుచూసినా చీకటి క్రాంతి

- ఖరీఫ్, రబీ రైతులకు అప్పులు, కన్నీళ్లు
- ఉపాధి హామీ కూలీలకు అందని 30 కోట్ల వేతనాలు
- అంగన్‌వాడీవర్కర్లకు, ఆయాలకు మూడునెలలుగారాని జీతాలు

కడప, జనవరి 13ప్రభాతవార్త: కొత్త పంట చేతికి వచ్చి కొత్త ధాన్యాలతో ఇళ్లు నిండిపోయి, కొత్త అల్లుళ్లు రాక, గుమ్మగుమ్మలాడే వంటలు, బంధువుల రాకతో సందడి చేసే సంక్రాంతి రానే వచ్చింది. కరువు నేల అయిన కడప జిల్లా ఎటుచూసిన కరువు ఛాయలే గాని సంక్రాంతి సంబరాలు కనిపించలేదు. పెట్టిన పైర్లు పోయాయి. రైతన్నలు పెట్టిన పైర్లు నిట్టనిలువునా ఎండిపోయాయి. అప్పులు మిగిలిపోయాయి. ఆదుకోవలసిన ప్రభుత్వం మొండిచేయి చూపింది. వ్యవసాయ కూలీల్లేక జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకానితోనైనా మూడు పూటల కడుపు నింపుకోవాలన్న ఆశతో మూడు నెలలుగా కూలీలు ఇవ్వకపోయే. అంగన్వాడీ వర్కర్లు జీతాలు వస్తాయని పండుగ చేసుకుందామని సంబరపడిడే సంబరాలను ఒమ్ముచేస్తూ ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోయింది. దీంతో కరువు జిల్లా అంతా సంక్రాంతి చీకటి రాత్రి అయిన వైనంపై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.

ఏడాదికి ఏడాది కడప జిల్లాను కరువు విలయదాండవం చేస్తోంది. వరుణ దేవుడు కరుణిస్తే బీడు భూములు సస్యశ్యామలం అవుతాయని పుడమితల్లి పులకరించి పంటలు పండుతాయనే ఆశతో రైతులు సేద్యానికి పూనుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు వర్షాల్లేక, పంటలు పండక రైతులకు కన్నీళ్లే మిగిల్చింది. రబీ అయిన రబీపై పెట్టుకున్న ఆశలు కూడా ఆడియాశలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లాను కరువు మండలంగా ప్రకటించింది. రైతులకు ధర దరిచేరవలసిన పంటల బీమా దరిచేరకుండా పోయింది. రైతు బాంధు పథకం అందకుండా పోయింది. రుణాలు ఇవ్వవలసిన బ్యాంకులు మొండికి వేశాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి పండించిన పంటలకు ఒక పక్క గిట్టుబాటు ధరల్లేక, మరోపక్క నీరు అందించలేక రైతులు అప్పుల పాలయ్యారు. గత 7 సంవత్సరాలుగా జిల్లాలో వర్షాలు కురవకపోవడంతో భూములు బీడ్లుగా మారిపోయాయి. ఖరీఫ్‌లో ఒక లక్షా 33 వేల 500ల హెక్టార్లలో పంటలు సాగుచేయవలసి ఉండగా కేవలం 50 వేల హెక్టార్లలో మాత్రమే రైతులు సాగుచేశారు. అందులో సుమారు 25 వేల హెక్టార్లలో పంటలకు నీరందించలేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రబీలోనైనా వర్షాలు బాగా కురిసి రబీ పంటైన సాగు చేయవచ్చుననే రైతులు ఆశ పడ్డారు. రబీలో ఒక లక్షా 70 వేల 300ల హెక్టార్లలో సాగు చేయవలసి ఉండగా కేవలం 22 ఎకరాలలో మాత్రమే పంటలు సాగు చేశారు. సాగు చేసిన పంటలు వర్షాల్లేక పోవడంతో వేరుశనగ, శనగ, జొన్న, కంది, మొక్కజొన్న, వరి, పంటలు పూర్తిగా నీరులేక ఎండిపోయాయి. దీంతో రైతులు చేసిన అప్పులను తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా జరిగాయి. కొంత మంది రైతులు బ్రతుకుదెరువు కోసం ఇతర రాష్ట్రాలైన హైదరాబాద్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తరలిపోయారు.


ఉపాధి కూలీలకు అందని కూలీ డబ్బులు:
కరువు జిల్లాలో పూట గడవడం కష్టంగా మారడంతో కూలీలు తల్లడిల్లిపోయారు. వ్యవసాయ కూలీలు దొరక్క పూట గడవడం కష్టంగా మారిపోయింది. ప్రతి కూలీ వాడికి పని కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకం వారికి వరంగా మారింది. నూరు రోజులు పనిదినాలుగా ఉన్న కరువు జిల్లా కావడంతో మరో 50 రోజులు పెంచుతూ ప్రతి కూలీ 150 దినాలకు ప్రభుత్వం కల్పించింది. జిల్లాలోని 50 మండలాల్లో 5 లక్షల 46 వేల 300ల మందికి ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగిఉన్నారు. 28,751 శ్రమశక్తి సంఘాలు ఉన్నాయి. అందులో 4 లక్షల 79 వేల 432 మంది కూలీలు ఉన్నారు. అందులో నూరు రోజులు పూర్తి చేసుకున్న కూలీల సంఖ్య 45,170 మంది నూరు రోజులు పూర్తి చేశారు. 75 నుంచి 50 రోజులు పనిదినాలు చేసిన కూలీలు 37,930 మంది, మిగిలిన వారు 50 నుంచి 40 రోజులు పనిచేసిన వారే. అప్పటి వరకు 510 కోట్లు ప్రభుత్వం కూలీలతో పాటు సిబ్బంది వేతనాలతో సహా ఖర్చు చేయడం జరిగింది. అయితే నవంబర్ నుంచి ఇప్పటి వరకు 30 కోట్ల వరకు ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించవలసి ఉంది. గత రెండు నెలలుగా కూలీలు అందకపోవడంతో ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పూట ఇంతకూడు తిందామనుకున్నా దొరకని పరిస్థితి ఏర్పడిందని కూలీలు కన్నీళ్లు కార్చారు. పండగ పూట పస్తులే తప్ప ఇంతముద్ద దొరకడం కష్టమైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి రావలసిన కూలీ బకాయిలను వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు మాత్రం బడ్జెట్ రావడం లేట్ అయిందని త్వరలో అందరికి కూలీ వేతనం ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నారు.

అంగన్వాడీ వర్కర్లకు, ఆయాలకు మూడు నెలలుగా రాని జీతాలు: జిల్లాలో 15 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాలు 3.621. చిన్నారుల సంఖ్య 1.54190 మంది ఉన్నారు. మినీ సెంటర్లు 353, మెయిన్ సెంటర్లు 3268 ఉన్నాయి. కడప అర్బన్‌లో 189 కేంద్రాలు, కడప గ్రామీణలో 336, సిద్ధవటం ప్రాజెక్టు కింద 171, బద్వేలు ప్రాజెక్టు పరిధిలో బద్వేలు అర్బన్ 30, రూరల్ 30, బి.కోడూరు 35, బి.మఠం 40 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. పోరుమామిళ్ల ప్రాజెక్టు పరిధిలో పోరుమామిళ్ల 50, కలసపాడు 45, కాశినాయన 38, మొత్తం 300ల సెంటర్లు, 540 మంది అంగన్వాడీ వర్కర్లు పని చేస్తున్నారు. సుండ్రుపల్లిలో 115 అంగన్వాడీ సెంటర్లు, గాలివీడులో 65 సెంటర్లతో పాటు రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజక వర్గాల పరిధిలో అంగన్వాడీ సెంటర్లు వందల సంఖ్యలో పనిచేస్తున్నారు. అయితే గత మూడునెలలుగా వారికి వేతనాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తూ వస్తోంది. గతంలో ఐసిడిఎస్ ద్వారా వీరికి వేతనాలు చెల్లిస్తూ వచ్చారు.

ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే వారికి నేరుగా బ్యాంకుల ద్వారా వేతనాలను ఇవ్వడం జరుగుతుంది. నవంబర్ నుంచి వేతనాలు ఇవ్వలేదని అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2016 నుంచి డిఎ, టిఎలు కూడా ఇవ్వలేదని ఈ ఏడాదికి కూరగాయలకు ఇవ్వవలసిన డబ్బులు కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది అయిన బాగా వర్షాలు కురిసి రాబోయే సంక్రాంతి కల్లా కడప ప్రజల్లో కాంతిని నింపుతుందని ఆశిద్దాం.

న్యూయార్క్‌టైమ్స్ జాబితాలో హంపీకి రెండవ స్థానం

బళ్లారి, జనవరి 13 ప్రభాతవార్త : విశ్వవిఖ్యాత పర్యాటక స్థలమైన హంపీ మళ్లీ ప్రపంచ స్థాయిలో వార్తల్లోకెక్కింది. ఇటీవల న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రపంచ వారసత్వ సంపద జాబితాలోగల పర్యటక స్థలాలను పాఠకుల దృష్టికి తెచ్చి అత్యంత సందర్శనీయ స్థలాలు ఏవో గుర్తించాలని పత్రికలో ప్రకటించగా భారతదేశంలోని బళ్లారి జిల్లాలోగల హంపీని రెండవ స్థానంలో పాఠకులు గుర్తించగా పత్రికా జాబితాలో హంపీ రెండవ స్థానంలో చేరి వుండటాన్ని ప్రకటించింది. దీంతో హంపీకి మరింత ప్రాముఖ్యత లభించింది. ఈ సంవత్సరంలో చూడాల్సిన ప్రసిద్ధ పర్యటక 52 స్థలాలలో హంపీ ప్రపంచంలో రెండవ స్థానాన్ని పొందింది. మొదటి స్థానం పోర్టోరికో. ఇది కరేబియన్ ద్వీపంలో వున్న ప్రముఖ పర్యటక స్థలం. న్యూయార్క్ టైమ్స్ లిస్ట్‌లో భారతదేశంలో ఏకైక పర్యటక స్థలం హంపీ అని గుర్తింపు దక్కించుకుంది. హంపీలోని ఆకర్షనీయమైన స్మారకాలలో రాతిరథం, వరుస మంటపాలు, విరుపాక్షేశ్వరస్వామి దేవస్థానం, తదితర వేలాది రాతి కట్టడాలు వున్నాయి. ఇక్కడ తుంగభద్ర నది ప్రవహిస్తుండటంతో పర్యటకులకు



హంపీలోని స్మారకాలైన రాతిరథం, రాతి తులాభారం

వాస్తు శిల్పం, వ్యవసాయ పద్ధతులు, స్మారకాల నిర్మాణం, బౌగోళిక పరిసరాలు అన్నింటినీ క్షుణ్ణంగా అధ్యాయనం చేసిన న్యూయార్క్ టైమ్స్ పత్రిక తన జాబితాలో హంపీకి రెండవ స్థానం ప్రకటించింది.

ట్రెక్కింగ్‌తో పాటు ప్రపంచ వారసత్వ సంపదను తిలకిస్తూ ఆనంద పారవశ్యం పొందుతారు. ఈ నేపథ్యంలోనే హంపీకి న్యూయార్క్ టైమ్స్ లిస్ట్‌లో రెండవ స్థానం లభించినట్లైంది. క్రీ.శ.12వ శతాబ్దం నుంచి హంపీలో విజయనగర సామ్రాజ్యం ఆవిష్కృతమైంది. 15వ శతాబ్దంలో శ్రీకృష్ణ దేవరాయల పాలనలో విజయనగర సామ్రాజ్య వైభవం కాలంలో ప్రపంచ వ్యాప్తంగా చరిత్రలోకెక్కింది. హెరిటేజ్ సైట్-2019 సంవత్సరపు పర్యటక స్థలాల్లో రెండో స్థానం పొంది మళ్లీ పర్యటకుల దృష్టిని ఆకర్షించింది. ఇక్కడి శిల్పకళ,

ప్రతిఇంటా సంక్రాంతి సంబరాలు

- తెలుగు ప్రజలకు మంత్రి లోకేష్ సంక్రాంతి శుభాకాంక్షలు

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి: సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతిల్లు పండుగ కళ సంతరించుకుని ఆనందం వెల్లివిరుస్తోందని రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్‌శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగ కోసం అందరికి చంద్రన్న కానుకలందాయి. ప్రతి ఊరు సంక్రాంతి కళ సంతరించుకుంది. ప్రతింటికి పెద్దకొడుకులా సిఎం చంద్రబాబు ఆసరాగా నిలబడి పండుగ కానుకగా ఫించనును రెట్టింపు చేసి భరోస పెంచారన్నారు. పల్లెల్లో ప్రగతి కాంతుల్లో సంక్రాంతి శోభ వెల్లివిరుస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాలు నిండుగా ప్రతింటా సంక్రాంతి పండుగ సంబరాలు జరగాలని ఆకాంక్షించారు. ఆనందం అంబరాన్నంటేలా సంక్రాంతిని జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, పండుగ శుభాకాంక్షలను తెలిపారు.

గిరిజన హాస్టల్‌లో ప్రసవించిన 8వ తరగతి విద్యార్థిని

- 6 గురు ఉద్యోగులను తొలగించిన ప్రభుత్వం

భువనేశ్వర్: ఒడిశా రాష్ట్రం కందమాల్ జిల్లాలోని పాఠశాల హాస్టల్‌లో 8వ తరగతి విద్యార్థిని శిశువుకు జన్మనిచ్చిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో హాస్టల్‌లోని 6గురు ఉద్యోగులను సంబంధిత అధికారులు సస్పెండ్ చేశారు. కందమాల జిల్లా సంక్షేమ అధికారి తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా ఎస్‌సి, ఎస్‌టి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించన బడుతున్న పాఠశాల హాస్టల్‌లో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన 14ఏళ్ల బాలిక శనివారం రాత్రి ప్రసవించిందని తెలిపారు. బాలికను, పుట్టిన శిశువును ఆస్పత్రికి తరలించామని, తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారని ఆమె తెలిపారు. ఈవిషయం తెలుసుకున్న ఎస్‌సి, ఎస్‌టి అభివృద్ధి మంత్రి రమేశ్ మాఝి సంఘటనపై, బాలిక, పుట్టిన శిశువు ఆరోగ్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటనతో సంబంధం ఉందన్న అనుమానంతో దారింగ్‌బడి కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కలెక్టర్ బృందా మాట్లాడుతూ హాస్టల్‌లో పనిచేస్తున్న ఇద్దరు మాట్రన్‌లను, వంట మనిషిని, మహిళా సూపర్ వైజర్‌ను, ఒక నర్సును విధుల్లో నుంచి తొలగించినట్లు, పాఠశాల హెడ్‌మాస్టర్‌ణు సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఆమె తెలిపారు.

జస్టిస్ ఎకె సిక్రీకి ప్రభుత్వ నజరానా!

- సున్నితంగా తిరస్కరించిన సుప్రీం జడ్జి

న్యూఢిల్లీ, జనవరి 13: సిబిఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను తొలగించాలని నిర్ణయించిన ప్యానెల్‌లో సుప్రీం కోర్టు నామినీగా పాల్గొన్న జస్టిస్ ఎకె సిక్రీకి ప్రభుత్వం కామన్‌వెల్త్ సెక్రటేరియట్ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ కు నామినేట్‌చేసే ఆఫర్ ఇచ్చింది. అయితే జస్టిస్ సిక్రీ ఈ ఆఫర్ తనకు వద్దని న్యాయ మంత్రిత్వ శాఖకు లేఖరాసినట్లు సమాచారం. జస్టిస్ ఎకెసిక్రీ ప్రధాని మోడీతోపాటుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గేలు ముగ్గురు సభ్యులున్న సెలక్షన్ కమిటీలో పాల్గొని సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మపై వచ్చిన ఆరోపణలపై సమీక్షించి ఆయన్ను డైరెక్టర్‌గా తొలగించాలనినిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇదిజరిగిన రెండురోజులకే సిక్రీకి కామన్‌వెల్త్ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ నామినీగా ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది దీనితో న్యాయ వ్యవస్థలో తీవ్ర విమర్శలు రావడంతో సిక్రీ తనంత తానుగా న్యాయ మంత్రిత్వ శాఖకు ఈ ఆఫర్‌ను తిరస్కరిస్తూ లేఖరాసారు. పదవీవిరమణ చేసిన తర్వాత తాను రెగ్యులర్ పద్ధతిలో ఎలాంటి పదవినినిర్వహించలేనని స్పష్టం చేసారు. వాస్తవానికి డిసెంబరు మొదటి వారంలోనే ప్రభుత్వం జస్టిస్ సిక్రీ అభిప్రాయాన్ని మౌఃకంగా అడిగితెలుసుకుంది. కామన్‌వెల్త్ సెక్రటేరియట్ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్‌లో ఖాళీ ఉందని, ఖాళీలో నియమిస్తామని అభిప్రాయాన్ని కోరింది. సిశాట్ కామన్‌వెల్త్ సచివాలయం ఉద్యోగులు, కామన్‌వెల్త్ సచివాలయం సర్వీసు వివాదాలకు సంబంధించి విచారణ చేస్తుంది. డిసెంబరులోనే ఆయన అభిప్రాయం కేంద్రం తీసుకుంది. అయితే అప్పటికి సిజెఐ నామినీగా రాలేదు. ఛీఫ్‌జస్టిస్ రంజన్ గగోయ్ తర్వాత అంత సీనియారిటీ ఉన్న న్యాయమూర్తిగా సిబిఐ డైరెక్టర్‌పై సమీక్షించే ఎంపిక కమిటీకి హాజరుకావాలని నామినీగా పంపించారు. సిబిఐ డైరెక్టర్‌గా వర్మను తొలగించాలని నిర్ణయించిన మరుసటి రోజుననే ఈ ప్రచారం రావడంతో జస్టిస్ సిక్రీ తాను వెళ్లలేని స్పష్టంచేసినట్లు సమాచారం.

యుపిలో 80 స్థానాల్లోనూ పోటీచేస్తాం

- ఎఐసిసి కార్యదర్శి గులాంనబీ ఆజాద్

లఖ్‌నవు(యుపి), జనవరి 13: ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 80స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీచేస్తుందని పార్టీ జాతీయ కార్యదర్శి, యుపి ఇన్‌ఛార్జి గులాంనబీ ఆజాద్ వెల్లడించారు. ఎస్‌పి, బిఎస్‌పిలు కాంగ్రెస్‌తో అవగాహనకు రాకపోవడం, చెరి 38 సీట్లకు వారు పోటీచేయాలని నిర్ణయించడం వంటి పరిణామాల తర్వాతకాంగ్రెస్ పార్టీ సొంతంగానే 80సీట్లలోపోటీచేస్తుందని ఆజాద్ వెల్లడించారు. అయితే తమతో కలిసి పనిచేసేందుకు వచ్చే అన్ని పార్టీలను ఆహ్వానిస్తామని కాంగ్రెస్ ప్రతినిది స్పష్టంచేసారు. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేవారిని స్వాగతిస్తామన్నారు. బిజెపిని ఓడిస్తామని, పార్టీ 80 సీట్లకు పోటీచేస్తుందని వెల్లడించారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో సాధించిన స్థానాలకంటే రెట్టింపు సంఖ్యలో ఈసారి గెలుస్తామని ఆయన ధీమా ప్రకటించారు. రాజకీయంగా అత్యంత కీలకమైన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆనాడు 21స్థానాలు గెలుచుకుంది. ఏరాజకీయ పార్టీ అయినా కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకువస్తే స్వాగతిస్తామని ఆజాద్ వెల్లడించారు. మహాకూటమిలో భాగంగా కొనసాగాలని భావించామని, యుపిలో బిజెపికి వ్యతిరేకంగా పనిచేయాలని నిర్ణయించామని, ఎవరు తమతో కొనసాగాలని నిర్ణయించుకున్నా తమకేమీ కాదని వివరించారు. ఎస్‌పి, బిఎస్‌పి పొత్తుల తర్వాత ఆజాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ లౌకిక ప్రాంతీయ పార్టీలను కూటమిలోనికి రావాలనిఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఎస్‌పిబిఎస్‌పి పొత్తుపై కాంగ్రెస్‌కేడర్‌లో ఎలాంటి ఆందోళన లేదని, కనీసం అసంతృప్తికూడా లేదని అన్నారు. పొత్తుల్లో ఉంటే కాంగ్రెస్ 25 స్థానాల్లో పోటీచేసేదని, అందుకుభిన్నంగా ఇపుడు 80 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్‌ఎల్‌డితో పొత్తులపరంగా ఆజాద్ మాట్లాడుతూ ఈ అంశంపైమీడియా ముందు మాట్లాడలేమని వెల్లడించారు.

జగన్‌పై దాడిచేసిన శ్రీనివాసరావు హైదరాబాద్‌కు తరలింపు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: విశాఖ విమానాశ్రయంలో మూడు నెలల క్రితం ఎపి ప్రతిపక్ష నేత వై.ఎస్ జగన్‌పై కోడి కత్తితో దాడిచేసిన అక్కడి రెస్టారెంట్ ఉద్యోగి శ్రీనివాసరావును ఈ కేసును తాజాగా విచారిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) అధికారులు ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రాం తీయ కార్యాలయానికి తరలించారు. నగరంలోని బేగంపేట్‌లో గల ఎన్‌ఐఎ కార్యాలయానికి అతన్ని తరలించి, పటిష్ట బందోబస్తు మధ్య వుంచారు. దీని తరువాత ఎన్‌ఐఎ కార్యాలయం పరిసర ప్రాంతాలలో బందోబస్తు పెంచడంతో పాటు ఎవరినీ అనుమతించడం లేదు. అంతకు ముందు శ్రీనివాసరావును విశాఖ వి నానాశ్రయంలో ఎన్‌ఐఎ అధికారులు కొద్ది సేపు విచారించారు. అప్పట్లో జగన్‌పై దాడి జరిగిన సమయంలో దృశ్యాన్ని రీ కన్‌స్ట్రక్ట్ చేశారు. అనంతరం విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. ఈ విషయాన్ని శ్రీనివాస్‌రావు న్యాయవాది సలీంకు ఎన్‌ఐఎ అధికారులు వెల్లడించారు. విశాఖ నుంచి న్యాయవాది సలీం వచ్చాక ఆయన సమక్షంలో శ్రీనివాసరావును ఎన్‌ఐఎ అధికారులు ఇక్కడ విచారించనున్నారు. దీని తరువాత శ్రీనివాసరావును మళ్లీ వైజాగ్‌కు తరలించే వీలుంది.

కర్ణాటక సంకీర్ణంలోముదురుతున్న కుమ్ములాటలు

బెంగళూరు, జనవరి 13: కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి శతవిధాలా ప్రయత్నాలుచేస్తోందని, ఇప్పటికీ ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపి నాయకులతో కలిసి ముంబయి హోటల్‌లో మకాం వేసి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత జలవనరుల మంత్రి డికెశివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామిని హెచ్చరించడంతో ఇపుడు కర్ణాటక రాజకీయాలు దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. తక్కువస్థానాలే గెలుచుకున్నా కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతో కర్ణాటకలోని జెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతోంది.

వార్త

ధైర్యం అన్నదే అసలైన సంపద.
ధైర్యం కోల్పోయినట్లయితే
అన్నీ కోల్పోతాం.
-జేమ్స్ చెర్రీ

వర్మ ఉదంతం ఓ మేలుకొలుపు


సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మను ఆస్థానం నుంచి తప్పించాలన్న సెలక్షన్ కమిటీ నిర్ణయం సహజ న్యాయసూత్రాలను విస్మరించిందా? తనను తప్పించేందుకు మొత్తం ప్రక్రియనే తలకిందులు చేసారని, సిబిఐ దర్యాప్తులు ఎదుర్కొంటున్న ఒక ఫిర్యాది చేసిన ఆరోపణల ఆధారంగా సివిసి తనకు వ్యతిరేకంగా నివేదిక తయారు చేసిందని, అత్యున్నతస్థాయి కమిటీ పరిగణనలోనికి తీసుకోకపోవడంతోపాటు తన వాదనకు అవకాశమే ఇవ్వకుండా ఏకపక్షంగా బదిలీచేయడాన్ని సిబిఐ డైరెక్టర్ అలోక్‌వర్మ చేసిన ఆరోపణల్లో బలం ఉందా? ఇవే ప్రస్తుతం దేశంలో నెలకొంటున్న సమగ్ర చర్చనీయాంశాలుగా మిగిలాయి. వాస్తవానికి సిబిఐ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా ఇద్దరు అత్యున్నతస్థాయి అధికారులు పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకుని రోడ్డునపడ్డారు. ప్రభుత్వం జోక్యం అనివార్యమే. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఈ నివేదిక ఆధారంగా జరిగిన బదిలీపై వర్మ సుప్రీంకోర్టు తలుపులు తట్టారు. రెండున్నర నెలలపాటు జరిగిన ఈ అంతర్యుద్ధం చివరికి వర్మను తప్పించాలన్న హైపవర్‌కమిటీ నిర్ణయంతో సద్దుమణిగిందని భావించలేదు. ఆరోపణలు చేసిన ఆస్థానాపై అప్పటికే సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసేందుకు ఢిల్లీహైకోర్టు తిరస్కరించింది. ఆయనపై దర్యాప్తును పదివారాల్లోపు ముగించాలని సైతం ఆదేశించింది. మాంసం వ్యాపారి మోయిన్‌ఖురేషి, లాల్లూప్రసాద్ ప్రమేయం ఉందని నిర్ణయించిన ఐఆర్‌సిటిసి కేసుల విచారణలే ఇందుకు కీలకం అయ్యాయి. వీటికితోడు తాజాగా రాఫెల్‌డీల్‌పై దర్యాప్తుజరిపేందుకు సిబిఐ డైరెక్టర్ అందుకు తగ్గ సమాచారం సేకరిస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగడం కూడా ఆయన నిష్క్రమణకు దారితీసింది. దేశ అత్యున్నతస్థాయి న్యాయస్థానం ఆయన్ను నిర్బంధ సెలవుపై పంపించడం తప్పని, కేవలం హైపవర్‌కమిటీకి మాత్రమే ఆయన్ను కొనసాగించాలా? లేక తొలగించాలా అన్న నిర్ణయాధికారం ఉంటుందని చెప్పడంతో వర్మ విధుల్లో చేరడం వెనువెంటనే కమిటీ నిర్ణయంతో నిష్క్రమించడం జరిగిపోయాయి. మొదటిసారి ఆయన తన గళం విప్పారు. తనపై నియమించిన జస్టిస్ పట్నాయక్ కమిషన్ ఎదుట ఫిర్యాది ఆస్థానాసైతం హాజరుకాలేదని, సివిసి నివేదిక అంశాలు, నిర్ధారణ తనవికావని పట్నాయక్ చెప్పిన అంశాలను ఉటంకించిన వర్మ అకారణంగా బదిలీకావడం సుతరాము ఇష్టపడలేదు. మనసుచంపుకుని చేయడం ఇష్టంలేకనే ఆయన మొత్తం ప్రభుత్వ సర్వీసుకు రాజీనామాచేసారు. అంతేకాకుండా ప్రభుత్వతీరుపై తన అభిప్రాయాన్ని కూడా తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. సిబిఐతో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు హైపవర్ కమిటీ తీసుకున్న నిర్ణయమని నిష్కర్షగా చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆత్మావలోకనం చేసుకోవాల్సిన తరుణమని, నాలుగుదశాబ్దాల సర్వీసులో తనది మచ్చలేని సేవాకాలమని ఆయన చెప్పుకొచ్చారు. వాస్తవానికి జులై 31నే పదవి విరమణ పొందినా సిబిఐ డైరెక్టర్‌కు రెండేళ్ల కాలం ఉన్నందువల్లనే సర్వీసులో కొనసాగుతున్నట్లు చెప్పారు. ఆ పదవీకాలం ఈనెల 31నే ముగుస్తుందని, అందువల్ల కొత్తకొలువు చేపట్టేందుకు పదవీవిరమణ వయసు దాటిపోయిందని నర్మగర్భంగా చెపుతూ తనను పదవీ విరమణ చేసినట్లుగానే భావించాలని వెల్లడించిన తీరు ఆయన ఎంతో కలత చెందినట్లుగానే భావించాలి. సిబిఐ స్వయం ప్రతిపత్తిని పరిరక్షించేందుకు కృషిచేసారనే చెప్పాలి. అత్యున్నతస్థాయిలో వ్యక్తుల అవినీతి, వ్యవస్థల అవినీతిపై దర్యాప్తుజరిపే సంస్థకు స్వతంత్ర ప్రతిపత్తి ఎంతో అవసరమని వర్మ తరచూ చెపుతుంటారు. తనపై విరోధభావం ఏర్పరుచుకున్న వ్యక్తులుచేసిన ఆరోపణలనే ప్రధాన అస్త్రంగా మలుచుకుని తనను బదిలీచేయడం జరిగిందని చెప్పిన వర్మ బయటి ప్రభావం ఒత్తిళ్లు లేకుండా సిబిఐ పనిచేస్తేనే నిబద్ధత తెలుస్తుందని వాదించారు. స్వతంత్ర ప్రతిపత్తికి భంగం వాటిల్లే దిశగా తనను సెలవుపై వెళ్లాలని గత ఏడాది అక్టోబరులో సివిసి జారీచేసిన ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమని అలోక్‌వర్మ చెప్పడం వంటి సంఘటనలు గతంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. సిబిఐ పనితీరు పంజరంలో చిలుకలా ఉందని బొగ్గుగనుల కేసు విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి గుర్తుకువస్తాయి. ఇక ప్రధాన ఆరోపణలుచేసిన ఆస్థానాకు సైతం చిక్కులు తప్పవు. ఆస్థానాకు కల్పించిన తాత్కాలిక ఊరటనుసైతం రద్దు చేసింది. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయకూడదని దర్యాప్తు కొనసాగించాలనే ఆదేశించింది. ఆయనతోపాటు మరికొందరిపై సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు కొట్టివేతకు ఢిల్లీ హైకోర్టు అంగీకరించలేదు. డైరెక్టర్‌వర్మ తనపై దురుద్దేశ్యంతోనే ఆరోపణలు చేసారన్న ఆస్థానా వాదనను పరిగణనలోనికి తీసుకోలేదు. దీనితో ఇపుడు తాత్కాలిక డైరెక్టర్ విధినిర్వహణపైనే అందరికీ ఆసక్తి నెలకొంది. బదిలీలు రద్దు చేసినంతమాత్రాన ఇపుడు సిబిఐ ప్రత్యేకడైరెక్టర్‌పై దర్యాప్తును ఎవరు నిర్వహిస్తారన్నది ప్రశ్నార్థకంగా నిలిచింది. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీచెపుతున్నట్లు రాఫెల్ డీల్ దర్యాప్తునకు ఉపక్రమించినందువల్లనే వర్మను తప్పించారన్న ఆరోపణలకు సిబిఐలో చోటుచేసుకున్న పరిణామాలు మద్దతునిస్తున్నాయని చెప్పకతప్పదు.

సేద్య సంస్కరణలు తీసుకువచ్చి వ్యవసాయరంగ సంక్షోభాన్ని నివారించాలి తప్ప రుణమాఫీ రైతాంగ సమస్యలకు పరిష్కారం కాదు.



వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి

వచ్చే ఎన్నికలు మూడో పానిపట్టు యుద్ధం లాంటివి.



అమిత్‌షా
బిజెపి జాతీయ అధ్యక్షుడు

ప్రజావాక్కు

సాగు నీటికి కటకట

ఆల్మట్టి జలాశయమట్టాన్ని 519.6 నుండి 524.2 మీటర్లకు పెంచేందుకుకర్ణాటక ప్రభుత్వం నిర్ణయించడం, ఇందుకోసం 30వేల కోట్ల నిధులను విడుదల చేయడం అహేతుకం. ఇందువలన తెలుగు రాష్ట్రాలలో కృష్ణాజలాల లభ్యత తగ్గిపోయి వ్యవసాయం, సాగునీరు, తాగునీరుకు తీవ్ర కటకట ఎదురవుతుంది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఆదేశాల ప్రకారం ఆల్మట్టి ఎత్తు 519.6 మీటర్లు వుంటే సరిపోతుంది. అయితే అనధికారికంగా అధిక జలాలను నిల్వ చేసుకునేందుకు ఎత్తు పెంచాలని కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా ఎదిరించాలి. అంతేకాకుండా ఆల్మట్టి జలాశయం పూర్తిగా నిండేవరకు ఆగకుండా, దిగువన ఉన్న రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలకు సరిపోయే విధంగా జూన్ నుండే క్రమబద్ధంగా నీటిని విడుదల ఏసేలా కర్ణాటక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

- సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఈశాన్యంలో మంటలు

కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న ఈశాన్య భారతం మళ్లీ ఆందోళనల బాటపట్టడం బాధాకరం. ఆసియా దేశంలోనే పొడవైన వంతెన నిర్మాణంసహా ఎన్నో అభివృద్ధికార్యక్రమాలతో మిగతా ప్రాంతానికి, ఈశాన్యానికి మధ్య అంతరాలు తగ్గుతున్నవేళ మళ్లీ ఆ ప్రాంతంలో మంటలు రేగడం, 1980ల నాటి పరిస్థితులు పునరావృతమయ్యే సూచనలు పొడచూపడానికి కేంద్రమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇప్పటి అలజడి లోక్‌సభలో ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ బిల్లు ఫలితం. దాని ప్రకారం 2014 వరకు అస్సాం, ఈశాన్య ప్రాంతంలోకి పొరుగు దేశాలనుండి అక్రమంగావలసవచ్చిన ముస్లిమేతరులు, ఆరేళ్లుగాస్థిరనివాసంఉంటేనేభారతీయులుగా గుర్తించబడతారు.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

అధ్వాన్నంగా మారిన రోడ్లు

వరంగల్ రూరల్ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని అంతర్గతరహదారులు గోతులమయమైఅధ్వాన్నంగామారాయి. పరకాల పట్టణ జనాభా సుమారు యాభైవేలకుపైగా ఉంటుంది. 20వార్డులున్నాయి. ప్రతీయేటా వివిధ పన్నుల ద్వారా ప్రజల నుండి కోట్లాది రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి వస్తున్నా రోడ్ల పరిస్థితులలో మార్పు లేదు. పట్టణంలోని ప్రతీ వీధిలో గల సి.సిరోడ్లు రాళ్లు కంకరతేలి గోతులను దర్శనమిస్తున్నాయి.

- కె. సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్‌జిల్లా

ఔషధ ప్రయోగాలు

ఇటీవల తెలుగు రాష్ట్రాలలో ఏటా లక్షల సంఖ్యలో ఔషధ ప్రయోగాలు అడ్డగోలుగా సాగుతున్నవైనం ప్రజలను దిగ్భ్రాంతులను చేసింది. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, విశాఖ, చెన్నై, బెంగళూరు తదితర నగరాలలో ఉన్న కంపెనీలు అన్ని అనుమతులు, నిబంధనలకు తిలోదకాలిచ్చి సాగుతున్న ఔషధ ప్రయోగాల కోసం కావల్సిన మానవ వనరుల సరఫరా కోసం తెలుగు రాష్ట్రాల ప్రజలను దళారుల సాయంతో ఎరవేస్తున్న వైనంపై ఇటీవల వచ్చిన కథనాలు చదివి ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. ప్రజల పేదరికాన్ని ఆధారం చేసుకొని కంపెనీలు ప్రజలపై ఇష్టారాజ్యంగా ప్రయోగాలు చేసి అనంతరం వారు అనారోగ్యానికి గురైతే పట్టించుకోవడం మానేస్తున్నాయి. ఆస్పత్రుల్లో చేరిన రోగులపై కూడా చడీచప్పుడు లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయోగాలు చేస్తున్నారంటే క్షేత్రస్థాయిలో నియంత్రణా చర్యలు శూన్యమని అర్థమవుతోంది.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రజలసంక్షేమం కోసం రైతుబంధు, కంటి వెలుగు, ఆరోగ్య కిట్‌లు, గురుకులాలు లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. వృద్ధులకుఫించన్లు కూడా అందిస్తోంది. అయితే తెలంగాణాలో లక్షలాది మంది వృద్ధులు ఆహారం, ఆవాసాలు లేక ఆదరించే సంతానం లేక జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు. సంతానం లేని వృద్ధులు కూడా ఎందరో ఉన్నారు. వీరికి ఫించన్లు, రేషన్ సరుకులు అందిస్తున్నా ఆలనాపాలనా లేకఅనాథలుగా బతుకుతున్నారు. ఇలాంటి వారి కోసం విస్తృత ప్రాతిపదికన వృద్ధాశ్రమాల ఏర్పాటుకు ప్రభుత్వంశ్రద్ధ చూపాలి. స్వచ్ఛంద సేవాసంస్థలు, సేవాభావం గల ప్రజల దాతల సహాయంతీసుకుంటేనిధులు, నిర్వహణప్రభుత్వానికిభారంగామారవు.

-బి.ఎం.రామరాజు, హైదరాబాద్

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంటుంది. నేటి బాలలే రేపటి పౌరులు. ఇలాంటి మాటలు నాయకుల నోటి నుంచి తరచూ వింటుంటాం. ఆచరణలో మాత్రంసాధ్యం చేయలేకపోతున్నారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకం. మన భవిష్యత్ ఎలా ఉండాలనేది మన చేతుల్లోనే ఉంటుంది అని స్వామివివేకానంద ఎప్పుడో చెప్పారు. చదువుకునే రోజుల్లోనే చక్కని జీవితానికి ప్రణాళికలు వేసుకోవాలి.

-యు.బాలకేశవులు, ప్రకాశంజిల్లా

అగ్రకులాల పేదలకు రిజర్వేషన్లు

రాజ్యాంగంలోని 15వ, 16వ ఆర్టికల్స్ ద్వారా ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాజికవర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. వారి కోసం చేర్చిన పేరానే తీసుకొని ఎకనామికల్లీ వీకర్స్ సెక్షన్స్, పైన పేర్కొన్న వారికి కాకుండా 10 శాతం రిజర్వేషన్లు అంటు కలిపి మిగతా పేరా అంతా యధాతథంగా రాసి 15.6 ఆర్టికల్‌గా పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించాయి. 15వ, 16వ ఆర్టికల్ ద్వారా ఎస్సీ,ఎస్టీ బీసీలకు రాజ్యాంగం ఎలా రిజర్వేషన్లు కల్పించిందో తెలిస్తే అగ్రకుల పేదల రిజర్వేషన్లు కల్పించడం కూడా తెలుస్తుంది.



బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త

ఇటీవల పార్లమెంట్ ఉభయ సభలు ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్లకు (ఎకామికల్లి వీకర్ సెక్షన్స్)కు 10 శాతం రిజర్వేషన్లు ఆమోదించాయి. అగ్రకుల పేదలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజికవర్గాల వారు అగ్రకుల రిజర్వేషన్ల పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ విరుద్ధమని అంటున్నారు. రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా 10 శాతంరిజర్వేషన్లు ప్రవేశపెట్టడం జరుగుతుంది. రాజ్యాంగంలోని 15వ, 16వ ఆర్టికల్స్ ద్వారా ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాజికవర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. వారి కోసం చేర్చిన పేరానే తీసుకొని ఎకనామికల్లి వీకర్స్ సెక్షన్స్, పైన పేర్కొన్న వారికి కాకుండా 10 శాతం రిజర్వేషన్లు అంటు కలిపి మిగతా పేరా అంతా యధాతథంగా రాసి 15.6 ఆర్టికల్‌గా పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించాయి. 15వ, 16వ ఆర్టికల్ ద్వారా ఎస్సీ,ఎస్టీ బీసీలకు రాజ్యాంగం ఎలా రిజర్వేషన్లు కల్పించిందో తెలిస్తే అగ్రకుల పేదల రిజర్వేషన్లు కల్పించడం కూడా తెలుస్తుంది. ఆర్టికల 15ద్వారా రాజ్యాంగం మత, జాతి, వర్గం, కులం, లైంగికత లేదా పుట్టిన ప్రదేశం పేరిట విచక్షణలను నిషేధిస్తుంది. మత, జాతి, కుల, వర్గం, లింగ, జన్మస్థానం కారణంగా రాజ్యం పౌరుల పట్ల వివక్షతను చూపరాదు. మత, జాతి, కుల,వర్గం, లింగ జన్మస్థానం కారణంగా ఏ పౌరుడైనా ఏ విధమైన అనర్హతలకు, బాధ్యతలకు, ప్రతిబంధకాలకు గురి చేయబడరాదు. (ఎ) ప్రత్యేకంగా ప్రజలందరూ ఉపయోగించే షాపులు, హోటళ్లు, విశ్రాంతి, వినోద గృహాలు స్థలాలు అనుభవించుటలో, (బి) సర్వజనుల ఉపయోగార్థం అంకితమైన పాక్షికంగా కానీ, పూర్తిగా కానీ రాజ్యనిధులతో నిర్వహింపబడుతున్న బావులు, చెరువులు, స్నానఘట్టాలు, రహదారులు, విహారస్థలాలు వీటి అనుభవంలో ఏ వ్యక్తిని అభ్యంతర పరచరాదు. అయినప్పటికీ ఈ ఆర్టికల్‌లోని అంశాలు ఏవీ స్త్రీలకు, పసివారి సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణలను ఏర్పరుచుటలో రాజ్యానికి ఉన్న అధికారానికి అడ్డురావు. ఈ ఆర్టికల్‌లోని అంశాలు ఏవీ ఆర్టికల్ 29క్లాజ్ (2)లోని అంశాలు షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి, సాంఘింగాను, విద్యలోను వెనుకబడిన ఇతర తరగతుల వారికి ప్రత్యేక రక్షణలను ఏర్పర్చడానికి రాజ్యానికి ఉన్న అధికారానికి అడ్డురావు. పైన ఉదహరించిన అంశాలు ఏవీ షెడ్యూల్ కులాల వారికి, షెడ్యూల్డ్ తరగతుల వారికి, వెనుకబడిన తరగతుల వారికి విద్యావకాశాలలో కల్పించు రక్షణలను ప్రైవేట్ విద్యాసంస్థలలో, అవి ప్రభుత్వం చేత సహాయం పొందుతున్న లేక పొందినవైనా, ఏర్పరచుటలో రాజ్యానికి ఉన్న అధికారానికి అడ్డురావు. అయితే ఈ అధికారం అల్పసంఖ్యాక వర్గాలు ఏర్పరుచుకొను సంస్థలకు వర్తించదు. 15 ఆర్టికల్‌లోని 4వ పాయింట్ (15.4) అనుసరించి బీసీలకు రిజర్వేషన్లు, ప్రత్యేక పథకాలు మొదలైన వాటికి రక్షణ కల్పించడం జరిగింది. (15.4ఎ) అనుసరించి ఎస్సీలకు, ఎస్టీలకు ఉద్యోగాల్లో ప్రమోషన్లు కూడా రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఆర్టికల్ 46 ఇందుకు ప్రాతిపదికనిచ్చింది. ఈ విధంగా చూసినప్పుడు ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకం అని చెప్పడం రాజ్యాంగ విరుద్ధం. అది ఒక మతం పట్ల వివక్షత చూపడమే అవుతుంది. ఈ 5వ పేరాలో ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్ అదర్ ద్యాన్ ఎబౌ సెక్షన్స్ అని జోడించి 15.6వ పేరాగా రాజ్యాంగంలో చేర్చడాన్ని ఉభయసభలు ఆమోదించాయి. అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ ఇ గ్రూపు ముస్లిం పేదలను 12 శాతం పెంచడానికి 15.7 ఆర్టికల్ చేర్చి 9వ షెడ్యూల్లో కూడా చేర్చవచ్చు. అలాగే షెడ్యూల్డు తెగలకు 10 శాతం పెంచడానికి కూడా ఇలాగే చేయవచ్చు. పార్లమెంట్ ఆమోదించవచ్చు. మహిళలకు బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించడంలో విద్యా ఉద్యోగ రంగాల్లోరిజర్వేషన్లు పెంచడంలో ఈ ఆర్టికల్ 29,39,21బి,169 9వ షెడ్యూలు 371డి మొదలైన ఆర్టికల్స్‌లో చేర్చితే సరిపోతుంది. అయితే 70ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా 52 శాతం జనాభా గల బీసీలకు మంత్రిత్వశాఖ లేకపోవడం శోషనీయం.

ఆర్టికల్ 15(న) చారిత్రక ప్రాధాన్యత

1932లో కమ్యూనల్ అవార్డు స్థానంలో గాంధీ,అంబేద్కర్‌ల మధ్య జరిగిన చర్చలతో పూణా ఒప్పందం ద్వారా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. అప్పటి నుండే బీసీ రిజర్వేషన్లు రావలసి ఉండగా స్వాతంత్ర్యం త్వరలో వస్తుంది. రాజ్యాంగంలో పొందుపరుస్తాం అని మభ్యపెట్టి ఉద్యమాలు చేయకుండా కాంగ్రెస్ నాయకత్వం జోకొట్టింది. స్వాతంత్ర్యం వచ్చిన 70ఏళ్ల తర్వాత నేటికి ప్రవేశపెట్టింది. ఉద్యోగరంగంలో 1993 నుంచి విద్యారంగంలో 1992 నుంచి 27 శాతం ప్రవేశపెడితే 7 శాతం 11 మేరకే అమలవుతున్నాయి. రాజ్యాంగం ద్వారా సాధించిన చైతన్యం ప్రభుత్వం, బీసీ సామాజికవర్గాలు కలిగించలేకపోయాయి. అందువల్ల 50 శాతం రిజర్వేషన్ల వర్గాలకు ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అవసరం మొత్తం రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. పెరియార్ రామస్వామి నాయకత్వంలో పెద్దఎత్తున ఉద్యమం జరగడంతో బీసీలకు రిజర్వేషన్లను రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. మొదటి రాజ్యాంగం సవరణ ద్వారా 15(న) ఆర్టికల్ క్లాజ్, చేర్చడంలో 9వ షెడ్యూల్‌లో 76 రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చడంలో తమిళనాడు రిజర్వేషన్ ఉద్యమాలు ద్రవిడకజగం, డిఎంకే, అన్నాడిఎంకే, దక్షిణాది రాష్ట్రాల ఉద్యమాల ప్రభావం ఎంతో ఉంది. ముఖ్యంగా జస్టిస్ పార్టీ, అదే ఆ తర్వాత పేరు మార్చుకుని ద్రవిడకజగంగా కొనసాగిన ఉద్యమానికి పెరియార్ రామస్వామి నాయకర్ నాయకత్వం అందించారు. అలా రిజర్వేషన్లను న్యాయస్థానం ద్వారా అడ్డుకోకుండా చేయడంలో పెరియార్‌రామస్వామి నాయకత్వంలో సాగిన ఉద్యమాల ప్రభావం ఎంతో ఉంది. ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు సరిగ్గా అమలు జరిగితే సుప్రీంకోర్టు పరిమితిలో పేర్కొన్నట్లు కనీసం 50 శాతం మేరకు రిజర్వేషన్ల ద్వారా బీసీ, ఎస్సీ,ఎస్టీ సామాజికవర్గాలు అన్ని రంగాల్లో అన్ని స్థాయిల్లో ఉండాలి. దీనికి అదనంగా జనరల్ కేటగిరిలో ఎన్నికైన బీసీ, ఎస్సీ,ఎస్టీల నుండి కనీసంఆరుశాతం ఎంపికైనా మొత్తం 56-60 శాతం ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యావంతులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల నుండి ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రభుత్వసంస్థల్లో ఈ మేరకు బ్యాక్‌లాగ్ పోస్టులు, సూపర్ న్యూమరీగా సృష్టించి నింపడం అవసరం. రిటైరైన పోస్టులను అనుసరించి వాటిని క్రమబద్ధీకరించవచ్చు. ప్రైవేట్ రంగంలో కూడారిజర్వేషన్లు తప్పనిసరి అందుకోవడానికి మూడు మార్గాలు. ఇలా భారత రాజ్యాంగంలో అంబేద్కర్ తర్వాత రిజర్వేషన్ల రక్షణ కోసం పకడ్బందీగా అమలు జరపడానికి తమిళనాడు ఉద్యమాలు, పెరియార్ రామస్వామి నాయకుల కృషి మరువలేనిది. ఆ తర్వాత రాంమనోహర్ లోహియా, బి.పి మండల్‌ల కృషి ముందుకు సాగింది. ●


బంగ్లాదేశ్‌లో ముగిసిన ఎన్నికల తంతు



సముద్రాల వి.కె

ప్రజాస్వామ్యానికి ఎన్నికలే ఊపిరి. ఎక్కడైతే ఎన్నికలు స్వతంత్రంగా, శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహింపబడతాయో అక్కడ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. ప్రతిపక్షాలను, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే గొంతుకలను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతాయో అక్కడ నిరంకుశత్వం రాజ్యమేలుతుంది. ఇరవై ఒకటవప్రపంచ రాజకీయ చిత్రాన్ని సమగ్రంగా పరిశీలించినట్లయితే ఆయా దేశాల్లో రాజకీయ చైతన్యం మరింత పెరుగుతూ ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను నిర్దేశించటం జరుగుతుంది. ముఖ్యంగా భారత ఉపఖండంలో ఆయాదేశాల అంతర్గత రాజకీయాల ప్రభావం వాటికి ఆనుకొని ఉన్న సరిహద్దు దేశాలపై ప్రభావం అధికంగా ఉంటుంది. గత నెల జరిగి నటువంటి బంగ్లాదేశ్ ఎన్నికలను కూడా ఈ కోణంలో నుండి చూడాల్సి ఉంది. ఎన్నో ఆరోపణలు, సంఘటనలు, అల్లర్లు, ఉద్రిక్తతలనడుమ బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగటం దురదృష్టకరం. ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లర్లలో సుమారు 17మంది మరణించడం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదం. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. ప్రజలే న్యాయనిర్ణేతలుగా జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ పాలకులు ఎవరనేది నిర్ణయించాల్సి ఉంటుంది. సరిహద్దు దేశమైన బంగ్లాదేశ్‌లో రాజకీయస్థిరత్వం అనేది కేవలం ఆ దేశానికేకాక దానికి ఆనుకొనిఉన్న పశ్చిమ బంగాల్, ఈశాన్య భారత రాష్ట్రాలకు ముఖ్యమైంది. ఆర్థికంగా ఈ మధ్యకాలంలో నూతన ఉత్తేజంతో బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థ పరుగులు పెడుతున్నా వ్యవస్థలో భాగంగా ఉన్నటువంటి కొన్ని సమస్యలు నూతన సవాలు విసురుతున్నాయి. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా ఎన్నికలేవి జరిగినా అవి ఎంత స్వేచ్ఛగా జరిగాయనేది ప్రజాస్వామ్య వాదులను తొలిచేస్తున్న ప్రశ్న. కొన్ని సంవత్సరాలుగా అందరిని ఆశ్చర్యపరిచే వృద్ధి రేట్లను నమోదు చేస్తూ మానవాభివృద్ధి సూచీలల్లో కూడా బంగ్లాదేశ్ దూసుకెళ్లడం మంచి పరిణామం. ఒకవైపు మత చాంధసవాదం అనే జబ్బు పట్టి పీడిస్తున్నా ఆర్థిక సామాజిక రంగాల్లో బంగ్లాదేశ్ ను నూతన దిశలో పరుగులు పెట్టించడంలో ప్రధానిగా షేక్ హసీనా చేసిన కృషి విలువలేనిది. 2008లో రూపొందించు కున్న విజన్2021లో భాగంగా చేస్తున్నటువంటిసంస్కరణలు మంచి ఫలితాలను అందిస్తున్నాయనడంలో సందేహం లేదు. అధికశాతంగా ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమలకు ఇచ్చినటు వంటి రాయితీల మూలంగా అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ వస్త్ర ఎగుమతులకు మంచి గిరాకీ ఏర్పడింది. ఏ దేశమైన ఆర్థిక ప్రగతి కోసం ఒకటే రంగాన్ని నమ్ముకోవటం ప్రమాదకరం. ఈ విషయం గ్రహించిన అక్కడి పాలక పక్షాలు భారత్ వలే బంగ్లాదేశ్‌ను కూడా ఐటీ ఎగుమతులకు గమ్యస్థానంగా మార్చాలని చేస్తున్న ప్రయత్నాల వల్ల రానున్న కాలంలో ఆ దేశం ఐటీరంగంలో దూసుకుపోవటం ఖాయంగాఅనిపిస్తుంది. భారత్‌పట్ల సానుకూల వైఖరితో ఉండే షేక్ హసీనా నాయకత్వంలోని ఆవామీలీగ్ తిరిగి అధికారంలోకి రావటం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌ల బంధం మరింత బలపడేవీలుంది. దేశంలోనే కాక అంతర్జాతీయంగా ఎన్నో ఆరోపణల నడుమ జరిగిన ఎన్నికలు కావడం మూలాన ఈ విషయం అనేక వేదికల మీద చర్చనీయాంశమైంది. ప్రతిపక్షాల నోరునొక్కి, అసమ్మతివాదులను జైళ్లలో పెట్టి జరిపించిన ఎన్నికలుగా అనేక మంది వీటిని భావిస్తున్నారు. ఆర్థిక వృద్ధిని, భద్రతా పరమైన కారణాలను చూపి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూడటం సాధారణ అంశమే అయినా ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం తన గుప్పిట్లో పెట్టుకొని ఎన్నికల్లో నెగ్గాలని చూడటం నిరంకుశత్వానికి ఏమాత్రం తీసిపోదు. సౌదీ అరేబియా అండతో అక్కడ నుంచి అందుతున్నటువంటి నిధులతో బంగ్లాదేశ్‌లోని ఇస్లామిక్ ఉగ్రమూకలు ఆ దేశాన్ని అస్థిరపరచాలని ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తూ వస్తున్నారు. షేక్ హసీనా నాయకత్వంలో ఉగ్రవాద కార్యకలాపాలు కొంతవరకు తగ్గాయనే చెప్పవచ్చు. పరిశ్రమలకి తగినన్ని ప్రోత్సాహకాలు ఇవ్వటం ద్వారా వాటి ఏర్పాటుకి మంచి వాతావరణాన్ని ఏర్పరచి నిరుద్యోగ సమస్యను రూపుమాపటం ద్వారా యువత తీవ్రవాదం పట్ల అంత ఆకర్షితులు కాలేదు. వస్త్ర పరిశ్రమ బాగా అభివృద్ధి చెందినా సరైన రవాణా వ్యవస్థ లేక అక్కడి పరిశ్రమలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. చైనా సహకారంతో నిర్మిస్తున్నటువంటి పద్మా బ్రిడ్జిద్వారా అక్కడి రవాణా సౌకర్యాలు మెరుగుపడే వీలుంది. చౌకగా మానవ వనరులు దొరుకుతున్నందువల్ల వస్త్ర ఎగుమతుల్లో బంగ్లాదేశ్‌కు పోటీ లేని పరిస్థితి నెలకొంది. రానున్న కాలంలో పరిశ్రమలు ఆటోమేషన్ వైపుగా కదిలే అవకాశాలు ఉండటంతో తమ కార్యకలాపాలని మరింత విస్తృతపరచుకోవాలని అక్కడి ప్రభుత్వం భావిస్తుంది. ఇందులో భాగంగానే డిజిటల్ బంగ్లాదేశ్ కార్యక్రమంతో బంగ్లాదేశ్‌ను ఐటి వైపుగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి. డిజిటల్ బంగ్లాదేశ్ కార్యక్రమంతో బంగ్లాదేశ్‌లో ఐటికి కొత్త ఊపు తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందుకు భారత్ సహాయకారిగా ఉండగలదు. ఇన్ని సానుకూలతల నడుమ ఆర్థిక అసమానతలు అక్కడి వ్యవస్థకు సవాలు విసురుతున్నాయి. వృద్ధిరేటు పెరుగుతున్న దాని తాలూకు ప్రతిఫలాలనేవి సమాజంలోని అందరికి అందకపోవటంతో అసమానతలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో చేస్తున్నటువంటి సంస్కరణలతో అక్కడి వారిలో ఉద్యోగ అభద్రత అనేది తారాస్థాయిలో ఉంది. విజన్ 2021లో భాగంగా ఉన్నటువంటి ప్రజాస్వామ్య పరిరక్షణ అనే నినాదానికి అక్కడి పాలక పక్షాలు కట్టుబడాల్సి ఉంది. డిజిటల్ భద్రత యాక్ట్ పేరుతో ప్రభుత్వ విధానాలని వ్యతిరేకించే వారిని అరెస్టుల పేరుతో వారి నోళ్లు మూయించడమో, జర్నలిస్టులని వేధించడమో జరుగుతుంది. ఎన్నికల సందర్భంగా ఈ ధోరణి మరింత పెరిగిపోయింది. పోటీ కేవలం షేక్ హసీనా నాయకత్వంలోని ఆవామీలీగ్ కమల్‌హుస్ నాయకత్వంలోని జాతీయఐక్యఫ్రంట్‌ల మధ్యే జరిగినా మొదటి నుండి ఎన్నికల తంతును గమనించినవారికి షేక్‌హసీనా విజయం నల్లేరు మీద నడకగానేభావించారు. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకురాలైన ఖలీదా జియా అవినీతి ఆరోపణలపై జైలుకు వెళ్లడంతో ఎన్నికల ఫలితాలపై అనేకమంది ముందుగానే ఒక అంచనాకు వచ్చారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్ష పార్టీలకు కూడా ఒక చెంపపెట్టు లాంటివి. ఇస్లామిక్ ఛాందసవాదాన్ని పెంచి పోషించే పార్టీలు అయిన ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ, జమాత్-ఇ-ఇస్లామి వంటి పార్టీలు తమ పాత పద్ధతులకు స్వస్తిచెప్పాల్సి ఉంది. చదువుకున్న యువత పెరుగుతున్న మతం పేరుతోరాబట్టుకునే సంస్కృతికి చరమగీతంపాడాలి. ●







వార్తల్లోని వ్యక్తి

ముగ్గురూ 'విప్లవ నాయకులే'!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

తెలుగులో 'బయోపిక్' (జీవిత చరిత్ర) 'మహానటి' సావిత్రితోనే మొదలు కాలేదు! అంతకుపూర్వం 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం, మన్యం విప్లవకారుడు అల్లూరి సీతారామరాజుల జీవిత చరిత్రలు చలన చిత్రాలుగా వచ్చాయి. కాగా, 'మహానటి' సావిత్రి మూడవ 'బయోపిక్' 'మహానటి' పాత్రను తమిళనటి కీర్తి సురేష్ అద్భుతంగా నటించింది. అందువల్లనే, ఆమెకు విజయవాడ సన్మానసభలో 'అభినవసావిత్రి' అన్న బిరుదిచ్చాం. ఇప్పుడు 'విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు' ఎన్.టి.ఆర్ బయోపిక్ ప్రపంచమంతటా విజయవంతంగా నడుస్తున్నది.

'ఆంధ్రకేసరి' చిత్రాన్ని ఆయన తమ్ముని మనుమడు విజయ చందర్ తానే తాతగారి పాత్రను ధరించి, నిర్మించగా 'అల్లూరి సీతారామరాజు' చిత్రాన్ని హీరోకృష్ణ నిర్మించి తానే ఆ మహావీరుని పాత్ర ధరించారు. ఇప్పుడు ఎన్.టి.ఆర్ బయోపిక్‌ను ఆయన కుమారుడు నందమూరి బాలకృష్ణ నిర్మించి, తానే తండ్రి పాత్రను అద్భుతంగా, యథావాస్తవంగా నటించారు.

మరికొన్ని బయోపిక్‌లు

ఇవేకాదు- తెలుగులో ఇంకా కొన్ని అద్భుత జీవిత చరిత్రలు చలన చిత్రాలుగా రానున్నాయి. రాయలసీమకు చెందిన మరో మహావీరుడు' ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' చిత్రం నిర్మాణంలో వున్నది. ఆ మహావీరుని పాత్రను మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారు. అలాగే విశిష్ట రాజకీయవేత్త, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి జీవిత చరిత్ర ఫిబ్రవరి 8వ తేదీన విడుదల కానున్నది. రాజశేఖర రెడ్డి పాత్రను మళయాళ మహానటుడు మమ్ముట్టి నటించారు. ఆ క్రితం రోజునే -ఫిబ్రవరి 7వ తేదీన- ఎన్.టి.ఆర్. జీవిత చిత్రం 'కథానాయకుడు'కు పొడిగింపుగా (రెండవ భాగం) 'మహానాయకుడు' విడుదలకానున్నది. కాగా, వివాదాస్పద చిత్రనిర్మాత, దర్శకుడు రామ్‌గోపాలవర్మ దర్శకత్వంలో 'లక్ష్మీస్ ఎన్.టి.ఆర్' చిత్రం సహజంగానే ఎన్.టి.ఆర్. జీవితంలోని చివరి ఘట్టాలను చూపించబోతున్నది. ఇక, గంధర్వగాయకుడు ఘంటసాల జీవిత చరిత్ర కూడా నిర్మాణాలోచనలో వున్నట్టు వినికిడి.

'ఆంధ్రకేసరి' అల్లూరి ఎన్.టి.ఆర్- వీరి ముగ్గురివీ విభిన్న మనస్తత్వాలైనా, ముగ్గురిలోను ఒక సామ్యం వున్నది. ముగ్గురివీ విప్లవ భావాలే. వీరిలో అల్లూరి విప్లవనాయకుడే. ఆ మన్యం వీరుడు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి, వారిపైఏకంగా సాయుధపోరాటానికే ఉద్యమించి, తన 27వయేటనే (1897-1923) ఆముష్కర ప్రభుత్వ తుపాకీ గుండ్లకే బలి అయినాడు. ఇక, టంగుటూరి ప్రకాశం అయితే ఆనాటి బ్రిటిష్ తుపాకులకు తన గుండెను చూపించి, కాల్చుకొమ్మని సవాల్ చేశాడు! అంతేకాదు- మహాత్మాగాంధీ అభీష్టాన్ని ధిక్కరించి, అప్పటి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైనాడు. ఒక ఘట్టంలో కేంద్రాన్నే ధిక్కరించారు. ఇక, ఎన్.టి.ఆర్ సరేసరి-' కేంద్రమే మిధ్య' అన్నారు. గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లు, ఆ పదవులను రద్దు చేయాలన్నారు. ఆయన ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. తన మాటేమాట. ఎవ్వరి మాటను లెక్కచేయని స్వతంత్ర వ్యక్తిత్వం. సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగంలో సాయంత్రానికల్లా రిజిస్ట్రార్ గారి 'మామూళ్లు' సీటువద్దకే వచ్చే అవినీతి పద్ధతిని రోసి, అలాంటి ఉద్యోగానికే రాజీనామా చేసిన నీతిమంతుడు. ఆయన ధిక్కారవైఖరిని సహించలేక, ప్రధాని ఇందిరాగాంధీ గవర్నర్ రామ్‌లాల్ ద్వారా ఆయనను ముఖ్యమంత్రి పదవీచ్యుతుని చేస్తే, ప్రధానినే లొంగదీసి, పదవిలో పునఃప్రతిష్ఠుడైన ధీరోదాత్తుడు.

ఆయన చరిత్రే చరిత్ర!

ఇక, సినీనటుడుగా ఆయన చరిత్రే చరిత్ర. వెండితెరపై అందాల రాముడు, వెండితెర శ్రీకృష్ణుడు మొదలైన పౌరాణిక పాత్రలేకాకుండా, రావణుడు, దుర్యోధనుడు వంటి నెగెటివ్ పాత్రల నటనలో కూడా తనకుతానే సాటి అనిపించుకున్న మహానటుడు! ఆయన నిజజీవితమే ఒక 'సినిమా కథ' అది సినిమాగా తెరకెక్కితే దాన్ని మించిన 'బయోపిక్' ఏముంటుంది? తండ్రి 'సినిమా కథ'ను సినిమాగా తీసి, అందులో తానే తండ్రిగా నటించిన నందమూరి బాలకృష్ణ జీవితం ధన్యం. ●

భోగభాగ్యాలను తెచ్చే భోగి





భోగి: భోగిమంట భోగాలను ఇచ్చేది కనుక భోగిపండుగ భోగాలను కోరుకునేవారు అగ్నిని పూజించాలి. ఆరోగ్యాన్ని సూర్యుడు, ఐశ్వర్యాన్ని అగ్నిదేవుడు ఇస్తారని ఋషివాక్యం. రేగిపళ్లు పోసి పిల్లలను దీవించడం వెనుక రేగిచెట్టు విష్ణువుకు ప్రీతి. సంక్రాంతి విష్ణువు పండుగ. ఆ రోజు భోగిపళ్ల పేరుతో రేగిపళ్లు పోసి పిల్లలను దీవిస్తారు. గొబ్బిళ్లు పెట్టడమంటే భూదేవిని పూజించడం. ఈరోజునే కదా భూమి ఉద్ధరించినది.

రైతు ఇంట ఏ మూల చూసినా ధాన్యంతో నిండిన గుమ్మాలు కనిపిస్తుంటాయి. నగరాల్లో మనకు కనిపించేది పతంగుల హడావుడి మాత్రమే. ఈ మధ్యగా కొత్తగా ముగ్గుల పోటీలు ప్రారంభమయ్యాయి. కొత్త అల్లుళ్ల రాకతో మరదళ్లు చేసే హంగామా, పిల్లలకు భోగిపళ్లు, యువకులకు గాలిపటాలు, అమ్మమ్మలు, నానమ్మలకు అరిసెలు, చక్కిలాలతో చేతినిండా పనే పని.

సంక్రాంతి నెలరోజుల పండగ. ధనుర్మాసం మొదలయినప్పటి నుండే ప్రతి ఇల్లు సంక్రాంతి శోభ సంతరించుకుంటుంది. సినీ రంగానికి ఇది సెంటిమెంటు పండగ. బాగా కలిసొచ్చే పండగ కూడా. "సంక్రాంతి" అంటే మారడం అని అర్థం. దీనినే సంక్రమణమని కూడా అంటారు. పుష్యమాసంలో, హేమంత రుతువులో వచ్చే మకరసంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. మకర సంక్రాంతి రోజున సూర్యుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడు. ఈ రోజు నుండి స్వర్గద్వారాలు తెరిచి ఉంటాయట. సంక్రాంతి ప్రాధాన్యం భిన్నత్వంలో ఏకత్వం అనేది సంక్రాంతికి సరిగ్గా సరిపోతుంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో సంక్రాంతి, తమిళనాడులో పొంగల్, మహారాష్ట్ర, గుజరాత్‌లో మకర్ సంక్రాంతి, పంజాబ్, హర్యానాలో లోరీ అని పిలుస్తారు. పంట చేతికొచ్చిన శుభ సందర్భంలో రైతులు ఈ పండగను జరుపుకుంటారు. సంక్రాంతిని పెద్ద పండగ అని పిలుస్తారు. నెల రోజులు కాకపోయినా మూడు రోజులు తప్పని సరిగా జరుపుకుంటారు. మొదటి రోజు భోగి. సూర్యునికి ఇష్టమైన పండగ. తెల్లవారకముందే లేచి పనికిరాని సామాన్లతో భోగిమంటలు వేస్తారు. చలిని వదిలించుకోవటానికి కొందరు, కొత్త సంవత్సరం కొత్త సామాన్లతో ప్రారంభించాలని మరికొందరు చెప్తుంటారు. సాయంత్రం పూట చిన్న పిల్లలకు భోగిపళ్లు పోస్తారు. బొమ్మలకొలువు పేరుస్తారు. రేగుపళ్లు, చెరుకుముక్కలు, కాసిన్ని బియ్యం, పచ్చి సెనక్కాయలు, పూలు, చిల్లర నాణాలు కలిపి బంగారు ఆభరణంతో పిల్లల తలపై పోస్తారు. భోగిపళ్లు పిల్లలను దృష్టి దోషం నుండి కాపాడతాయి. పేరంటానికి వచ్చిన ముత్తయి దువులంతా భోగిపళ్లు పోసి చిట్టి ముత్తయిదువు లను ఆశీర్వదిస్తారు. ముత్తయిదువులకు తాంబూలం ఇచ్చి యథాశక్తిగా గౌరవిస్తారు. భోగి నాడు గోదాదేవి కళ్యాణం అన్ని దేవాలయాల్లో జరిపిస్తారు. నెలరోజులుగా రోజుకొక్క పాశురం చొప్పున పాడిన ఆండాళ్ (గోదాదేవి) భగవంతునిలో ఐక్యమయిన రోజిది.

రెండవ రోజు సంక్రాంతి. ధనుర్మాసం మొద లయినప్పటి నుండి రోజూ వాకిట్లో పెట్టిన గొబ్బె మ్మలను, ఏరునుగ్గుల(పొలాల్లో దొరికే పిడకలు) పై కొత్త కుండలో పాలు పొంగిస్తారు. పాలు పొంగిన తరువాత కొత్త బియ్యంతో పొంగలి చేసి చిక్కుడు ఆకుల్లో సూర్యునికి నివేదిస్తారు. సంక్రాంతి నోము నోచుకుంటారు. పెద్దవాళ్లు, కుండలు, చిన్నపిల్లలు గురుగులు పెట్టి వాటిని చక్కగా అలంకరించి, అందులో నువ్వుల లడ్డూలు మొదలైనవి వేసి అమ్మవారి దగ్గరుంచి నోము నోచుకుంటారు. ప్రస్తుతం కుండల స్థానంలో రకరకాల ఆధునిక వస్తువులు వచ్చి చేరాయి. సాయంత్రం అందరినీ పేరంటానికి పిలిచి వాటిని వాయనంగా ఇస్తారు. ఈ రోజు పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. బూడిద గుమ్మడికాయను దానం చేయాలి. గోదానం చేస్తే స్వర్గలోకం లభిస్తుందని పండితుల అభి ప్రాయం. "అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికీ దండం పెట్టు" అని ఆడిస్తూ వచ్చే గంగి రెద్దులవాళ్లు ఈ పండగకి ప్రత్యేక ఆకర్షణ. పిల్లలు ఇచ్చే కానుకలు తీసుకుని గంగిరెద్దులు తలలూపుతుంటే పిల్లల కేరింతలు పండగ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. "హరిలో రంగ హరి" అంటూ వీధి వీధిలో తిరిగే హరిదాసులు ఈ పండగకు కొత్త ఆకర్షణగా నిలుస్తారు. తలపై అక్షయపాత్ర, నుదుట తిరుమణి పట్టెలు, కాళ్లకు కంచుగజ్జెలు, చిరుతలు కొడుతూ కనిపించే హరిదాసులను నగరాల్లో చూడటం కొంచెం కష్టమే. ఇంటి ముందర చక్కని ముగ్గులు వేసి, గొబ్బిళ్లు పెట్టి హరిని కీర్తించేవాళ్లు సాక్షాత్ శ్రీకృష్ణుడు హరిదాసు రూపంలో వస్తారని నమ్ముతారు. ఉత్తరాయణ కాలం దేవతలకు ఇష్టమైన కాలం. ఉత్తరాయణం ప్రారంభమైన సంక్రాంతినాడు చేసే దానాలు సర్వ శ్రేష్ఠమైనవి. ధాన్యం, పండ్లు, విసన కర్ర, వస్త్రం, కా యగూరలు, దుంపలు, నువ్వులు దానం చేయవచ్చు. మూడవ రోజు కనుమ. ఇది పూర్తిగా వ్యవసాయ దారులకు సంబంధించింది. పశువులకు శుభాకాంక్షలు తెలియజేసేది కనుమ పండగ. కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు కోళ్ల పందాలు నిర్వహిస్తారు. కోళ్లపందాల మోజు ఇప్పటి క్రికెట్ ఫీవర్‌తో పోల్చవచ్చు. అంతగా ప్రాధాన్యం ఉంది కోళ్లపందేలకి. కోళ్ల పందెం పేరుతో కొన్ని కోట్లు చేతులు మారుతాయంటే వీటి ప్రత్యేకతను అర్థం చేసుకోవచ్చు. కనుమ రోజు మినుములు తప్పనిసరిగా తినాలనేది శాస్త్రం. కనుక ప్రతి ఒక్కరు ఈరోజు మినుప గారెలు చేస్తారు. మరుసటి రోజు ముక్కనుమ. దక్షిణ భారతదేశంలో సంక్రాంతిని మూడు రోజులు జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రెండో రోజు అంటే "లోరీ" (సంక్రాంతి) మాత్రమే జరుపుకోవటం ఆచారంగా వస్తోంది. మాంసాహారులు కనుమనాడు ఇష్టమైన మాంసాహారంతో విందుభోజనం చేస్తారు. శాకా హారులు మినుములతో చేసిన వంటకాలు చేసు కుంటారు. మినుములో అధిక మాంసకృత్తులు ఉండటంవల్ల కనుమనాడు మినుములు తినాలన్న నియమం పెట్టారేమో! "కనుమనాడు కాకి కూడా ప్రయాణం చెయ్యద"ని సామెత. కనుమ నాడు ప్రయాణాలు చేయడం శుభాలను కలిగించదని నమ్ముతారు. కనుమనాడు అందరి వాకిళ్లలో రథం ముగ్గులు కనువిందు చేస్తాయి. తెలంగాణ ప్రాంతంలో భోగినాడు చేసిన నువ్వుల రొట్టెలు తిని, పసుపు రంగు దుస్తులు ధరించి, ఉదయమే ముగ్గులు వేయడం ఆచారం. సంక్రాంతి ముగ్గుల ప్రత్యేకత నేలను చదును చేసి శుభ్రంగా అలికిన ప్రదేశం నిర్మలమైన ఆకాశానికి గుర్తు. చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గడులలో వేసే ముగ్గు ఖగోళంలో జరుగుతున్న మార్పులకు గుర్తు. గడుల మధ్య పెట్టే చిన్న చుక్క సూర్యునికి సంకేతం. విల్లు ఆకారంలో వేసే ముగ్గు పునర్వసు నక్షత్రానికి, పుష్పం పుష్యమీ నక్షత్రానికి, పాము ఆకారం ఆశ్లేషకు, మేక, ఎద్దు, పీత, సింహం మొదలైనవి మేషం, వృషభం, మిథునం, కర్కాటక రాసులకూ, తొమ్మిది గడుల ముగ్గు నవగ్రహాలకు సంకేతాలుగా భావిస్తారు. పండగల పరమార్థం ఏమైనప్పటికీ పండగల పేరుతో ఆచరించే ఆచారాలు, సంప్రదాయాలు వాతావరణ పరిస్థితులకు తగినట్లు మార్పు చెందే వారికి చక్కని ఆరోగ్యాన్ని, సిరిసంపదలను కలిగిస్తాయని చెప్పవచ్చు. సంక్రాంతి నెల రోజులు అతివలకు చక్కటి వ్యాయామాన్ని కలిగిస్తుంది. ❐

> 'సంక్రాంతి'
> రైతుల పండగ.. పిల్లల పండగ.. స్త్రీల పండగ... ఒకరికనేమిటి అన్ని వర్గాల వారిని అలరించే పండగ సంక్రాంతి. ప్రకృతి అంతా కొత్త అందాలను సంతరించుకుని పచ్చగా కళకళలాడుతుంటుంది. పొద్దున్నే మంచు దుప్పటి కప్పుకున్న పల్లెటూళ్ల పట్టణాలను రా... రమ్మని పిలుస్తున్నట్లుంటాయి.



గర్భిణులు.. ఆస్తమా సమస్యలు



ఆస్తమా అనేది గ్రీకు పదం. ఆయాసపడడం అని దీని అర్థం. ఆస్తమా అనేది క్రానిక్‌లంగ్ డిసీజ్. శ్వాసకోనాలు, నాళికలు తీవ్రంగా స్పందించి ముడుచుకొనిపోవడం వల్ల శ్వాస ఆడక ఇబ్బంది పడడాన్ని ఆస్తమాగా వ్యవహరిస్తారు. 1/3 కేసుల్లో ఎక్కువుగా ఆస్తమా బాధి తులే 4-8% నుంచి గర్భిణీ స్త్రీలు ఆస్తమాతో బాధపడుతున్నారు.

కారణాలు: ఆస్తమా రావడానికి 30% ముఖ్యమైన కారణం ఎలర్జీలు, దుమ్ము, ధూళి, పూల పుప్పొడిలు, పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండడం, వాతావరణంలోని మార్పులు, పొల్యూషన్, ఘాటైన వస్తువులు సెంట్స్, కొన్ని రకాల మందులు (ఆస్పిరిన్) కొన్ని రకాల ఆహారపదార్థాల వల్ల పాలు, గుడ్లు, సోయ, చేపలు, సలాడ్స్, గింజలు, నట్స్, (ప్రిజర్వేటివ్స్ వున్న ఆహార పదార్థాలు, టిన్డ్‌ఫుడ్, జంక్ ఫుడ్, ఆవుపాలు) మానసిక కారణాలు (ఆందోళన, కోపం, స్ట్రెయిన్ ఏడ్వడం, హిస్టీరియా,) ఎమోషన్స్, రాత్రిళ్లు నిద్ర మేల్కోవడం హై ఫీవర్ ఇన్ఫెక్షన్స్ (బాక్టీరియా, వైరస్, ఫంగస్) అనువరిశిక ఇతర అనారోగ్య సమస్యల వల్ల గర్భిణీల్లో ఆస్థ్మా, వ్యాధి రావడాని హేతువులవుతాయి.

రకాలు: కారణాలను బట్టి ఆస్థ్మాని ఆరు విధాలుగా వ్యవహరిస్తారు. 1) ఎలర్జిక్ ఆస్తమా2) ఆక్యుపేషనల్ ఆస్తమా: కొన్ని వృత్తి, ఉద్యోగాల్లో చేసేవారికి వస్తుంది. 3) నాక్టర్నల్ ఆస్తమా రాత్రిళ్లు తరుచుగా రావడం 4) ఇన్ఫెక్టివ్ ఆస్తమా సూక్ష్మ జీవుల వల్ల (బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్) వచ్చే ఆస్తమా 5) కార్డియక్ ఆస్తమా గుండె జబ్బులున్న వారిలో, వివిధ వ్యాధుల్లో గుండె పెరిగి పెద్దదైనపుడు కలిగే ఆస్తమా6) జెనిటిక్ ఆస్థ్మా వంశపారంపార్యంగా, అనువంశికత వల్ల వచ్చే ఆస్తమా. శాస్వనాళాలు, నాళికల్లో జిగురు పొరల వాపు వల్ల ముక్కుకు అడ్డుపడడం వల్ల కలిగే సంకోచ వ్యాకోమోల వల్ల శ్వాసక్రియలో కలిగే ఇబ్బందిని బట్టి రెండు రకాలుగా ఆస్తమాని పరిగాణించ వచ్చు.

1) అబ్‌స్ట్రక్టివ్ ఆస్తమా శ్వాసనాళాల్లో మ్యూకస్ చేరి ముడుచుకొని పోవడం వల్ల శ్వాసనాళాల్లో, ఊపిరితిత్తులపై వత్తిడి వల్ల కలిగే ఆస్తమా, ఉదా: న్యూమోనియా లంగ్ కేన్సర్, ఫ్లూరసీ, గుండే వ్యాధులు, కార్డియాక్ ఆస్తమా, వీరిలో విశ్రాంతిగా ఉన్నప్పుడు, రాత్రిళ్లు ఆస్తమా వస్తుంది.

2) నాన్ అబ్‌స్ట్రక్టివ్ ఆస్తమా: చిన్నతనం నుండి వచ్చే ఆస్తమా, ఎలర్జీ వల్ల వ్యాధినిరోదక శక్తి తగ్గడంవల్ల రక్తహీనత, పోషకాహారలోపం, ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. శ్వాసనాళాలు ఊపిరితిత్తులు, సరిగా వ్యాకోచించ లేక పోవడం వల్ల, స్ట్రెస్, స్ట్రెయిన్ వల్ల వచ్చే ఆస్తమా తరుచుగా వస్తుంటుంది.

వ్యాధిలక్షణాలు: వ్యాధి తీవ్రతను బట్టి, వ్యాధి లక్షణాల్ని బట్టి మళ్లీ రెండు రకాలుగా ఆస్థ్మాని విభజించవచ్చు. 1) మైల్డ్ ఆస్థ్మా. 2) సివియర్ ఆస్థ్మా. 1) మైల్డ్ ఆస్తమా తుమ్ములు రావడం, ముక్కుకారడం, ముక్కులు మూసుకొని పోవడం, దగ్గు, పిల్లికూతలు రావడం, నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తలనొప్పి, సైనసైటిస్, వంటి లక్షణాలుటాయి. దీన్నే ప్రెగ్నెన్సీ హార్మోన్ల వల్ల, రక్తహీనత పోషకాహారలోపం వల్ల, చిన్న ఎలర్జీస్, ఇన్ఫెక్షన్స్‌లో బాధపడిన వారు సెన్సివిటీ వల్ల రక్తంలో హిస్టమిన్స్ వ్యాకోపించడం వల్ల మైల్డ్‌గా తరుచుగా వ్యాధి లక్షణాలు కల్గుతాయి. బిడ్డపై ఎటువంటి ప్రభావం ఉండదు. ఉమ్మనీరు షాక్ అబ్జార్షన్‌గా పనిచేయడం వల్ల తుమ్ముల వల్ల, దగ్గడం వల్ల, ఆయాస పడడం వల్ల తల్లి బిడ్డ, ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం ఉండదు. 2) సినియర్ ఆస్థ్మా: వికారం, వాంతులు, (మార్నింగ్ సిక్‌నెస్.) వంటివి ఎక్కువగా ఉంటాయి.

ఛాతీలో బరువుగా ఉండి అదిమెసినట్లుండం ఛాతీలో నొప్పి, ఆయసం, నిస్సత్తువ, ఊపిరాడక పోవడం, కఫం రావడం, దగ్గు, పిల్లికూతలు, బి.పి పెరగడం, (బిక్లాంప్‌యా, రక్తస్రావం) కావడం, అధిక జననేంద్రియ స్రావాలు (తెల్లమైల) నెలలు నిండకుండా కాన్పు కావడం, తీవ్రమైన తలనొప్పి, గర్భస్థ పిండం ఎదుగుదల తక్కువ ఉండడం, బిడ్డ సైజ్, బరువు తక్కువుగా ఉండడం, మూత్రంలో ప్రోటిన్స్ పోవడం, కిడ్నీ, లివర్ ఫంక్షన్స్ తక్కువగా ఉంటుంది. వ్యాధి లక్షణాలు మొదటిసారి గర్భం ధరించిన వారిలో ఎక్కవ కన్పిస్తాయి. మొదటి ట్రెమిస్టర్‌లో వ్యాధి లక్షణాలు తక్కువగా ఉండి, గర్భధారణలోని లక్షణాల్ని చాలా వరకు పోలి ఉండడం వల్ల సరిగా, సరైన విధంగా గుర్తించలేకపోవచ్చు. మూడవ ట్రెమిస్టర్‌లో వ్యాధి లక్షణాలు ఎక్కువవడం వల్ల ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత ఆస్థ్మా వల్ల అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

రిస్క్ ఫ్యాక్టర్స్: 1) ఎలర్జిన్స్. 2) స్మోకింగ్. 3) లైఫ్ స్టయిల్ అలవాట్లు, అభిరుచులు, 3) పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండడం, 5) స్థూల కాయం. 6) వాతావారణం పొల్యూషన్, చలికి, మంచుకు తిరిగిన7) ఎటోపిక్ చర్మవ్యాధులు. 8) చైల్డ్‌హుడ్ ఆస్తమా. 9) గ్యాస్ట్రో ఈసోఫిజియల్ రిఫ్లెక్స్10) రక్తహీనత, పోషకాహార లోపం ఇతర అనారోగ్య సమస్య.

వ్యాధినిర్ధారణ: రక్తం ,మూత్ర పరీక్షలు, చర్మసంబంధ పరీక్షలు, ఎలర్జీలు బ్రాంకోస్కోపీ, స్కానింగ్, ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. ❐



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

చట్నీ పొటాటోలు



కావలసినవి: బంగాళాదుంపలు-4, కొత్తిమీర-ఒక కట్ట
పచ్చిమిరపకాయలు-4, అల్లం-ఒక అంగుళం ముక్క
వెల్లుల్లిరేకలు-4, ఉప్పు-తగినంత, చిన్నకొబ్బరిముక్క-1
చింతపండు-ఒక టేబుల్‌స్పూన్
జీలకర్ర, ధనియాలు-ఒక టేబుల్‌స్పూన్
పసుపు, కారం-ఒక టీస్పూన్

తయారుచేసే విధానం

బంగాళాదుంపలు తప్ప మిగతా వస్తువులన్నీ కలిపి మెత్తగా ముద్దగా నూరి పెట్టండి. బంగాళాదుంపలు కడిగి శుభ్రం చేసుకుని గుండ్రంగా మందమైన చక్రాలుగా కోసుకోండి.

పైన తయారుచేసిన మసాలా మిశ్రమాన్ని బంగాళాదుంప చక్రాలకు రెండువైపులా బాగా పూసి, ప్రెషర్‌పాన్‌లో ఉంచి, నీరు పాత్ర నందు మూతపెట్టి దుంప ముక్కలు మెత్తగా ఉడికేవరకూ ఉంచి, వేడిగా సర్వ్‌చేయండి. వీటిని చిల్లీసాస్‌తో తింటే చాలా రుచిగా ఉంటాయి. ❐



ముత్యాల ముగ్గులు



టి.యమ్.దమయంతి,
సనత్‌నగర్, హైదరాబాద్

20 చుక్కలు 20 వరుసలు సరిచుక్కలు



23 చుక్కలు, 9 వరుసలు 9 వరకు, సరిచుక్కలు

సి.రాజ్యలక్ష్మి, ఎ.ఎస్. రావ్‌నగర్, హైదరాబాద్



విజయలక్ష్మి

22 చుక్కలు సరిచుక్కలు
4 వరుసలు, 4 వచ్చేవరకు

30వ పాశురం



వంగక్కడల్ కడైంద మాధవనై క్కేశవనై
తింగళ్ తిరుముగత్తు చ్చేయిళై యార్
శెన్టిరైంజి,
అంగప్పఱై కొండవాత్తై, యణిపుదువై
ప్పైంగమల తణ్తెరియల్ పట్టర్‌పిరాన్ కోద్దై
శొన్న శంగ త్తమిళ్ మాలై ముప్పదుం
తప్పామే ఇంగు ఇప్పరిశురైప్పార్ రిరండు
మాల్వరైత్తోళ్,
శెంగణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్
ఎంగుం తిరువరుళ్ పెత్తు ఇన్బురువలో
రెమ్బావాయ్॥

తిరుప్పావై

ముప్పయ్యవ పాట
క్షీరసముద్రము చిలికి శ్రీలక్ష్మి చేపట్టి
రేపల్లె వెలసిన, మాధవుని కేశవుని,
చంద్రబింబము వంటి చెలియలొచ్చి
రత్నహారములున్న రమణులొచ్చి
పాదసేవలు చేసి రత్నహారతులిచ్చి
పొందవలసిన ముక్తి పొందినట్లు,
నోము పండినట్లు,
శ్రీ విల్లిపుత్తూరి శ్రీవిష్ణు చిత్తుని పుత్రికై
వడిని పెరిగెను ఒక గొప్ప వరముగాను
శ్రీరంగనాథుని సేవించి ప్రేమించి,
పెళ్లాడకోరి, ఆముక్త మాల్యదై అవతరించి
ఆనతిచ్చిన శ్రీసూక్తి మాలికలను
ప్రతిదినము పఠియించు ప్రతివారికి
కమల నేత్రుడెపుడు కరుణించుచుండు
దివ్యకరముచేత దీవించుచుండు
అవని అంతయు ఆనంద
నిలయమగును. ❐

దివ్యాంగురాలిగా... భాగమతి



భాగమతి చిత్రంతో ప్రేక్షకుల మందుకు వచ్చి సూపర్‌హిట్ అందుకుంది అందాల తార అనుష్క... ఆ తర్వాత ఏ చిత్రాన్ని అంగీకరించలేదు ఆమె.. కొంచెం విరామం తర్వాత ప్రస్తుతం హేమంత్ మధుకర్ దర్శకత్వంలో మాధవన్, సుబ్బరాజ్ ముఖ్యపాత్రల్లో థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న సైలెన్స్ చిత్రంలో అనుష్క నటిస్తున్నారు.. తాజా సమాచారం ప్రకారం ఈసినిమాలో అనుష్క ఓ దివ్యాంగురాలిగా నటిస్తోందని తెలిసింది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్న ఈచిత్రం మార్చినుంచి షూటింగ్ జరుపుకోనుంది.. సినిమాలో ఎక్కువ భాగం విదేశాల్లో జరిగే ఈచిత్రాన్ని కోన ఫిలిం కార్పొరేషన్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించ నున్నాయి.

ఈశ్వర శక్తి, ప్రజల ప్రేమతోనే సాధ్యం



ఫిబ్రవరి17న టిఎస్ఆర్, టివి 9 ఫిల్మ్ అవార్డుల ప్రదానం

టిఎస్ఆర్, టివి9 జాతీయ ఫిల్మ్ అవార్డులకు విశాఖపట్నం మరోసారి వేదిక కానుంది.. 2010 నుండి రెండేళ్లకోసారి కళాబంధు , సాంస్కృతిక సార్వభౌమ టి.సుబ్బరామిరెడ్డి ఈఅవార్డులను జాతీయ స్థాయిలో అందిస్తున్నారు.. ఫిబ్రవరి 17న విశాఖపట్నం పోర్ట్‌గ్రౌండ్‌లో వేలాది మంది సమక్షంలో ఘనంగా 2017, 18 ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని జరుపుతున్నట్టు తెలిపారు.. సమావేశంలో జ్యూరీ చైర్మన్ సుబ్బరామిరెడ్డితోపాటు సభ్యులు డాక్టర్ శోభనా కామినేని, పింకీరెడ్డి నగ్మా, మీనా, పరుచూరి గోపాలకృష్ణ ,నరేశ్, కెఎస్‌రామారావు పాల్గొన్నారు.. వీరితోపాటుజీవిత, కె.రాఘురామ కృష్ణంరాజు సైతం జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంగా సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ, 2010లో మొదలుపెట్టిన ఈ అవార్డుల ప్రదానోత్సవం నిర్విఘ్నంగా కొనసాగించటం ఆనందంగా ఉందన్నారు.. ఈశ్వర శక్తి, ప్రజల ప్రేమతో ఇది సాధ్యమవుతోందని అన్నారు. .శ్రీదేవి మెమోరియల్ అవార్డును విద్యాబాలన్‌కు అందిస్తున్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమానికి రజనీకాంత్, సూర్య, విక్రమ్‌తోపాటుచిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తదితర తారలు హాజరుకానున్నారని తెలిపారు.

నెల్లూరులోపుట్టినసుబ్బరామిరెడ్డికి హైదరాబాద్, విశాఖపట్నంతో విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన ఆరాధించే శివుడు ఆజ్ఞతోనే ఈ కళాసేవ అపూర్వంగాసాగుతోందని పరుచూరి గోపాలకృష్ణ అన్నారు.. తమ జ్యూరీ గౌరవ ప్రదంగా, అందరికీ ఆమోద యోగ్యమైన నటీనటులను అవార్డులకు ఎంపిక చేస్తుందని నరేశ్ అన్నారు. తెలుగు చిత్రసీమకు చెందిన అనేక మందికి జాతీయస్థాయిలో గుర్తింపు పొందటానికి టి.సుబ్బ రామిరెడ్డి కారకులని కెఎస్‌రామారావు అన్నారు.. ప్రముఖ నటి మీనా మాట్లాడుతూ గతంలో అవార్డులకార్యక్రమానికి అతిథిగా హాజరయ్యానని, ఆ తర్వాత దృశ్యంత చిత్రానికి ఉత్తమనటిగా అవార్డును అందకున్నానని ఇపుడు జ్యూరీ ఉండటం ఆనందంగా ఉందన్నారు.. నటి నగ్మా మాట్లాడుతూ, భారతీయ కళలు,సంస్కృతికి సేవ చేస్తున్నగొప్ప వ్యక్తి టిఎస ఆర్ అని అన్నారు.. శోభనా కామినేని మాట్లాడుతూ, రాజకీయ, పారిశ్రామిక కళారంగాల్లో తనదైన ముద్ర వేసిన టిఎస్ఆర్ జీవితాన్ని బయోపిక్‌గా రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.. పింకీరెడ్డి మాట్లాడుతూ, తన తండ్రికి వేరెవ్వరూ సాటిరారని, అతి త్వరలోనే ఆయన ఆటోబయోగ్రఫీని విడుదల చేయబోతున్నానని అన్నారు.

16 గంటలు 2.9 మిలియన్ లైక్స్



ప్రియాంక ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం తెలిసిందే.. తాజాగా ఆమె ఒక ఫొటోను పోస్ట్ చేస్తూ దానికి ' తర్వాత .. అతనొక్కడే' అంటూ క్యాప్షన్ పెట్టింది.. మరి ఆ క్యాప్షన్‌కు ఎంత డీప్ మీనింగ్ ఉందో మీరే అర్థం చేసుకోవచ్చు.. ఇక ఆ ఫొటోలో ఇద్దరూ కపుల్ డ్యాన్స్ చేసే సమయంలో ఇచ్చే ఒక రొమాంటిక్ ఫోజుతో దర్శనమిచ్చారు.. నిక్ పీచ్ కలర్ సూట్‌లో దర్శనమిచ్చారు.. ప్రియాంక ఒక లైట్ కలర్ ఫ్లవర్ డిజైన్ గౌనులో బ్యూటిఫుల్‌గా ఉంది.. కాగా ఈ ఫొటో పోస్ట్‌చేసిన 16 గంటల్లోనే 2.9 మిలియన్‌లైక్‌లు వచ్చిపడ్డాయి.




న్యూ మూవీ లుక్ 'మిస్టర్ మజ్ను'లో అఖిల్ అక్కినేని

ఫ్రెష్‌మూవీ ఎఫ్2..



కొత్తలుక్‌లో మ్యాచో హీరో



గోపీచంద్ గత ఏడాది పంతంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కొంత గ్యాప్ తర్వాత తిరు దర్శకత్వంలో నటించటానికి ఆయన సిద్ధమవుతున్నారు.. అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈచిత్రం ఇటీవలే లాంచ్ అయ్యింది కూడ.. ఈచిత్రంలో గోపీచంద్ పూర్తి గడ్డంతో కొత్తలుక్‌లో కన్పించనున్నారు.. ఇక ఈచిత్రం తర్వాత ఆయన సంపత్ నంది దర్శకత్వంలో నటించనున్నారు.. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో గౌతమ్ నంద చిత్రం తెరకెక్కింది.. సత్యసాయి ఆర్ట్స్ పతాకపంపై కెకె రాధామోహన్ ఈకొత్త చిత్రాన్ని నిర్మించనున్నారు..



బన్నీకి జోడీగా

స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్, తన తర్వాతి సినిమాను అల్లు అర్జున్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి చిత్రాల విజయం తర్వాత వీరిద్దరూ కలిసి మూడోసారి చేస్తున్న సినిమా ఇది.. కాగా ఈచిత్రం మార్చి నుంచి షూట్‌కు వెళ్లనున్నట్టు తెలిసింది.. ఇక ఈసినిమాలో బన్నీ సరసన నటించే హీరోయిన్‌ను కూడ ఫైనల్ చేసే ఆలోచనలో దర్శక,నిర్మాతలు ఉన్నారని,, బన్నీకి జోడీగా కియారా ఆద్వానీని హీరోయిన్‌గా తీసుకోబోతున్నారని సమాచారం.

గోల్డ్‌టైమ్ ఇన్ పిక్చర్స్ 'ఉండిపోరాదే'



తరుణ్‌తేజ్, లావణ్యలు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతూ శ్రీమతి సత్యప్రమీల కర్లపూడి సమర్పణలో గోల్డ్ టైమ్‌ఇన్ పిక్చర్స్ బ్యానర్‌పై డాక్టర్ లింగేశ్వర్ నిర్మాతగా నిర్మిస్తున్న చిత్రానికి 'ఉండిపోరాదే'.. అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు బ్యానర్‌లో అసోసియేట్ దర్శకుడిగా పనిచేసిన నవీన్ నాయని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.ఇప్పటికే రాజమండ్రి, ఆత్రేయపురం పరిసర ప్రాంతాల్లో మొదటి షెడ్యూల్ షూటింగ్‌ను పూర్తిచేసుకుంది.. సంక్రాంతి సందర్భంగా ఈచిత్రం టైటిల్‌ను మొదటి లుక్‌ను విడుదల చేశారు. నవీన్ నాయని దర్శకుడు, తరుణ్‌తేజ్, లావణ్యలు జంటగా నటిస్తున్నారన్నారు.. ఈచిత్రానికి ఉండిపోరాదే అనే టైటిల్‌ను ఖారారు చేసినట్టు తెలిపారు.



'అసలేం జరిగింది?'



ఎక్సోడస్ మీడియా నిర్మిస్తున్న అసలేం జరిగింది? చిత్రం పోస్టర్‌ను ఎంపి సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీమతి నీలిమా ప్రొడ్యూసర్‌గా శ్రీరాం హీరోగా ఈచిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.. తెలంగాణలో ఇంతవరకూ ఎవరూ తీయని కొత్తప్రాంతాల్లో షూటింగ్ జరపాలనుకోవటం అభినందనీయమని అన్నారు. ఇందుకోసం చ్తిరం యూనిట్ ఆరునెలలపాటు వివిధ ప్రాంతాలను సందర్శించటం గొప్ప విషయమన్నారు. ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్న కెమెరా మెన్ ఎన్‌విఆర్‌కు అభినందనలు తెలిపారు.. ఈచిత్రానికి మహావీర్ సంగీతం అందిస్తున్నారు.. విజయ్‌రామ్ విలన్‌గా నటిస్తున్నాడు.. ఫిబ్రవరి 11న ఈసినిమా షూటింగ్ ప్రారంభం అవుతుందని రెండు షెడ్యూళ్లలో చిత్రీకరణ పూర్తిచేస్తామని నిర్మాత కె. నీలిమా తెలిపారు.



సాహితి

వార్త, హైదరాబాద్, సోమవారం జనవరి 14 2019

కవితకు కొత్త అర్థం చెప్పిన గజల్లు

"హామ్ సుఖున్ ఫహామ్ హై
గాలిబ్ కె తరఫ్ దార్ నహీ" (గాలిబ్)
"మేము గాలిబ్ పక్షపాతులం కాము. కవితా రసజ్ఞులము."


మీర్జా గాలిబ్ గురించి సమకాలీనులు తరువాతి వారూ పలు రకాల అభిప్రాయాల్ని ప్రకటించారు. కొందరు అతని ఫారసీ కవితను ప్రశంసించారు. మరికొందరు అతని ఉర్దూ కవిత ఉత్తమమైందన్నారు. అతని గజలు రచన విశిష్టమైందని కొందరు, అర్థరహితమైందని కొందరు అన్నారు. అతడు అభిజాత్యాబిమానము, సాహిత్యాహంకారము కలవాడని కొందరు అభిప్రాయపడితే, అవి రెండూ లేని వట్టి అవకాశవాది అని కొందరు నిశ్చయించారు. సూఫీ తత్వవేత్త అని కొందరు భావించారు. కేవలం తాగుబోతని, భోగలాలసుడని కొందరు నిందించారు. ఏమైనా పదుగురి నోట పడడానికి అతని ప్రఖ్యాతే కారణం. అతడు గొప్పవాడని అందరూ ఒప్పుకున్నారు. అయితే అతన్ని గురించి ఇలా పలు రకాల అభిప్రాయాలు ప్రబలడానికి కారణాలేమిటంటే..

గాలిబ్ తండ్రి తాతలు సల్జూఖీ రాజవంశానికి చెందిన తురుష్కులు. యుద్ధవిద్యలో నిపుణులు. సైన్యంలో చేరి జీవిక సంపాదించాలని భారతదేశానికి వలస వచ్చారు. కొంతకాలం షాహ ఆలమ్ చక్రవర్తిని, మరికొంతకాలం మహారాష్ట్రుల్ని ఆపైన అన్యసంస్థానాధిపతుల్ని, ఆంగ్లేయుల్ని, ఆశ్రయించి తమ సేవకు ప్రతిఫలంగా ఒక జాగీరును పొందగలిగారు. ఆ జాగీరు గాలిబ్ బాల్యంలోనే జప్తు చేయబడింది. దానిమీద రావలసిన పెన్షన్‌కోసం దావా వేసి కోర్టు మెట్లు ఎక్కుతూ దిగుతూనే తన యవ్వన కాలం గడిపేశాడు గాలిబ్. కాని ఫలితం మాత్రం శూన్యమయింది.

అర్థ సంపన్నమూ, శిష్టాచార సంపన్నమూ అయిన జాగీర్దారీ వంశంలో జన్మించిన నవాబు మీర్జా అసదుల్లా బేగ్‌ఖాన్ గాలిబ్, బుద్ధి తెలిసేనాటికి అర్థహీనుడు. అర్థం లేకున్నా ఆచారం అనుల్లంఘనీయం. ప్రాణాపాయం వాటిల్లినా వంశ మర్యాద పాటించక తప్పదు. దీన్ని 'వజా - దారీ' అంటారు.

అర్థ సముపార్జనం చేయడానికి అనువైన మార్గాన్ని అన్వేషింపలేక, వంశమర్యాద నిలుపుకోవలె కనుక ఆచార సంప్రదాయాన్ని వదులుకోలేక, 'వజా - దారీ' కోసం మీర్జా గాలిబ్ ఎన్నో కష్టాలు పడ్డాడు. ఎన్నో వేషాలు వేశాడు. అన్నిటిలో అతని అసలు రూపమేదో తెలుసుకోవడం కష్టం.

ఎదుటివాని కంటె తన వ్యక్తిత్వానికొక ప్రత్యేక విశిష్టత ఉన్నదనుకొనటం, దాన్ని నిలుపుకోవటానికి ప్రయత్నించటం కూడ జాగీర్దారు - వజాదారీ లక్షణమే. గాలిబ్‌లో ఈ లక్షణం అతి మాత్రం. అన్ని రంగాల్లో, అన్ని విషయాల్లో తనదే ప్రత్యేకత. మంచికీ, చెడుకూ, విజ్ఞతకు, అజ్ఞతకు, అధి కతకూ, న్యూనతకూ తనదే ప్రత్యేకత. అందుకే అతని గురించి పలు రకాల అభిప్రాయాలు ప్రబలినవి.



బాల్యంలో తండ్రి తాతలవలె యుద్ధవిద్య నేర్చే అవకాశం అతనికి లభించలేదు. ఆ కాలంలో అలాంటి అవసరం కూడా లేదు. కనుక జాగీర్దారుల పిల్లలకు సహజాలైన డాబు, దర్పాల్లో ఆటపాటల్లో చదువు సంధ్యల్లో అతని బాల్యం గడిచింది. చదువు సంధ్యలైనా సక్రమంగా సాగలేదు. సమర్థుడైన గురువు దొరకలేదు. సరస్వతీ ప్రసన్నత గల ప్రతిభావంతులకు గురువు నిమిత్త మాత్రుడు. సహజ ప్రతిభ వలన, స్వయంకృషి వలన గాలిబ్ ఫారసీ ఉర్దూల్లో పరిణతమైన పాండిత్యం గడించాడు. బాల్యం నుంచే కవిత చెప్పడం ప్రారంభించాడు. ఆనాటి ఉర్దూ కవులు మీర్ నో నాసిఖ్ ను అనుకరించే వారు. గంభీరభావాలు, సామాన్యభాష, సరళశైలి, మీర్ ప్రత్యేకత. సామాన్య భావాలు, శబ్ద చమత్కృతి, అన్వయ కాఠిన్యము నాసిఖ్ ప్రత్యేకత. మీర్‌ను అనుకరించడం కష్టమని అందరివలె తానూ అనుభవ పూర్వకంగా గ్రహించాడు. ఫారసీలో బేదిల్ అనే కవి ఝుడితి స్ఫూర్తి గల శబ్ద సృష్టి చేసి కవితను అయోమయం చేయటంలో ప్రఖ్యాతుడు. నాసిఖ్ పద్ధతినీ, బేదిల్ పద్ధతినీ మేళవించి ఒక వింత శైలి కనుక్కున్నాడు గాలిబ్. కనుక ఆదిలో అతని కవిత పాషాణ పాకాన పడింది. అతని కవిత ముషాయిరాల్లో వినిపిస్తే ముగ్గురి నలుగురికి తప్ప అన్యులకు అర్థమయ్యేది కాదు. "ఇదేమి కవిత?" అన్నారు. ఆనాటి సాహిత్య సమీక్షకులు. 'మీ కవిత మీకే తెలియాలి. తప్పితే పై వాడికే తెలియాలి' అని పరిహాసించారు. గాలిబ్ మనస్సు చివుక్కుమన్నది.

"న సితాయిష్ కీ తమన్నా, న సిలేకీ పర్వా గర్ నహీహై (మేరె ఆషార్ మె మానే న సహీ",

నాకు ప్రశంసల పట్టింపు లేదు. ప్రతిఫల వాంఛ లేదు. నా కవితకు అర్థం లేదేని లేకపోనీ" అన్నాడు జవాబుగా.

అందరికీ అర్థం కాకుండ కవిత చెప్పటమే తన ప్రత్యేకత. (ఇప్పుడు లభ్యమయ్యే 'నీ వానె - గాలిబ్' లో అర్థం కాని పద్యాలన్నీ తొలగించబడినవి. అతని మిత్రులు కొందరు అతని సమ్మతితో సంకలనం చేశారు). మీర్ తఖీమీర్ తప్ప ఉర్దూ కవులెవరూ తనకు సరిరారని గాలిబ్ అభిప్రాయం. ఎవరైనా పోటీకి వస్తే మాత్రం "కవిత చెప్పటం నా వృత్తి కాదని, నేను యోద్ధల వంశానికి చెందిన వాణ్ణ"ని తప్పించుకునే వాడు. అయినా తన ఉర్దూ కవిత పట్ల అతనికి అభిమానం లేదు.

> **గాలిబ్ తండ్రి తాతలు సల్జూఖీ రాజవంశానికి చెందిన తురుష్కులు. యుద్ధవిద్యలో నిపుణులు. సైన్యంలో చేరి జీవిక సంపాదించాలని భారతదేశానికి వలస వచ్చారు. కొంతకాలం షాహ ఆలమ్ చక్రవర్తిని, మరికొంతకాలం మహారాష్ట్రుల్ని ఆపైన అన్యసంస్థానాధిపతుల్ని, ఆంగ్లేయుల్ని, ఆశ్రయించి తమ సేవకు ప్రతిఫలంగా ఒక జాగీరును పొందగలిగారు. ఆ జాగీరు గాలిబ్ బాల్యంలోనే జప్తు చేయబడింది. దానిమీద రావలసిన పెన్షన్‌కోసం దావా వేసి కోర్టు మెట్లు ఎక్కుతూ దిగుతూనే తన యవ్వన కాలం గడిపేశాడు గాలిబ్. కాని ఫలితం మాత్రం శూన్యమయింది.**

తనకు తగినది ఫారసీ కవిత. సజాతీయమైన ఫారసీ భాష తనకు ఆ జన్మ సిద్ధము. ఖాతెల్ మొదలైన సమకాలీన ఫారసీ కవులు భారతీయులు కనుక సజాతీయమైన భాష వారికి అలవడలేదని అతని ఆక్షేపము.

మరి తాను మాత్రం భారతీయుడు. కాదా? ఫారసీలోని జాతీయాలు, పలుకుబళ్లూ అతనికెలా అలవడినవి? "ఫారసీ నా స్వభావానికి సరిపడిన భాష" అని జవాబు చెప్పుకున్నాడు గాలిబ్. కాని అది సమంజసంగా లేదు. ఇంకొక జవాబు సిద్ధం చేసుకున్నాను. 'హర్మజ్' అనే ఫారసీకి విద్వాంసుడు ఇస్లాం మతం పుచ్చుకుని, అబ్దుస్సమద్ అని పేరు మార్చుకుని దేశపర్యటన చేస్తూ ఆగ్రాకు వచ్చాడుట. ఈరాన్ నుంచి అతనికి భాషా రహస్యాలన్నీ బాగా తెలుసు. గాలిబ్ మూడు సంవత్సరాలు అతన్ని సేవించి అవన్నీ సేకరించుకున్నాడట.

వాల్మీకిని కదిలించిన 'కరుణ'

ఒకసారి వాల్మీకి తన శిష్యబృందంతో తమసా నదికి స్నానానికి వెళుతుంటాడు. ప్రతిరోజూ అలా వెళ్లి స్నానమాచరించి అర్ఘ్యమిచ్చి సూర్యునికి సంధ్యానుష్టానముల నెరవేర్చుకొని వస్తాడు. ఈలోగా శిష్యులు ఆశ్రమానికి కావలసిన ఫలపత్ర కుశాదులు సంగ్రహించి తెచ్చి ఆయన వెంట ఆశ్రమానికి వస్తారు. ఆ విధంగానే ఆ రోజు కూడా స్నానానికి వెళుతున్నాడు. మార్గమధ్యంలో గల పెద్ద మర్రిచెట్టుపై రెండు క్రౌంచ పక్షులు సంతోషంగా సంసార సుఖం అనుభవిస్తున్నాయి.



అంతలో ఒక బోయవాడు వింటిని సంధించి బాణంతో ఆ జంటలోని మగపక్షిని కొడతాడు. ఆ దెబ్బకు ఆ మగపక్షి క్రిందపడి మరణిస్తుంది. అది చూసి ఆ జంటలోని ఆడపక్షి గట్టిగా అరుస్తూ కిందకు దూకి రోదిస్తుంది. అది విని అడవిలోని పక్షులు అన్నీ హృదయవిదారకంగా బాధపడతాయి. అది చూసి వాల్మీకి మనస్సు కకావికలమౌతుంది. ఆయన కోపంతోను బాధతోను ఆ బోయను ఇలా దూషిస్తాడు. అదే మాటలను శ్లోకంగా " మానిషాద ప్రతిష్టాంత్వ మగమత్ శాశ్వతస్సమాః యత్రౌంచమిధునాదేకం అవధీః కామమోహితః " అని తిడతాడు. ఆ తర్వాత స్నానపానాదులు ముగించుకుని తిరిగి వస్తాడు.

అందులో వాల్మీకి ఓరి బోయవాడా ఆ క్రౌంచపక్షి నీకు ఏమి చేసింది. దానిని ఎందుకు చంపావు. ఆ కారణంగా నీకు చెడు జరుగుతుంది అని దూషిస్తాడు. కానీ ఆయన శిష్యులు ఆ శోకంలో వెలువడిన శ్లోకాన్ని ఇంకో అర్థంగా తీసి ఆయనకు వివరిస్తారు. అందులో ఓ రామా, నీవు రావణ మండోదరి జంటలో రావణున్ని సంహరించావు అందువలన నీకు కీర్తి కలుగుగాక అని. అదే సమయంలో బ్రహ్మ అచ్చటికి వచ్చి ఆ సూచన ప్రకారం రామాయణం రాయమంటాడు. ఆయన ఆనతి మేరకు వాల్మీకి రామాయణం రాస్తాడు. అదే శ్లోకం రామాయణ కావ్యావతరణమౌతుంది.

సాహిత్య సమాచారం

'రమ్యభారతి' సాహిత్య త్రైమాసిక పత్రిక

11వ జాతీయస్థాయి 'సోమేపల్లి' చిన్న కథల పోటీ విజేతలు

'రమ్యభారతి' ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన తెలుగు చిన్న కథల పోటీలలో 11వ జాతీయస్థాయి 'సోమేపల్లి సాహితీ పురస్కారాల' కోసం దేశం నలుమూలల నుండి గతంలో కంటే అత్యధికంగా 157 కథలు పరిశీలనార్థం వచ్చాయి.

పరిశీలనానంతరం బహుమతి పొందిన కథల వివరాలను ప్రకటించారు.

ప్రథమ పురస్కారం - 'సార్థకత' - కోయిలాడ రామ్మోహనరావు అనకాపల్లి

ద్వితీయ పురస్కారం - 'పండగొచ్చింది' - బండి ఉష, ఖమ్మం

తృతీయ పురస్కారం - 'దేవుడి మార్కులు' - వెంకటమణి ఈశ్వర్, విశాఖపట్నం

ప్రోత్సాహక పురస్కారాలు - 'విజయదశమి' - మొలుగు రవికృష్ణకుమారి, విజయవాడ. 'పుట్టినరోజు' - మాధవరపు కృష్ణ, కాకినాడ. 'ఆత్మహత్యకు కోచింగ్ సెంటర్' - సుసర్ల మాధవి, నరసరావుపేట. 'ఆకలి' - వలివేటి నాగచంద్రావతి, విజయవాడ. 'లక్ష్యం' - బెహరా వెంకట సుబ్బారావు, రాజమండ్రి.

విజేతలకు వరసగా 2,500, 1,500, 1,000, ప్రోత్సాహకం 500 నగదుతో పాటు జ్ఞాపిక, శాలువతో త్వరలో జరిగే ప్రత్యేక సభలో సత్కరించడం జరుగుతుంది.

రచనలకు ఆహ్వానం

ప్రాచీన, ఆధునిక సాహిత్యరీతులు, విశ్లేషణలు, పరిశోధనలు, విమర్శలు,కవితలు, సాహితీవేత్తల పరిచయాలు, సమకాలిక అంశాలు, ఇతర సాహితీ వ్యాసాలు 'సాహితి' శీర్షికకు పంపవచ్చు.

రచనలు క్లుప్తంగా , వ్యావహారిక భాషలో ఉండాలి.

చిరునామా:ఎడిటర్,
వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
ఇ మెయిల్: features@vaartha.com

తెలుగు కవిత్వం పంచిన 'మనుమల' ప్రేమామృతం

కాదేదీ కవితకనర్హం.. అన్నారు శ్రీశ్రీ. రవికాంచనిచోట కవి కాంచునన్నట్లు ఈ విశాల ప్రపంచంలో సమస్త విషయాలపై తనదైన లోతైన సృజన చేసేశక్తి కేవలం కవికి మాత్రమే ఉందన్న సత్యం చాలా విషయాల్లో నిరూపితమవుతుంది.

కాలం మారుతోంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కవుల ఆలోచనల్లో మార్పులు వస్తున్నాయి. తమ కలాలను పదునుపెట్టుకుంటూ సమకాలీన సమస్యలపై తమ కవితాచారణాలో విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతుంటారు. వస్తువైవిధ్య విషయంలో కవులు చివరికి తమ ఆప్తుల జనన మరణాల విషయంలో, ఉద్యోగ పదవీ విరమణ విషయంలో తీవ్రంగా స్పందిస్తూ ఆ జ్ఞాపకాల్ని నెమరువేసుకుని కవిత్వీకరించడం కనిపిస్తున్నది. అందుకు మరింత వినూత్నంగా తమ బిడ్డలు, మనుమలు, మనుమరాండ్రలపై తమ కవితాశక్తులతో ప్రేమాభిమానాలు వ్యక్తపరుచుకునే ధోరణి తెలుగు కవిత్వంలో కొత్తగా కనిపిస్తున్నది. టివి, సెల్‌ఫోన్‌ల ప్రభావంతో ఉద్యోగాల రీత్యా సమయాభావం నెపంతో పిల్లల్ని చైల్డ్‌కేర్ సెంటర్లు, పెద్దలను వృద్ధాశ్రమాలకు చేరుస్తూ కుటుంబ వ్యవస్థను పతనావస్థకు తీసుకుపోతున్న తరుణంలో కుటుంబ బంధాలు, ప్రేమలు పెంపొందించే దిశగా ఉండే ఇటువంటి 'మనుమల' కవిత్వం రావడం అవసరమే.

'ప్రేమతో పిల్లల్ని సృష్టిస్తాం, ప్రేమతో కవిత్వాన్ని సృష్టిస్తాం, పిల్లలతో, కవిత్వంతో, అమృతత్వాన్ని అందుకుంటాం. మన తరువాత మన కవిత్వాలు, మన జీవితాల్ని జీవిస్తాయి. అందుకని, పిల్లలూ కవిత్వాలూ, అమృతత్వాన్నిస్తాయి. మనకు అనంతత్వాన్ని ప్రసాదిస్తాయి' కవి ఇస్మాయిల్ కవితా రచణాలతో అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ తోటకూర వేంకటనారాయణ 'స్మైలీ' కవితా సంపుటికి రాసిన ముందుమాటలో తన 'తన పరిచయ వ్యాఖ్యలతో' ప్రారంభిస్తారు.

'అమ్మానాన్నల మీద, అక్కాచెల్లెళ్ల మీద, అన్నదములపైన, గురువులపైన, గురుతుల్యులపైన, ఊపిరినిచ్చిన కన్నతల్లిలాంటి ఊరు మీద రాయడం పూర్తయింది కదా! మరి మొదలెట్టు 'మనుమరాలిమీద' అని ఈ కవి తోటకూర వేంకట నారాయణ బావ శాంతారాం అన్నప్పుడు 'నిజమేగా' అన్పించి ఈ కవిగారు తన మనుమరాలు 'స్మైలీ'పై ఈ కవితా సంపుటిని అభిమానంగా సృష్టించారు. ఇందులో కవి భావాలు చదివితే ఏ తాత అయినా ఇంత మధురానుభూతిని మూటగట్టుకుంటాడా? ఇంత బాధతప్త హృదయాలతో మనుమలు కోసం అల్లాడుతాడా అనిపించక మానదు, అంత అద్భుతంగా 'తాత - మనుమరాలు' మనసులను ప్రేమాభిమానాలతో కవిత్వంలో ముంచెత్తిపోసారు కవి తోటకూర వేంకట నారాయణ. నా చిట్టితల్లి, పూలతీగకు మల్లె మా గుండె పొదను అల్లుకొని మల్లెపువ్వులా పవళించితే స్వర్గలోకం దిగివచ్చింది సర్వం మరిచి మనసు ఆనందసంద్రంలో ఓలలాడింది' అని ఓ తాతగా పరవశించి పోతాడు కవితా వేంకటనారాయణ.

'లాస్యసు జల్లులు'లో తడిసిన ఆయన మరో అనుభూతిలో మనమూ కాసింత తడుద్దాం, 'తాతా తాతా అంటూ పెద్ద గొంతెకతో, నీ అరుపుల ఉరుములు, అభిమాన సంద్రం, పొంగి ప్రవహిస్తుంటే ప్రేమమైకం కురిపిస్తుంటే, లోగొంతుకతో తాతాయని ఉచ్చరించవా, ముద్దుల మురిపాలు నీవు వెదజల్లినా అవన్నీ తొలకరిజల్లులే ఎన్నెన్నో.. తొలికాలపు విరిజల్లులు, ఇవన్నీ లెక్కకు అందని మధురానుభూతులు' అంటూ విడమరిచి చెప్పారు తాత అయిన కవి.

కవి మనుమరాలు ఊరెళ్లిపోయాక 'ఇప్పుడల్లా రావేమోనని గుండె పోగుల్లో ఏదో వెలితి, నువ్వూరెల్లిపోయావన్న సంగతి తెలిసి లోలోపల పెరుగుతున్న దిగులు. మనసును పెనవేసిన గుబులు. అభిమానపు పొరలతెరలు తొలగి శరీరమంతా నిస్పత్తువ ఆవరించి, అందరిలోనూ నిస్తేజం ఆవహించితే అణువణువునూ స్తబ్దత చుట్టుముట్టి మనసంతా నిరాశా నిస్పృహలు అలుముకుంటే ఉదాసీనంతో అడుగుతీసి అడుగు వేస్తుంటే కళ్లెదుట జీవితమంతా నిస్సారం, నిర్జీవం నీవెళ్లిపోయావుగా మీ ఊరు. హృదయాన్ని చుట్టేసిన పెనుభారం.

ఇక మనుమరాలు వస్తోందన్న ఆనందకర వార్త! దానికంటే మళ్లీ ఆమె వెళ్లిపోతుందన్న బాధ!! ఆమె 'రాకుండానే' అతని మనసు ఎలా ముందస్తు కలతచెందిదో.. 'కొన్నాడంటేను టిక్కెట్టు మీ నాన్న నా దగ్గరకు నిన్ను పంపను. సిద్ధమయ్యాడంటేను అవధులు దాటిన సంతోషం అంబుధి ఈదిన ఆనందం, మాకందరికీ ఎంతో ఉద్వేగం.

ఇల్లంతా ఉత్సాహం. ఎందుకైనా మంచిదని కొన్నాడంటేనూ రిటర్న్ టిక్కెట్టు కూడా మీ నాన్న. నా కొక్కటే మాదిరి విచారం. సునామీ చట్టుముట్టిన పెను విషాదం నిన్ను మీ ఊరు పంపాటంటే ఎందుకో నాకింత దిగులు, నువ్వొస్తావన్న సంతోషం కన్నా, నువ్వెళ్తావన్న బాధేమిన్న' అంటూ ప్రేమాభిమానాల సంకెళ్ల మధ్య తాత హృదయం పడిన ఆరాటం, పోరాటం, ఆవేదన చాలా చక్కగా అనుభవించి మరీ వ్యక్తీకరించారు కవి.

మరొక ప్రముఖ కవి భగ్వాన్ తన ముగ్గురు మనుమలుపై 'బాలకాండ' రచించి పుస్తకంగా వెలువరిచారు. ఈ కవి రాసిన ఈ సంపుటిలో మొదటి వచనం కంటే కవిత్వపాలు ఎక్కువ. 'ఒకడు - రాలుగాయి, ఒకడు - గడుగ్గాయి. ఒకడు - టపాకాయి. 'మనుమలు మీకు ముగ్గురు. నాకేతై నలుగురు' అందావిడ. అర్థంకాని ముఖంతో ఆవిడను చూసాను' పాఠకుడిగా మనకు అర్థమయ్యే అంశమే!

అలాగే ఇటీవల విడుదలైన లలితానంద్ 'స్మృతి కవితలు 'గుర్తుకొస్తున్నాయి'లో పుట్టిన వెంటనే గిట్టిన చిన్నారులపై రాసిన కవితలో మనసుని పిండేసే వ్యాఖ్యలు కవిని ఎంతగా ఎలచి వేసాయో చూపిస్తాయి. కళ్లు తెరవకముందే వాళ్లపై వేసుకున్న అంచనాలు, వాళ్లపై ఊహించుకున్న ఊహలు, భవిష్యత్ ప్రణాళికలు ఎన్నో ఎన్నెన్నో.

'బుజ్జి బుజ్జి బుజ్జాయిలతో బుల్లి బుల్లి ఆటలు, వాటి నునులేత స్పర్శ నా లోపల, ఎక్కడెక్కడో ప్రవహిస్తూనే ఉంది ఇంకా. ఎంతగా కలసిపోయానో బాలనంది లాంటి బుజ్జాయి పోయిన రాత్రి, ఎంతగా వెక్కి వెక్కి ఏడ్చానో. 'బతకని బిడ్డ బారెడు' అంటారు. మీరెన్ని బారలో అన్నన్ని కట్టెలై కాలుస్తూనే ఉన్నారు నన్ను.

సెగతో కాలాన్ని తొలుస్తూనే ఉన్నారు. మీ స్మృతుల కడలిలో ఎంత కాలం తేలియాడాలో!!' లలితానంద్ ఓ తండ్రిగా పడిన వేదన కవిగా వెళ్లగక్కుకున్నాడుగాని మరొకరికైతే ఇలా వ్యక్తం చేసుకుని మనసులోని బారాన్ని కాసింత దించుకునే అవకాశం ఉండేది కాదు.

పిల్లలు కలిగిన బిజీ తల్లిదండ్రులు బేబీకేర్‌లో చేర్చి కుటుంబ వ్యవస్థలో ఉండి అల్లుకునే ప్రేమానుబంధాల్ని మీ పిల్లలకు అందకుండా దూరం చేస్తారా? ఇందులో ఉండే ప్రేమాప్యాయతలు ఎంత నగదు దారబోసినా లభిస్తుందో గ్రహిస్తారా? పిల్లలు ఉన్నవాళ్లు ఇలా ప్రవర్తిస్తే, పిల్లలు లేనివాళ్లు పిల్లల కోసం ఎన్ని పూజలు, పునస్కారాలు చేస్తున్నారో, ఎన్ని గుళ్లకు వెళ్లి మొక్కుతున్నారో, ఎన్ని టెస్ట్ ట్యూబ్ బేబీల కోసం హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ ఆరాపడుతున్నారో కాసింత ఈ కలాల బాధల్ని, ఆవేదనల్ని అర్థం చేసుకుంటారా?!!

- చలపాక ప్రకాష్

సంక్రాంతి సంబరాలు



'అంబ పలుకు జగదాంబ పలుకు' అంటూ కీర్తించే
బుడబుక్కల వాళ్ల డమరుక ధ్వని..
'హరిలో రంగ హరీ' అంటూ దీవించే
హరిదాసుల విష్ణునామ సంకీర్తనలు..
జంగమ దేవరల ఇత్తడి ఘంటా ధ్వనులు..
పితరుల రుణం తీర్చే పితృతర్పణాలు..
భోగిమంటలు, కోడి పందాలు..
పిట్టల దొరలు, చెంచు నాయకులు..
గంగిరెద్దుల విన్యాసాలు, గాలిపటాలు..
వాకిట ముంగిట్లో విరబూసిన రంగవల్లులు..
గౌరీదేవి ప్రతిరూపాలయిన గొబ్బెమ్మలు..
బొమ్మల కొలువులతో విరిసే చిన్నారుల బోసినవ్వులు..
ఇంటింటా సంక్రాంతి.. వాడవాడకు క్రాంతి
ఊరంతా సంక్రాంతి సంబరాలు, సరదాలు..
మన సంస్కృతిని భావితరాలవారికి అందించే
ముచ్చటగా మూడురోజుల పండుగ
జరుపుకోకపోతే జీవితమే దండగ!

- కాయల నాగేంద్ర

* * * * * * * * * *

గుమ్మడిపూల గొబ్బెమ్మ



పిండి ముగ్గుల్లోన ముత్యమై మెరిసింది
పున్నమి వెలుగుల వలె పూసింది
పసిడి కాంతుల వర్షం చినుకుగా తోచింది
పండంటి ముత్తైదువు మోములా ఉంది
కన్నె పిల్లల కాలి పారాణి రాణి అది,
వెల కట్టలేని వన్నెల వాసంత కాంతి అది
పువ్వుల మధ్యలోన పుట్టిన పాప అది
చామంతి రంగులో చలువ చందమామ అది
పాటల నడుమ పరవశించు
పల్లెల సంస్కృతి సౌరభమది
పసుపు, కుంకుమలు అద్దిన
అందాల భరిణ అది
పెద్ద పండుగ వేళ పెద్ద దిక్కుగా ఉండి
సంక్రాంతి శోభను ముంగిళ్ల నింపి
గొబ్బిళ్ల గోపురపు గొప్పతనం
పల్లె వాకిళ్ల వసంత శోభా తోరణం
గుమ్మడి గొబ్బిళ్ల అందం
వాకిళ్లకు తెచ్చే నిజమైన నిండుదనం

- సింగంపల్లి శేష సాయికుమార్

పండుగ వైభవం



వేకువ జామునే
తెల్లమంచు తెరలమధ్య
హరినామ కీర్తనలతో
ఇంటి ముంగిట్లోకి
సంక్రాంతి కళను తీసుకొచ్చే హరిదాసులు
గంగిరెద్దులు, వీధుల్లో పచ్చని తోరణాలు
చెరకుగడలు, కొత్తధాన్యాల వంటకాలు
కోడళ్లు వండే కమ్మని తీపి అరిసెలు
ఇంటి ముంగిట గొబ్బెమ్మలు
గొబ్బెమ్మ పాటలు పాడే
చక్కని ఆడపడుచులు
సంక్రాంతి వైభవం

- సంపంగివారి జయచంద్రారెడ్డి

2019లో థర్మల్ విద్యుత్ రంగం ఆశాజనకం



ముంబై, జనవరి 13 2018 సంవత్సరంలో థర్మల్ విద్యుత్ రంగం కొన్ని ఒడిదుడుకులకు గురైనా ఈ సంవత్సరం మాత్రం గతంలో కంటే పరిస్థితి బాగుంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గత సంవత్సరం బొగ్గు సరఫరా కొరత, రెన్యూవబుల్ ఎనర్జీ ధర తగ్గిపోవడం, వివిధ రాష్ట్రాలు చెల్లించవలసిన బకాయిలను సకాలంలో చెల్లించకపోవటం వంటి సమస్యలు ఉన్నా, విద్యుత్ డిమాండ్ 7శాతం పెరగడం ఒక విశేషం. ఈ సంవత్సరం కూడా ఈ డిమండ్ కొనసాగుతుందని సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రానున్న ఎన్నికల దృష్ట్యా మరింత అభివృద్ధి సాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. విద్యుదీకరణ కార్యక్రమమం జోరు అందుకోవడంతో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతుందని ఏయిర్ కండీషన్లు తదితర గృహోపకరణాల పెరుగుదల వల్ల విద్యుత్‌కు డిమాండ్ కొనసాగుతుందని సీనియర్ విశ్లేషకులు చెబుతున్నారు. థర్మల్ పవర్ ప్లాంట్స్ గతంలో మాదిరిగానే పూర్తి స్థాయిలో పని చేస్తాయని భావిస్తున్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఎక్కువ భాగం థర్మల్ విద్యుత్ కావడం డిమాండ్ పెరగటం శుభ సూచికమేనని అంటున్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పాదనకు కొత్తగా కేంద్రాలు ఏవీ ప్రారంభించకపోయినా, రెన్యూవబుల్ విద్యుత్ సామర్థ్యం కొంచెం తగ్గడం వల్ల థర్మల్ విద్యుత్‌కు లోటు ఏర్పడలేదు సరి కదా, ఈ రంగం నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు డిమాండ్ పెరిగింది. మొత్తం విద్యుత్‌లో 76 శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచే వస్తుంది. ఇకపై అమొత్తం మరింత పెరగగలదని భావిస్తున్నారు. పరిస్థితి ఆశాజనకంగా వున్నా ఈ రంగానికి సమస్యలు లేవని చెప్పలేము. ముఖ్యంగా బొగ్గు కొరత ప్రధాన సమస్య. రాష్ట్రాలు చెల్లించే నిధులు సకాలంలో రాక పోవడం, బ్యాంకులు తగిన మొత్తాలను, రుణాలుగా ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఉండనే వున్నాయి. బొగ్గు ఉత్పత్తి అన్నింటి కంటే ప్రధాన అవసరం. అయితే రాత్రికిరాత్రి బొగ్గు ఉత్పత్తి పెరిగిపోదు. ఉత్పత్తి అయిన బొగ్గు నిల్వ వుంచటం, తరలించడం వంటి ఆంశాలలో సమస్యలు అంత సులభంగా పరిష్కారం కావు. ప్రైవేట్ రంగంలోని జనరేటర్లు సకాలంలో బొగ్గు అందకపోవడం మూలంగా ఉత్పత్తిలో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వుంది. బొగ్గు గనుల నిర్వహణ ఎంతో ఖర్చుతో కూడిన కార్యక్రమం. అదే విధంగా రవాణా కూడా ఖర్చుతో కూడిన పనే. ఈ వ్యయాలు పెరిగితే విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా పెరుగుతుంది. ఉత్పత్తి వ్యయం పెరిగితే, వసూలు చేసే టారీఫ్ కూడా పెరిగిపోతుంది. బొగ్గు కొరత వల్ల గత అక్టోబర్‌లో ఒక యూనిట్ కాస్ట్ 18 రూపాయలు అయ్యింది. ఇదే విధంగా పరిస్థితి కొనసాగితే ఆటంకాలు ఏర్పడవచ్చు. ఇక దేశంలోని ప్రైవేట్ రంగంలో ఉన్నా ఆదాని పవర్, టాటాపవర్, ఎస్ఆర్ పవర్ వంటి కంపెనీల సమస్యలు ఎంత త్వరగా పరిష్కారమైతే అంత త్వరగా పరిశ్రమకు లాభం కలుగుతుంది.

విత్తన ధృవీకరణ నిబంధనల రూపకల్పన

హైదరాబాద్, జనవరి 13: అంతర్జాతీయ విత్తన ధృవీకరణ మార్గదర్శకాలు దేశంలోని అన్ని రాష్ట్రాల విత్తన ధృవీకరణ సంస్థలకు మిక్కిలి ఉపయోగపడుతుందని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారధి అన్నారు. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో అంతర్జాతీయ విత్తన ధృవీకరణకు సంబంధించి ఈనెల 18వ తేదీ నుండి జరుగుతున్న సమావేశాలు గురువారంతో ముగిశాయి. ఈ సమావేశాల్లో అంతర్జాతీయ విత్తన ధృవీకరణకు సంబంధించి మార్గదర్శకాలకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ వివిధ పంటలకు సంబంధించి పాటించాల్సిన క్షేత్ర స్థాయి తనిఖీలు, విత్తన నమూనా సేకరణ పద్ధతులు, విత్తన ఆరోగ్యం, విత్తన పరీక్షా విధానాలు, విత్తన ఎగుమతులకు సంబంధించిన నియమ నిబంధనలను విదేశీ విత్తన నిపుణులతో సుదర్ఘీంగా చర్చించి మార్గదర్శకాలను పొందు పరచినట్లు తెలిపారు. ఈ నాణ్యతా ప్రమాణాలను పాటించిన దేశంలోని అన్ని రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం తమ యొక్క అంతర్జాతీయ ఎగుమతి సామర్థ్యాన్ని 2 శాతం నుండి 5 శాతం వరకూ పెంచుకోవచ్చన్నారు. ఈ మార్గదర్శకాలను పుస్తకం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 400 ప్రైవేటు కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు తమ అంతర్జాతీయ విత్తన ఎగుమతి సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ మార్గదర్శకాల పుస్తకంలోని అంతర్జాతీయ నియమాలు పాటించడం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ విత్తన భాండాగారంగా తీర్చి దిద్దే దిశలో భవిష్యత్‌లో దిక్సూచిలా ఉపయోగ పడుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ విత్తన ధృవీకరణ ప్రమాణాలకు అనుగుణంగా దేశంలోని ఒఇసిడి మార్గదర్శక పుస్తకాన్ని రూపొందించాలని



జూలై నెలలో జరిగిన సమా వేశంలో నిర్ణయించడం జరిగిందని ఆయన వివరించారు. తదనుగుణంగా గత ఆరు నెలలుగా విత్తన ధృవీకరణ సంస్థ అధికారులు వివిధ అంతర్జాతీయ విత్తన నిపుణులను సంప్రదించి 75 పేజీలతో కూడిన డ్రాఫ్ట్ పుస్తకాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. అనేక అంత ర్జాయతీ వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు నిర్వహించి నప్పుడు అంతర్జాతీయ విత్తన ధృవీకరణ (ఒఇసిడి) నియమ నిబంధనలు లేవని చెప్పారు. కాగా తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తరువాత 2015 -16లో అంతర్జాతీయ విత్తన ధృవీకరణలో మొదటి అడుగు వేసిందన్నారు. ఆ ఏడాది 17 వేల క్వింటాళ్లు, 2016-17లో 26 వేల క్వింటా ళ్ల విత్తనాలను వివిధ దేశాలకు ఎగుమతి చేయడం జరిగిందని ఆయన వెల్లడిచారు. ఈ సమావేశంలో విత్తన ధృవీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్ నెక్ రేట్లు (14 - 1 - 2019)	426	Hyderabad NECC RATES
(రిటైల్ ధర రూ.5.00		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870


(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	97
డ్రెస్స్‌డ్	(Dressed)	109
విత్ స్కిన్	(with skin)	158
స్కిన్‌లెస్	(Skinless)	180

బులియన్ ధరలు

	13 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

కార్పొరేట్ ఫలితాలే ఈ వారం కీలకం..

ముంబై, జనవరి 12: ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను ముఖ్యంగా కార్పొరేట్ ఫలితాలూ, ఆర్థిక గణాంకాలూ నిర్దేశించనున్నాయి. వారాంతాన మార్కెట్లు ముగిశాక ఐటి సేవల దేశీయ దిగ్గజం ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ ఈ సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. దీంతో సోమవారం ఈ కౌంటర్ యాక్టివ్‌గా ట్రేడయ్యే అవకాశముంది. ఇప్పటికే టిసిఎస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, తదితర కంపెనీలు మూడవ త్రైమాసికం పనితీరు వెల్లడించగా, ఈ వారం మరికొన్ని కార్పొరేట్ దిగ్గజాల ఫలితాలు వెల్లడికానున్నాయి. మీడియా బ్లూచిప్ జీ ఎంటర్‌టైన్‌మెంట్ మంగళవారం ఫలితాలు ప్రకటించనుండగా, ఎఫ్ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్, ఇంధన రంగ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ 17న అక్టోబర్‌నుంచి డిసెంబరు పనితీరు వెల్లడించనున్నాయి. ఈ బాటలో ఐటి సేవల బ్లూచిప్ విప్రో 18న ఫలితాలు విడుదల చేయనుంది. కాగా ఇన్ఫోసిస్ ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయంలో 8.5నుంచి 9శాతం వృద్ధిని సాధించనున్నట్లు ఫలితాల విడుదల సందర్భంగా అంచనా వేసింది. నిర్వహణ లాభ మార్జిన్లు 22నుంచి 24శాతం స్థాయిలో నమోదుకాగలదని అభిప్రాయపడింది. నవంబర్ నెలకు పారిశ్రామికోత్పత్తి గణాంకాలు 11న విడుదలయ్యాయి. 2017 జూన్ తర్వాత అత్యంత కనిష్టస్థాయిలో 0.5శాతమే వృద్ధి నమోదైంది. ప్రధానంగా తయారీ రంగం తిరోగమించడంతో పారిశ్రామికోత్పత్తి గణాంకాలపై ప్రతికూల ప్రభావం పడినట్లు ఆర్థిక వేత్తలు పేర్కొన్నారు. తయారీ రంగం 10 శాతం వృద్ధిని వీడి ప్రతికూల బాట పట్టడం ఐఐపిని దెబ్బతీసింది. అక్టోబర్‌లో ఐఐపి



8.1శాతం పెరిగింది. విశ్లేషకులు నవంబరులో 4.1శాతం ఐఐపిని అంచనా వేశారు. కాగా, డిసెంబరు నెలకు టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణ వివరాలు 14 వెల్లడికానున్నాయి. డిసెంబరు నెలకు చైనా, నవంబరు నెలకు అమెరికా వాణిజ్య గణాంకాలు 14న విడుదల కానున్నాయి. వీటితోపాటు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడులు, డాలరుతో రూపాయి మారకం, ముడిచమురు ధరలు వంటి పలు అంశాలు మార్కెట్లకు కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు.

బాంబే డయింగ్‌కు కలిసి వస్తున్న రూ.24వేల కోట్లు

ముంబై, జనవరి 12: వాడియా గ్రూప్‌కు చెందిన బాంబే డయింగ్ కంపెనీకి ముంబై రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా కలిసి వస్తున్నది. రాబోయే సంవత్సరాలలో ఈ కంపెనీకి వున్న 53 ఎకరాలలో చెపట్టనున్న హౌసింగ్ పథకాలు 24వేల కోట్ల రూపాయలను సంపాదించి పెటనున్నది. ముంబై ప్రధాన కేంద్రంలో విస్తరించిన ఈ 53ఎకరాలు కంపెనీ అవసరాలకు బాగా ఉపయోగపడనున్నది. బాంబే డయింగ్ కంపెనీ



ముంబైకున్న అతి పురాతన కంపెనీలలో ఒకటి. 135సంవత్సరాల చరిత్ర వున్న ఈ కంపెనీ టెక్స్‌టైల్ మీల్స్ మూతపడిన దరిమిలా తనకున్న భూమిని విక్రయించకుండా అలాగే వుంచుకోవడం వల్ల ఇప్పుడు కలిసివచ్చింది. అక్కడ రెండు హౌసింగ్ ప్రాజెక్టులను కంపెనీ తలపెట్టింది. బాంబేడయింగ్ కంపెనీకి చెందిన ఒక ఉన్నతాధికారి ఈ అంశాన్ని వెల్లడించారు. బాంబే డయింగ్ రియల్ ఎస్టేట్ విభాగం ముంబై రియాల్టీ అన్న పేరుతో వర్లీలోనూ, వడాల ప్రాంతంలోనూ రెండు ప్రాజెక్టులను తలపెట్టింది. మొత్తం ఈ రెండు ప్రాజెక్టులలోనూ 8మిలియన్ల చదరపు అడుగుల నిర్మాణాలు సాధ్యపడుతాయి. ఈ ప్రాజెక్టులు అమలుచేస్తే 24వేల కోట్ల రూపాయలు తమ ఖాతాలోకి వచ్చి పడుతాయని చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ చెప్పారు. ముంబైలోని అతి పురాతనమైన టెక్స్‌టైల్ మీల్స్ గ్రూప్‌లలో ఈ గ్రూప్ ఒకటి. ఎపుడో కొనిపెట్టిన ఖాళీ స్థలం ఇప్పుడు వారికి కోట్లు కురిపించనున్నది. టెక్స్‌టైల్స్ మీల్లులు మూతపడిన తరువాత అక్కడ మరి ఏ ఇతర కార్యకలాపాలు చేపట్టకుండా, అలాగే వుంచుకోవడం వల్ల ఇప్పుడు కలిసివచ్చింది. ఏ గృహనిర్మాణ ప్రాజెక్ట్‌లో అయినా 60 నుంచి 70శాతం వరకు స్థలం కొనడానికే వ్యయమవుతుంది. ఇప్పుడు ఆ స్థలం ఎప్పుడో కొనడం వల్ల వాడియా గ్రూప్ ప్రత్యేకంగా పెట్టుబడులు పెట్టవలసిన అవసరం లేకపోయింది. గృహనిర్మాణాలను కేవలం అడ్వాన్స్‌ద్వారా వచ్చిన మొత్తంతో తేలికగా పూర్తి చేయవచ్చు. వడాలా ప్రాంతంలో ఒక మిలియన్ చదరపు అడుగుల నిర్మాణాలకు సంబందించిన పని పూర్తి చేసింది. రెండు, మూడు నెలల్లో కస్టమర్లకు ఆ ఇళ్లను స్వాధీన పరుస్తుంది. ప్రాజెక్టు దగ్గరే గృహనిర్మాణాలు చేపట్టడం వల్ల కార్మికులు వచ్చివెళ్లడానికి కూడా సౌకర్యంగా వుంటుంది. ఇక వర్లీ ప్రాంతంలో మరో మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని అభివృద్ధి చేస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ డిజైన్ దశ పూర్తిఅయ్యిందని ఇక నిర్మాణాలను చెపట్టాలని ముంబై రియాల్టి వెల్లడించింది. ముంబైలో వాడియా గ్రూప్‌కు 700 ఎకరాల స్థలం వుంది. వివిధ సంస్థల పేర్లతోనూ, ట్రస్టుల పేర్లతోనూ ఈ గ్రూప్ ఖాళీస్థలాలను కొని పెట్టుకుంది. బాంబే డయింగ్ కంపెనీ పేరుతోటి ప్రస్తుతం ఈ రెండు స్థలాలవున్నాయి. ప్రభాదేవీ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులు ఈ గ్రూప్ తిరిగి అభివృద్ధి చేస్తున్నది. అక్కడ కూడా రేట్లు బాగా పెరగడం వల్ల కొత్త నిర్మాణాలు అందుబాటులోకి వచ్చి కంపెనీకి మంచి లాభాలు సమకూరుతాయి.

రామగుండంలో మైన్‌మాక్స్‌ను సియెట్ టైర్లు

రామగుండం, జనవరి13: సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్ (సిఎస్‌టిఎల్) టిప్పర్ ట్రక్కులకు అవసరమయ్యే మైన్‌మ్యాక్స్ ప్రత్యేక టైర్లను రామగుండంలో ఆవిష్కరించింది. టైర్ బ్రేకర్ ప్లై టెక్నాలజీతో అందుబాటులోకి తెచ్చిన ఈ టైర్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయి. క్లిష్టమైన రహదారుల పై సులువుగా వెళ్లడంతో పాటు, పంక్చర్ రెసిస్టెన్స్ వీటి విశిష్టత. ఇక్కడ 11.00-20, 12.00-20, 12.00-24 సైజుల్లో ఈ టైర్లు లభిస్తాయి. ఈ మైన్‌మాక్స్ టైర్లు మరింత మెరుగైన గ్రిప్‌ను, ట్రాక్షన్‌ను కలిగి ఉండేలా ప్రత్యేకంగా డిజైన్ చేయబడ్డాయి. అధిక మైలేజీతో పాటు వాహనానికి మరింత మెరుగైన స్తిరత్వాన్ని అందిస్తాయి. "ఈ ప్రాంతంలో భారీ ట్రక్కుల సంచారం ఎక్కువ. రామగుండంలో మైన్‌మాక్స్ టైర్లను ఆవిష్కరించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ టైర్లను భారత్‌లో గనులు అధికంగా ఉండే పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒరిస్సా తదితర ప్రాంతాల్లో పరీక్షించి చూశాము. అసాధారణ ఫలితాలు నమోదయ్యాయి. ఈ టైర్లకున్న ఫీచర్లు, అవి అందించే లాభాలు వినియోగదారులకు నాణ్యతతో ఉన్న టైర్లనే కొనుగోలు చేశామన్న అభిప్రాయాన్ని కలిగిస్తాయి" అని సియోట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ గంబీరే వ్యాఖ్యానించారు. మైన్‌మ్యాక్స్ టైర్లు దేశంలోని అన్ని సియెట్ డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద అందుబాటులో ఉంటాయి. సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్ సియెట్‌లో సబ్సీడరీ సంస్థగా ఉంది. సియెట్ స్పెషాలిటీ టైర్ల గురించి..హైవే అప్లికేషన్స్, వ్యవసాయం, నిర్మాణం, నౌకాశ్రయాలు తదితర వాటి కోసం సియెట్



ప్రత్యేకంగా సియెట్ స్పెషాలిటీ టైర్స్ లిమిటెడ్‌ను సబ్సీడరీగా ఉంది. సిఎస్‌టిఎల్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాల్లో విస్తరించి ఉంది. గుజరాత్‌లోని హాలోల్‌లో పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్అండ్‌డి) సెంటర్‌ను నెలకొల్పింది.

తగ్గిపోతున్న మ్యూచువల్ ఫండ్స్ నిధులు



ముంబై, జనవరి 13: మ్యుచువల్ ఫండ్స్‌లోకి తరలివచ్చే నిధులు తరిగిపోవడం పట్ల కేంద్ర రిజర్వుబ్యాంకు ఆందోళన వెలిబుచ్చింది. మార్కెట్లో సంభవిస్తున్న పలు మార్పుల వల్ల దేశంలోని వివిధ మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు పెట్టే వారు క్రమంగా తగ్గిస్తున్నట్లు గత సంవత్సరం వేసిన లెక్కల్లో తేలింది. ఇది ఆశాజనకమైనటువంటి పరిస్థితి కాదని రిజర్వు బ్యాంక్ పేర్కొంది. 2017-18మొదటి అర్ధ సంవత్సరంలో 45,800కోట్లు వివిధ మ్యూచువల్‌ఫండ్స్‌కు తరలిరాగా అంతకుముందు అదేకాలంలో 2.02లక్షలకోట్లు తరలి వచ్చా యి.ఆరునెలలకాలంలో నాలుగో వంతుకు పడిపోయిన మ్యుచు వల్‌ఫండ్ మోత్తాల పట్ల కేంద్రబ్యాంక్ ఆందోళన ప్రకటించింది. ఇన్వెస్టర్లు ఒక క్రమపద్ధతిలో నెలవారి జమ చేస్తూ మ్యూచు వల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడం ఒక రివాజుగా మారింది. 2017-18లో ఈ విధంగా 2.88మిలియన్ మొత్తాలు జమకాగా 2018లో ఏప్రిల్ సెపెంబర్ కాలంలో స్వల్పంగా పెరిగాయి. అయితే మ్యుచువల్ ఫండ్స్‌లోకి వచ్చే పెట్టుబడులు తగ్గిపోయినా నెలవారి జమలు చేస్తూ పొదుపు మొత్తాలను మ్యూచువల్ ఫండ్స్‌కు తరలించేవారి సంఖ్య పెరగటం ఒక విశేషం. ఈ సంవత్సరం మార్కెట్ పరిస్థితులు ఎలావున్నా ఈరకమైన పెట్టుబడులు పెరుగుతాయని ఆశిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్ లిక్విడిటీ కూడా పరిస్థితి పెరుగుదలకు తోడ్పడుతుందని భావిస్తున్నారు. మ్యూచువల్‌ఫండ్స్‌లోకి కోత్తనిధులు రావడం, పాత నిధులు ఉపసంహారణ జరగడం, దైనందినప్రాతిపదిక మీద జరుగుతూ వుంటాయి. నిర్ధిష్ట కాలవ్యవధి ముగిసినా మ్యుచువల్ ఫండ్స్ నుంచి ఇన్వేస్టర్లు వైదోలగినా ఆమొత్తాలను కొత్తగా వచ్చే ఫండ్స్‌లోకి ఇన్వేస్టర్లు తరలిస్తుంటారు. ఈ ప్రతిఫలంగా లబించిన మొత్తంలో కొంత స్వప్రయోజనాలకు వాడుకున్నా, ఆ మొత్తం నుంచి కొంత మొత్తాన్ని మళ్లీ ఇన్వేస్ట్ చేయడం మాములే. అందువల్ల లిక్విడిటీ కూడా ప్రధాన అంశం. లిక్విడిటీ అవకాశం వున్నా విధానాలను, పద్దతులను ఎంతగా అవలంభిస్తే అంతగా మ్యూచువల్ ఫండ్స్ ప్రజాధరణ పోందుతాయి. లిక్విడిటీ సమస్యలను సత్వరం పరిష్కరించే అందుకు సెబి కూడా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసింది. వ్యవధి పూర్తిఅయిన వారికి తమ మొత్తాలను ఉపసంహరించుకునేందుకు పది రోజుల కంటే ఎక్కువ గడువు తీసుకోవద్దని సెబి అదేశిక సూత్రాలు జారీచేసింది. ఎన్ఎవిలను ఎప్పటికప్పుడు ప్రకటించడం, మాసప్రాతిపదికపై సమాచారాన్ని అందిచటం వంటి చర్యలు తప్పని సరిచేస్తూ అదేశాలు జారీ చేసింది. మ్యూచువల్ ఫండ్స్ సేకరించిన మొత్తం నిధుల్లో 15శాతం మించకుండా ఇల్‌లిక్విడ్ ఎస్సెట్స్‌లో మాత్రమే పెట్టుబడి పెట్టాలని మిగతా మోత్తమంతా లిక్విడ్‌కూ సమానంగా వుండాలని అందుకు తగిన చర్యలు ఫండ్ మేనేజర్‌ను గైకోనాలని సెబి పేర్కొంది. ఉపసంహారనకు తమ వద్దనున్న మొత్తాలు సరిపోని పక్షంలో, కొంత మేరకు ఋణాలు తీసుకోవచ్చునని అయితే అవి తక్షణం చెల్లించి వేసేలా చర్యలు గైకోనాలని, నెట్ ఎసేట్ విలువలో 20శాతం వరకు ఋణాలు గ్రహించే సావకాశం ఉందని సెబి స్పష్టం చేసింది.



కంజ్యూమర్ రంగానికి 2019 సానుకూలం

ముంబై, జనవరి 13: బ్రిటానియా ఇండస్ట్రీస్, కాల్గేట్ పామోలివ్, డాబర్ ఇండియా, గాడ్రేజ్ కంజ్యూమర్, హిందూస్థాన్ యూనిలివర్, మ్యారికో, నెస్లే వంటి కంపెనీల పేర్లు భారతీ గృహాలలో చిరపరిచితమైన పేర్లు. ఎఫ్ఎం సిజీ రంగానికి చెందిన ఈ కంపెనీలు గృహసంబంధమైన వినియోగవస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ రంగాల్లో వీటికి తోడు మరెన్నో కంపెనీలు పనిచేస్తున్నాయి. ఈ కంపెనీలు అన్ని తమ వస్తువులను లక్షలలో విక్రయిస్తుంటాయి. ప్రధానంగా ఈ రంగం ప్రత్యేకత వ్యాల్యూమ్ బిజినెస్. గ్రామీణ ప్రాంతాలలోనూ, పట్టణ ప్రాంతాలల్లోనూ, నగరాల లోనూ కోట్లలో వ్యాపారాన్ని చేస్తాయి. 2018 సంవత్సరంలో వినియోగవస్తువుల రంగం బాగా నడిచింది. 2019లోఈ రంగం పరిస్థితి ఆశాజనకంగా వుం టుందని భావిస్తున్నారు. రెండు, మూడేళ్ల క్రిందటి వరకు ఈ రంగం ఎన్నో సమస్యలను ఎదుర్కొంది. అయితే గత సంవత్సరం వాల్యూమ్ పెరిగింది. అదే విధంగా జిఎస్‌టీ కూడా పుట్టుకొచ్చింది. కంజ్యూమర్ డిమాండ్ పెరగడం వల్ల వాల్యూమ్ పెరిగిం దా, లేదా జిఎస్‌టీ వల్ల అస్సలు లెక్కలు వెలుగులోకి వచ్చాయా అన్న విషయం ఈ సంవత్సరం వ్యాపారదోరణి బట్టి తేల్చిచెప్పొచ్చు. ఇండియాలో ఇదివరకు ఏన్నడూ లేనంతగా మాల్స్ పెరిగాయి. పెద్ద పెద్ద గ్రూప్‌లో నగరాలలో, పట్టణాలో మాల్స్ ఏర్పాటు చేస్తున్నాయి. వాటివల్ల వస్తు వైవిధ్యం, పోటీబాగా పెరిగాయి. పెరిగే ఆర్థిక వ్యవస్థ కు ఇది దర్పణం పడుతుంది. కంజ్యూమర్ రంగం పరిస్థితి ఇప్పుటికి బాగుందని,గ్రామీణ మార్కెట్లు కూడా బాగా పూంజుకున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఉదాహరణకు ఎఫ్ఎంసిజి రంగంలోకి ప్రముఖ కంపెనీ అయిన హిందూస్థాన్ యూనీ లివర్ తమ వ్యాపారం 40శాతం గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తుందని వెల్లడిం చింది. అయితే క్రూడ్ ఆయిల్ పెరుగుదల, రూపాయ బలహీన పడటం ఈ రంగాన్ని దెబ్బతీస్తున్నది. ఈ రంగం లో పెరుగుదల 15శాతం వరకు వుందని టెక్నాలజీ, ఇంటర్ నెట్‌వినియోగం బాగా పెరిగిందని పరి శ్రమ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ జీవన విధానం బాగా అలవాటు అయ్యిందని వాటి వల్ల కంజ్యూమరిజం బాగా పెరిగిందని, మేకిన్ ఇండియా వల్ల కూడా కొత్త కొత్త ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. 2019లో టెక్నాలజీ కారణంగానూ, పోటీ వల్ల వివిధ వినియోవస్తువుల ధరలు కొద్దిగా తగ్గవచ్చునని భావిస్తున్నారు. వివిధ వస్తువులలో కలిపి విక్రయించే పద్ధతి బాగా ఆమలులోకి వచ్చిందని, ఇది మరింత బలపడు తుందని భవిస్తున్నారు. వస్తు వినియోగదారుల్లో అవేర్‌నెస్ బాగా పెరిగిందని, కెమికల్ వస్తువుల బదులు సహజ సిద్ధమైన వస్తువుల వినియోగం పెరిగే అవకాశం వుందని బావిస్తున్నారు. బహుళ జాతి సంస్థలు కూడా వినియోగ వస్తువులను ఉత్పత్తి చేసేటప్పుడు సహజసిద్దమైన ముడి పదార్థాల ప్రాతిపదికగా వస్తువులను తయారు చేయడం ప్రారంబించాయని వాటిని వినియోగించడం మొదలయ్యిందని భావిస్తున్నారు. డిటర్జెంట్లు వంటి హోమ్‌కేర్ వస్తువుల ఉత్పత్తి 20శాతం పెరగగలదని వీటిపై మరిన్ని డిస్కౌంట్లు లభించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇ-కామర్స్ ఈ రంగంలోని కొత్త పరినామం. ఇవి కాక ఫుడ్ బజార్, స్టార్ బజార్, డి-మార్ట్, రిలయన్స్ ఫ్రేష్, ఈజీడే వంటి మాల్స్, సూపర్ మాల్స్ నగరాలలో, పట్టణాలలో బాగా విస్తరిస్తున్నాయి. అపోలో ఫార్మసీ, మెడ్‌ప్లస్ వంటి ఫార్మా చైన్లు పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నాయి. ఎఫ్ఎంసిజి బాగా విస్తరిస్తున్నదని 27.86శాతం మేరకు విస్తరణ జరగలదని బావిస్తున్నది. ఇక గ్రామీణ ప్రాంతాలలో 15నుంచి 16శాతం పెరుగుదల వుండగలదని చెపుతున్నారు.

పంటలకు గిట్టుబాటు కల్పిస్తాం
తెలంగాణ వ్యవసాయ ముఖ్యకార్యదర్శి పార్థసారధి

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: వ్యవసాయ, ఉద్యాన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారధి వెల్లడించారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, ఆహారశుద్ధి తదితర అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత శాఖ పరిధిలో పండిస్తున్న ముఖ్యమైన పంటలలో తలసరి వినియోగం ఆధారంగా ఏ ఏ పంటలు కొరత ఉందనేది గుర్తించాలన్నారు. అలాగే ఏ ఏ పంటలు అధికంగా ఉత్పత్తి అవుతున్నాయో నిర్ధారణకు వచ్చి కొరత ఉన్న పంటలకు సాగు విస్తీర్ణం, నేల, వాతావరణ పరిస్థితులకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు పంటల కాలనీల ద్వారా వాటిని పెంచాలని, అలాగే అధిక ఉత్పత్తి ఉన్నటువంటి పంటలకు ఆహారశుద్ధి పరిశ్రమల స్థాపన ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను స్థానిక స్వయం సహాయ బృందాల ద్వారా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ఒకేసారి రాష్ట్రం మొత్తం ఈ కార్యక్రమాన్ని అమలు చేయడ కష్టతరమైనందున ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాలు, ప్రాంతాలను గుర్తించి ఇట్టి ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. కాగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమలకు ముడి సరుకును అందించే విధంగా సంబంధిత పంట కాలనీలను ప్రోత్సహించాలన్నారు. అలాగే రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి లభ్యత ఆధారంగా పెరిగే వరి సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆ పంట పెరగకుండా ప్రత్యామ్నాయ వ్యవసాయ, ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. మండల వారీగా వ్యవసాయ, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని ఒక వారం రోజుల్లో సేకరించి వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌కు పంపించాలన్నారు. ఈ మొత్తం కార్యాచరణ ప్రణాళికను ఈనెల 25వ తేదీ లోపు పూర్తి చేసి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ప్రయోగాత్మకంగా అమలుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. మరోపక్క కొత్తగా రూపొందించే ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని రైతులకు ప్రయోజనకరంగా, వారు పండించే ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రూపందించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ రాహుల్ బొజ్జ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ అఖిల్, వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్‌రావు, ఉద్యాన శాఖ డైరెక్టర్ ఎల్ వెంకట్రామ్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఉద్యాన విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్ల వినియోగంలో తెలంగాణ నంబరు-1
ఆంధ్ర నంబరు-3

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: కోడిగుడ్ల వినియోగంలో తెలంగాణ రాష్ట్రం ముందుంది. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ వివరాల ప్రకారం రాష్ట్రంలో కోడిగుడ్ల తలసరి వినియోగం ఏడాదికి 180గా ఉందని తేల్చింది. ఇది జాతీయ పౌష్టికా హార సంస్థ చెప్పిన తలసరి వినియోగానికి సమానం. దేశంలో కోడిగుడ్లను వినియోగించే రాష్ట్రాల్లో కెల్లా తెలంగాణ నెంబర్ 1 స్థానంలో నిలిచింది. ఇక 123 కోడిగుడ్లతో తలసరి వినియోగంలో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అయితే తలసరి వినియోగం 119గా ఉంది. ఆ తర్వాత స్థానాల్లో కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒడిశా, చత్తీస్‌ఘడ్‌లు వరుసగా ఉన్నాయి. దేశంలో కోడిగుడ్డ వినియోగంలో చివరి స్థానంలో రాజస్థాన్ నిలిచింది. ఈ రాష్ట్రంలో తలసరి వినియోగం 12 కోడిగుడ్లుగా ఉంది. కాగా దేశవ్యాప్తంగా రోజుకు 22 కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతుండగా, అందులో తెలంగాణ వాటా 3.2 కోట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో రోజుకు 1.7 కోట్ల కోడిగుడ్లను వినియోగిస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా వాడుతున్నారు. అందులో ఒక్క హైదరాబాద్‌లోనే 55 లక్షల కోడిగుడ్లను ఉపయోగిస్తున్నారు.

సంక్రాంతికి భారీగా చికెన్ ధరలు



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ పేరుతో చికెన్, మటన్ ధరలకు రెక్కలు వస్తున్నాయి. సంక్రాంతికి చికెన్‌కు డిమాండ్ పెరుగుతుందనే ఉద్దేశ్యంతో వ్యాపారులు కోళ్ల ఫారాల వద్ద క్యూకడుతున్నారు. గత ఏడాది దసరా సందర్భంగా కోళ్ల కొరత కారణంగా కిలో చికెన్‌కు 270 రూపాయల వరకూ ధర పలికింది. ఈ సారి అంతకంటే పెరుగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. రెండు వారాల క్రితం కిలో 175 రూపాయలు ఉన్న చికెన్ ప్రస్తుతం 195 రూపాయలకు చేరుకుంది. సంక్రాంతికి డిమాండ్ పెరిగి ఇది మరింతగా 280 రూపాయల వరకు పెరిగే వీలుందని లెక్కకడుతున్నారు. గత ఏడాది సంక్రాంతి రోజు తాను 270 కిలోల చికెన్‌ను అమ్మినట్లు హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి షరీఫ్ వెల్లడించారు. ఈ సంక్రాంతికి మరిన్ని అమ్మకాలు ఉంటాయని అంచనా వేస్తున్నామన్నారు. ఈనేపథ్యంలోనే ఇంచుమించు 500 కిలోలకు పైగా అమ్మకాలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. అందుకు అనుగుణంగా కోళ్లకు ఆర్డరు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారులు కోళ్లకు ఆర్డర్లు ఇచ్చేస్తున్నారు. హైదరాబాద్‌లో కోడి మాంసం అమ్మకాలు సంక్రాంతికి బాగా జరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో శివారులోని ఘట్‌కేసర్, జీడిమెట్ల, షాద్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల వద్ద వ్యాపారుల కొనుగోలు సందడి పెరిగింది. అత్యధికంగా బ్రాయిలర్ కోళ్లకే ఎక్కువ డిమాండ్ ఉందని వ్యాపారులు అంటున్నారు. ఇక నాటు కోడి ఖరీదు కావడం వల్ల కాస్త డబ్బున వారే వీటిని కొనుగోలు చేస్తున్నారు. కాగా సంక్రాంతికి చికెన్ అమ్మకాలు భారీగా జరుగుతాయని పౌల్ట్రీ వ్యాపారులు నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి సంక్రాంతి పండుగ దాదాపు నాలుగు రోజులు జరిగే అవకాశం ఉంది. 13వ తేదీ ఆదివారం కావడంతో సహజంగానే ఆరోజు భారీగా చికెన్ అమ్మకాలు జరుగుతాయి. అలాగే సోమవారం భోగి, మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ పండుగలు రానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ రోజుల్లో 5 లక్షల కిలోల వరకూ చికెన్ విక్రయాలు జరుగుతుంటాయి. ఆదివారం మాత్రం 70 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు ఉంటాయని అంచనా. వాస్తవానికి సాధారణ రోజుల్లోనే హైదరాబాద్ పరిధిలో లక్షన్నర నుండి రెండు లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతాయి. ఆదివారం రోజున 2.5 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతాయి. ఈ సంక్రాంతి ఒక్క రోజునే దాదాపు 3.50 లక్షల నుండి 4 లక్షల కిలోలకు పైగా చికెన్ అమ్మకాలు జరిగే వీలుందని అంచనా వేస్తున్నారు. కాగా రాష్ట్ర అవసరాలకు తగట్టు కోళ్ల సరఫరా లేకపోవడంతో చికెన్ ధరల్లో పెరుగుదల చోటుచేసుకుంటోంది.

వివిధ బ్రాండ్ల పేరుతో కల్తీ ఎరువులుసరఫరా
తెలుగు రాష్ట్రాల్లో నష్టపోతున్న రైతులు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నకిలీ, కల్తీ ఎరువులు రైతులను నిలువునా ముంచుతున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం సోమేపల్లిలో నకిలీ ఎరువుల బాగోతాన్ని విజిలెన్స్ అధికారులు బట్టబయలు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో దాడులు చేయగా 620 బస్తాలను సీజ్ చేశారు. ఉప్పులో రంగు కలిపి పొటాష్ ఎరువుల కింద అమ్ముతున్నట్లు బయటపడింది. ఈ నకిలీ ఎకువులు కర్నాటక రాష్ట్రం నుండి వచ్చినట్లు గుర్తించారు. ఈ విధమైన ఎరువులు తెలంగాణ రాష్ట్రానికి కూడా సరఫరా అయినట్లు తెలియవచ్చింది. కాగా అక్రమ సంపాదనకు అలవాటుపడిన పలువురు వ్యాపారులు వాటిని రైతులకు యదేచ్ఛగా అంటగడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో నకిలీ ఎరువుల అమ్మకాల ఎజోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు తదితర ప్రాంతాల నుండి తెలంగాణకు నకిలీ ఎరువులు సరఫరా అవుతున్నట్లు సమాచారం. యూని-5, కోబ్రా ప్లస్, హంటలర్, నియో గ్రీన్ బ్రాండ్ల పేరుతో తయారు చేసిన ఎరువులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లల్లో విక్రయిస్తున్నారు. అలాగే కొన్ని కంపెనీలకు ఎలాంటి లైసెన్సు లేకున్నా ఇటువంటి ఎరువులను రైతులకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడవుతోంది. తెలంగాణరాష్ట్రంలోఇపాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలనే నిబంధనలు ఉన్నా పలువురు ఫర్టిలైజర్ దుకాణం నిర్వాహకులు నకిలీ, కల్తీ ఎరువులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బయో ఎరువుల పేరిట రైతులకు ఎరువులను విక్రయిస్తున్నారు. 5 బస్తాల ఎరువులు తీసుకుంటే దానికి అనుబంధంగా ఒక సేంద్రీయ ఎరువుల మందును వ్యాపారులు రైతులకు విక్రయిస్తున్నాయి. ముగ్గురు రైతులు తమ పంటకు కావాల్సిన 30 బ్యాంగ్‌ల వంతున 90 బస్తాల ఎరువులను కొనుగోలు చేశారు. ఎరువులు చల్లేటప్పుడు తప్పనిసరిగా ఆయ మందును కలపాలంటూ వ్యాపారులు చెప్పడంతో రైతులు ఆవిధంగానే చేశారు. తీరా ఎరువుల బ్యాగ్‌లు తెరిస్తే ఇసుక ఎక్కువగా ఉండడంతో రైతులు ఆందోళన చెందారు. రాష్ట్రంలోని వనపర్తి తదితర జిల్లాల్లో ఈ నకిలీ, నాసిరకం ఎరువులను రైతులకు విక్రయిస్తున్నారు. వనపర్తి జిల్లాకు చెందిన ఒక రైతు రెండు మళ్లలో వంకాయ తోట సాగు చేశారు. వనపర్తిలోని ఒక ఎరువుల దుకాణంలో కొనుగోలు చేసిన ఎరువులను ఈ తోటకు వేశారు. తడి ఆరకుండా నీళ్ల పెడుతున్నా ఎరువు కరగకపోవడాన్ని గుర్తించారు. ఆ ఎరువును పరిశీలించగా, అందులో సున్నపురాళ్లు, గులకరాళ్ల ఉన్నట్లు కనుకొన్నారు. ఈవిధంగానే వనపర్తి మండలంలోనకిలీ ఎరువులను వినియోగించిన పలువురు రైతులు పూర్తిగా నష్టపోయారు. మరో ఫర్టిలైజర్ దుకాణంలో ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తుండగా తెలిసిన వ్యాపారి కావడంతో పలువురు రైతులు ఏటా ఆ వ్యాపారులు చెప్పిన ఎరువులనే తీసుకెళ్తున్నారు. వనపర్తి పట్టణంలో చాలా మందిరైతులు వేరుశనగ, వరి, వంకాయ, చిక్కుడు, టమాట పంటలను సాగు చేస్తున్నారు. ఇటీవల పంటలు సాగు చేసే సమయంలో ఒక ఎరువుల దుకాణం వద్ద 20-20 ఎరువులను దాదాపు 20 మంది రైతులు కొనుగోలు చేశారు. అయితే ఆయా మొక్కలు ఎదుగుదల లోపించడంతో ఎక్కడ పొరపాటు జరిగిందో తెలుసుకోని రైతులు మరోసారి మరోమారు ఆ ఎరువులనే తమ పొలాలకు మళ్లీ జల్లారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	84
డ్రెస్స్‌డ్	(Dressed)	106
విత్ స్కిన్	(with skin)	154
స్కిన్‌లెస్	(Skinless)	175

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	433	Hyderabad
నెక్ రేట్లు	(14 - 1 - 2019)	NECC RATES
(రిటైల్ ధర రూ.5.00	(Retail Price Rs.5.00)	
విజయవాడ	443	Vijayawada
గోదావరి	443	Godavari
విశాఖపట్నం	445	Visakha
వరంగల్	435	Warangal
చిత్తూరు	443	Chittoor
చెన్నై	450	Chennai
ముంబయి	495	Mumbai
న్యూఢిల్లీ	465	New Delhi
కోల్‌కతా	480	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	435	Namakkal

2 కోట్లతో పౌల్ట్రీభవన్, అంబర్‌పేటలో నిర్మాణం



హైదరాబాద్,జనవరి 13: తెలంగాణా పౌల్ట్రీ ఫెడరేషన్ భవనాన్ని నిర్మాణం చేసేందుకు పెదఅంబర్‌పెట్‌లో పదకొండు వందల గజాల స్థలాన్ని సమీకరించామని దాదాపు 2కోట్ల రూపాయల నిధులను కూడా సేకరించామని తెలంగాణ కోళ్ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కె.మొహన్ రెడ్డి శంషాబాద్‌లోని మల్లిక కన్వేషన్ సెంటర్లో జరిగిన తెలంగాణా కోళ్ల రైతుల సమావేశంలో ప్రకటించారు. ఇంకా మరి కొంత మంది రైతులు విరాళాలు ఇవ్వాల్సి వుందని కోడికి ఒక్క రూపాయ వంతున విరాళాన్ని సేకరించదలచామని తీసివేత కోళ్ల ధరల ప్రకటన సింగిల్ విండో విక్రయాల విజయోత్సవ సమావేశంలో ఆయన వివరించారు. గత జూన్ 1 వ తేదీ నుంచి తీసివేత కోళ్లను ఏక గవాక్ష విధానంలో విక్రయానికి ధరలు ప్రకటన చేసుకుంటూ వస్తున్నామని ఆయా సంఘం ప్రపటించిన ధరకు దాదాపు 30మంది వర్తకులు అంగీకరించిన దరిమిలా కోళ్ల రైతుల్లో ఐకమత్యాన్ని సాధించి 75 లక్షల కోళ్లను ఇంత వరకు విక్రయించామని విశదీకరించారు. రైతులు తమ సంఘం ద్వారా వి క్రయించుకునేందుకు ముందుగా పేర్లు నమోదు చేసుకుంటామని, వారి కోళ్లను ఏ వర్తకులు ఎంతకు కోనాలో ధర నిర్ణయించి ఆ ధరకే కోళ్ల రైతులు విక్రయించేలా గత జూన్ 1నుంచి ఏర్పాటు చేశామని వివరించారు. ధరల నిర్ణయానికి, విక్రయాల పర్యవేక్షణకు గానూ ఒక రైతులు వర్తకుల సమన్వయ సంఘం పనిచేస్తోందని తెలిపారు. హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ వి. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ కోళ్ల పెంపకం వ్యవసాయ పురోభివృద్ధికి ఇతోధికంగా సహాయం అందిస్తోందని నమ్మి కోళ్ల రైతులకు మొక్క జోన్నలు విద్యుత్ రాయితీ ధరలకు అందజేస్తున్న తెలంగాణా ప్రభుత్వ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏక గవాక్ష విక్రయంకు పకడ్బందీగా అమలు, తమ సహాయ సహకారాలు అందిస్తున్న వెంకటేశ్వర హేచ్‌ఆర్‌సీ జనరల్ మేనేజర్ శ్రీ కె.జి ఆనంద్‌కు ప్రత్యేక దన్యవాధాలు తెలియజేశారు. కోళ్ల రైతులకు రూ 20-25 వరకు అదనంగా ఆదాయం లభించేదిగా ఈ పథకం వుందని అభినందించారు. తెలంగాణా పౌల్ట్రీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి.రంజిత్ రెడ్డి ప్రసంగిస్తూ కలిసి కలదు సుఖం కలసి వచ్చిన అదృష్టం అనేనానుడిని నిజం చేశారని వందమంది వున్నలో ఐక్షత సాధించి కోడిపిల్లల కు ధరలు మేం నిర్నయించుకుంటే మమ్మిల్ని చూసి ఐదారు వందల మంది కోళ్ల రైతులు ఐక్యంచేసి తెలంగాణా పౌల్ట్రీ ఫెడరేషన్ లేయార్ కోళ్ల విక్రయానికి ధరలు ప్రకటించడం మహాగోప్ప కార్యక్రమమని ఇందుకు సంబందించిన తీసివేత కోళ్ల సంఘం నాయకులను అభినందించారు. స్వర్గీయ పద్మశ్రీ డా. బి.వి.రావ్ గారు కళలు కన్నా రైతుల ఐక్యతను, స్వయం ధరలు విధానాన్ని అమలు చేస్తున పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులను అభినందిస్తు వెంకటేశ్వర హాచరీస్ జనరల్ మేనేజర్ శ్రీ కే ఆనంద్ ప్రసంగించారు. బ్రీడర్స్ అసోపియేషన్ పూర్వ అధ్యక్షులు స్నేహ ఫధినేత శ్రీ డి.రామిరెడ్డి మాట్లాడుతూ మొదట్లో లక్షల కోళ్లకు ధరలు ప్రకటించి వేల మంది రైతుల ద్వారా వందల మంది వర్తకులతో అమ్మించటం అసాధ్యమనుకున్నాం కాని ఈ రోజు ఈ విజయోత్సవ సభ చేస్తుంటే కృషి పట్టుదల ఐకమత్యంతో ఏదైనా సాదించవచ్చునని నిరూపన అయ్యిందని ప్రసంసించారు. రాబోయే రోజుల్లో మేతకే కిలో ఒక్కంటికి 5రూపాయలు పేరిగే భయం వుందని మొక్క జోన్నకు కోరత ఏర్పడుతుందని ధరల ప్రకటన, విక్రయాలు మరింత శ్రద్ధగా వ్యవహరించాలని హితవు చెప్పారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు జె. రామిరెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచంలో రెండవ స్థానానికి భారతీయ కోళ్ల పరిశ్రమ పరుగులు తీస్తున్నప్పటికి రైతుల కష్టాలు ఆగమ్యగోచరంగా వున్నాయని, కోళ్ల రైతులకు మద్దతు ధరలు కిట్టుబాటు ధరలు ఇచ్చే దిక్కు వేవ్వరు లేరని ప్రభుత్వంలో పెద్దలకు నష్టాల గురించి తెలియజేస్తే పరిష్కారాలు వెతకాలని పిలుపుఇచ్చారు. ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు కసిరెడ్డి నారాయన ప్రసంగిస్తూ రైతుల సమస్య సాధనలోనూ కృషిచేస్తున్న కార్యదర్శి మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎర్రవెల్లి ప్రధీప్ రావ్ , ఇతర కార్యవర్గ సభ్యులను అబినందించారు. హైదరాబాద్ నెక్ జోనల్ చైర్మెన్ గుర్రం శేఖర్ రెడ్డి ప్రకటించిన ధరలకు తక్కువ కాకుండా గుడ్లను అమ్ముతూ కోళ్ల రైతుల ధర నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ ఏయిరియా నెక్ ప్రతినిధి పి. వెంకట్రారావ్ ఆధ్వర్యంలో కోళ్ల రైతుల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో శ్రీహితులు బి. రాజేంద్ర డా. కె. బాలస్మామి సంజీవ్ చింతావర్, పోట్లూరూ చక్రధర్‌రావ్ ఇతర కోళ్ల వర్తకులు పాల్గోన్నారు. ఇవి కాకుండా డిఎస్ఎస్ సుబ్రహ్మాణ్యం శ్రీఎంకే వ్యాస్, శశాంక్ పురోహిత్ , ఎంఎన్‌రావ్ తదితరులు పాల్గోన్నారు.

ఒకేవిడతగా రైతురుణమాఫీ అమలుచేస్తా

కేంద్ర,రాష్ట్ర బిజెపి నేతల అర్ధరహిత విమర్శలు: కర్ణాటక సిఎం కుమారస్వామి



బెంగళూరు, జనవరి 13: అధికారంలోనికి వచ్చేముందు ఎన్నికల హామీ ప్రకారం రైతురుణమాఫీని బడ్జెట్‌లోనే భరిస్తామని ముఖ్యమంత్రి కుమారస్వామి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 46వేల కోట్లమేర రైతురుణమాఫీ జరగాల్సి ఉందని , బిజెపి నాయకత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణలపై అపోహాలు వద్దని ఆయన రైతులకు సూచించారు. బిజెపి నాయకత్వం ఇటీవలే కేవలం కొద్దిమంది రైతులకు మాత్రమే లాల్లిపాప్‌ను అమలుచేసిందని ఆరోపించిన సంగతి తెలిసిందే. కాంగ్రెసక్షజెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలోని బడ్జెట్‌పరంగానే ఈ హామీ పూర్తిచేస్తామని ప్రకటించారు. వచ్చేనెల 8వ తేదీ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. ఒకే విడతగా రైతురుణమాఫీ అమల వుతుందని, ఇందుకు సంబంధించి బడ్జెట్‌కేటాయింపులు చేస్తామన్నారు. నాలుగుదశల్లో పూర్తిచేసేందుకు భిన్నంగా ఒకేసారి అమలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. రైతురుణమాఫీపై రాష్ట్ర, కేంద్ర బిజెపి నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. అలాగేకేంద్ర మంత్రులు కూడా బిజెపి జాతీయ మండలి సమావేశాల్లో రైతు రుణమాఫీని ప్రకటించినప్రభుత్వం ఇపుడు బ్యాంకర్ల నోటీసులు పంపిస్తుంటే చూస్తూ కూర్చుందని విమర్శించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రైతులరుణాలు రికవరీకి బ్యాంకర్లు ప్రయత్నిస్తుంటే ప్రభుత్వం నోరుమెదపడంలేదని అన్నారు. కుమారస్వా మి మాట్లాడుతూ నోటీసులు జాతీయ బ్యాంకులే జారీచేసాయని, ఇవి కేంద్ర ప్రభుత్వపరిధిలో ఉంటాయని పేర్కొన్నారు. బిజెపి నాయకుల మన స్తత్వం, వారి అవగాహన ఏపాటితో ఇపుడుఅ ర్థం అవుతున్నదని ఆయన ఎద్దేవాచేసారు. రైతు ఆందోళన, సమస్యలను పరిష్కరించడాన్ని ఎంత తేలిగ్గా తీసుకుంటున్నారో ఇదే నిదర్శనమని కుమారస్వామి పేర్కొన్నారు. 2019-20 సంవత్సరానికిగాను తాను వచ్చేనెల 8వ తేదీ బడ్జెట్‌ను శాసనసభలోప్రవేశపెడతానని అన్నారు. నాలుగుదశల్లో కాకుండా తాము ఒకే విడతగా మాఫీచేస్తామని కుమారస్వామి వెల్లడించారు. వచ్చే బడ్జెట్‌లోనే ఇందుకు సంబంధించిన కసరత్తులుపూర్తిచేసామన్నారు. నాలుగేళ్ల ఎట్టిపరిస్థితుల్లోను తీసుకోనని, ఇదే కేంద్ర బిజెపి నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఆర్థిక సంతులన చట్టం నిబంధనలు ఉల్లంఘించకుండా నిధులు కేటాయించి మరీ వచ్చే ఆర్థికసంవత్సరంలో రైతు రుణమాఫీని అమలుచేస్తానని వెల్లడించారు. మొత్తంరూ.46వేల కోట్లు ఒకేవిడతగా విడుదలచేసి చూపిస్తానని కుమారస్వామి స్పష్టంచేసారు. రాష్ట్రంలోని 1.70 లక్షలమంది రైతులకు లబ్దిచేకూరుతుందని, ఇప్పటికే 900 కోట్లు విడుదలచేసామని, జులైలో తాను బడ్జెట్‌లోనే ప్రతిపాదించానన్నారు. తొమ్మిదివేల కోట్లు ఇప్పటికే రైతురుణమాఫీకి కేటాయించామన్నారు. జనవరి 31వ తేదీనాటికి o11-12 లక్షలమంది రైతులకు రుణమాఫీ ఉపశమనం కలుగుతుందని వెల్లడించారు. యుపిఎ ప్రభుత్వం గతంలో రూ.70వేల కోట్లు కేటాయించిందన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోకూడా రైతురుణమాఫీ అమలయిందని గుర్తుచేసారు.

తాపి పైప్‌లైన్‌ప్రాజెక్టుపై భారత్ తుర్క్‌మెనిస్థాన్ సమీక్ష



న్యూఢిల్లీ, జనవరి 13: భారత్ తుర్క్‌మెనిస్తాన్‌లమధ్య నిర్మించతలపెట్టిన తాపి పౌపులైన్‌ప్రాజెక్టుపై ఇరుదేశాల విదేశాంగమంత్రులు సమీక్షించారు. తుర్క్‌మెనిస్తాన్, ఆఫ్గనిస్తాన్; పాకిస్తాన్, భారత్‌లమీదుగా ఈ పైపులైన్‌ప్రాజెక్టు కొనసాగు తున్నందున ప్రాధాన్యతను పరిగణనలోనికి తీసుకుని సత్వరమే పూర్తిచేయాలనినిర్ణయించారు. ఆదివారం విదేశాంగమంత్రి సుష్మస్వరాజ్ తుర్క్‌మెనిస్టాన్ విదేశాంగమంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భారత్ మధ్య ఆసియా చర్చలసందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలపై విభిన్నరంగాల్లో రెండుదేశాలు అందించుకుంటున్న సహకారం ఇతర అంశాలను సమీక్షించారు. ముందురోజే ప్రాచీననగరం అయిన సామర్‌ఖండ్ నగరానికి సుష్మస్వరాజ్ వచ్చారు. రెండురోజులపర్యటన నిమిత్తం ఉజ్బెకిస్తాన్‌కు వచ్చిన సుష్మ భారత్ మధ్యఆసియా దేశాల చర్చలనిమిత్తం హాజరయ్యారు. విభిన్నరంగాల్లో ప్రాంతీయంగా నెలకొన్న అంశాలు, ఆఫ్గనిస్తాన్‌కు కనెక్టివిటీని పెంచడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. తుర్క్‌మెనిస్తాన్ విదేశాంగమంత్రి రసిత్ మెరెడోతో సమావేశమైన సుష్మస్వరాజ్ రెండుదేశాలమధ్య చరిత్రాత్మక ద్వైపాక్షిక సంబంధాలున్నాయని, తాపి ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేసి ఆయా దేశాలతో పరస్పర సహకారం పెంపొందించుకుంటామని వెల్లడించారు. సహజవాయు నిల్వల్లో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా తుర్క్‌మెనిస్తాన్ నిలిచింది. 2014డిసెంబరునుంచి తాపి పైప్‌లైన్‌ప్రాజెక్టును చేపట్టింది. రోజుకు 90 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను పంపిణీచేసే ఈ పైపులైన్ 30 ఏళ్లపాటు పనిచేస్తుందని తుర్క్‌మెనిస్తాన్‌ప్రకటించింది.

కుంభ్‌మేళాకు వర్చువల్ రియాల్టీ కియోస్క్‌లు



ప్రయాగరాజ్, (యుపి) జనవరి 13: కుంభ్‌మేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికపరిజ్ఞా నంతో సందర్శకులకు కొత్త అనుభూతులు అందిస్తోంది. షహీస్నాన్, ఆర్తి, మేళా వంటి వాటిని 3డి ఫార్మాట్‌లో చూపిస్తోంది. వీడియోలద్వారా సందర్శకులు ఈ మొత్తంచూసే అవకాశం కల్పిస్తోంది. 2019 కుంభ్‌మేళాలో కొత్తకొత్త సాంకేతికపరిజ్ఞానం అమలుచేస్తోంది. గతంలో గోదావరి పుష్కరాలకు ఇదేతరహా ఫార్మాట్‌ను వినియోగించారు. వర్చువల్ రియాల్టీ కియోస్క్ల ద్వారా అందిస్తోంది. కుంభ్‌మేళాప్రాంతంలోని వివిధ కేంద్రాల్లో ముఖ్యంగా స్నానఘట్టాలవద్ద ఏర్పాటుచేస్తోంది. ప్రత్యేకంగా డిజైన్‌చేసిన హెడ్‌సెట్‌లను విఆర్‌టెక్నాలజీతో వినియోగిచడం దేశంలో ఇదే మొదటిసారి అని యుపి ప్రభుత్వం చెపుతోంది. ఈ వీడియోఆలను యాప్‌ద్వారా కూడా వీక్షించే సదుపాయం ఉంది. విఆర్‌డివోటీ అనే యాప్‌ను సృష్టించారు. ఈ హెడ్‌సెట్లు విఆర్ కియోస్క్‌లవద్ద కొనుగోలుచేసుకోవచ్చు. వర్చువల్ రియాల్టీ కియోస్క్‌లను కుంభ్‌మేళా 2019 పేరిట ఏర్పాటుచేసారు. మేళా, ఆర్తి, షహీస్నాన్ ఇతర ముఖ్యఘట్టాలను 3డి ఫార్మాట్‌లో వీక్షించే సదుపాయం కలుగుతోంది. యాప్ విఆర్‌డివోటీ ద్వారా విఆర్‌హెడ్‌సెట్స్‌ను ఉపయోగించి వీక్షించే సదుపాయం ఉంది. విఆర్‌డివోటీ మొబైల్ అప్లికేషన్‌ను గూగుల్‌ప్లేస్టోర్‌నుంచి పొందే సదుపాయం కల్పించారు. పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను విఆర్‌ప్లాట్‌ఫామ్‌పై స్మార్ట్‌ఫోన్‌లోనికి చేర్చుకునే సదుపాయం ఉంది. సెక్టార్ ఒకటి, రెండు, మూడు నాలుగ ఐదు ఆరు నుంచి 17, 19 సెక్టార్లలోని మేళా ప్రాంతాల్లో ఈ కియోస్క్‌లను ఏర్పాటుచేసారు. 3డి వర్చువల్ రియాల్టీ వీడియోలను కుంభమేళాకోసమే రూపొందిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా ప్రయాగరాజ్‌ను తీర్చిదిద్దుతున్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇందుకోసం మొత్తం 4300 కోట్ల రూపాయలు కేటాయించింది. ప్రయాగరాజ్‌లో ఏర్పాటుచేసిన టెంట్‌సిటీ ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఈనెల 15వ తేదీనుంచి ప్రారంబం అవుతున్న ఈ కుంభ్‌మేళాకు సుమారు 20 లక్షలమందికిపైగా భక్తులు హాజరవుతారని అంచనా. 15వ తేదీ మొదటి షహీస్నాన్, జనవరి 21వ తేదీ పౌష్ పూర్ణిమా, ఫిబ్రవరి 4న మౌని అమావాశ్య, ఫిబ్రవరి 10వతేదీ బసంత్ పంచమి, వచ్చేనెల 19వ తేదీ మాఘి పూర్ణిమ, మార్చి 4వ తేదీ మహాశివరాత్రి ముఖ్యదినాలుగా ప్రభుత్వం ముందుగానే ప్రకటించింది. లేజర్‌షోలు, ఫుడ్‌హబ్ వంటి వాటితోపాటు టెంట్‌సిటీ ఏర్పాట్లు ప్రత్యేక భారతీయ వంటకాలతో రెస్టారెంట్లు షామియానాలతో ఏర్పాటుచేసిన గ్రాండ్ సిటీని 3200 హెక్టార్ల పరిధిలోకుంభ్‌మేళాలో ఏర్పాటు చేసారు. పెయింట్‌మై సైఇటీ కార్యాచరణ కింద ప్రయాగరాజ్‌ను నగరవాసులు అత్యంత సుంద రంగా తీర్చిదిద్దారు. కుంభ్‌మేళా అథారిటీ ఇందుకు సహకరించింది. ఇంటర్‌సెక్షన్స్, ఫ్లైఓవర్లు, భవనాలు, నగరంలోని గోడలను పెయింట్స్ వేసి సుందరంగా తీర్చిదిద్దారు. సుమారు వెయ్యిమందికిపైగా కళాకారులు ఈ సుందరీకరణలో పాల్గొన్నారు.

మమతా కోల్‌కతా ర్యాలీ దేనికి సంకేతం ?




కోల్‌కతా, జనవరి 12 ప్రభాతవార్త: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జనవరి 19న కోల్‌కతాలో ర్యాలీ నిర్వహించ తలపెట్టారు. వాస్తవానికి ఆమె దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే త్వరలో కోల్‌కతాలో నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి ఆహ్వానం పలికారు మమత. అదే సమయంలో తాము కట్టబోయే కూటమిలో కాంగ్రెస్ ఉండకూడదని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము కూడా దేశ ప్రధాని రేసులో ఉన్నట్లు మాత్రం చెప్పకనే చెబుతున్నారు. ఈ ర్యాలీకి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు అవుతారని తెలుస్తోంది. ఇక రాహుల్ గాంధీ హాజరైతే కెసిఆర్ ఈ ర్యాలీకి వెళ్లే పరిస్థితి లేదని టిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అంతేకాదు మమత బెనర్జీ కా ంగ్రెస్ లేకుండా ఎస్‌పి, బిఎస్‌పిలు ఒక్కటికావడాన్ని అభినందించారు. మొత్తానికి బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మమత ర్యాలీ దేనికి సంకేతమని రాజకీయ వర్గాల్లో ప్రశ్నమొదలైంది. ఆమె యూపిఏ వెంట ఉంటారా...? కెసిఆర్ ఫెడరల్ ఫ్రంట్‌లో భాగస్వాములవుతారా..? మరో కొత్త కాంగ్రెస్, బిజెపియేతర కొత్త ప్రత్యామ్నాయాన్ని తయారు చేస్తారా... అనేది మీమాంశే. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికలకు కీలక ప్లేయర్ ఎవరవుతారో తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్ష రేసులో ఇవాంకా ట్రంప్ ?



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకా ట్రంప్ ప్రపంచ బ్యాంక్ అత్యున్నత పదవికి జరుగుతున్న రేసులో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈమేరకు ఆంగ్ల పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుత ప్రపంచ బ్యాంక్ అధిపతి జిమ్ యంగ్ కిమ్ ఫిబ్రవరిలో ఒకటో తేదీన పదవి నుంచి వైదొలగనున్నారు. ఆయన మరో ప్రైవేటు సంస్థలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో ప్రపంచ బ్యాంక్ చీఫ్ (అధ్యక్ష) పదవి కోసం అన్వేషణ మొదలైంది. ఇప్పటివరకు ప్రపంచ బ్యాంకులో అత్యధిక వాటా ఉన్న అమెరికా మద్ధతు లభించిన వారికే అధ్యక్ష పదవి దక్కుతుంది. 1945లో ప్రపంచ బా ్యంక్ ప్రారంభమైంది. అప్పటినుంచి ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడి ఎన్నికలో అమెరికాదే కీలకపాత్ర. ఈనేపథ్యంలో అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌కు పలు నామినేషన్ల్లు అందుతున్నాయి. వీటిలో డేవిడ్ మాల్పస్ (ట్రెజరీర్ అండర్ సెక్రటరీ ఫర్ ఇంటర్నేషనల్ అఫైర్స్), మార్క్ గ్రీన్ (యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ హెడ్), నిక్కీ హేలీ (యూన్ అంబాసిడర్) వంటి పేర్లు ఉన్నాయి. ఇందులో ఇవాంకా ట్రంప్ పేరు కూడా ఉందని తెలుస్తోంది. ఇతర దేశాల నుంచి కూడా ఈ పదవికి పోటీ ఉన్నా ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాయేతరులకు ఈ పదవి అప్పగించేందుకు అమెరికా ఆసక్తి చూపించకపోవచ్చని అంటున్నారు. ట్రెజరరీ డిపార్ట్‌మెంట్ అధికార ప్రతినిధి ఒకరు ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ....అమెరికా నామినీస్ విషయంలో తాము అంతర్గతంగా రివ్యూ ప్రారంభించామని చెప్పారని తెలుస్తోంది. కొత్త అధ్యక్షుడిని (ప్రపంచ బ్యాంకు) ఎన్నుకునేందుకు గవర్నర్లతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు ప్రపంచ బ్యాంకుకు 12మంది అధ్యక్షులుగా పనిచేశారు. కాగా, 37ఏళ్ల ఇవాంకా ట్రంప్ అమెరికా అధ్యక్షుడికి సీనియర్ అడ్వైజర్‌గా ఉన్నారు. జూలైలో ఆమె తన ఫ్యాషన్ బ్రాండ్‌ను మూసివేసి వైట్ హౌస్ కార్యాకలాపాలపై దృష్టి సారించారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ఆమె బ్రాండ్ల విక్రయాలు పడిపోయాయి.

ప్రవాస భారతీయ దివస్ ప్రతినిధులకు ప్రత్యేక రైళ్లలో ఉత్తరాది శాకాహార భోజనం



న్యూఢిల్లీ, జనవరి 13: కుంభమేళాకు హాజరయ్యాక ప్రయాగ్‌రాజ్ నుంచి ఢిల్లీకి వస్తున్న ప్రవాసీ భారతీయ దివస్ ప్రతినిధులకు ఈ నెల 24న ప్రత్యేక రైళ్లలో ఉత్తర భారతీయ శాకాహార భోజనం అందజేయనున్నారు. భారతీయ రైల్వేలు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులతో కూడిన ప్రభుత్వ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో ఈ నెల 21 నుంచి 23వ తేదీల్లో ప్రవాసి భారతీయ దివస్‌ను నిర్వహిస్తున్నారు. ఈ ప్రతినిధుల బృందం ప్రవాసీ భారతీయ దివస్ కార్యక్రమాల్లో పాల్గొన్న తర్వాత కుంభమేళాకు హాజరయ్యేందుకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటుంది. గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొనేందుకుగాను ఈ నెల 24న వారు ప్రత్యేక రైళ్లలో ఢిల్లీకి చేరుకుంటారు. 'ప్రవాసీ భారతీయ ప్రతినిధులకు స్థానికంగా లభించే రుచికరమైన శాకాహార భోజనం సమకూర్చాలని మేము నిర్ణయించాం. తీపి పదార్థమైన గాజర్ కా హల్వా, జామపళ్లు (అలహాబాదీ అమృత్)లతోపాటు ఉత్తరభారతీయ శాకాహార వంటకాలను మెనులో పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని' లక్నోలోని ఐఆర్‌సిటిసి చీఫ్ రీజనల్ మేనేజర్ అశ్వినీ శ్రీవాస్తవ తెలిపారు. ఈ నెల 24 రాత్రి భోజనం, ఆ మరుసటి రోజు అల్పాహారాన్ని ప్రతినిధులకు అందించనున్నారు. కాంటినెంటల్ లేదా సిద్ధం చేసిన భోజనాలను అందించే అవకాశం ఉన్నప్పటికీ ఉత్తర భారతీయ శాకాహార భోజనాన్ని ప్రతినిధులకు అందించేందుకే కమిటీ మొగ్గు చూపిందని రైల్వే వర్గాలు తెలిపాయి. కాగా, రాత్రి భోజనంలో పనీర్ మసాలా, వివిధ రకాల కూరగాయలతో చేసిన వంటకాలు, పప్పు, వరి అన్నం, పరాటాలతోపాటు గాజర్ కా హల్వా, చిక్కి, గులాబ్ జామూన్ వంటి స్వీట్లు అందజేయనున్నారు. అలాగే అలా ్పహారంగా ప్రయాగ్‌రాజ్ నుంచి తెప్పించిన జామపళ్లతోపాటు పోహ, ఉప్మాలతోపాటు దక్షిణాది వంటకాలను అందించనున్నారు. ప్రవాసీ భారతీయ ప్రతినిధుల కోసం దాదాపు మూడువేళ భోజనాలను రైల్వే వర్గాలు సిద్ధం చేస్తున్నాయని చీఫ్ రీజనల్ మేనేజర్ శ్రీవాస్తవ తెలిపారు.

రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా సీనియర్ బిజెపి ఎమ్మెల్యే కటారియా ఎంపిక



జైపూర్, జనవరి 13: రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా సీనియర్ బిజెపి ఎమ్మెల్యే గులాబ్‌చంద్ కటారియాను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైపూర్‌లోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన బిజెపి లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. గులాబ్‌చంద్ కటారియా (74)ను బిజెపిఎల్‌పి నేతగా కూడా ఎన్నుకున్నారు. అలాగే బిజెపిఎల్‌పి డిప్యూటీ నేతగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజేంద్ర రాథోడ్ ఎన్నికయ్యారు. బిజెపిఎల్‌పి నేతగా కటారియా పేరును మాజీముఖ్యమంత్రి వసుంధరా రాజే ప్రతిపాదించగా పార్టీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా మద్దతు పలికారు. ఈ పదవి కోసం ఒకేఒక ్క ప్రతిపాదన వచ్చిందని పార్టీ సమావేశం తర్వాత ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ విలేకరులకు తెలిపారు. కాగా, తనకు డిప్యూటీగా రాథోడ్‌ను కటారియా ఎంపిక చేశారు. ప్రొటెం స్పీకర్‌గా కటారియా కొత్తగా ఏర్పాటైన అసెంబ్లీలో తొలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఆయన ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. అలాగే వసుంధరారాజే ప్రభుత్వంలో ఆయన హోంమంత్రిగా ఉన్నారు. 1997లో కటారియా తొలిసారిగా ఎమె ్మల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1980లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇకపోతే 1993 నుంచి అన్ని అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. సోమవారం కటారియాతో గవర్నర్ కల్యాణ్‌సింగ్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. కాగా రాథోడ్ అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా సేవలందించారు. ఈ సమావేశానికి కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి, రాజస్థాన్ పోల్ ఇన్‌చార్జి అయిన ప్రకాశ్ జావదేకర్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాను ్ష త్రివేది, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మదన్‌లాల్ సైనీ హాజరయ్యారు.

భారత్‌చైనా సరిహద్దుల్లో రూ.21వేల కోట్లతో రోడ్లనిర్మాణం

కేంద్ర ప్రజాపనులశాఖ డిపిఆర్‌లకు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 13: భారత్‌చైనా సరిహద్దు వెంబడి 44 కీలకమైన రోడ్లను నిర్మాణంచేసేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించింది. పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లోని పాకిస్తాన్ వెంబడి 2100 కిలోమీటర్ల రోడ్లను నిరికమంచాలనినిర్ణయించింది. అలాగే భారత్ చైనా సరిహద్దు వెంబడి 44 వ్యూహాత్మక రోడ్లను నిర్మిస్తోంది. కేంద్ర ప్రజాపనులశాఖ నివేదికను అనుసరించిచూస్తే మొత్తం భారత్ చైనా వెంబడి సైనికదళాల రాకపోకలకు వీలుగా రోడ్లను నిర్మిం చాలని ఆదేశించిందని వెల్లడించింది. భారత్ చైనా సరిహద్దుల్లోని వాస్తవాధీన రేఖవెంబడి నాలుగువేల కిలోమీటర్ల నిడివిపొడవునా రోడ్ల నిర్మాణంచేయాల్సి ఉంటుంది. ఈ రెండుదేశాలమధ్య జమ్ముకాశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. భారత్ సరిహద్దులవెంబడిప్రాజెక్టుల నిర్మాణానికి చైనా ప్రాధాన్యం ఇస్తుండటంతో భారత్ కూడా అందుకు ధీటుగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. డోక్లాం ట్రై జంక్షన్‌వద్ద 2017లో 73 రోజులపాటు సైనిక ప్రతిష్టంభన తర్వాత ఆప్రాంతంలోరోడ్లనిర్మాణం చేపడుతోంది. అదేఏడాది ఆగస్టు28వ తేదీ ప్రతిష్టంభ నకు తెరపడింది. చైనా రోడ్లనిర్మాణాన్ని నిలిపి వేస్తామని అంగీకరించడంతో భారత్ తన సైనిక బలగాలనుసైతంఉపసంహరించుకుంది. 44 వ్యూ హాత్మక రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.21వేల కోట్లు ఖర్చవుతుంది. ఐదురాష్ట్రాల పరిధిలో ఈరోడ్లు నిర్మించాల్సి ఉంది. జమ్ముకాశ్మీర్, హిమాచల్‌రపదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని సరిహద్దుల్లో భారీప్రాజెక్టును చేపడుతోంది.

ఆ ఇద్దరి సాహసం 1500 మంది ప్రాణాలు కాపాడింది..!

కొల్హాపూర్, జనవరి 13: ఇద్దరు యువకులు చూపించిన చొరవ సాహసం కొల్హాపూర్‌నుంచి హైదరాబాద్‌వస్తున్న రైలు ప్రయాణీకులు సుమారు 1500 మంది ప్రాణాలు కాపాడగలిగారు. ఇద్దరు యువకులు హుబ్బలి సమీపంలో బైక్‌పై వెళుతుండగా రైల్వేట్రాక్‌పై భారీ చెట్టు కుప్పకూలి ఉండటాన్ని గమనించారు. అదే సమయంలో కొల్హాపూర్‌నుంచి హైదరాబాద్‌కు రైలు వస్తుండటానిన గమనించిన ఇద్దరు రైలుకు ఎదురు పరిగెడుతూ దాని ఆపేందుకు ప్రయత్నంచేసారు. పట్టాలపై పరిగెత్తుకుంటూ వస్తున్న ఇద్దరినిచూసిన లోకోపైలట్ వారు అలా ఎందుకుచేస్తున్నారోనని ఆలోచిస్తూనే రైలును ఆపాడు. అదేసమయంలో దూరంగా ట్రాక్‌పై పడి ఉన్న చెట్టు కనిపించింది. దీనితో వారిని అభినందిస్తూనే రైల్వే అధికారులకు సమాచారం చేరవేసాడు. సిబ్బంది వచ్చి చెట్టును తొలగించినతర్వాత రైలు కదిలింది. అప్పటివరకూ వివిధ స్టేషన్లలో ఆగి ఉన్న రైళ్లు తర్వాద కదిలాయి. ఇద్దరి సాహసంతో పెద్దప్రమాదమే తప్పిందని అధికారులు వారిని ప్రశంసలతో ముంచెత్తారు.

సొంతసామ్రాజ్యాల నిర్మాణంకోసం ప్రతిపక్షాల తహతహ

బూత్‌స్థాయి కార్యకర్తలతో ప్రధానిమోడీ



చెన్నై,జనవరి 13: కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రజాసాధికారతవైపు నడిపించాలని చూస్తుంటే దేశంలోని ప్రతిపక్షాలు వారి సొంత సామ్రాజ్యాలు నిర్మించుకోవాలని చూస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. తమ పాలనలో ప్రజలు స్వయంసాధికారతవైపు కొనసాగేదిశగా కృషిచేసామని ఆయన గుర్తుచేసారు. బిజెపికి వ్యతిరేకంగా మహాకూటమిని ఏర్పాటుచేయడంపైమోడీ మరోసారి ఆదివారం ధ్వజమెత్తారు. బిజెపి దేశానికి సేవలందించేందుకు అహరహం శ్రమిస్తోందని, అదే అవకాశవాద కూటమి రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయ పార్టీలు తమ సొంత రాజ్యాలు నిర్మించుకోవాలని తహతహలాడుతున్నాయన్నారు. బిజెపికి వ్యతిరేకంగా కూటమి అనేది స్వల్ప కాలికమేనని, ఈ కూటమి ఆయా పార్టీల ప్రయోజనాలకోసమేనని ఆయన పేర్కొన్నారు. ఇతర పార్టీలతరహాలో తాము రాజకీయాల్లో విభజించి పాలన సిద్ధాంతాలు అమలుచలేయలేమని అన్నారు. తమిళనాడులోని ఐదు పార్లమెంటరీ నియోజకవర్గాల బూత్‌స్థాయి కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు భారతీయ జనతాపార్టీకి, దేశానికి ఎంతో కీలకమని, తదుపరి అభివృద్ధి అజెండా అమలుకు ఈ ఎన్నికలు కీలకం అవుతాయన్నారు. ఓవైపు మేం అభివృద్ధి అజెండాతో ముందుకుపోతున్నామని, మరోవైపు అవకాశ వాద కూటమి, వంశపారంపర్య పార్టీలు అధికారంకోసం తహతహలాడుతున్నాయని అన్నారు. మోడీ చెడ్డవ్యక్తి అయి ప్రభుత్వం పనిచేయడంలేదంటే ప్రభుత్వం అధికారంలో కొనసాగుతుందా అని ఆయన ప్రశ్నించారు. అంతా సవ్యంగా సాగితే ఇపుడు కూటమి బాధ ఎందుకని ఆయన ప్రతిపక్షాలపై మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని అనేక రంగాలు యువత, రైతులు, మహిళలకు బిజెపితో పటిష్టమైన బంధం ఉందని అన్నారు.

చిరునవ్వుతో పలకరింపు..

ఆపై మొత్తం సమాచారం సేకరణ

అనికా వలలో 50 మంది భారత్ జవాన్లు

జైసల్మేర్,(రాజస్థాన్),జనవరి 13: భారత్ సైనిక రహస్యాలను ఛేదించేందుకు పొరుగుదేశం శతవిధాలా ప్రయత్నిస్తూనే ఉన్న సంగతి తెలిసిందే. సైబర్‌దాడులు, వెబ్‌సైట్ల హ్యాకింగ్ ఒక ఎత్తు అయితే అందమైన అమ్మాయిలను ఎరగావేసి సైనికులనుంచే నేరుగా సైనిక రహస్యాలను రాబట్టుకునేందుకు పాకిస్తాన్ ఇంటిలిజెన్స్ ఏజెన్సీ శతవిధాలాప్రయత్నిస్తున్నది. అడుగడుగునా కట్టడిచేస్తున్నా ఎక్కడో ఒకచోట మన సైనికులు అమ్మాయిల అందమైన మాటలకు పడిపోతున్నారు. ఇదే తరహాలో అనిక్‌చోప్రా తన పేరు అని పరిచయం చేసుకున్న ఒక అందమైనయువతి తన ఫేస్‌బుక్,మెసేంజర్ వినియోగించి ఏకంగా 50 మంది సైనికులను వలలో వేసుకుంది. అనికాచోప్రా పాకిస్తాన్ ఏజెంట్‌గా పనిచేసింది. భారత ఆర్మీ కెప్టెన్‌గా పరిచయం చేసుకుని ఆకుపచ్చ చీరెతో అందంగా నవ్వులు చిందిస్తూ ఉన్న ఒకప్రొఫైల్‌ను పోస్టుచేసింది. అంతే ఒక్కసారిగా ఆమెకు మన సైనికులు ఫిదా అయిపోయారు. ఒక్కరు ఇద్దరు కాదు ఏకంగా 50 మంది సైనికులు చిక్కుకున్నారు. సోమ్‌వీర్‌సింగ్‌అనే జవాను అందరికంటే చనువుగా మెలిగాడు. సోమ్‌వీర్‌సింగ్‌కు ఈమె పరిచయం కాకముందే పెళ్లి అయింది. చివరికి వీరిద్దరిబంధం దేశభద్రతకు సంబంధించిన నిగూఢ రహస్యాలను పంచుకునేంతవరకూ వెళ్లింది. ఆమె పాకిస్తాన్ ఏజెంట్ అని తెలుసుకోలేకపోయిన సోమ్‌వీర్ జైసల్మేర్‌లోని ఆర్మీస్థావరంలో జరిగే కార్యకలాపాలకు సంబంధించినచిత్రాలు అనికచోప్రాతో పంచుకున్నాడు. చివరికి దేశ భద్రతకు సంబంధించినరహస్యాలుసైతం పాక్ ఏజెంట్‌తో పంచుకున్నందుకు పోమ్‌వీర్‌సింగ్‌ను పోలీసులు అరెస్టుచేసారు. 2016లోనే అనిక సోమ్‌వీర్‌సింగ్‌కు ఫేస్‌బుక్‌ద్వారా పరిచయం ఏర్పడింది. అలామొదలైన వీరిపరిచయం చివరకు సోమ్‌వీర్ భార్యకు విడాకులిచ్చి అనికను వివాహంచేసుకోవాలన్న పరిస్థితికి పిచ్చిలోనికి చేరుకున్నాడు. గత ఐదునెలలుగా పదేపదే ఫోన్‌కాల్స్ మాట్లాడుతుండటంతో ఆతని ఫోన్‌కాల్స్‌పై మిలిటరీ ఇంటిలిజెన్స్ వర్గాలు నిఘా ఉంచాయి. తీగలాగితే మొత్తం డొంక కదిలిందన్నట్లు చోప్రా పాకిస్తాన్ ఏజెంట్ అని ఇంటిలిజెన్స్ గుర్తించింది. అనిక తొలుత ఎక్కడినుంచి పోస్టులు పెడుతున్నావని అడిగేది. మి మలిటరీ ట్యాంక్‌ఫోటోలు పంపించాలని అడిగేదని, అలా అడిగిన సందర్భంలో ఆతను ఫోటోలు పంపినట్లు ఇంటిలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఇదిలా ఉంటే అనిక చోప్రా పరిచయం పెంచుకున్న 50 మంది సైనికులనుసైతం విచారించాలని మిలిటరీ నిఘా విభాగం నిర్ణయించింది. మొత్తం మీద హనీట్రాప్‌తో భారత సమాచారాన్ని మొత్తం సేకరించేందుకు మన సైనికులపై పాక్ అందమైన యువతలను ఎరవేస్తున్నదనిఈ ఉదంతం మరోసారి స్పష్టంచేసింది.

గనిలో పైకప్పుకూలి 21మంది కూలీల మృతి

బీజింగ్, జనవరి 13: వావయ్యచైనా ప్రాంతంలోని ఓ గనిలో పైకప్పు కూలిపోవడంతో 21 మంద ఇకూలీలు మరణించారని స్థానిక మీడియా ప్రకటించింది. షాంఘ్జి ప్రాదేశిక ప్రాంతంలో లిజియాగావ్ బొగ్గుగనిలో భూగర్భ ప్రాంతంలో 87 మంది కూలీలు పనిచేస్తుండగా హఠాత్తుగా పైకప్పుకూలిపోయింది. 19 మంది అక్కడికక్కడేమరణించగా 66 మందిప్రాణాలతో బైటపడ్డారు.

డార్జిలింగ్ నేపాల్ అంతర్భాగమే..!

అప్పగించాలని సంతకాల సేకరణ



ఖాట్మండు, జనవరి 13: నేపాల్‌కు చెందిన ఒక స్వచ్ఛందసంస్థ భారత్‌లోని సరిహద్దుప్రాంతాలను తమకు అప్పగించాలని డిమాండ్‌చేస్తోంది. ఉత్తరాఖండ్ రాజధాని డార్జిలింగ్‌కూడా నేపాల్‌లో భాగమేనని వాదిస్తోంది. నేపాల్ సరిహద్దులుగా ఉన్న ప్రాంతాలను డార్జిలింగ్‌తోసహా బ్రిటిష్ ఈస్ట్ ఇండియాయకంకపెనీకి అప్పగించిందని, ఒక ప్రత్యేక ఒప్పందంద్వారా 1816లోనే అందచేసిందని, ఆంగ్లో నేపాలీస్ యుద్ధం ముగింపుసందర్భంగానే ఈ ఒప్పందం జరిగిందని వెల్లడించింది. ఇందుకోసం ఈ స్వచ్ఛంద సంస్థ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. తాము చేజార్చుకున్న ప్రాదేశిక సరిహద్దులను నేపాల్‌కు అప్పగించాలని, బ్రిటిష్ హయాంలో భారత్‌కు ఇచ్చిన సొగాలి ఒప్పందం 1815 కింద అప్పగించిన ప్రాంతాలు నేపాల్‌పరిధిలోనికే వస్తాయని అన్నారు. గ్రేటర్‌నేపాల్ నేషనలిస్టుఫ్రంట్ కూడా ఇందుకు మద్దతునిచ్చింది. అంతేకాకుండా జాతీయ సమైక్యతాదినోత్సవాన్ని నిర్వహించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న రైజింగ్ నేపాల్‌అనే దినపత్రిక ఈ కథనాన్ని ప్రచురించింది. దేశంలోని ప్రజలనుంచి బైటి ప్రాంతంనుంచి కూడా సంతకాలను సేకరిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఫ్రంట్‌ఛైర్మన్ ఫణీంద్ర నేపాల్ కథనం ప్రకారం ఈ ప్రచారం ఏప్రిల్ మధ్యస్తం వరకూ కొనసాగిస్తామన్నారు. నేపాల్‌స రిహద్దులైన డార్జిలింగ్‌తో సహా ఇతర ప్రాంతాలు ఒక ప్రత్యేక ఒప్పందం ప్రకారం 1816లో బ్రిటన్‌భారత్‌కు అప్పగించారని, అనంతరమే ఆంగ్లో నేపాలీ యుద్ధం ముగిసిందని ఫణీంద్ర వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం నేపాలీ నియంత్రణలో ఉన్న ప్రాదేశిక ప్రాంతం మొత్తం నేపాల్ కింగ్ యుద్ధంలో అంతకుముందే గెలుచుకున్నారని, కింగ్‌డమ్ ఆఫ్ సిక్కింగ్‌గా పిలిచేవారని, తూర్పుప్రాంతంలోనస ఇక్కిం, పశ్చిమప్రాంతంలో కుమాంవ్న్, ఘర్‌వాల్ ప్రాంతాలునేపాల్ కిందకే వస్తాయని అన్నారు. సంతకాల సేకరణ జరిగిన తర్వాత ఈ మొత్తం నేపాల్ అధ్యక్షునికి అందచేస్తామని, ఐక్యరాజ్యసమితి సెక్రటరీజనరల్, సమితి భద్రతా మండలి ఐదుగురు సభ్యులు, సార్క్ సెక్రటరీజనరల్‌కు ఈ సంతకాల నివేదికను అందచేస్తామని ఫణీంద్ర వెల్లడించారు.




Career
విద్య-ఉపాధి-వికాసం

ఆన్‌లైన్ పాఠాలపైనే అందరి దృష్టి!



ఆధునిక ప్రపంచంలో కాలంతోపాటు అన్నీ రంగాల్లో మార్పులు వస్తున్నట్లే. అందులో భాగంగానే విద్యారంగంలో కూడా అనేక మార్పులొచ్చాయనే చెప్పాలి.విద్యారంగంలో మార్పులు కేవలం కరికులం, విద్యాబోధనల్లోనే కాకుండా విద్యార్థులు నేర్చుకునే పద్ధతుల్లో వారి ఆసక్తుల్లో కూడా మార్పులొచ్చాయి. దానిలో భాగంగానే విద్యార్థులు ఇప్పుడు తరగతి గదికి వెళ్లి పాఠాలు నేర్చుకోవడం కంటే ఆన్‌లైన్ లెర్నింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ-లెర్నింగ్ , ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విస్తృతంగా పెరిగిందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. విద్యార్థులు ఎక్కువగా దీనివైపే మొగ్గు చూపడానికి అనేక కారణాలున్నాయి.నేటి యువత ప్రతీ చిన్న విషయానికి ఆన్‌లైన్ మీదే ఆధారపడుతున్నారనంలో సందేహమేలేదు. దీనికి ప్రధాన కారణం స్మార్ట్‌ఫోన్‌ల వాడకం విరివిగా పెరగడమనే చెప్పాలి. ఎందుకుంటే అరచేతిలో ఉన్న ఫోన్‌లోనే అన్ని విషయాలు తెలుస్తుంటే వేరే చోటికి వెళ్లాల్సిన అవసరం లేదుకదా. ఆన్‌లైన్ లోని నిష్ణాతులైన లెక్చరర్ల క్లాసులు, రకరకాల పరీక్ష పేపర్లు అన్నీ ఆన్‌లైన్‌లోనే లభిస్తున్నపుడు విద్యార్థి దానికే ఎక్కువ మొగ్గుచూపుతున్నారు.



టెక్నాలజీ యుగంలో మన దేశంలో దాదాపు 1700-1900వరకు ఆన్‌లైన్ ఎడ్యుకేషనల్ సంస్థలున్నాయంటే, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ఎంతలా విస్తరిస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రోజురోజుకూ దీనికి ఆదరణ పెరుగుతుందనే అభిప్రాం నిపుణులు వెలుబుచ్చుతున్నారు. రానున్న రోజుల్లో మరింత ముందుకు దూసుకుపోయే అవకాశముంది. అందుకుగాను వీటిని అందించే సంస్థలు విద్యార్థుల డిమాండ్లకు అనుగుణంగా తమను తాను వృద్ధి చేసుకోవడానికి, పోటీని తట్టుకొని నిలబడటానికి సాయశక్తులా ప్రయత్నిస్తున్నాయనే చెప్పాలి. దీనికారణంగా రానున్న రోజుల్లో దీని ప్రభావం మరింత పెరిగే అవకాశముందనే చెప్పాలి. ఇవి ఇంతలా ప్రాచుర్యంలోకి గల కారణాలను పరిశీలిద్దాం.

ఈ- ట్యుటోరియల్స్:

ఆన్‌లైన్‌లో నిపుణులైన వారు చెప్పే పాఠాలను వినడాన్ని ఈ-ట్యుటోరియల్స్ అంటారు. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో వీటి ప్రాముఖ్యత ఎక్కువగానే ఉంది. ట్యుటోరియల్స్ స్కూల్ స్థాయి నుంచి ప్రొఫెషనల్ కోర్సుల వరకు అందరికీఅందుబాటులో ఉన్నాయి. మామూలుగా అయితే నేటి ప్రపంచంలో ముందుండటానికి ప్రతీవాళ్లు ఏదో ఒక కోచింగ్ సెంటర్‌కో లేక ట్యూషన్లకో వెళ్తూనే ఉన్నారు. అలా వెళ్లడానికి కాలం ధనం ఎక్కువ వెచ్చించాల్సి వస్తోంది. అంతసమయం అక్కడ గడిపి ఇంటికి వచ్చి పునఃశ్చరణ చేసుకోవడానికి సమయం చాలక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ -ట్యుటోరియల్స్ వల్ల ఇలాంటి సమస్య ఉండదనే చెప్పాలి. ఇంట్లో కంప్యూటర్ ముందు కూర్చొని తమకు కావలసిన నిపుణుల లెక్చర్స్ వినొచ్చు. దీనికి కావలసిందల్లాకంప్యూటర్ దానికి ఇంటర్నెట్ కనెక్షన్. అందుకే ఎక్కువ మంది తల్లిదండ్రులు కూడా వీటివైపే మొగ్గు చూపుతున్నారు.

సౌకర్యాలు:

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో సమయానికి వెళ్లలేకపోతున్నాననే బాధ విద్యార్థికి ఉండదు. ఎందుకంటే ఒకసారి ఒక పోర్టల్‌లో సబ్‌స్క్రైబ్ చేసుకుంటే మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆక్లాసులను వినే సౌలభ్యం ఇందులో ఉంది. అంతే కాకుండా విన్న దానిలో సందేహాలను క్షణాల్లో నివృత్తి చేసుకునే సదుపాయం కూడా ఉంది. మనకు సంబంధించిన సమాధానాలనే కాకుండా, అందులో సబ్‌స్క్రైబర్లుగా గల మిగిలిన విద్యార్థుల సందేహాలను,వాటి సమాధానాలను కూడదా తెలుసుకోవచ్చు. విద్యార్థి కొంత మంది గెస్ట్ లెక్షర్స్ విని అందులో తమకు నచ్చిన ట్యూటర్స్‌ను ఎంచుకునే అవకాశం కూడా ఉంది. ట్యూటర్స్‌ను కూడా వారి అభిరుచి ప్రకారమే ఎంచుకునే వీలుంది. దీనివల్ల విద్యార్థులు క్లాసులు వినడానికి ఎక్కువ మొగ్గుచూపే అవకాశమంటుంది.



మాక్‌టెస్ట్‌లు- వర్చువల్ ల్యాబ్స్:

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ వల్ల విద్యార్థులు తమ నైపుణ్యాలను అంచనా వేసుకునే అవకాశం ఉంటుంది. ఎలా అంటే అన్ని సంస్థలు విద్యార్థులు ఏ అంశంలో వెనకబడి ఉన్నారో, దేనిపై ఎక్కువ దృష్టి సారించాలో తెలస్తుంది. అంతేకాకుండా ఫలితాలతో పాటు తగిన సూచనలు కూడా మాక్ టెస్ట్‌లు నిర్వహించిన సంస్థలు తెలియజేస్తాయి. దీంతో విద్యార్థులకు తమశక్తి సామర్థ్యాలు స్పష్టంగా తెలుస్తాయి. వాటి ద్వారా మరో సౌలభ్యం కూడా ఉంది. అదేంటంటే ప్రాక్టికల్ వర్క్ సంబంధించిన లాబ్‌వర్క్‌ చాలా స్పష్టంగా చూపించడం జరుగుతుంది. ఇది విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

భయమెందుకు:

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌ను అందిస్తున్న సంస్థలు ఈ-ట్యూటర్స్, లెక్చరర్స్‌గా నిష్ణాతులైన వారినే నియమించుకునే ప్రయత్నమే చేస్తాయి. ఎందుకంటే సరైన వారిని ఎంచుకోకపోతే ఇతర ఆన్‌లైన్ సంస్థలతో పోటీ ఎదుర్కోవటం అంత సులభమైందేమీ కాదు. అందుకే ఫ్యాకల్టీని నియమించుకునే విషయంలో సంస్థలు చాలా జాగ్రత్తగ వ్యవహరిస్తాయనే చెప్పాలి. సరైన ప్రమాణాలు పాటించకుంటే రిప్యుటేషన్ దెబ్బతింటుంది. అందుకే విద్యార్థులు నిపుణుల విషయంలో భయపడాల్సిన పనిలేదనే చెప్పాలి.

ఆన్‌లైన్ పరీక్షా విధానం:

ప్రస్తుతం ఉన్న విద్యారంగంలో ఎక్కువ పోటీ పరీక్షలు ఆన్‌లైన్ లోనే జరుతున్నాయి. జెఇఇ నుంచి గేట్,క్యాట్,జిప్యాట్ తదితర పరీక్షలన్నీ ఆన్‌లైన్ లోనే జరుగుతున్నాయి. ఇవి కేవలం జాతీయ స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా ఆన్‌లైన్ పరీక్షా విధానం అమలులోకొచ్చింది.రానున్న రోజుల్లో అకడమిక్ పరీక్షలన్నీ కూడా ఆన్‌లైన్ విధానంలో జరిగినా ఆశ్చర్య పోనవసరంలేదు. దీనికి అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధమై ఉంటే సరిపోతుంది.

నైపుణ్యాలు:

ఆన్‌లైన్‌లో క్లాసులు వినడానికైనా, లేక ఆన్‌లైన్ పరీక్షలు హాజరుకావడానికి విద్యార్థులకు కొన్ని స్కిల్స్ వచ్చి ఉంటే ఇబ్బంది పడకుండా ఉంటారు. దీనికి అనుగుణంగా విద్యార్థులు టైపింగ్ స్కిల్స్, కీబోర్డు కమాండ్స్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలి. దీనివల్ల విద్యార్థులు సమయాన్ని ఆదా చేసుకోగలుగుతారు.

భాషతోనే మనుగడ సాధ్యం



ఈ ప్రపంచంలో ఎక్కడికి వెళ్లాలన్నా మనకు కావలసింది భాషాపరిజ్ఞానం. దీనితోనే మనం దేనినైనా సాధించగలం. తేసుకోగలం కూడా అందుకే భాషపై పట్టు ఉంటే మన భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలుగుతాం. మనం మనుగడ సాధించాలంటే చక్కటి భాషాచాతుర్యం వుండాలి. మనం ఉదయం లేచిన దగ్గర్నుండి రాత్రి విశ్రమించేదాకా ఎప్పుడూ మాట్లాడుతూనే వుంటాం,అని సంభాషించే కళని అద్భుతంగా అలవరచుకొంటే జీవితంలో అత్యున్నత సోపానాలను అధిగమించగలం. ఇంతకూ ఈ భాషా పటిమని ఎలా పెంపొందించుకోవాలో ఇక్కడ చూద్దాం.

1.మాట్లాతూనే ఉండాలి:

అసలు మాట్లాడుతుంటేనే కదా మన సంభాషణ చాతుర్యం బయటపడేది. నోరు విప్పకపోతే భాషకి స్థానం ఎక్కడ మౌనమే నీ భాషా ఓ మూగ మనసా అన్నది ప్రస్తుత పోటిరంగంలో పనికి రాదు.మన మనసులో మాట బయటకురాకపోతే ఎన్నో పోగొట్టుకుంటాం.ఇష్టమైన అమ్మాయితో ధైర్యంగా చెప్పలేక పోవడం ఇంటర్వ్యూలో బిడియంతో మాట్లాడకపోవడం,తల్లిదండ్రులతో మనసులో మాట చెప్పకపోవడం.ఇవన్నీ మన జీవితంలో మనం చేసే తప్పిదాలు.కాబట్టి మీకు చక్కటి సంభాషణ కళ అలవడాలంటే ఎప్పుడూ మాట్లాడుతూనే వుండాలి.

2.మీతో మాట్లాడేవారిని గౌరవించండి

మీరు ఎవరితోనైతే సంభాషిస్తున్నారో వారిని తేలికగా చూడకండి.వారి ప్రతి మాటని శ్రద్ధగా ఆలకించండి. వారి భావాలను గౌరవించండి.ఎదుటివారి దుస్తులు,స్టేటస్‌లను బట్టి వారిని తక్కువ అంచనా వేయకండి. ఆడంబరాలకంటే వారి మంచితనం ఇతరులను గౌరవించే విధానం గొప్పవని తెలుసుకోవాలి.

3.అవతలవారి మీద ఆసక్తి చూపండి

భాషాపటిమని పెంచుకోమంటే కొంతమంది అదే పనిగా అవతల వారు వింటున్నారా లేదా అని కూడా పట్టించుకోకుండా మాట్లాడుతుంటారు. మీరు ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే అవతలి వ్యక్తి యొక్క హాబీలు, అనుభవాలు మరియు వారి సమస్యల పట్ల ఆసక్తి చూపండి,అంతేకాని వన్‌వే ట్రాఫిక్‌లా మీ దారిన మీరు మాట్లాడేస్తుంటే అవతలవారు రెండోసారి మీతో మాట్లాడటానికి లేదా కలవడానికి ఇష్టపడరు.

4.మీరు చెప్పేది అర్థమవుతోందో లేదో తెలుసుకోండి

అసలు మీరు మాట్లాడే విషయం పై మీకు అవగాహన వుందో లేదో తెసుసుకోండి. అందుకే మీరు మాట్లాడేముందు ఏం మాట్లాడబోతున్నారో తెలుసుకొని మరీ మాట్లాడండి.మీరు మాట్లాడేది అవతల వారి మెదడుకు అర్థమవుతుందో లేదో చూసుకోండి. నా స్నేహితుడొకుడు గురూ వాడికి ప్రమోషన్ వచ్చింది.అనో గురూ వాడికి మసాలాలు ఇష్టం అనో అంటాడే తప్ప ఆ వాడు ఎవడో పేరు చెప్పడు మనం ఆ వాడు ఎవడో తెలుసుకోవాలంటే ఓపికని పణంగా పెట్టాల్సిందే . అలాకాక గురూ ఆ కిశోర్‌కి ప్రమోషన్ వచ్చింది అంటే అర్థవంతంగా వుంటుంది.అంతేగాక వాడు వీడు గాడు అది దాని లాంటివి అనాగరికతని సూచిస్తాయి, అలాంటి పదాలను వాడకుండా వుంటే ఉత్తమం

5.తక్కువ మాట్లాడండి ఎక్కువ వినండి

భగవంతుడు మనకు రెండు చెవులు ఒక నోరుని ఇచ్చాడు, అంటే ఎక్కువ విని తక్కువ మాట్లాడమని కాబట్టి మీరు తక్కువ మాట్లాడి అవతల వ్యక్తి భావాలు అభిప్రాయాలు వింటే మీకు విజ్ఞానం పెరుగుతుంది అవతల వ్యక్తి మాటలు వినడమంటే అతడి భావాలు అతడి ముఖం అతడి శరీరతత్వం అన్నింటి మీద శ్రద్ధ పెట్టి వినాలి సుమా అప్పుడే మీకు అసలు విషయం అర్థమవుతుంది.

6.అభినందించండి

మీరు అవతల వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు వీలైనప్పుడల్లా అభినందించడానికి ప్రయత్నించండి. వారి ముందు పొగడి వెనకాల విమర్శించకండి అన్ని మాటాలు శ్రద్ధగా విని అవతల వ్యక్తి వెళ్ళగానే వాడు సుత్తిగాడు గురూ తల బొప్పి కట్టింది అని కామెంట్‌లు వెదజల్లుతారు.ఇలాంటి విష సంస్కృతిని విడనాడండి. మనం చెప్పిన చెప్పుడు మాటలు ఎవరో ఒకరు అతడికే చేరవేస్తారని మర్చిపోవద్దు.వీలైతే ఆశావహ దృక్పథం పెంపొందించుకోండి. అవతల గురించి అప్రియమైన మాటలు ,గాసిప్‌లు మాట్లాడి మన మెదడుని కాలుష్యం చేసుకోవద్దు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు



ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శపాఠశాలల్లో 2019-20 విద్యా సంవత్సరానికి గాను ఆరోతరగతి ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. **అర్హతలు:** 2018-19 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొందిన వారై ఉండాలి. సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నిరవధికంగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి. **వయోపరిమితి:** ఒసి, బిసి విద్యార్థులు2007 సెప్టెంబర్1, నుంచి 2009ఆగస్టు 31 మధ్య జన్మించిన వారై ఉండాలి. ఎస్సి, ఎస్టి విద్యార్థులు 2005సెప్టెంబర్ 1 నుంచి 2009ఆగస్టు 31 మధ్య జన్మించిన వారైనా అర్హులే. **ప్రవేశపరీక్ష తేదీ:** 2019 ఏప్రిల్ 1, ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు.

పరీక్షాకేంద్రం: ఆదర్శపాఠశాల పనిచేస్తున్న చోటనే పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఐదోతరగతి స్థాయిలో తెలుగు/ ఆంగ్లమాధ్యమాల్లోఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా, దీనికిగాను ముందుగా పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

ఫీజువివరాలు: ఒసి, బిసిలకు రూ. 100 ఎస్సి, ఎస్టిలకు రూ. 30 . **పరీక్ష ఫీజుకు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి11. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. **వెబ్‌సైట్:** https://apms.ap.gov.in

వ్యవసాయ శాఖలో ఖాళీలు

భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన క్రాప్స్‌డివిజన్ ఒప్పంద ప్రాతిపదికన 32 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. **ఒప్పంద కాలవ్యవధి:** సంవత్సరంపాటు, **విభాగాల వారీ ఖాళీలు:** నేషనల్ కన్సల్టెంట్ -6, కన్సల్టెంట్ -4, ప్రోగ్రాం మేనేజర్-1, లీడ్ ప్రోగ్రామర్-1, సీనియర్ ప్రోగ్రామర్ -1, ప్రోగ్రామర్-1, టెక్నికల్ అసిస్టెంట్ -18, **అర్హత:** పోస్టును బట్టి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ డాక్టరేట్ డిగ్రీ, ఎంటెక్ ఉత్తీర్ణతతో పాటు సుదీర్ఘ పని అనుభవం ఉండాలి. **వయోపరిమితి:** 2018 ఏప్రిల్ 1, నాటికి 65ఏ సంవత్సరాలు మించ కూడదు. **ఎంపికవిధానం:** పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా, **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి 22.

వెబ్‌సైట్: www.indiaseeds.com



ఆస్ట్రానమర్ అవ్వాలంటే..

ఆస్ట్రానమర్ అవ్వాలనుకునేవారు ఇంటర్‌లో ఎంపిసి తీసుకొని డిగ్రీలో ఫిజిక్స్ సబ్జెక్టు ఉన్న కోర్సును లేదా ఆస్ట్రోఫిజిక్స్ ఉన్న బిఎస్సి ఆస్ట్రోపిజిక్స్ చేయాలి. మీరు ఆస్ట్రానమర్ అవ్వాలనుకుంటే ముందుగా మాథ్స్, ఫిజిక్స్‌లపై మంచి పట్టుసాధించాలి. అంతేకాకుండా కష్టపడే తత్వం ఓర్పు చాలా అవసరం. వీటితో పాటు నిశితమైన పరిశీలన కూడా ఉండాలి. డిగ్రీ పూర్తి చేసిన తరువాత ఎంఎసి ్స ఫిజిక్స్ లేదా అప్లైడ్ ఫిజిక్ ఆస్ట్రానమీ చేయాలి. ఆతరువాత గేట్ కాని, నెట కాని, జస్ట్ రాసి అర్హత సంపాదించి పిహెచ్‌డిలో చేరి ఆస్రాటనమీ చేయొచ్చు. దీనిని పూర్తి చేసిన తరువాత ఆస్ట్రానమర్‌గా లేదా స్పేస్ ఫిజిసిస్ట్ అవ్వొచ్చు.

ప్రతిభని పూర్తిగా ఉపయోగించండి.!



"నా జీవితంలో నా ప్రతిభని ఉపయోగించింది కేవలం 25 శాతం మాత్రం" అన్నాడు అల్బర్ట్ ఐన్‌స్టీన్. ప్రపంచంలో అతికొద్ది తెలివైన వారిలో ఒకరిగా పేరు పొందిన ఐన్‌స్టీన్ తన ప్రతిభలో 25 శాతం మాత్రమే ఉపయోగించినప్పుడు మామూలు వాళ్లమైన మనం ఎంత శాతం వినియోగించి వుంటాం?

ఎక్కువ శాతం ప్రజలు కేవలం 10-12 శాతం మాత్రమే తమ ప్రతిభ ప్రావీణ్యాలను ప్రదర్శించి వుంటారు. గమ్మత్తేమిటంటే అలాంటివారు తమ ప్రతిభ విశేషాలను ప్రదర్శించకముందే జీవితం నుండి నిష్క్రమిస్తారు. వాళ్లు బాగున్న రోజుల్లో ఏ పనీ చేయకుండా మరణశయ్య మీద ఉన్నప్పుడు "అయ్యో! నేను నా పూర్తి సమయాన్ని వినియోగించు కోలేకపోయాను" అని విచారపడుతుంటారు.

కనుక మీలోని ప్రతిభ విశేషాలను వీలైనంత గరిష్టంగా వినియోగించండి. వయసు మీరకముందే మీలోని ప్రతిభ పాటవాలను గరిష్టంగా ఉపయోగించుకోండి. ఇంగ్లీషులో "మీరు మీ శక్తిలో 25 శాతం వినియోగిస్తే గొప్పవారిగా పరిగణిస్తారు. 50 శాతం ఉపయోగించుకుంటే ప్రపంచంలో పది మందిలో ఒక గొప్పవారిగా పరిగణించబడతారు. 100 శాతం వినియోగించుకున్నవారికి ప్రపంచమే పాదాక్రాంతం అవుతుంది" అన్న సామెత ఉంది.

'ప్రతిభ' అంటే మీ స్వంత ప్రతిభని ప్రదర్శించడమే కాదు. ఇతరుల ప్రతిభని మీరు, మీకు అనుగుణంగా మలుచుకోవడం కూడా ప్రతిభని ఉపయోగించుకున్నట్లే! మీ కింది ఉద్యోగులను మీ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకున్నా మీరు సక్సెస్‌ని సాధించినట్లే!జీవితం చాలా చిన్నది. ఈ చిన్ని జీవితంలో మీకున్న ప్రతిభని గరిష్ట స్థాయిలో ఉపయోగించుకోండి. అలా ఉపయోగించుకోలేనినాడు మీ మానవ జీవితాన్ని సార్థకత ఎన్నటికీ లభించదు!

కాకతీయ వర్సిటీలో బిఎడ్‌కోర్సు



వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యావిభాగం 2018-19కి గాను బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ దూర విద్య విధానం (బిఎడ్-డి ఎం) ప్రోగ్రాంలో చేరేందుకు ఇన్ సర్వీస్ టీచర్ల నుంచి దరఖాస్తులు కోరుతోంది. **అర్హత:** జనవరి 31, నాటికి రెండేళ్ల రెగ్యులర్ సర్వీస్ ఉండాలి. బిఎ/బికాం/ బిఎస్సి ఉత్తీర్ణత సాధించి, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ/ ఎయిడెడ్/ ఎంపిపి/ జడ్‌పిపి/ ప్రభుత్వగుర్తింపు పొందిన పాఠశాలల్లో పనిచేస్తూ ఉండాలి. **ఎంపికవిధానం:** ప్రవేశ పరీక్ష ద్వారా, **ప్రవేశపరీక్షతేదీ:** ఫిబ్రవరి 18. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా, **ఫీజువివరాలు:** రూ.800/- **దరఖాస్తు ఆఖరుతేదీ:** జనవరి 25 **గమనిక:** ఆలస్య రుసుముతో ఫిబ్రవరి 2 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. పూర్తివివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. **వెబ్‌సైట్:** http://sdlceku.co.in

పాఠకులకుసూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:
vaarthacareer@gmail.co

విద్యుత్ సంస్థలకు కొనుగోళ్ల భారం

కొనుగోలుకు రూ.18,500 కోట్లు , ప్రభుత్వ సాయం రూ.5,500 మాత్రమే

దేశవ్యాప్తంగా మిగులు విద్యుత్, నష్టాల ఊబిలో ట్రాన్స్‌కో, డిస్కంలు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ భారం ఆ సంస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర విద్యుత్ సంస్థలపై పడుతోందని అంచనా. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 5,500 కోట్ల రూపాయల భారాన్ని మాత్రమే భరిస్తానని అంటోంది. ఇప్పటికే విద్యుత్ సంస్థలు చేస్తున్న అదనపు విద్యుత్ కొనుగోళ్ల ఖర్చులకు ప్రభుత్వం చెల్లింపులు చేయకపోవడంతో అవి ఆర్థికంగా నష్టాల బాట పట్టాయనేది అధికారవర్గాల వాదన. అంతేకాకుండా స్వల్పకాలిక అవసరాలకు టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించిన ధరకన్నా అధిక రేట్లకు ఎస్పీడీసీఎల్ విద్యుత్‌ను కొనుగోలు చేస్తోంది. కరెంటు కోత లేకుండా ఎంత ధరైనా చెల్లించి కొనాలని ప్రభుత్వం ఆదేశించడంతో నాలుగున్నరేళ్లలో ఏకంగా 18,500 కోట్ల రూపాయలు చెల్లించి విద్యుత్‌ను కొనుగోలు చేశారు. ఈనేపథ్యంలో 2014 నాటికి తెలంగాణ ట్రాన్స్‌కో, డిస్కంలు 13 వేల కోట్ల రూపాయల మేర నష్టాల్లో ఉండగా, ఇప్పుడవి సుమారు 30 వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధానాన్ని అవలంబిస్తే ట్రాన్స్‌కో, డిస్కంలు కోలుకో లేని నష్టాల్లో కూరుకుపోతాయని అధికారవర్గాలే హెచ్చరిస్తున్నాయి. మరోపక్క దేశం మొత్తం మీద పలు రాష్ట్రాల్లో మిగులు విద్యుత్ పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్‌ను అమ్ముదామన్నా కొనే నాధుడు లేరని విద్యుత్ సంస్థలు వెల్లడిస్తున్నాయి. గతంలో మొదలు పెట్టిన వేల మెగా వాట్ల ప్రాజెక్టులు 2015 సంవత్సరం నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభించడమే మిగులు విద్యుత్‌కు ప్రధాన కారణమని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో మిగులు విద్యుత్ ఏవిధంగా సాధ్యపడిందనే దానిపై సర్వత్రా చర్చనీయాంశమైంది. తెలంగాణ రాష్ట్రం సాధించి అధికారంలోకి రాగానే విద్యుత్ సమస్యను పరిష్కరించామని, దాని ఫలితమే మిగులు విద్యుత్ సాధ్యపడిందని విద్యుత్ శాఖ గొప్పగా ప్రచారం చేస్తోంది. అయితే ఇది ఒక్క తెలంగాణ రాష్ట్రం గొప్పకాదని, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలన్నీ మిగులు విద్యుత్‌లోకి వచ్చాయనే వాదన విద్యుత్ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) 2017-18 వార్షిక లెక్కల ప్రకారం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితి ఆశాజనకంగా ఉందని వెల్లడించింది. 2017-18 నాటికి దేశంలో అవసరమైన విద్యుత్ 1229661 మిలియన్ యూనిట్లు కాగా, లభ్యత 1337828 మిలియన్ యూనిట్లుగా ఉంది. దీంతో 108167 మిలియన్ యూనిట్లు అంటే అవసరమైన విద్యుత్ కన్నా లభ్యత ఎక్కువగా ఉందనేది సీఈఏ లెక్కలు స్పష్టం చేశాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొదలు పెట్టిన ఒక్క ప్రాజెక్టు ఆశించిన స్థాయిలో ఉత్పత్తి ప్రారంభం కాలేదు. ఉత్పత్తి చేస్తున్నవన్నీ గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులే కావడం విశేషం. దేశంలోని చండీఘర్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, కేరళ, సిక్కిం, ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, మేఘాలయ మొత్తం 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అసలు విద్యుత్ కోతలు అనేవి లేవు. ఇంకా రాజస్థాన్, హిమాచల ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం, నాగాలండ్, త్రిపుర, బీహార్ రాష్ట్రాల్లో కేవలం 1 నుండి 2 శాతం మాత్రమే లోటు ఉంది. మరోపక్క తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో దేశంలోని చాలా రాష్ట్రాల కంటే ముందుంది. తలసరి విద్యుత్ వినియోగం, విద్యుత్ డిమాండ్ పెరగడం వంటి విషయాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యుత్ కొనుగోలుకు ఉన్న అన్ని అవకాశాలనూ పరిశీలించింది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుండి, ఆంధ్రప్రదేశ్‌లోని ప్లాంట్లు, ఇతర ప్రైవేటు ప్లాంట్ల నుంచి కొనుగోలు చేయడమే కాకుండా సౌర, పవన్ విద్యుత్ కూడా తక్కువ మొత్తాల్లో లభ్యమైనప్పటికీ కొనుగోలు చేసింది. దీంతో తెలంగాణ విద్యుత్ అవసరాలు తీరి సమృద్ధ స్థితికి చేరింది. విద్యుత్ సామర్థ్యాన్ని సంతరించుకోవడం అనేది రెండు రకాల అవకాశాలు ఉన్నాయి. సొంతంగా ఉత్పత్తి చేసుకోవడం, రెండోది కొనుగోలు చేయడం. అయితే తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ కొనుగోలు చేయడం బాగా కలిసొచ్చిందనేది అధికారవర్గాల భావన. విద్యుత్ ఎక్కడ అందుబాటులో ఉన్నా కొనుగోలు చేస్తూ వచ్చింది. అదే సమయంలో సొంతంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు మూడు ప్లాంట్లు నిర్మిస్తోంది. విద్యుత్ సమృద్ధిగా ఉండడంతో వినియోగం కూడా అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం దేశంలో విద్యుత్ వినియోగ రేటు, పెరుగదల అత్యధిక శాతం ఉన్న రాష్ట్రం తెలంగాణగా గుర్తింపు తెచ్చుకుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తలసరి విద్యుత్ వినియోగం ఏకంగా 59.32 శాతానికి పెరిగినట్లు సీఈఏ లెక్కలు తెలుపుతున్నాయి. 2013-2014 సంవత్సరంలో తెలంగాణలో తలసరి విద్యుత్ వినియోగం 1084 యూనిట్లు ఉండగా, 2017-18 నాటికి అది 1727 యూనిట్లకు చేరింది. ఈనేపథ్యంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ప్రారంభించింది. అదే సమయంలో వ్యవసాయ కనెక్షన్లు 51.37 శాతం పెరిగాయి. గత నాలుగేళ్లలో కొత్తగా 4.23 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చినట్లు విద్యుత్ శాఖ ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం స్థాపిక విద్యుత్ సామర్థ్యం 2014లో 7778 మెగావాట్లు కాగా, 2018లో అది 15606 మెగావాట్లకు చేరింది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ, సరఫరా వ్యవస్థలను 20,177 కోట్ల రూపాయలతో బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంది. దీనికితగినట్లుగా 45880 మెగావాట్ల సామర్థ్యం ఉన్న 3 కొత్త విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని ప్రారంభించింది. ఇందులో యాదాద్రి, భద్రాద్రి, కేటీపీఎస్-7 ఉన్నాయి. అయితే భద్రాద్రి ప్లాంట్‌లో సబ్ క్రిటికల్ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. అది పాతపడిపోయిందని, దాని వల్ల కాలుష్యంతోపాటు, ఏటా 450 కోట్ల రూపాయల మేర అదనపు భారం అవుతుందని విద్యుత్ శాఖ అధికారవర్గాలు భావిస్తున్నాయి. ఇక యాదాద్రి ప్లాంటు అక్కడ కాకుండా బొగ్గు దొరికే చోట నిర్మించాలని అంటున్నారు. అసలు బొగ్గు దొరకని ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ప్లాంట్లు నిర్మించారని అభ్యంతరం పెట్టిన ప్రభుత్వం ఇప్పుడు యాదాద్రి ప్లాంటును ఎలా నిర్మిస్తుందనేది సందేహాస్పదమే అవుతోంది. ప్రస్తుతం దేశంలో చాలా పవర్ ప్లాంట్లు వేలానికి వచ్చాయి. సగటున ఒక



మెగావాట్ సామర్థ్యం 3 నుండి 4 కోట్ల రూపాయలకు దొరుకుతోంది. అంటే ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంటు పెట్టేందుకు అయ్యే ఖర్చు మొత్తం ప్లాంట్ పెట్టడానికి అయ్యే ఖర్చును, అది ఉత్పత్తి చేసే విద్యుత్ మెగావాట్లతో భాగిస్తే వస్తుంది. చతీస్‌గఢ్ విషయంలో ఆ ఖర్చు దాదాపు 9 కోట్ల రూపాయలకు పైగా అవుతోంది. పైగా అక్కడ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేసినా చేయకపోయినా వెయ్యి కోట్ల రూపాయల వరకూ చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల ఈ ఒప్పందం కొనసాగించే బదులు వేలానికి వచ్చిన ప్లాంట్లను కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలించాలనే డిమాండ్ విద్యుత్ రంగ నిపుణుల నుండి వ్యక్తమవుతోంది. అలాగే 2010 నుండి 2014 వరకూ 2,82,875 కొత్తగా ఇచ్చిన వ్యవసాయ కనెక్షన్లు కాగా, 2014 నుండి 2018 వరకూ 4,28,208 కనెక్షన్లు ఇచ్చారు. 2017-18 సంవత్సరానికి విద్యుత్ వినియోగంలో వృద్ధి 13.62 ఉండగా, ఇది దేశంలోనే అత్యధికం కావడం విశేషం. కాగా 24 గంటల విద్యుత్ కారణంగా ఎప్పుడూ మోటార్లు తిరగడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ మోటార్లు ఉన్న పెద్ద రైతులు నిరంతరం వాటిని నడిపిస్తుండడంతో చిన్న రైతులకు నీరు అందడం లేదన్న సమస్య కూడా ఉన్నట్లు విద్యుత్ అధికార్లు గుర్తించారు.

సామాన్యభక్తులకు వేడినీళ్లేవి ?

కాటేజీ గదుల్లో గీజర్లకు నోచుకోరా!

తిరుమల,జనవరి 13, ప్రభాతవార్తప్రతినిధి: వేలకోట్లరూపాయలు వార్షిక బడ్జెట్...దేశవిదేశాల్లో ఆలయాల నిర్మాణానికి, ఇతరత్రా సౌకర్యాలకు, అనవసర పనులకు కోట్లరూపాయలు నిధులు వెచ్చింపు అయినా ఏడుకొండలకు వచ్చేసామాన్య భక్తులకు కనీసం అవసరమైన సదుపాయాలు కల్పించడంలో టిటిడి మీనమేషాలు లెక్కిస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం ఏడుకొండలకు వచ్చిన భక్తుల్లో సామాన్యభక్తులు బసచేసే కాటేజీల్లో శీతాకాలంలో వేడినీళ్ళు సౌకర్యం కల్పించాలనే ప్రతిపాదనలు కార్యరూపం దాల్చుకోవడంలేదు. ప్రతి కాటేజీలోనూ వేడినీటి గీజర్ ఏర్పాటుచేయాలని గతంలోనే అధికారులు ప్రణాళికలు తయారుచేశారు. ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధంచేసినా ఇప్పటికీ అమలుకాలేదు. 50,100 రూపాయలు అద్దె గదుల కాటేజీల్లో ఎలక్ట్రికల్ గీజర్లు ఏర్పాటుచేసి భక్తులకు వేడినీటిని సరఫరాచేసేలా చూస్తామని టిటిడి అధికారులు వెల్లడించారు. అయితే శీతాకాలం ప్రారంభమై రెండునెలలు కావస్తున్నా ఈ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పటికే వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలు ముగిశాయి. రానున్న రథసప్తమికి సామాన్యభక్తులు బసచేసే కాటేజీ గదుల్లో గీజర్లు ఏర్పాటుచేస్తారా?లేదా అనేది ప్రశ్నార్థకమే. సామాన్యభక్తులు బసచేసే కాటేజీ గదులకు అనుబంధంగా వున్న ఉచిత వేడినీళ్ళ గదుల వద్ద వున్న కొళాయిల్లో కూడా వేడినీళ్ళు సరఫరా అంతంతమాత్రంగానే వుందని పలువురు సామాన్యభక్తులు తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే జిఎన్‌సి, ఏఎన్‌సి, ఏటిసి,ఎస్ఎన్‌సి,ఎస్ఎంసి, సప్తగిరి,యాత్రికుల వసతిసముదాయాలు తదితర ప్రాంతాల్లో గదుల్లో గీజర్లు ఏర్పాటుచేసేదిశగా పనులు మొదలుకాలేదు. ఈ కాటేజీల్లో మొత్తం సుమారు 1,500వరకు గదులు వుంటాయి. గతంలో కొన్ని సంవత్సరాల క్రిందట ఈ గదుల్లో గీజర్లు



వుండేవి. అయితే వాటిని తొలగించారు. ప్రస్తుతం ఈ గదులు తీసుకున్న భక్తులకు మంచినీళ్ళే శరణ్యంగామారింది. చిన్నపిల్లలు, వృద్ధులు,ఇతరత్రా అనారోగ్యసమస్యలతో బాధపడేవారు వేడినీళ్ళు అవసరమైనా ఇబ్బందులు పడాల్సిందే. ఒక్కోగీజరు 3వేలరూపాయలు లెక్కన టిటిడి కొనుగోలుచేసినా ఇరవైలక్షలరూపాయలు లోపే బడ్జెట్ అవుతుంది. అలాంటిది ఈ చిన్నపాటి బడ్జెట్‌కు టిటిడి సామాన్యభక్తులపట్ల ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తుందో ఆ దేవునికే ఎరుకఅంటున్నారు భక్తులు. శీతాకాలంలో ఏడుకొండల్లో వాతావరణం మార్పుచెంది చలివేస్తుంది. డిసెంబర్,జనవరి నెలలో ఫిబ్రవరి నెలాఖరువరకు ఈ గజగజవణికించే చలి భక్తులను ఇబ్బందిపెడుతుంది. తిరుమల కొండపై భక్తులు ఏమాత్రం తగిన చర్యలు తీసుకోకున్నా చలికి వణుకుతూ కనిపించడం సాధారణమైంది. దీనికి తోడు సాధారణ కాటేజీల్లోని గదుల్లో వేడినీళ్ళు సంగతి దేవుడెరుగన్నట్లు మారింది. దీంతో భక్తులు శ్రీవారి దర్శనానికి వెళ్ళేందుకు కొంతవరకు చల్లనినీటితోనే వణికే చల్లిలో స్నానాలు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితి జిఎన్‌సి కాటేజీల నుంచి ఏఎన్‌సి, ఎస్ఎన్‌సి, ఎస్ఎంసి కాటేజీల వరకు ఎదురవుతోంది. టిటిడికి భారీ ఆదాయం వస్తున్నా సామాన్యభక్తులు బసచేసే గదుల్లో మాత్రం నామమాత్రపు సౌకర్యాలు వున్నాయి. సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీటవేస్తున్న టిటిడి కనీస సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

గ్రీన్ హౌస్‌కు 75 శాతం రాయితీ

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పాలీహౌజ్‌లు, పండ్ల తోటలు, కూరగాయలు, ఫాంఫండ్స్, పాత తోటల పునరుద్ధరణ తదితర వాటితోపాటు, విత్తనాలు, పందిరి కూరగాయల సాగుకు రాయితీలు అమలు చేస్తోంది. ముఖ్యంగా పూల తోటలు, కూరగాయల సాగుకు ఉపయోగించే గ్రీన్ హౌస్ నిమిత్తం 75 శాతం రాయితీని కల్పిస్తోంది. గ్రీన్ హౌస్‌ను ఏర్పాటు చేసుకునేందుకు 200 చదరపు మీటర్ల నుండి మూడు ఎకరాల విస్తీర్ణం వరకూ నిర్మించుకోవచ్చు. ఒక్క స్క్వేర్ మీటరుకు 844 రూపాయలు కలిపి ఎకరానికి 33.76 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. దీనికిగాను రాయితీ కింద 25.32 లక్షల రూపాయలను ఇస్తుంది. రైతు వాటాగా 8.44 లక్షల రూపాయలను భరించుకోవాల్సి ఉంటుంది. అలాగే పూల తోటలు సాగు చేసుకునే రైతులకు ఒక హెక్టారుకు 40 వేల రూపాయల చొప్పున ఖర్చవుతుంది. దీనికిగాను 40 శాతం సబ్సిడీ అనగా 16 వేల రూపాయలను ఉద్యాన శాఖ రాయితీ కింద అందిస్తుంది. అంతేకాకుండా నీటి కుంటలు తవ్వుకునే రైతులకు 1.50 లక్షల రూపాయలకు గాను 50 శాతం చొప్పున 75 వేల రూపాయలను రాయితీ కింద అందచేస్తుంది. మరోపక్క అరటి, బొప్పాయి, మామిడి, బత్తాయి, దానిమ్మ, జామ, నిమ్మ, అంజూర లాంటి తోటలకు ఒక్కొక్క తోటను బట్టి ఒక్కో రకంగా సబ్సిడీని ఇస్తోంది. ఒక్కో రైతు 10 ఎకరాల వరకూ కొత్తగా తోటలను సాగు చేసుకునే వారికి రాయితీల అవకాశాన్ని కల్పిస్తోంది. తోటల పెంపకం పథకం కింద మొత్తం తోటలను సాగు చేసుకునేవారికి 40 శాతం సబ్సిడీ, ఫాంమెకనైజేషన్ కింద 40 శాతం రాయితీతో స్ప్రేయర్లు, టార్పాలిన్, మల్చింగ్ కవర్లు, లైట్‌ట్రాప్స్, ఫిరమిన్ లైట్స్ తదితర సామాగ్రిని సమకూర్చుతోంది. కాగా కూరగాయల విత్తనాలకు ఒక రైతుకు ఒక హెక్టారుకు 6 వేల రూపాయల విత్తనాలకు 50 శాతం రాయితీపై మూడు వేల రూపాయలకు అందచేస్తోంది. ఒక్కో రైతు రెండు హెక్టార్లకు అనగా ఐదెకరాలకు మాత్రమే అర్హులు.

పల్లెలలో స్థానిక సమస్యల పోరు షురూ

గద్వాల,జనవరి13,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాలజిల్లా మొదటి విడత నామీనేషన్‌ల ప్రక్రియ గ్రామాలలో పంచాయితీ పోరు షురుఅయ్యింది. మొదటి విడత జిల్లాలోని గద్వాల మండలంలో 28 గ్రామ పంచాయతీలకుగాను 248 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.అదేవిధంగా ధరూర్ 28 పంచాయతీలకు 254వార్డులకు కెటిదోడ్డి 23 గ్రామ పంచాయతీలకు 210 వార్డులు, గట్టు మండలంలో 27 గ్రామ పంచాయతీలకు 262 వార్డులకు మొదటి విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులోభాగంగా నామీనేషన్ ప్రక్రియ ముగిసింది.ఆదివారం తో నామీనేషన్ల్ కూడా ఉపసంహరణ కూడా జరిగి ఎంత మంది బరిలో నిలుస్తాననిది సేలం. సర్పంచు ఎన్నికల్లో డబ్బుఉన్న వారికిఅన్న రీతిన సాగు తున్నట్లు తెలుస్తుంది. సర్పంచు పదవులను వేలం పెట్టడం ద్వారా పేద వారు పోటుచేసుకోని వీలు లేకుండా పోతుంది.గ్రామాలలో రచ్చకట్టదగ్గర పంచా యతీవేసి గ్రామంలోని దేవాలయానికి మరిఇతర కార్యక్రమాలకు డబ్బు ఎక్కువగా ఎవరికి ఇస్తే వారికి కట్టబెడుతున్నట్లు తెలుస్తుంది.ఇందులో భాగంగా కొన్నిగ్రామాలలో ఒకటే నామీనేషన్ వేయించి మిగతా ఆ గ్రామాలలో ఎవరు కూడా నామీనేషన్ వేయకుండాచూస్తున్నారు. డబ్బులకుకాకుండా స్వచ్ఛందంగా ఏకగ్రీవం చేసినట్లుయితే గ్రామం అభివృద్ధి చెంది గ్రామాలలో కొట్లాటలు



లేకుండా ఉండేందుకు అస్కారం ఉంటుంది. అయినప్పటికి పేదలకు అధికారం రావలంటే తప్పని సరిగా గ్రామాలలో పోటి జరగాల్సిందే ఎలెక్షన్‌లో అంతా సాఫీగా జరిగి ప్రజలు ఎవరిని అయితే కోరుకుంటారో గ్రామా అభివృద్ధికి దోహదపడ్డాలి.

ఏకగ్రీవాలపై ఎన్నికల కమీషన్ సీరియస్: ఏకగ్రీవలపై కమీషన్ సిరియస్‌గా ఉంది గ్రామాలలో డబ్బులకు సర్పంచు పదవులను కోంటున్నారని సమాచారంతో ఎన్నికల అధికారులు గ్రామాలలో పర్యటిస్తు అవిధంగా చేసిన వారికి సంవత్సరం జైలు శిక్షతోపాటు ఎలక్షన్‌లలో నిలబడకుండా అనర్హత వేటు వేయనున్నమని తెలుపారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం

గతంలో ఓటున్నా మళ్లీ నమోదు చేసుకోవల్సిందే....

31వరకు ఓటరు నమోదుకు గడువు

హైదరాబాద్, జనవరి13,ప్రభాతవార్త: పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటుతో శాసనమండలి సభ్యున్ని ఎన్నుకునే అవకాశం వచ్చింది.త్వరలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎంఎల్‌సి ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు జరగనున్నాయి ఈస్థానాల్లో నిజాయితీగత వ్యక్తిని ఎంఎల్‌సిగా శాసనమండలికి పంపించాలంటే ఓటు ఎంతో కీలకం. ఓటరు నమోదుకు ఈనెల 1 నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం కాగా 31వరకు గడువు ఉంది. ఓటరు నమోదు, ఓటింగ్ శాతం పెంపులో తనవంతు పాత్ర పోషించాల్సిన అవసరం అత్యవసరం.

ఓటరుజాబితాలో పేరున్నా మళ్లీనమోదు తప్పనిసరి....

సాధారణ ఓటరు జాబితాలో పేరుంటే ఓటుకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. కానీ ఎంఎల్‌సి ఎన్నికల ఓటరు జాబితా పూర్తి భిన్నం. ఓటరు జాబితాలో పేరున్నా మళ్లీ నమోదు చేసుకోవాల్సిందే. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎంఎల్‌సి ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు త్వరలో జరగనుండగా ఇప్పటివరకు నమోదు చేసుకుంది తక్కువే. నవంబర్‌లో ఓటరు నమోదు జరగగా అప్పుడు నమోదు చేసుకున్న వారి ఓటు హక్కు ఉంటుంది. గతలో నమోదు చేసుకున్నవారు మాత్రం మళ్లీ నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. పట్టభద్రులు ఓటరు నమోదుకు తహశీల్దార్, ఆర్‌డిఓ కార్యాలయాల్లో ఫారం-18 అందు బాటులో ఉండగా...ఉపాధ్యాయుల ఓటరు నమోదుకు తహశీల్దార్, ఆర్‌డిఓ కార్యాలయాల్లో ఫారం-19 అందుబాటులో ఉంచారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానానికి వేర్వేరుగా ఓటు నమోదు చేసుకోవాలి.

ఆన్‌లైన్‌లోనూ ఓటరు నమోదుకు అవకాశం...

సాధారణంగా ఓటు హక్కు కోసం బూత్ స్థాయి అధికారులను సంప్రదిస్తుంటాం. అయితే ఎంఎల్‌సి ఎన్నికలకు మాత్రం ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ఓటు నమోదు పత్రాలు తహశీల్దార్, ఆర్‌డిఓ కార్యాలయాల్లో మాత్రమే లభ్యమవుతాయి. ఈసారి ఆన్‌లైన్‌లోనూ ఓటు నమోదుకు అవకాశం కల్పించారు. ఇప్పటికే ఓటు నమోదు పత్రాలు ఆయా కార్యాలయాల్లో అందు బాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ నమోదుకు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.సిఇఓతెలంగాణ.ఎన్ఐసి.ఇన్ తెరిస్తే ఓటు నమోదు చేసుకోవచ్చు...

ఓటరు నమోదుకు అర్హతలు ఇలా....

- పట్టభద్రుల, ఉపాధ్యాయ స్థానానికి వేర్వేరుగా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఉపాధ్యాయ ఎంఎల్‌సికి మాత్రం కేవలం ఉపాధ్యా యులు, అధ్యాపకులతోపాటు విశ్రాంత ఉపాధ్యా యులు, అధ్యాపకులు మాత్రమే ఓటు నమోదుకు అర్హతగా పరిగణిస్తారు. ఇక్కడ ఉపాధ్యాయులు రెండు ఓట్లను వినియోగించుకునే అవకాశం ఉంది. డిగ్రీ పూర్తయిన వారు అటు పట్టభద్రులు, ఇటు ఉపాధ్యా ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవచ్చు. వేర్వేరుగా రెండు జాబి తాల్లో ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.
- పట్టభద్రులైతే నవంబర్ 1, 2018 నాటికి డిగ్రీ పూర్తయి పట్టా పొంది మూడేళ్లు నిండినవారై ఉండాలి. ఓటుహక్కు పొందేందుకు అర్హులుగా పరిగణిస్తారు. సదరు అభ్యర్థులు 2015, నవంబర్ నాటికి డిగ్రీపట్టా పొంది ఉన్నాలన్న మాట. ఓటు హక్కు కోసం ఫారం-18ను పూరించాలి. ఆ దరఖాస్తుకు గెజిటెడ్ అధికారి ధ్రువీకరిం చిన డిగ్రీ నకలు ప్రతితోపాటు ఏదైనా గుర్తింపు కార్డు ప్రతిని జత చేయాల్సి ఉంటుంది. సెల్ఫ్ అటెస్టెడ్ ఉండాలి.
- ఉపాధ్యాయ ఎంఎల్‌సికి ఓటు వేయాలంటే 2012 నవంబర్ 1 నుంచి 2018 నవంబర్ ఒకటి నాటికి ఆరేళ్లలో మూడేళ్ల హైస్కూల్ ఆపై తరగతులను బోధించేవారై ఉండాలి. ఆరేళ్లలో వరుసగా కాకపోయినా మూడేళ్లపాటు బోధనానుభవం ఉన్నట్లు ఆయా విద్యాసంస్థ నుంచి ధ్రువపత్రంతోపాటు ఏదేని గుర్తింపు పత్రం ఫారం-19కి జత చేసి ఇవ్వాలి. హైస్కూల్ ఉపాధ్యాయులతో పాటు కళాశాల అధ్యాపకులు నిర్ణీత కాలంలో బోధన అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటు నమోదు చేసుకోవచ్చు. తప్పుడు ధ్రువీకరణలు ఇస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారు.
- ఓటరు నమోదుకు వ్యక్తిగతంగా గానీ కుటుంబ సభ్యులైనా, పాఠశాలలు, కళాశాలల హెడ్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ శాఖల అధికారులు తమ సిబ్బంది చేత పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటర్లుగా నమోదు చేయించుకోవచ్చు. రాజకీయ పార్టీల నాయకులు మూకుమ్మడిగా తెచ్చే పట్టభద్రుల దరఖాస్తులు స్వీకరించరు.
- పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటర్లుగా నమోదు చేసుకునేవారు డిగ్రీ ఎక్కడ చదివినప్పటికీ నివాసం ఉండే ప్రదేశం నుంచి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అలాగే ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్నప్పటికీ తాము నివాసం ఉండే ప్రదేశం నుంచే ఉపాధ్యాల ఎంఎల్‌సి నియోజకవర్గానికి ఓటరుగా నమోదు చేసుకోవచ్చు.

ఎస్‌పి, బిఎస్‌పిల కలయిక ఇద్దరు చంద్రులకు శాపమా, వరమా ?



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: 2019 సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. దేశంలో రాజకీయ వేడి ప్రారంభమైంది. ఇప్పటికే పొత్తులతో పలు పార్టీలు ముందుకెళు తున్నాయి. ఈ క్రమంలోనే దేశరాజకీయాలను శాసించే రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పటి శత్రువులు అఖిలేష్, మాయావతిల మధ్య పొత్తు కుదిరింది. అంతేకాదు తాము కాంగ్రెస్‌తో కలిసేది లేదని స్పష్టంగా చెప్పారు. బలమైన బిజెపిని ఎదుర్కొనేందుకు మొన్నటి వరకు శత్రువులా ఉన్న పార్టీలు నేడు కలవక తప్పలేదని చెప్పారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని చెబుతూనే ఉత్తర ప్రదేశ్‌లో యుపిఎ ఛైర్‌పర్సన్ ప్రాతినిథ్యం వహిస్తున్న రాయ్‌బరేలి, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రాతినిథ్యం వహిస్తున్న అమేథీ నుంచి రెండు స్థానాల నుంచి పోటీ చేయడం లేదని ప్రకటించారు. అయితే ఈసీట్లను ఎస్‌పి, బిఎస్‌పిలు కాంగ్రెస్‌కు అక్కడ భిక్ష వేశాయా అనే చర్చ రాజకీయపార్టీల్లో సాగుతోంది. కేంద్రంలో కాంగ్రెస్, బిజెపేతర ప్రభుత్వాలు రావాలని అఖిలేష్, మాయావతిలు కోరుకుంటున్నారని అర్థమవుతోంది. అలా చూస్తే కేంద్రంలో బిజెపియేతర ప్రభుత్వం కోసం ఎపి సిఎం చంద్రబాబు పావులు కదుపుతున్నారు. మరోవైపు ఫెడరల్ ఫ్రంట్ ఆలోచనతో తెలంగాణ సిఎం కెసిఆర్ తన ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఎస్‌పి,బిఎస్‌పి కలయిక ఇద్దరి చంద్రులకు శాపమా వరమా....?అనేది సందిగ్ధంగా ఉంది.

చంద్రబాబు టీమ్‌లో మాయావతి అఖిలేష్‌లు ఉంటారా....?

ఇక బిజెపియేతర ప్రభుత్వం కేంద్రంలో రావాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం పలువురు బిజెపియేతర నేతలను దేశరాజదాని ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీ, శరద్ పవార్, శరద్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్‌లాంటి నాయకులతో భేటీ అయ్యారు. అయితే ఈసమావేశానికి అఖిలేష్ యాదవ్, మాయావతిలు గైర్హాజరయ్యారు. ఆనాడే పొత్తులపై అఖిలేష్ మాయావతిలు ఒక అవగాహనకు వచ్చినట్లు అర్థమవుతోంది. ఇక తాజా పరిస్థితులు చూస్తే చంద్రబాబు టీమ్‌లో మాయావతి, అఖిలేష్ కలవరని అర్థమవుతోంది.

మాయావతి ప్రధాని కావాలన్న కోరికతో కెసిఆర్‌కు దూరం...?

మరోవైపు మరో తెలుగు రాష్ట్ర సిఎం కెసిఆర్ కూడా తనదైన శైలిలో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు కోసం పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే కెసిఆర్ మమతా బెనర్జీని, ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్‌ను కలిశారు. ఇక కేంద్రంలో కాంగ్రెస్ బిజెపియేతర ప్రభుత్వాలు రావాలన్నది కెసిఆర్ ఆలోచన. అయితే అఖిలేష్ మాయావతి స్ట్రాటజీ కూడా ఇదే అయినప్పటికీ...మాయావతి ప్రధాని కావాలన్న బలమైన కోరిక కెసిఆర్ వెంట నడవనివ్వడం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దేశ రాజకీయాలను యూపి డిసైడ్ చేయగల సత్తా ఉన్న నేపథ్యంలో చివరి వరకు వేచి చూసే ధోరణి అవలంబిస్తారని తెలుస్తోంది. ఇక నవీన్ పట్నాయక్ కూడా తాను నాన్ కాంగ్రెస్ నాన్ బెజెపి ప్రభుత్వాలను కోరుకుంటున్నట్లు చెప్పారు. కానీ తాను చంద్రబాబుతో కానీ కెసిఆర్‌ను కానీ సపోర్టు చేస్తున్నట్లు చెప్పలేదు.

తెలుగుగంగ నీటిని కోసం జాతీయరహదారి దిగ్బంధం

- పంటలు ఎండిపోతున్నా కనిపించవా?

- ఇదేనా రైతు సంక్షేమం అంటే ?: వైఎస్సార్సీ, సిపిఐ ధ్వజం



పూతలపట్టు-నాయుడుపేట జాతీయరహదారిపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్న వైఎస్సార్సీ, సిపిఐ నాయకులు

తొట్టంబేడు, జనవరి 13 ప్రభాతవార్త: వేలాది ఎకరాలుగా పంటలు ఎండిపోతున్నా ఏఒక్కరు స్పందించడం లేదు..ఇదేం ప్రభుత్వం..రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులకు ఇది సిగ్గుచేటని పలువురునాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పూతలపట్టు- నాయుడుపేట జాతీయరహదారిపై వైఎస్ఆర్‌సిపిఐ, సిపిఐ నాయకులతో కలసి అన్నదాతలు ఎండి పోతున్న వరి పైరును చూపిస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. లింగమనాయుడుపల్లి, మల్లిగుంట, రౌతుసూరమాల, పొయ్యగ్రామాల రైతులతో వైఎస్సార్సీ, సిపిఐనాయకులు బియ్యపుమధు సూధన్‌రెడ్డి, ఉన్నారు. వాసుదేవనాయుడు, జనమాల. గురవయ్యల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ తొట్టంబేడు మండలంలో రాంబట్లపల్లి నుంచి కంచనపల్లి వరకే కాకుండా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల పరిధిలో తెలుగుగంగ కాలువ ప్రవహిస్తోందని, వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నా ఏఒక్కరు పట్టించుకుని గంగ నీటిని విడుదల చేయక పోవడం సిగ్గుచేటన్నారు. అన్నదాతలు వేలాది రూపాయలు అప్పులు చేసివేసిన పంటలు ఎండి పోవడంతో వారికి ఏంచేయాలో తెలియడంలేదనిఆవేదనవ్యక్తం చేస్తున్నారని పంటలుచేతికిరాకపోతే రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సినపరిస్థితిఎదుర వుతోందన్నారు.

నిరాటంకంగా సాగుతున్న కోడి పందాలు

నందిగామ,జనవరి13, సంక్రాంతి కోడి పందాలను న్యాయస్థానం ఉత్తర్వులు,పోలీసుల నిఘా, హెచ్చరికలు అడ్డుకోలేని పరిస్థితులు నెలకున్నాయి. సంక్రాంతి సందర్భంగా కోడి పందాల నిర్వాహణను నిలిపివేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టమయిన ఆదేశాలు ఉన్నాయి.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం పలు పందాలను నిర్వహించరాదంటూ ఉత్తర్వులు జారీచేసింది.పోలీసులు వాడవాడల్లో పందాల నిర్వాహణ చట్టరీత్యానేరమంటూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.అయినప్పటికి కోడి పందాలు యధావిధిగా జరిపోతున్నాయి.ఈ పర్యాయం పోటీలకు హాజరవుతున్న పందెందారులు అన్‌లైన్ ద్వారా పందెం మొత్తాలు కడుతున్నారు.రేసుల తరహాలో బరుల్లో దిగే కోడిపుంజులపై పందాలు కడుతు న్నారు.



ప్రభుత్వం,మరో పక్క స్వచ్ఛంధసంస్థలు, రాజకీయపార్టీలు ముందుగానే ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుంటే,మరో పక్క పండుగ సందర్భంగా సాగే కోడిపందాలు,ఆ సాకుతో నిర్వహించే గాన బజనాలు సందడిగా బహిరంగంగానే సాగుతున్నాయి.

'అనంతా'గ్రహం

- అధికార పార్టీ దౌర్జన్యంపై కన్నెర్ర
- పోలీసుల ఏకపక్ష ధోరణిపై మండిపాటు
- ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా
- వైఎస్సార్సీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జీ
- ఘటనపై మరో డిఎస్పీతో విచారణ చేస్తామన్న అడిషనల్ ఎస్పీ

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: అధికార పార్టీ నేతల దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపి అనంత కన్నెర్ర చేశారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారంటూ జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం అర్బన్ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి అధికారపార్టీ నేతలు, పోలీసులపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని అనంత అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా లబ్దిపొందాలని అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. తమపార్టీ నేతలను లొంగదీసుకుని రానున్నఎన్నికలను ఏకపక్షంగా చేసు కోవాలని అనుకుంటున్నారన్నారు. జన్మభూమి సభల్లో ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. రెండ్రోజుల క్రితం నగరంలోని 4వ డివిజన్‌లో తమ కార్పోరేటర్ కొగటం శ్రీదేవి, ఆమె భర్త కొగటం విజయ భాస్కర్‌రెడ్డిలు జన్మభూమిలో పాల్గొని ఆ డివిజన్‌కు సంబంధం లేని కార్పోరేటర్ లక్ష్మిరెడ్డిని తమ డివిజన్‌లో నీకేం సంబంధం అని ప్రశ్నిస్తే అక్రమంగా కేసు పెట్టించారన్నారు. లక్ష్మిరెడ్డికి, కొగటంకు మధ్య వాగ్వివాదం జరిగితే లక్ష్మిరెడ్డి ఫిర్యాదు చేసుంటే కేసు రిజిస్టర్ చేయాలని, అలా కాకుండా ఎస్సీ వర్గానికి చెందిన కార్పోరేటర్‌తో ఫిర్యాదు ఇప్పించి రాత్రికి రాత్రి కేసు రిజిస్టర్ చేయించి జైలుకు పంపడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేనో, ఇంకెవరో చెప్పారని కేసు పెట్టడం ఏంటన్నారు. ఇప్పటికే లక్ష్మిరెడ్డితో పాటు అధికార పార్టీకి చెందిన నేతలపై కేసులున్నాయని వారిని ఎందుకు అరెస్టు చేయలేకపోయారన్నారు. ఇందుకేనా పోలీస్ వ్యవస్థ ఉండేది అని మండిపడ్డారు. తమ పార్టీకో చట్టం, అధికార పార్టీకో చట్టం ఉందా..? కనీసం విచారణ లేకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎలారిజిస్టర్ చేస్తారన్నారు. రామగిరిలో మీటింగ్ పెట్టుకోనీరు, జనంపై సమస్యలపై ధర్నా చేస్తామంటే ప్రతిపక్ష పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్‌చేస్తారు ఏంటీ నిరంకుశత్వం. ప్రభుత్వానికి, ముఖ్యంగా పోలీస్‌శాఖకు హెచ్చరిస్తున్నాం, టీడీపీకి తొత్తులుగా కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కీలుబొమ్మలుగా మారుతారా?: పోలీసులు రాజ్యాంగ పరిధిలో పనిచేయకుండా అధికార పార్టీ చేతిలో కీలుబొమ్మలుగా మారతారా? అని మాజీ ఎంపి అనంత ప్రశ్నించారు. ధర్నాచేస్తున్న వారివద్దకు అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరి రావడంతో అధికార పార్టీ నేతల దౌర్జన్యాలను ఆయన వివరించారు. తాడిపత్రిలో జేసీ దివాకర్‌రెడ్డి ఏకంగా తాడిపత్రి పోలీసులను అడ్డుపెట్టుకుని పెత్తనం చేస్తున్నారని మండిపడ్డారు. జేసీ దివాకర్‌రెడ్డి ఏకంగా తాడిపత్రి పోలీస్ స్టేషన్‌లో కాళ్లుచాపుకుని మిమ్మల్ని తిడుతున్నా ఒక్కమాట మాట్లాడరు, మంత్రి కొడుకు రాజ్యాంగేతర శక్తిగా మారి పత్రికా కార్యాలయాల వద్ద ధర్నాచేస్తే ఏం చర్యలు తీసుకున్నారు? అనంతపురం తహాశీల్దారు కార్యాలయంలో ఏకంగా తహాశీల్దారుపైనే చేయిచేసుకుంటే కేసులుండవు.. కార్పోరేటర్ నటేష్ చౌదరి దౌర్జన్యంచేస్తే పట్టించుకోరు.. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లపట్ల దౌర్జన్యంచేస్తే కేసులు పెట్టరు.. ప్రజలు సమస్యలపై ప్రశ్నిస్తే మాపై తప్పుడు కేసులు పెడతారు. ఇలా అందరిపై కేసులుపెడితే ఎలా? మీలో నిజాయితీ వుంది. కాని ఎందుకిలా వ్యవహరి స్తున్నారో చెప్పండి? అంటూ ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయని, కానీ పోలీసులు ఏం చేయలేని నిస్సహాయ స్థితికి ఎందుకు వెళ్లిపోతున్నారన్నారు. ఇంత పెద్ద డిపార్ట్‌మెంట్‌లో కళ్లుండీ చూస్తూ వుంటే ఎలాగన్నారు.



వైఎస్సార్సీ నేతలతో చర్చిస్తున్న అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరి

ఇలాగేనా డిఎస్పీ మాట్లాడేది?: అనంతపురం డిఎస్పీ తీరుపై మాజీ ఎంపి అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొగటం విజయ భాస్కర్‌రెడ్డిపై కేసు పెట్టిన తర్వాత డిఎస్పీ వ్యవహరించిన తీరు దారుణంగా ఉందన్నారు. ఓ బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి అధికారంలోవున్న వాళ్ల మాట వినాలని, తాను మేనెల వరకు మాత్రమే ఉంటానని డిఎస్పీ ఎలా చెబుతారని అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరిని ప్రశ్నించారు. తమకు పోలీసులంటే గౌరవం వుందని, కానీ ఇలాంటి వ్యాఖ్యలతో వ్యవస్థపై నమ్మకం ఎలా వస్తుందన్నారు.

అడిషనల్ డిఎస్పీతో వైసీపీ నేతల చర్చలు: ఎస్పీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులతో అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరి తన చాంబర్లఓ మాట్లాడారు. ఈ సందర్భంగా అనంతపురంలో జరిగిన ఘటనపై వైసీపీ నేతలు ఆమెకు వివరించారు. దీంతో కొగటం విజయభాస్కర్‌రెడ్డిపై నమోదైన కేసు గురించి ఫైల్స్ తెప్పించి పరిశీలిస్తామని చాముండేశ్వరి చెప్పారు. అవసరమైతే మరో డిఎస్పీతో విచారణ చేయిస్తామని చెప్పడంతో నాయకులు అక్కడి నుంచి వెళ్లి పోయారు. కార్యక్రమంలో వైసీపీ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆలూరి సాంబశివారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు శివారెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కార్పోరేటర్లు కొగటం శ్రీదేవి, గిరిజ, జానకి, బిందుప్రియ, బాలాంజినేయులు, వైసీపీ నేతలు పెన్నోబులేసు, కృష్ణవేణి, వాసంతి సాహిత్య, మునీరా, శ్రీదేవి, చింతకుంట మధు, చలపతి, చిన్నా, రాధకృష్ణ, శ్రీనివాసులు, అనీల్‌కుమార్ గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శోభన్, వడ్డేగోపాల్ వాయల శ్రీనివాసులు, సురేష్, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలపై లాఠీ చార్జ్ : ఎస్పీ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన వైసీపీ నాయకులు గేట్ దాటి లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. కార్పోరేటర్ కొగటం శ్రీదేవి, మహిళా నేతలు గిరిజమ్మ, కృష్ణవేణి, మునీరాలు గేట్‌లోపలికి వెళ్లి బైఠాయించగా పోలీసులు ఈడ్చి పడేశారు. బలవంతంగా వారందరినీ బయటకు తీసుకెళ్లిపోయారు. ధర్నా సందర్భంగా పెద్దఎత్తున పోలీసులు మోహరించారు.

భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో సమావేశమైన నేతలు



అమిత్‌షాను సన్మానిస్తున్న నేతలు

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: భాజాపా జాతీయ అధ్యక్షులు అమిత్‌షాతో ఆదివారం ఢిల్లీలోని బాజాపా కార్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం నేషనల్ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దుకుంట వెంకటేశ్వర్‌రెడ్డి సమావేశమయ్యారు. అమిత్‌షా ఈ నెల 18వ తేది రాయలసీమలోని 8 లోక్ సభ నియోజకవర్గాలకు చెందిన 8 వేల పోలింగ్ బూత్‌శక్తి కేంద్రాల అధ్యక్షులతో కడపలో జరిగే సదస్సులో పాల్గొననున్న దృష్ట్యా జరుగుతున్న ఏర్పాట్ల గురించి చర్చించారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు, ప్రధాని నరేంద్రమోదీ త్వరలో రాయలసీమలో పర్యటన ఉంటుందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై వారు అడిగి తెలుసుకున్నారు.

తిరుమలలో ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ జైన్



స్వామివారిని దర్శించుకున్న ఎంకెజైన్, శోభారాజ్ కుటుంబ సభ్యులు

తిరుమల,జనవరి13ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరుని ఆదివారం ఉదయం ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ ఎంకెజైన్, టిటిడి ప్రముఖ నేపథ్య గాయని శోభారాజ్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారి ఆశీస్సులందుకున్న వీరికి రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను బహుకరించారు.

వైఎస్ జగన్‌ను కలిసిన జిల్లా నాయకులు

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి : ప్రతిపక్షనేత, వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర విజయవంతంగా ముగించడంతో ప్రజల్లో, వైకాపా శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఏర్పడింది. దీంతో జిల్లా వైకాపా నాయకులు అనంతపురం వైకాపా లోక్‌సభ సమన్వయ కర్త నదీమ్‌అహ్మద్, వెన్నపూస రవీంద్రరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి, ఎద్దుల శివనాగరాజు, అశోక్‌కుమార్‌రెడ్డిలు పులివెందులకు వెళ్లి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసి ఆనందం వ్యక్తం చేశారు.

తిరుమలేశుని దర్శనానికి 10గంటలు

తిరుమల,జనవరి13ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో భక్తులరద్దీ మోస్తరుగా వుంది. ధనుర్మాసం చివరివారం కావడం, వారాంతం ఆదివారం అయినా ఉదయం నుంచే కొండపై భక్తుల రద్దీ కొంత మోస్తరుగా వుండటంతో సాయంత్రానికి 10 గంటలు సమయం సర్వదర్శనానికి పడుతోంది. సాయంత్రం వరకు వైకుంఠం-2లో 20 కంపార్టుమెంట్లలో భక్తులు వున్నారు. సాయంత్రం వరకు 51 వేల మంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. టిటిడి వివిధ ట్రస్టులకు 4లక్షలు రూపాయలు విరాళాలందాయి.

చంద్రబాబు వెన్నులో వణుకు మొదలైంది: జివిఎల్

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: ఎన్ఐఏ విచారణ అనగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వెన్నులో వణుకు మొదలైందని బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడైనా విచారణ చేపట్టే అధికారం ఎన్ఐఏకు ఉందని గుర్తు చేశారు. టిడిపి ఎంఎల్ఏలపై దాడి విషయంలో ఎన్ఐఏ విచారణను స్వాగతించి, జగన్ మీద దాడిపై ఎన్ఐఏ విచారణకు చంద్రబాబు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. చంద్రబాబులో అసహనం పెరిగిపోయిందని, అధికారం పోతుందనే ఆందోళన చంద్రబాబు ఉన్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయాల్లో స్వయం కృషితో ఎదగలేని, కాంగ్రెస్‌తో కలవడంతోనే టిడిపి పతనం మొదలైందని జివిఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకపోతే..

స్వగ్రామంలో, ఎపిలో అడుగు పెట్టను

- ఎపిసిసి అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రధాని అయిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తారని, వాటిని అమలు చేయకపోతే తాను తన స్వగ్రామం నీలకంఠాపురంలో, ఏపీలో అడుగుపెట్టనని ఏపిసిసి అధ్యక్షులు ఎన్.రఘు వీరారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలో సప్తగిరి సర్కిల్‌లో టవర్‌క్లాక్ వద్ద దివంగత మాజీ ప్రధానులు రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల విగ్రహాలను కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఏపిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర విభజన సందర్భంగా జరిగిన సమైఖ్యాంధ్ర ఉద్యమంలో రాజీవ్‌గాంధీ, ఇందిరా గాంధీ విగ్రహాలను ధ్వంసం చేశారు. టవర్‌క్లాక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహ ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ, దేశ సమగ్రత కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారన్నారు. ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కోసం కృషి చేశారన్నారు. హరిత విప్లవంతో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించారన్నారు. రాజీవ్‌గాంధీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి బాటలు వేశారన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని ఇటీవల దుబాయ్‌లో, అంతకు ముందు కర్నూలులో రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్ ప్రధాని కావాలని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపిలో కాంగ్రెస్ సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ, డిసిసి అధ్యక్షులు కోటా సత్యం, పిసిసి అధికార ప్రతినిధి కెవి రమణ, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యులు డా.రాజీవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, నాగరాజురెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు దాదాగాంధీ, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అమరావతి ఫించన్లు పెంపు జరిగేనా!

- రాజధాని పేదల్లో తీవ్ర ఆవేదన
- ప్రభుత్వ వివక్షపై నిలదీయాల్సిందే

వెలగపూడి సచివాలయం, జనవరి13, ప్రభాతవార్త : అమరావతి రాజధానిలో భూమిలేని నిరుపేదలకు అందించే ఫించన్లు గతరెండేళ్ళుగా రెట్టింపు చేయాల్సిన అంశంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అందించే కౌలుకు సంబంధించి 10 సంవత్సరాలకు ఏడాదికి 10 శాతం పెంచి ఇస్తామన్న హామీ ప్రకారం పెంచి అంది స్తున్నారు. అయితే నిరుపేదలకు ఇచ్చే రూ.2500ఫించన్లు మాత్రం 4ఏళ్ళుగా అదేఇస్తూ వివక్ష చూపుతున్నారని ఇప్పటికే సీఆర్డీఏ అధికారులు పలుమార్లు వినతులు వెల్లువెత్తాయి. కానీ పేదలకు అందించే 10శాతం ఫించన్లు పెంచే ఆలో చనపై ప్రభుత్వం, సీఆర్డీ అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు అందించే ఫించన్లు రెట్టింపు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కానీ అమరావతి పేదల పింఛన్లపై స్పష్టత రాకపోవడంతో రాజధానిలోని 29 గ్రామాల పేద కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధానిలో బ్రతుకు భారంగా మారినప్పటికి మాపట్ల వివక్ష చూపడం సరికాదం టూ మహిళలు వాపోతున్నారు. భూమిలేని నిరుపేద లను ఆదుకునేందుకు వృత్తి నైపుణ్యత శిక్షణలు ఏర్పాటు చేస్తామని సీఆర్డీఏ హామీలు సక్రమంగా అమలు కాకపోవడంతో పేద మహిళా కూలీలందరూ పారిశుద్ధ్య కార్మికులుగా మారిన విషయం విధితమే! నిర్మాణ కంపెనీల్లో సచివాలయం తదితర చోట్ల పారిశుద్ధ్య పనులు చేస్తూ అవమానాలకు గురవు తున్నారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫించన్లు రెట్టింపుపై కూడా అమరావతి ఫించను దారులకు న్యాయం జరగకపోవడంపై మండిపడుతున్నారు. మొత్తం సీఆర్డీఏ పరిధిలోని 29గ్రామాల్లో భూమిలేని నిరుపేద కుటుంబాలు 20,375 ఉండగా వారికి గత 3 ఏళ్ళుగా రూ. 2500 లు పింఛను అందజేస్తున్నారు. దీనికి మొత్తం రూ. 5.93 కోట్లు ఖర్చుచేస్తున్నారు. అదేరెట్టింపు చేస్తే మరో రూ.5 కోట్లు పైచిలుకు భారం పడుతుంది. ఏదేమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సీఆర్డీఏ ఈ విషయంపై పునరాలోచించి ఫించన్లు రెట్టింపు చేయాల్సి ఉందని లబ్దిదారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే పేదలకు అందించే అమరావతి ఫించను అమలుపై స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ గతంలో పలు సూచనలు చేసి అమలు జరగడంలో కీలకపాత్ర పోషించిన విషయం పాఠకులకు విధితమే ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించి రైతులకు కౌలు చెల్లిస్తున్నందున రైతు కూలీలను ఆదుకోవాల్సిన విషయంపై శ్రావణ్‌కుమార్ సీఆర్డీఏ అధికారులను ఒప్పించారు. అదేవిధంగా ఫించన్లు రెట్టింపు విషయంపైకూడా సానుకూలంగా స్పందించి పేదలైన ఫించన్ల కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

కురబల సభ రసాభాస

- గోరంట్ల మాధవ్ రాకతో ఈలలు, కేకలు
- నిర్వాహకులు హెచ్చరించినా వినని జనం
- విసుగుతో ప్రసంగించకుండా వెళ్లిపోయిన మాజీ సీఎం సిద్ధరామయ్య

అనంతపురం, ప్రభాతవార్త : నగరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కురబ శంఖారావం గోరంట్ల మాదవ్ రాకతో రసా బసగా మారింది. సీఐ పదవికి రాజీనామా చేసిన మాదవ్ సభకు హాజరు కావడంతో యువత పెద్ద ఎత్తున ఈలలు, కేకలు వేయడం గందరగోళ పరిస్థితులకు దారితీశాయి. మాజీ సీఎం సిద్ద్రామయ్యతోపాటు నిర్వాహకులు చేసిన విజ్ఞప్తులను యువత పట్టించుకోకపోవడంతో ఆయనే సభాస్థలి నుంచి వెళ్లాల్సి వచ్చింది. వివరాలలోకి వెళితే కురబ శంఖారావంకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 25వేల మంది హాజరయ్యారు. జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ సభకు ముఖ్య అతిథిగా కర్ణాటక మాజీ సీఎం సిద్దరామయ్య, మాజీ మంత్రి రేవన్న హాజరయ్యారు. తెలుగు దేశం ఎమ్మెల్యే అంతా తానై సభ విజయవంతానికి ఏర్పాట్లు చేశారు. మొదట మాజీ సీఎం సిద్దరామయ్య ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను ఆవిష్కరించిన తర్వాత సభాస్థలికి వచ్చారు. సభావేదికపై హాజరైన పెద్దలు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ.. కురబల ఐక్యత గురించి వివరించారు. అంతలోనే సీఐ పదవికి రాజీనామా చేసిన గోరంట్ల మాదవ్ సభలోకి అడుగు పెట్టారు. దీంతో యువత పెద్దఎత్తున మాదవ్ జిందాబాద్, మరోవైపు ఈలలు కేకలతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రేవన్న ప్రసంగం అర్థాంతరంగా ఆగిపోయింది. ఆయన చేసిన విజ్ఞప్తులను యువత పట్టించుకోలేదు. గోరంట్ల మాదవ్‌ను సభావేదిక వద్దకు తీసుకురావడానికి ప్రయత్నించగా ఓ దశలో ఎమ్మెల్యే పార్థసారధి మైక్‌తీసుకుని మాదవ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్ను సభకు ఆహ్వానించలేదు. నీవు ఎందుకు వచ్చావు. తమాషా చేస్తావా ముందు ఇక్కడి నుంచి వెళ్లిపో అంటూ తీవ్ర స్వరంతో మాదవ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానాలు చేశారు. దీంతో మాదవ్‌వెనిక్కు వెళ్లిపోవడానికి ప్రత్నించగా ఆయనను అభిమానులు సభా వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ఈ తతంగంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి అర్థాంతరంగా వెళ్లిపోయారు. బలవంతంగా స్టేజ్‌పైకి ఎక్కిన మాదవ్ అభిమానులకు అభివాదం చేసి వెళ్లిపోయారు. సీపీఐ కార్యదర్శి జగదీష్ కురబలను ఉద్దేశించి సిద్ధరామయ్య తిరిగి వస్తారని చెప్పి ప్రజలను సముదాయించడానికి ప్రయత్నించారు. అయితే ఆయన తిరిగి రాలేదు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేసిన నేతలు గోరంట్ల మాదవ్ వల్ల రసాబస కావడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. సభ ప్రారంభ సమయంలో కురబ యువత పెద్ద ఎత్తున బైక్‌లతో ప్రధాన వీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, శివబాల, అధిక సంఖ్యలో కురబ నేతలు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న సిద్ధరామయ్య, తదితర నేతలు

జనంతో క్రిక్కిరిసిన జగన్ క్యాంపు కార్యాలయం

- జననేతను కలవడానికి బారులు తీరిన అభిమానులు
- ఓపికతో ప్రజలందరినీ పలుకరించిన జగన్‌మోహన్‌రెడ్డి
- వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు రాక

పులివెందుల, జనవరి 13, ప్రభాతవార్త : పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంపు కార్యాలయం జన సందోహంతో నిండిపోయింది. ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసి సొంత నియోజకవర్గానికి విచ్చేసిన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, అభిమానులు తరలివచ్చారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప జిల్లా ఎమ్మెల్యే అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, తదితరులతో పాటు కర్నూలు, ప్రకాశం జిల్లాలకు చెందినటువంటి నాయకులు భారీగా జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు తరలివచ్చారు. ఇడుపులపాయ నుంచి ఆదివారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రోజంతా ప్రజలను కలిసేందుకే సమయాన్ని కేటాయించారు. వివిధ సంఘాలు, కార్యకర్తలు జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఆయనకు అభివాదం చేసి ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. వై.ఎస్.జగన్ యువసేన, అవినాష్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత ఆయనను కలిసేందుకు తరలి వచ్చారు. జగన్ క్యాంపు కార్యాలయంనందు జనమంతా పోటెత్తి జనసందోహంలా మారింది. ఆయనను కలిసేందుకు క్యూలైన్లలో ప్రజలు బారులు తీరారు. ఒకానొక సమయంలో ప్రజలను అదుపు చేయడం సెక్యూరిటీకి తలనొప్పిగా మారింది. జనమంతా పోటెత్తడంతో వారిని జగన్ మోహన్‌రెడ్డిని కలవడానికి పంపాలంటే రక్షక దళానికి తలతోకకు ప్రాణం పోయింది. మరోపక్క జగన్ క్యాంపు కార్యాలయం లోని వెనుక వైపు ఉన్న భాగంలో జనమంతా పడడంతో తలపు కూడా పగిలి పోయింది. ఇలా పెద్దఎత్తున జనసందోహంతో జగన్ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని కలిసేందుకు వృద్ధులు, చిన్నారుల సైతం జగన్‌వెంట మేమున్నా మంటూ తరలి వచ్చారు. జగన్ క్యాంపు కార్యాలయం ఆవరణమంతా జనంతో కిక్కిరి సింది. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు వృద్ధులు, చిన్నారుల సైతం జగన్‌వెంట మేమున్నామంటూ తరలివచ్చారు. జగన్ క్యాంపు కార్యాలయం ఆవరణమంతా జనంతో కిక్కిరిసింది. అభిమానులు జగన్‌మోహన్‌రెడ్డితో సెల్పీలు తీసుకోవడం కోసం పోటీపడ్డారు. వేలమంది జనాలు వస్తున్నా ఎటువంటి అసహనానికి లోను కాకుండా వారిని ఆప్యాయంగా పలుకరించి జనం యొక్క ఆదరాభిమానాలను వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గెలుచుకున్నారు. విశ్రాంతి తీసుకోకుండా తనను కలవడానికి వచ్చిన ప్రజలకు అభివాదం తెలుపుతూ అందరినీ కలిసి సంతృప్తి పరిచారు.

గోపాలపురం మండలం కొవ్వూరు రెవిన్యూ డివిజన్‌లోకి..

జంగారెడ్డిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌లోని గోపాలపురం మండలం కొవ్వూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోకి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి గెజిట్ విడుదల చేసింది. జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌లో ఇప్పటి వరకు జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం మండలాలు ఆరు ఉన్నాయి. గోపాలపురం మండలం జంగారెడ్డిగూడెం డివిజన్‌కి దూరంగా ఉండటంతో కొవ్వూరు రెవిన్యూ డివిజన్‌కు మార్చాలని ఈ ప్రాంత ప్రజల్లో ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌ను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నూతనంగా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని 2002 సంవత్సరం జూన్ 20వ తేదీన ఆనాటి రెవిన్యూ శాఖా మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ ఆరు మండలాలతో ఏర్పడింది. దీంతో జిల్లాలో ఏలూరు, కొవ్వూరు, నరసాపురం డివిజన్‌లతో పాటు నాల్గవ డివిజన్‌గా జంగారెడ్డిగూడెం ఏర్పడింది.

2002లో జంగారెడ్డిగూడెం డివిజన్‌లోకి గోపాలపురం మండలాన్ని చేర్చకముందు గోపాలపురం మండలం కొవ్వూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉండేది. కోర్టులు కూడా కొవ్వూరులోనే ఉన్నాయి. ఈ ప్రాంత వాసులకు రాకపోకలకు కొవ్వూరు అనుకూలంగా ఉండేది. జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో ఉండటంతో ఏర్పడిన పలు ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి గోపాలపురం మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజమండ్రి ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరారవు దృష్టికి తీసుకువచ్చారు. గోపాలపురం ప్రజల కోరిక మేరకు రెండేళ్ళ క్రితం దీనిపై ప్రయత్నాలు ప్రారంభించారు. ఎంపీ మురళీమోహన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర స్థాయిలో అధికారులకు ఈ సమస్యను వివరించారు. రాష్ట్ర అధికారులు సవివరంగా పరిశీలించి గోపాలపురం మండలాన్ని కొవ్వూరు డివిజన్ పరిధిలోకి మార్పుచేస్తూ చర్యలుపూర్తిచేశారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకు జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌లో ఉండే గోపాలపురం మండల రికార్డులు, దస్త్రాలు కొవ్వూరు డివిజన్‌కు బదిలీచేయవలసి ఉంది.



మారనున్న జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయం

దీనికి రెండు వారాల సమయం పడుతుందని జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్ తెలిపారు. ఇదిలావుండగా రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి విలీనం అయిన కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను కూడా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ పరిధిలోనే విలీనం చేశారు. ఈ రెండు మండలాల ప్రజలు జంగారెడ్డిగూడెం రావాలంటే తాము పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు మండలాలతో ప్రత్యేకంగా కుక్కునూరు రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేశారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం ఐదు రెవిన్యూ డివిజన్లు ఉన్నాయి. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో పోలవరం నియోజకవర్గానికి చెందిన పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలు ఉండగా, చింతలపూడి నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం మండలం కూడా ఉంది. గతంలో జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో చింతలపూడి, పోలవరం, గోపాలపురం అసెంబ్లీ పరిధిలో ఆరు మండలాలు ఉండేవి. ఇప్పుడు చింతలపూడి, పోలవరం అసెంబ్లీ పరిధిలోని ఐదు మండలాలే ఉన్నాయి. భవిష్యత్తు కాలంలో గిరిజన మండలాలతో కలిపి నూతనంగా మరో రెవిన్యూ డివిజన్ ఏర్పడిన ఆశ్చర్యపోనక్కర్లేదు. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మరెన్ని చర్యలు చేపట్టనుందో..!

'అనంతా'గ్రహం

- అధికార పార్టీ దౌర్జన్యంపై కన్నెర్ర
- పోలీసుల ఏకపక్ష ధోరణిపై మండిపాటు
- ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా
- వైఎస్సార్సీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జీ
- ఘటనపై మరో డిఎస్పీతో విచారణ చేస్తామన్న అడిషనల్ ఎస్పీ



వైఎస్సార్సీ నేతలతో చర్చిస్తున్న అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరి

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: అధికార పార్టీ నేతల దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపి అనంత కన్నెర్ర చేశారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారంటూ జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం అర్బన్ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి అధికారపార్టీ నేతలు, పోలీసులపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని అనంత అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా లబ్దిపొందాలని అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. తమపార్టీ నేతలను లొంగదీసుకుని రానున్నఎన్నికలను ఏకపక్షంగా చేసుకోవాలని అనుకుంటున్నారన్నారు. జన్మభూమి సభల్లో ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. రెండ్రోజుల క్రితం నగరంలోని 4వ డివిజన్‌లో తమ కార్పోరేటర్ కొగటం శ్రీదేవి, ఆమె భర్త కొగటం విజయ భాస్కర్‌రెడ్డిలు జన్మభూమిలో పాల్గొని ఆ డివిజన్‌కు సంబంధం లేని కార్పోరేటర్ లక్ష్మిరెడ్డిని తమ డివిజన్‌లో నీకేం సంబంధం అని ప్రశ్నిస్తే అక్రమంగా కేసు పెట్టించారన్నారు. లక్ష్మిరెడ్డికి, కొగటంకు మధ్య వాగ్వివాదం జరిగితే లక్ష్మిరెడ్డి ఫిర్యాదు చేసుంటే కేసు రిజిస్టర్ చేయాలని, అలా కాకుండా ఎస్సీ వర్గానికి చెందిన కార్పోరేటర్‌తో ఫిర్యాదు ఇప్పించి రాత్రికి రాత్రి కేసు రిజిస్టర్ చేయించి జైలుకు పంపడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేనో, ఇంకెవరో చెప్పారని కేసు పెట్టడం ఏంటన్నారు. ఇప్పటికే లక్ష్మిరెడ్డితో పాటు అధికార పార్టీకి చెందిన నేతలపై కేసులున్నాయని వారిని ఎందుకు అరెస్టు చేయలేకపోయారన్నారు. ఇందుకేనా పోలీస్ వ్యవస్థ ఉండేది అని మండిపడ్డారు. తమ పార్టీకో చట్టం, అధికార పార్టీకో చట్టం ఉందా..? కనీసం విచారణ లేకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎలారిజిస్టర్ చేస్తారన్నారు. రామగిరిలో మీటింగ్ పెట్టుకోనీరు, జనంపై సమస్యలపై ధర్నా చేస్తామంటే ప్రతిపక్ష పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్‌చేస్తారు ఏంటీ నిరంకుశత్వం. ప్రభుత్వానికి, ముఖ్యంగా పోలీస్‌శాఖకు హెచ్చరిస్తున్నాం,టీడీపీకి తొత్తులుగా కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కీలుబొమ్మలుగా మారుతారా?: పోలీసులు రాజ్యాంగ పరిధిలో పనిచేయకుండా అధికార పార్టీ చేతిలో కీలుబొమ్మలుగా మారతారా? అని మాజీ ఎంపి అనంత ప్రశ్నించారు. ధర్నాచేస్తున్న వారివద్దకు అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరి రావడంతో అధికార పార్టీ నేతల దౌర్జన్యాలను ఆయన వివరించారు. తాడిపత్రిలో జేసీ దివాకర్‌రెడ్డి ఏకంగా తాడిపత్రి పోలీసులను అడ్డుపెట్టుకుని పెత్తనం చేస్తున్నారని మండిపడ్డారు. జేసీ దివాకర్‌రెడ్డి ఏకంగా తాడిపత్రి పోలీస్ స్టేషన్‌లో కాళ్లుచాపుకుని మిమ్మల్ని తిడుతున్నా ఒక్కమాట మాట్లాడరు, మంత్రి కొడుకు రాజ్యాంగేతర శక్తిగా మారి పత్రికా కార్యాలయాల వద్ద ధర్నాచేస్తే ఏం చర్యలు తీసుకున్నారు? అనంతపురం తహాశీల్దారు కార్యాలయంలో ఏకంగా తహాశీల్దారుపైనే చేయిచేసుకుంటే కేసులుండవు.. కార్పోరేటర్ నటేష్ చౌదరి దౌర్జన్యంచేస్తే పట్టించుకోరు.. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లపట్ల దౌర్జన్యంచేస్తే కేసులు పెట్టరు.. ప్రజలు సమస్యలపై ప్రశ్నిస్తే మాపై తప్పుడు కేసులు పెడతారు. ఇలా అందరిపై కేసులుపెడితే ఎలా? మీలో నిజాయితీ వుంది. కాని ఎందుకిలా వ్యవహరి స్తున్నారో చెప్పండి? అంటూ ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయని, కానీ పోలీసులు ఏం చేయలేని నిస్సహాయ స్థితికి ఎందుకు వెళ్లిపోతున్నారన్నారు. ఇంత పెద్ద డిపార్ట్‌మెంట్‌లో కళ్లుండీ చూస్తూ వుంటే ఎలాగన్నారు.

ఇలాగేనా డిఎస్పీ మాట్లాడేది?: అనంతపురం డిఎస్పీ తీరుపై మాజీ ఎంపి అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొగటం విజయ భాస్కర్‌రెడ్డిపై కేసు పెట్టిన తర్వాత డిఎస్పీ వ్యవహరించిన తీరు దారుణంగా ఉందన్నారు. ఓ బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి అధికారంలోవున్న వాళ్ల మాట వినాలని, తాను మేనెల వరకు మాత్రమే ఉంటానని డిఎస్పీ ఎలా చెబుతారని అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరిని ప్రశ్నించారు. తమకు పోలీసులంటే గౌరవం వుందని, కానీ ఇలాంటి వ్యాఖ్యలతో వ్యవస్థపై నమ్మకం ఎలా వస్తుందన్నారు.

అడిషనల్ డిఎస్పీతో వైసీపీ నేతల చర్చలు: ఎస్పీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులతో అడిషనల్ ఎస్పీ చాముండేశ్వరి తన చాంబర్లోఓ మాట్లాడారు. ఈ సందర్భంగా అనంతపురంలో జరిగిన ఘటనపై వైసీపీ నేతలు ఆమెకు వివరించారు. దీంతో కొగటం విజయభాస్కర్‌రెడ్డిపై నమోదైన కేసు గురించి ఫైల్స్ తెప్పించి పరిశీలిస్తామని చాముండేశ్వరి చెప్పారు. అవసరమైతే మరో డిఎస్పీతో విచారణ చేయిస్తామని చెప్పడంతో నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో వైసీపీ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆలూరి సాంబశివారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు శివారెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కార్పోరేటర్లు కొగటం శ్రీదేవి, గిరిజ, జానకీ, బిందుప్రియ, బాలాంజినేయులు, వైసీపీ నేతలు పెన్నోబుళేసు, కృష్ణవేణి, వాసంతి సాహిత్య, మునీరా, శ్రీదేవి, చింతకుంట మధు, చలపతి, చిన్నా, రాధకృష్ణ, శ్రీనివాసులు, అనీల్‌కుమార్ గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శోభన్, వడ్డేగోపాల్ వాయల శ్రీనివాసులు, సురేష్, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలపై లాఠీ చార్జ్ : ఎస్పీ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన వైసీపీ నాయకులు గేట్ దాటి లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. కార్పోరేటర్ కొగటం శ్రీదేవి, మహిళా నేతలు గిరిజమ్మ, కృష్ణవేణి, మునీరాలు గేట్‌లోపలికి వెళ్లి బైఠాయించగా పోలీసులు ఈడ్చి పడేశారు. బలవంతంగా వారందరినీ బయటకు తీసుకెళ్లిపోయారు. ధర్నా సందర్భంగా పెద్దఎత్తున పోలీసులు మోహరించారు.

భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో సమావేశమైన నేతలు



అమిత్‌షాను సన్మానిస్తున్న నేతలు

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: భాజాపా జాతీయ అధ్యక్షులు అమిత్‌షాతో ఆదివారం ఢిల్లీలోని బాజాపా కార్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం నేషనల్ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దుకుంట వెంకటేశ్వర్‌రెడ్డి సమావేశమయ్యారు. అమిత్‌షా ఈ నెల 18వ తేది రాయలసీమలోని 8 లోక్ సభ నియోజకవర్గాలకు చెందిన 8 వేల పోలింగ్ బూత్‌శక్తి కేంద్రాల అధ్యక్షులతో కడపలో జరిగే సదస్సులో పాల్గొననున్న దృష్ట్యా జరుగుతున్న ఏర్పాట్ల గురించి చర్చించారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు, ప్రధాని నరేంద్రమోదీ త్వరలో రాయలసీమలో పర్యటన ఉంటుందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై వారు అడిగి తెలుసుకున్నారు.

తిరుమలలో ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ జైన్



స్వామివారిని దర్శించుకున్న ఎంకెజైన్, శోభారాజ్ కుటుంబ సభ్యులు

తిరుమల,జనవరి13ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరుని ఆదివారం ఉదయం ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ ఎంకెజైన్, టిటిడి ప్రముఖ నేపధ్య గాయని శోభారాజ్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారి ఆశీస్సులందుకున్న వీరికి రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంధ్రనాథ్ స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను బహుకరించారు.

వైఎస్ జగన్‌ను కలిసిన జిల్లా నాయకులు

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి : ప్రతిపక్షనేత, వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర విజయవంతంగా ముగించడంతో ప్రజల్లో, వైకాపా శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఏర్పడింది. దీంతో జిల్లా వైకాపా నాయకులు అనంతపురం వైకాపా లోక్‌సభ సమన్వయ కర్త నదీమ్‌అహ్మద్, వెన్నపూస రవీంద్రరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి, ఎద్దుల శివనాగరాజు, అశోక్‌కుమార్‌రెడ్డిలు పులివెందులకు వెళ్లి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసి ఆనందం వ్యక్తం చేశారు.

తిరుమలేశుని దర్శనానికి 10గంటలు

తిరుమల,జనవరి13ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో భక్తులరద్దీ మోస్తరుగా వుంది. ధనుర్మాసం చివరివారం కావడం, వారాంతం ఆదివారం అయినా ఉదయం నుంచే కొండపై భక్తుల రద్దీ కొంత మోస్తరుగా వుండటంతో సాయంత్రానికి 10 గంటలు సమయం సర్వదర్శనానికి పడుతోంది. సాయంత్రం వరకు వైకుంఠం-2లో 20 కంపార్టుమెంట్లలో భక్తులు వున్నారు. సాయంత్రం వరకు 51 వేల మంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. టిటిడి వివిధ ట్రస్టులకు 4లక్షలు రూపాయలు విరాళాలందాయి.

చంద్రబాబు వెన్నులో వణుకు మొదలైంది: జివిఎల్

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: ఎన్ఐఏ విచారణ అనగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వెన్నులో వణుకు మొదలైందని బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడైనా విచారణ చేపట్టే అధికారం ఎన్ఐఏకు ఉందని గుర్తు చేశారు. టిడిపి ఎంఎల్ఏలపై దాడి విషయంలో ఎన్ఐఏ విచారణను స్వాగతించి, జగన్ మీద దాడిపై ఎన్ఐఏ విచారణకు చంద్రబాబు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. చంద్రబాబులో అసహనం పెరిగిపోయిందని, అధికారం పోతుందనే ఆందోళన చంద్రబాబు ఉన్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయాల్లో స్వయం కృషితో ఎదగలేని, కాంగ్రెస్‌తో కలవడంతోనే టిడిపి పతనం మొదలైందని జివిఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకపోతే..

స్వగ్రామంలో, ఎపిలో అడుగు పెట్టను

- ఎపిసిసి అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రధాని అయిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తారని, వాటిని అమలు చేయకపోతే తాను తన స్వగ్రామం నీలకంఠాపురంలో, ఏపీలో అడుగుపెట్టనని ఏపిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలో సప్తగిరి సర్కిల్‌లో టవర్‌క్లాక్ వద్ద దివంగత మాజీ ప్రధానులు రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల విగ్రహాలను కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఏపిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర విభజన సందర్భంగా జరిగిన సమైఖ్యాంధ్ర ఉద్యమంలో రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలను ధ్వంసం చేశారు. టవర్‌క్లాక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహ ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ, దేశ సమగ్రత కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారన్నారు. ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కోసం కృషి చేశారన్నారు. హరిత విప్లవంతో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధిం చారన్నారు. రాజీవ్‌గాంధీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నానికి బాటలు వేశారన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని ఇటీవల దుబాయ్‌లో, అంతకు ముందు కర్నూలులో రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్ ప్రధాని కావాలని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపిలో కాంగ్రెస్ సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ, డిసిసి అధ్యక్షులు కోటా సత్యం, పిసిసి అధికార ప్రతినిధి కెవి రమణ, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యులు డా.రాజీవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, నాగరాజురెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు దాదాగాంధీ, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి ఫించన్లు పెంపు జరిగేనా!

- రాజధాని పేదల్లో తీవ్ర ఆవేదన
- ప్రభుత్వ వివక్షపై నిలదీయాల్సిందే

వెలగపూడి సచివాలయం, జనవరి13, ప్రభాతవార్త : అమరావతి రాజధానిలో భూమిలేని నిరుపేదలకు అందించే ఫించన్లు గతరెండేళ్ళుగా రెట్టింపు చేయాల్సిన అంశంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులకు అందించే కౌలుకు సంబంధించి 10 సంవత్సరాలకు ఏడాదికి 10 శాతం పెంచి ఇస్తామన్న హామీ ప్రకారం పెంచి అంది స్తున్నారు. అయితే నిరుపేదలకు ఇచ్చే రూ.2500ఫించన్లు మాత్రం 4ఏళ్ళుగా అదేఇస్తూ వివక్ష చూపుతున్నారని ఇప్పటికే సీఆర్డీఎ అధికారులు పలుమార్లు వినతులు వెల్లువెత్తాయి.కానీ పేదలకు అందించే 10శాతం ఫించన్లు పెంచే ఆలో చనపై ప్రభుత్వం, సీఆర్డీ అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు అందించే ఫించన్లు రెట్టింపు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.కానీ అమరావతి పేదల పింఛన్లపై స్పష్టత రాకపోవడంతో రాజధానిలోని 29 గ్రామాల పేద కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధానిలో బ్రతుకు భారంగా మారినప్పటికి మాపట్ల వివక్ష చూపడం సరికాదం టూ మహిళలు వాపోతున్నారు.భూమిలేని నిరుపేద లను ఆదుకునేందుకు వృత్తి నైపుణ్యత శిక్షణలు ఏర్పాటు చేస్తామని సీఆర్డీఎ హామీలు సక్రమంగా అమలు కాకపోవడంతో పేద మహిళా కూలీలందరూ పారిశుద్ధ్య కార్మికులుగా మారిన విషయం విధితమే! నిర్మాణ కంపెనీల్లో సచివాలయం తదితర చోట్ల పారిశుద్ధ్య పనులు చేస్తూ అవమానాలకు గురవు తున్నారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫించన్ల రెట్టింపుపై కూడా అమరావతి ఫించను దారులకు న్యాయం జరగకపోవడంపై మండిపడుతున్నారు. మొత్తం సీఆర్డీఎ పరిధిలోని 29గ్రామాల్లో భూమిలేని నిరుపేద కుటుంబాలు 20,375 ఉండగా వారికి గత 3 ఏళ్ళుగా రూ. 2500 లు పింఛను అందజేస్తున్నారు. దీనికి మొత్తం రూ. 5.93 కోట్లు ఖర్చుచేస్తున్నారు. అదేరెట్టింపు చేస్తే మరో రూ.5 కోట్లు పైచిలుకు భారం పడుతుంది. ఏదేమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సీఆర్డీఎ ఈ విషయంపై పునరాలోచించి ఫించన్లు రెట్టింపు చేయాల్సి ఉందని లబ్దిదారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే పేదలకు అందించే అమరావతి ఫించను అమలుపై స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ గతంలో పలు సూచనలు చేసి అమలు జరగడంలో కీలకపాత్ర పోషించిన విషయం పాఠకులకు విధితమే ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించి రైతులకు కౌలు చెల్లిస్తున్నందున రైతు కూలీలను ఆదుకోవాల్సిన విషయంపై శ్రావణ్‌కుమార్ సీఆర్డీఎ అధికారులను ఒప్పించారు. అదేవిధంగా ఫించన్లు రెట్టింపు విషయంపైకూడా సానుకూలంగా స్పందించి పేదలైన ఫించన్ల కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

కురబల సభ రసాభాస

- గోరంట్ల మాధవ్ రాకతో ఈలలు, కేకలు
- నిర్వహాకులు హెచ్చరించినా వినని జనం
- విసుగుతో ప్రసంగించకుండా వెళ్లిపోయిన మాజీ సీఎం సిద్దరామయ్య

అనంతపురం, ప్రభాతవార్త : నగరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కురబ శంఖారావం గోరంట్ల మాదవ్ రాకతో రసా బసగా మారింది. సీఐ పదవికి రాజీనామా చేసిన మాదవ్ సభకు హాజరు కావడంతో యువత పెద్ద ఎత్తున ఈలలు, కేకలు వేయడం గందరగోళ పరిస్థితులకు దారితీశాయి. మాజీ సీఎం సిద్ధరామయ్యతోపాటు నిర్వహాకులు చేసిన విజ్ఞప్తులను యువత పట్టించుకోకపోవడంతో ఆయనే సభాస్థలి నుంచి వెళ్లాల్సి వచ్చింది. వివరాలలోకి వెళజతే కురబ శంఖారావంకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 25వేల మంది హాజరయ్యారు. జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ సభకు ముఖ్య అతిథిగా కర్ణాటక మాజీ సీఎం సిద్దరామయ్య, మాజీ మంత్రి రేవన్న హాజరయ్యారు. తెలుగు దేశం ఎమ్మెల్యే అంతా తానై సభ విజయవంతానికి ఏర్పాట్లు చేశారు. మొదట మాజీ సీఎం సిద్దరామయ్య ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను ఆవిష్కరించిన తర్వాత సభాస్థలికి వచ్చారు. సభావేదికపై హాజరైన పెద్దలు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ.. కురబల ఐక్యత గురించి వివరించారు. అంతలోనే సీఐ పదవికి రాజీనామా చేసిన గోరంట్ల మాదవ్ సభలోకి అడుగు పెట్టారు. దీంతో యువత పెద్దఎత్తున మాదవ్ జిందాబాద్, మరోవైపు ఈలలు కేకలతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రేవన్న ప్రసంగం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఆయన చేసిన విజ్ఞప్తులను యువత పట్టించుకోలేదు. గోరంట్ల మాదవ్‌ను సభావేదిక వద్దకు తీసుకురావడానికి ప్రయత్నించగా ఓ దశలో ఎమ్మెల్యే పార్థసారథి మైక్‌తీసుకుని మాదవ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్ను సభకు ఆహ్వానించలేదు. నీవు ఎందుకు వచ్చావు. తమాషా చేస్తావా ముందు ఇక్కడి నుంచి వెళ్లిపో అంటూ తీవ్ర స్వరంతో మాదవ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానాలు చేశారు. దీంతో మాదవ్‌వెనిక్క వెళ్లిపోవడానికి ప్రత్నించగా ఆయనను అభిమానులు సభా వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ఈ తతంగంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి అర్థాంతరంగా వెళ్లిపోయారు. బలవంతంగా స్టేజ్‌పైకి ఎక్కిన మాదవ్ అభిమానులకు అభివాదం చేసి వెళ్లిపోయారు. సీపీఐ కార్యదర్శి జగదీష్ కురబలను ఉద్దేశించి సిద్దరామయ్య తిరిగి వస్తారని చెప్పి ప్రజలను సముదాయించడానికి ప్రయత్నించారు. అయితే ఆయన తిరిగి రాలేదు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేసిన నేతలు గోరంట్ల మాదవ్ వల్ల రసాబస కావడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. సభ ప్రారంభ సమయంలో కురబ యువత పెద్ద ఎత్తున బైక్‌లతో ప్రధాన వీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, శివబాల, అధిక సంఖ్యలో కురబ నేతలు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న సిద్ధరామయ్య, తదితర నేతలు

జనంతో క్రిక్కిరిసిన జగన్ క్యాంపు కార్యాలయం

- జననేతను కలవడానికి బారులు తీరిన అభిమానులు
- ఓపికతో ప్రజలందరినీ పలుకరించిన జగన్‌మోహన్‌రెడ్డి
- వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు రాక

పులివెందుల, జనవరి 13, ప్రభాతవార్త : పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంపు కార్యాలయం జన సందోహంతో నిండిపోయింది. ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసి సొంత నియోజకవర్గానికి విచ్చేసిన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, అభిమానులు తరలివచ్చారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప జిల్లా ఎమ్మెల్యే అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, తదితరులతో పాటు కర్నూలు, ప్రకాశం జిల్లాలకు చెందినటువంటి నాయకులు భారీగా జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు తరలివచ్చారు. ఇడుపులపాయ నుంచి ఆదివారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రోజంతా ప్రజలను కలిసేందుకే సమయాన్ని కేటాయించారు. వివిధ సంఘాలు, కార్యకర్తలు జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఆయనకు అభివాదం చేసి ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. వై.ఎస్.జగన్ యువసేన, అవినాష్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత ఆయనను కలిసేందుకు తరలి వచ్చారు. జగన్ క్యాంపు కార్యాలయంనందు జనమంతా పోటెత్తి జనసందోహంలా మారింది. ఆయనను కలిసేందుకు క్యూలైన్లలో ప్రజలు బారులు తీరారు. ఒకానొక సమయంలో ప్రజలను అదుపు చేయడం సెక్యూరిటీకి తలనొప్పిగా మారింది. జనమంతా పోటెత్తడంతో వారిని జగన్ మోహన్‌రెడ్డిని కలవడానికి పంపాలంటే రక్షక దళానికి తలతోకకు ప్రాణం పోయింది. మరోపక్క జగన్ క్యాంపు కార్యాలయం లోని వెనుక వైపు ఉన్న భాగంలో జనమంతా పడడంతో తలుపు కూడా పగిలిపోయింది. ఇలా పెద్దఎత్తున జనసందోహంతో జగన్ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని కలిసేందుకు వృద్ధులు, చిన్నారుల సైతం జగన్‌వెంట మేమున్నా మంటూ తరలి వచ్చారు. జగన్ క్యాంపు కార్యాలయం ఆవరణమంతా జనంతో కిక్కిరిసింది. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు వృద్ధులు, చిన్నారుల సైతం జగన్‌వెంట మేమున్నామంటూ తరలివచ్చారు. జగన్ క్యాంపు కార్యాలయం ఆవరణమంతా జనంతో కిక్కిరిసింది. అభిమానులు జగన్‌మోహన్‌రెడ్డితో సెల్ఫీలు తీసుకోవడం కోసం పోటీపడ్డారు. వేలమంది జనాలు వస్తున్నా ఎటువంటి అసహానానికి లోను కాకుండా వారిని ఆప్యాయంగా పలుకరించి జనం యొక్క ఆదరాభిమానాలను వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గెలుచుకున్నారు. విశ్రాంతి తీసుకోకుండా తనను కలవడానికి వచ్చిన ప్రజలకు అభివాదం తెలుపుతూ అందరినీ కలిసి సంతృప్తి పరిచారు.

గోపాలపురం మండలం కొవ్వూరు రెవిన్యూ డివిజన్‌లోకి..



మారనున్న జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయం

జంగారెడ్డిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌లోని గోపాలపురం మండలం కొవ్వూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోకి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి గెజిట్ విడుదల చేసింది. జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌లో ఇప్పటి వరకు జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం మండలాలు ఆరు ఉన్నాయి. గోపాలపురం మండలం జంగారెడ్డిగూడెం డివిజన్‌కి దూరంగా ఉండటంతో కొవ్వూరు రెవిన్యూ డివిజన్‌కు మార్చాలని ఈ ప్రాంత ప్రజల్లో ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌ను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నూతనంగా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని 2002 సంవత్సరం జూన్ 20వ తేదీన ఆనాటి రెవిన్యూ శాఖా మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ ఆరు మండలాలతో ఏర్పడింది. దీంతో జిల్లాలో ఏలూరు, కొవ్వూరు, నరసాపురం డివిజన్‌లతో పాటు నాల్గవ డివిజన్‌గా జంగారెడ్డిగూడెం ఏర్పడింది.

2002లో జంగారెడ్డిగూడెం డివిజన్‌లోకి గోపాలపురం మండలాన్ని చేర్చకముందు గోపాలపురం మండలం కొవ్వూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉండేది. కోర్టులు కూడా కొవ్వూరులోనే ఉన్నాయి. ఈ ప్రాంత వాసులకు రాకపోకలకు కొవ్వూరు అనుకూలంగా ఉండేది. జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో ఉండటంతో ఏర్పడిన పలు ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి గోపాలపురం మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజమండ్రి ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరారావు దృష్టికి తీసుకువచ్చారు. గోపాలపురం ప్రజల కోరిక మేరకు రెండేళ్ళ క్రితం దీనిపై ప్రయత్నాలు ప్రారంభించారు. ఎంపీ మురళీమోహన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర స్థాయిలో అధికారులకు ఈ సమస్యను వివరించారు. రాష్ట్ర అధికారులు సవివరంగా పరిశీలించి గోపాలపురం మండలాన్ని కొవ్వూరు డివిజన్ పరిధిలోకి మార్పుచేస్తూ చర్యలుపూర్తిచేశారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. ఇప్పటి వరకు జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్‌లో ఉండే గోపాలపురం మండల రికార్డులు, దస్త్రాలు కొవ్వూరు డివిజన్‌కు బదిలీచేయవలసి ఉంది.

దీనికి రెండు వారాల సమయం పడుతుందని జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్ తెలిపారు. ఇదిలావుండగా రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి విలీనం అయిన కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను కూడా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ పరిధిలోనే విలీనం చేశారు. ఈ రెండు మండలాల ప్రజలు జంగారెడ్డిగూడెం రావాలంటే తాము పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు మండలాలతో ప్రత్యేకంగా కుక్కునూరు రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేశారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం ఐదు రెవిన్యూ డివిజన్లు ఉన్నాయి. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో పోలవరం నియోజకవర్గానికి చెందిన పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలు ఉండగా, చింతలపూడి నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం మండలం కూడా ఉంది. గతంలో జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో చింతలపూడి, పోలవరం, గోపాలపురం అసెంబ్లీ పరిధిలో ఆరు మండలాలు ఉండేవి. ఇప్పుడు చింతలపూడి, పోలవరం అసెంబ్లీ పరిధిలోని ఐదు మండలాలే ఉన్నాయి. భవిష్యత్తు కాలంలో గిరిజన మండలాలతో కలిపి నూతనంగా మరో రెవిన్యూ డివిజన్ ఏర్పడిన ఆశ్చర్యపోనక్కర్లేదు. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మరెన్ని చర్యలు చేపట్టనుందో..!

సంక్రాంతి సందర్భంగా రైల్వే స్టేషన్లలో ప్రత్యేక చర్యలు



ప్రయాణికురాలితో సమస్యను తెలుసుకుంటున్న రైల్వే పోలీస్



టికెట్లను చెక్ చేస్తున్న అధికారులు

సికింద్రాబాద్ (మెట్టుగూడ) జనవరి 13, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా రైల్వే స్టేషన్లలో నెలకొన్న రద్దీని దృష్టిలో ఉంచుకొని గత మూడు రోజులుగా పలు కార్యక్రమాలను చేపట్టారు అధికారులు, భద్రతా సిబ్బంది. సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రైల్వే అధికారులు, కమర్షియల్ డిపార్ట్‌మెంట్ అధికా రులు ప్రత్యేక ప్రణాళికతో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రయాణికుల ప్రతి అంశాన్ని సురక్షితంగా పరిశీలించి తనిఖీలు చేస్తూ స్టేషన్‌లోకి పంపిస్తున్నారు. ముఖ్యంగా బుకింగ్. రిజర్వేషన్, విచారణ కౌంటర్ల వద్ద ఆర్‌పిఎఫ్ సిబ్బంది నిరంతరం ప్రయాణికులకు తగిన సూచనలను ఇస్తున్నారు.

అదేవిదంగా క్యాటరింగ్ సదుపాయాల ఏర్పాట్లలో ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. టికెట్ తనిఖీ సిబ్బంది, మానిటరింగ్ సిబ్బంది అలెర్ట్‌గా ఉండి ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా సేవలందిస్తున్నారు.

ఒకేసారి గుంపుగుంపులుగా వచ్చిన ప్రయాణికులను క్యూలైన్లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. రైళ్ల కదలికలపై సమాచారాన్ని అందిస్తున్నారు. ప్రయాణికుల చిరునామా వ్యవస్థ ద్వార తరుచుగా ప్రకటించిన విధంగా సమాచారాన్ని అందజేస్తున్నారు. మరో వైపు ఎల్ఈడి, రైలు సమాచార ప్రదర్శనల బోర్డుల ద్వార పూర్తి సమాచారాలను అందిస్తున్నారు.

ఇఎన్‌టి ఆసుపత్రికి రోగుల క్యూ

పెరుగుతున్న ఇన్‌ఫెక్షన్ల బాధితుల సంఖ్య

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతుండటంతో చెవి, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీనికి వాతావరణ కాలుష్యం కూడా తోడుకావడంతో బ్యాక్టీరియా, వైరస్ మరింత బలం పుంజుకుంటున్నాయి. దీంతో రాజధాని హైదరాబాద్‌లోని ఈఎన్‌టి ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్న రోగుల సంఖ్య భారీగా పెరుగుతోంది. సాధారణంగా ఈ ఆసుపత్రికి రోజుకు సగటున 1200 మంది వరకు ఓపి రోగులు వస్తుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2000 వరకు చేరింది. కాగా, ఆసుపత్రికి భారీగా వస్తున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్లు లేకపోవడంతో చికిత్స కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తుండటంతో జ్వర పీడితులు, మధుమేహులు, వృద్ధులు సొమ్మసిల్లి పడిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు, చలి తీవ్రత పెరగడంతో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న చిన్నారులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రతకు ఫ్లూ కారక వైరస్ మరింత బలపడి ఒకరి నుంచి మరొకరికి త్వరగా విస్తరిస్తుంది. జలుబుతో ముక్కు కారడం, ముక్కు నాళాలు, చెవి గొంతు నాళాలతో ఒకదానికొకటి అనుసంధానించబడి ఉండటంతో అవి ఒకదాని తరువాత మరొకటి ఇన్ఫెక్షన్లకు గురవుతారు. ముక్కులోని ఇనె ్ఫక్షన్ చెవికి విస్తరించి చీము కారడం, చెవి పోటు వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గొంతు బొంగురు పోవడంతో పాటు ట్రాన్సిల్స్‌కు కారణం అవుతుంది. ఇప్పటికే సైనసిటిస్‌తో బాధపడుతున్న వారు చలి తీవ్రతకు ముక్కు మరింత బిగుసుకుపోయి శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. తలనొప్పితో బాధపడుతున్న వీరు చికిత్స కోసం ఆసుపత్రికి పరుగులు తీస్తున్నారు. ఇదిలా ఉండగా, చలి కాలంలో బ్యాక్టీరియా వైరస్ మరింత బలపడుతుంటాయనీ, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు చలికాలంలో మరింత ఇబ్బందులకు గురవుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు చలి వాతావరణంలో ఎక్కువ సేపు ఉండకపోవడం, కూల్ వాటర్, శీతల పానీయాలు తీసుకోక పోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. తరచూ గోరు వెచ్చటి నీరు తీసుకోవడమే కాకుండా పడక గదుల్లో వెచ్చటి వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. దుమ్ము, ధూళికి దూరంగా ఉండాలనీ, ఇప్పటికే గొంతు బొంగురు పోవడం వంటి సమస్యలు ఉన్నట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని పేరొ ్కంటున్నారు. ముక్కు కారడం, బిగుసుకు పోవడం, తలనొప్పి, చెవినొప్పి వంటి సమస్యలకు దూరంగా ఉండాలని ఈఎన్‌టీ ఆసుపత్రి వైద్యులు డా.రవిశంకర్ సూచించారు.

ధాన్యం కొనుగోళ్లపై ఎపి సిఎం చంద్రబాబు ఆగ్రహం

నిబంధనలతో వేధించవద్దని ఆదేశాలు

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుతం జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ళపై సిఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను నిబంధనలతో వేధించవద్దని, నష్టపోయిన రైతులను తగిన రీతిలో ఆదుకోవాలని ఆదేశించారు. టిడిపి నేతలతో సిఎం టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పెన్షన్‌ను రు.2వేలకు పెంచడం పట్ల సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక రు.200లుగా వున్న పెన్షన్‌ను 10 రెట్లు పెంచి ఇప్పుడు రు2వేలకు పెంచామన్నారు.

ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో పెంచిన ఫించన్లను పంపిణీ చేయాలన్నారు. జనవరి రు.1000లను కలిపి ఫిబ్రవరి లో చెల్లించాలనా ్నరు. తరువాత ప్రతినెలా రు.2వేలు పంపిణీ జరుగుతుందన్నారు. ఫిబ్రవరిలోఓ భోజనాలు పెట్టిమరీ ఫించన్లు పంపిణీ చేయాలన్నారు. పెంచిన ఫించన్లపై గ్రామాలన్నింటిలో ప్రచారం చేయాలన్నారు. 15 రోజులు ప్రచారం చేసి ప్రజలతో మమేకం కావాలన్నారు. కోటి 42లక్షల కుటుంబాల్లో 54లక్షల మందికి ఫించన్లు అందిస్తున్నామన్నారు. ప్రతి 3 కుటుంబాల్లో ఒక కుటుంబానికి తమ ప్రభుత్వం ఫించన్ అందిస్తోందన్నారు. సంక్షేమానికి చిరునామాగా తెలుగుదేశం ప్రభుత్వం నిలుస్తుందనా ్నరు. సంక్షేమ పథకాల అమలులో ఇదొక చరిత్రగా అభివర్ణించారు.

ఇంతపెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది మన రాష్ట్రమేనన్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు ఒక భరోసా అందిస్తున్నామన్నారు. చేనేత కార్మికులు, గీత కార్మికులకకు ఒక వరం అన్నారు. డప్పుకళాకారులకు, చర్మకారులకు తోడ్పాటు లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యం కొనుగోళ్ళల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేతలు సిఎంకు వివరించారు. సిఎం మాట్లాడుతూ రంగుమారిన ధాన్యం కొనుగోళ్ళకు నిబంధనల పేరిట ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ళకు కేంద్రం సహకరించడం లేదని సిఎం అనా ్నరు. ఎఫ్‌సిఐ నిబంధనలను తమ ప్రభుత్వం సడలించాలని కోరుతోందన్నారు. దీనికోసం మంత్రులు సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి, పత్తిపాటిపుల్లారావులు ఢిల్లీ వెళ్ళి ఎఫ్‌సిఐ అధికారులతో చర్చించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మైనార్టీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

- ఉపాధి లేక అల్లాడుతున్న నిరుద్యోగ యువత
- కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ వలియుల్లా



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలోని మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ విభాగం చైర్మన్ వలియుల్లా సమీర్ అన్నారు. వంద శాతం సబ్సిడీపై రుణాలు ఇంకా ప్రారంభం కాలేదనీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వెబ్‌సైట్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయనిక్కడ విడుదల చేసిన మీడియా ప్రకటనలో 2018-19 సంవత్సరపు బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ మైనార్టీలకు 100 శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే, ఇప్పటి వరకూ దీనికి సంబంధించిన నియమ,నిబంధనలే ఇంకా ఖరారు కాలేదనీ, దీంతో ఇప్పటి వరకూ ఒక్క మైనార్టీకి ఒక్క రూపాయి కూడా లబ్ది చేకూరలేదని పేర్కొన్నారు. టీ ప్రైమ్, టీ సెజ్ కోసం కూడా ఇంకా నిబంధనలు రూపొందించలేదనీ, ఇందుకోసం కేటాయించిన రూ. 25 కోట్ల బడ్జెట్ నిరుపయోగంగా మారిందని విమర్శించారు. మైనార్టీలకు లోన్ సబ్సిడీ పథకం కింద ప్రభుత్వం రూ. 160 కోట్లను కేటాయించగా, ఇప్పటి వరకు కేవలం రూ. 18.86 కోట్లు మాత్రమే వినియోగించారని తెలిపారు. అలాగే, టీఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగ మైనార్టీ యువతకు ఉపాధి కల్పించాన్న దానిపై ఏ మాత్రం శ్రద్ధ లేదని విమర్శించారు. సొంత వాహనాలు కలిగి ఉన్న మైనార్టీ డ్రైవర్లకు ఉపాధి కల్పించే ఆన్‌లైన్ బెనిఫిషరీ మేనేజ్‌మెంట్, మానిటరింగ్ సిట్టం దా ్వరా నగరంలో కార్లు కలిగి ఉన్న 7, 343 మందిలో కేవలం 150 మంది మాత్రమే ఇప్పటి వరకు లబ్ది పొందారని పేర్కొన్నారు. అలాగే, 1010 మంది త్రీ వీలర్లు కలిగి ఉండగా, వారిలో కేవలం 39 మంది మాత్రమే ప్రభుత్వం ద్వారా లబ్ది పొందారని చెప్పారు. ఇదే పథకం కింద 2016-17 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 21,910 మందికి గాను కేవలం 3,080 మంది మాత్రమే లబ్ది పొందారని గుర్తు చేశారు. బా ్యంకు సబ్సిడీ రుణ సదుపాయం పథకం కింద దాదాపు 1.54 లక్షల మంది మైనార్టీ యువకులు దరఖాస్తు చేసుకోగా వారిలో కేవలం 8,400 మందిని మాత్రమే లబ్దిదారులుగా ఎంపిక చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ వీరికి రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకులు ముందుకు రాలేదని విమర్శించారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న మైనార్టీల పరిస్థితి దారుణంగా తయారైందనీ, నిరుద్యోగ ముస్లిం యువతను ఆదుకోవడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, బ్యాంకులు గానీ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మైనార్టీ ఫ్రెండ్లీ ప్రభుత్వం పేరుతో మైనార్టీలకు అర చేతిలో స్వర్గం చూపిస్తూ మోసం చేస్తున్నారనీ, టీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమ శాఖను నిర్వహించే నేత ఆయనపై మైనార్టీల సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా ఒత్తిడి తీసుకు రావాలని ఈ సందర్భంగా వలియుల్లా సమీర్ విజ్ఞప్తి చేశారు.

10 శాతం అదనపు పెన్షన్‌పై చంద్రబాబుకు కృతజ్ఞతలు

ఎపి జెఎసి అమరావతి చీఫ్ బొప్పరాజు

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి : నాలుగు లక్షల మంది పెన్షనర్లకు సంక్రాంతి కానుకగా 10శాతం అదనపు పెన్షన్ ప్రకటించిన సిఎం చంద్రబాబు నాయుడుకు ఏపిజెఎసి అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్‌ఫణిపేర్రాజులు ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని 70 ఏళ్ళు నిండిన 4 లక్షల మంది ఉదో ్యగులకు 10శాతం అదనపు పెన్షన్‌ను మంజూరు చేశారని, దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై రు.200 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. విశ్రాంత ఉద్యోగులంతా సిఎంకు తమ ఆశీర్వాదం అందివ్వాలని ఉవ్విళ్లూరుతున్నారన్నారు.

హైదరాబాద్ పాతబస్తీలో దారుణం

బాలికపై మూకుమ్మడిగా అత్యాచారం జరిపిన నలుగురిలో ముగ్గురు అరెస్ట్

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- రోడ్డుపై పెద్ద ఎత్తున మహిళల ఆందోళన

చార్మినార్,జనవరి 13 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ మురళీనగర్‌లో ఓ పదహారేళ్ల మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన నలుగురు యువకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మధ్యాహ్నం మహిళలు,స్థానిక ప్రజలు రోడ్డు మధ్యలో బైఠాయించి ఆందోళన చేశారు.దీంతో మురళీనగర్‌లో ఉద్రిక్తత ఏర్పడింది.దక్షిణ మండలం అడిషనల్ డిసిపి రఫీక్ యుద్దీన్,చార్మినార్ ఇంఛార్జి ఎసిపి ఆనంద్‌లు సంఘటన స్థలానికి చేరుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు,ప్రజలకు నచ్చజెప్పటంతో పరిస్థితి సద్దుమణిగింది.కాగా అత్యాచారం జరిపిన విజయ్‌ను కేసులో సా క్షిగా చేర్చటం పట్ల బాధితురాలి కుటుంబ సభ్యులు,మహిళలు,బిజెపితీవ్ర నిరసన వ్యక్తం చేశారు.దాదాపు మూడు గంటలు పాటు మురళీనగర్ రహదారిలో వారు ఆందోళన జరపటంతో పరిసర ప్రాంతాలకుచెందిన ప్రజలు అక్కడకు చేరుకున్నారు.మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన నలుగురు యువకులను కఠినంగా శిక్షించాలని నినాదాలుచేశారు.ఈ కేసులో విజయ్‌ను కూడ పోలీసులు అరెస్ట్ చేస్తామని తెలియజేయటంతో మహిళలు,ప్రజలు, బిజెపి నాయకులు ఆందోళనవిరమించారు.మురళీ నగర్‌లోని ఓ పదహారేళ్ల మైనర్ బాలికపై నలుగురు యువకులు అత్యాచారం జరిపిన సంఘటన కామాటిపుర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కామాటిపుర పోలీసుల కథనం ప్రకారం... మురళీనగర్‌కు చెందిన ఓ పదహారేళ్ల మైనర్‌బాలిక నగరంలోని ఓ కళాశాలలో ఇంటర్మీయట్ చదువుచున్నది.అదే ప్రాంతానికి చెందిన రాజేష్ అనే యువకుడు దాదాపు మూడు సంవత్సరాలు క్రితం మైనర్ బాలికకు కూల్‌డ్రింక్‌లో మత్తు మందు కలిపి అత్యాచారం జరిపాడు.రాజేష్ తనఫోన్‌లో చిత్రీకరించిన అత్యాచారానికి సంబం ధించిన ఫోటోలను శుభం వ్యాస్,అభిజీత్‌తో పాటు మరి కొంత మందికి చూపించాడు.బ్లాక్ మెయిల్ చేసి రాజేష్,శుభం వ్యాస్ అభిజీత్‌లుకూడ మైనర్ బాలికపై మూకుమ్మడిగా అత్యాచారం జరిపారు.మైనర్ బాలిక గత సంవత్సరం డిసెంబరు నెల 24వ తేదీన ఈ విషయమైకామాటిపుర పోలీసులకు ఫిర్యాదు చేసింది.కామాటిపుర పోలీసులు డిసెంబరు నెల 31వ తేదీన రాజేష్,శుభం వ్యాస్,అభిజీత్‌లను అరెస్ట్ చేసి జైలుకు పంపించారు.కాగా అత్యాచారం జరిపిన నాలుగువ వ్యక్తి విజయ్ కుమార్‌ను నింధితుడుగా కాకుండ ప్రత్యేక సాక్షిగా పెట్టారనిబాధితులు,మహిళా సంఘాల నాయకులు ఆంధోళన చేయటంతో ఉద్రిక్తత ఏర్పడింది.విజయ్ కుమార్‌ను అరెస్ట్ చేసి న్యాయం చేయాలనివారు డిమాండ్ చేశారు.చివరకు సౌత్‌జోన్ అడిషనల్ రఫీక్ యుద్దీన్,చార్మినార్ ఇంఛార్జి ఆనంద్‌లు సంఘటన స్థలానికి చేరుకుని నింధితుడువిజయ్‌కుమార్‌ను కూడ అరెస్ట్ చేస్తామని చెప్పటంతో పరిస్థితి సద్దుమణిగింది.ఈ సందర్భంగా దక్షిణ మండలం అడిషనల్ డిసిపి రఫీక్‌ఉద్దీన్ మాట్లాడుతూ విజయ్ కుమార్‌తో పాటు మరి కొంత మంది తనపై అత్యాచారం జరిపారంటూ బాధితులురాలు ఆదివారం ఫిర్యాదుచేసిందని తెలిపారు.కేసులో ఎంతమంది ఉన్నారు విచారించి నింధితులను అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తామని ఆయన తెలిపారు.



నిందితులను కఠినంగా శిక్షించాలని పాతబస్తీ మురళీనగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజండా

ఎపిఎన్‌జిఓ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, బండి శ్రీనివాసరావు, పి అశోక్‌బాబులు

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తమ ఎజెండాగా ముందుకు సాగుతామని ఏపి ఎన్‌జిఓ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బండి శ్రీనివాసరావులు స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడ ఏపిఎన్‌జిఓ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పూర్వాధ్యక్షులు పి అశోక్‌బాబు తదితర నేతలతో కలిసి మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎను ్నకున ్నందుకు ప్రతి ఉద్యోగికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస ్తుత అధ్యక్షులుగా వున్న అశోక్‌బాబు పదవీ విరమణ చేసిన సందర్భంగా నూతన కార్యవర్గాని ్న ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఇప్పటివరకు ఇన్‌చార్జి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న సిహెచ్ పురుషోత్త ం నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గంతో పాటు, పదిహేను జిల్లాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు, మహిళా విభాగం అధ్యక్షురాలు, మరియు కన్వీనర్‌లు ఈ సమావేశంలో పాల్గొనా ్నరు. ఈ సందర్బంగా అధ్యక్ష, కార్యదరు ్శలు మాట్లాడుతూ సుమారు 5లక్షల మంది ఉద్యోగులు, 4 లక్షల మంది పెన్షనర్ల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ముఖ్యంగా సిపిఎస్ విధానాని ్న వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం పున: ప్రవేశపెట్టాలని వారు ప్రభుత్వాని ్న డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ తదితర ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. అలాగే కాంట్రాక్ట్ సంస ్థలకు కనీసం 10శాతం మేర కమీషన్ల రూపంలో చెల్లించాల్సి వస్తోందని, ఆ డబ్బును ఆయా ఉద్యోగులను ప్రభుత్వమే ఒక సంస ్థను ఏర్పాటు చేసి ఆ 10శాతంను కూడా ఉద్యోగులకు చెల్లించాలన్నారు. అలాగే ఉద్యోగులకు 11వ పిఆర్‌సి నివేదిక వచ్చేలోగా 35శాతం మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. ఉద్యోగులకు, పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు గృహాలు నిర్మించేందుకు స్థలాల మంజూరు వంటి సమస్యలపై తాము రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

ప్రభుత్వం మంజూరు చేసిన హెల్త్ కార్డులపై పూర్తిగా వైద్యసేవలందేలా ప్రభుత్వం కార్పొరేట్ హాస్పటల్స్‌ను ఆదేశాలివ్వాలన్నారు. ఇటువంటి పది ప్రధాన డిమాండ్ల సాధనకు తాము కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి 1962లో కడప జిల్లా కేతరాజుపల్లిలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1986 నుండి ఏపిఎన్‌జిఓ అసోసియేషన్లో క్రియాశీల కార్యకర్తగా వున్న ఆయన 1987లో హైదరాబాద్ సంయుక్త కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా అనంతరం మూడు పర్యాయాలు రాష్ట్ర కార్యదర్శిగా ఒక పర్యాయం, కార్యనిర్వాహక కార్యదర్శిగా, పనిచచేసి ప్రస్తుతం వరకు ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగారు. 185లో జైల్‌శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఆయన పదోన్నతులపై పర్యవేక్షకుడుగా పనిచేస్తున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎని ్నకైన బండి శ్రీనివాసరావు 1962లో గుంటూరు జిల్లా గురజాలలో జన్మించారు. ప్రకాశం జిల్లాలో 1981లో జలవనరుల శాఖలో ఉద్యోగిగా చేరి ప్రస్తుతం ఒంగోటలు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పర్యవేక్షకునిగా పనిచేస్తున్నారు. ఏపిఎన్‌జిఓ అసోసియేషన్‌కు ప్రకాశం జిల్లా అద్యక్షులుగా, జిల్లా జెఎసి అధ్యక్షులుగా, జలవనరుల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. వీరికి పలువురు ఉద్కోగులు, ఉద్యోగసంఘ నేతలు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సంఘ కార్యవర్గ సభు ్యలు జి రామకృష్ణారెడ్డి, ఆర్ రవిశంకర్, సి సుబ్బారెడ్డి, డివి రమణ, జి గంగిరెడ్డి, సిహెచ్ అజయ్‌కుమార్, నరసింహం, కె జగదీశ్, బాపూజీ, కృపావరం, తులసీరత్నం, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

గొప్ప పరిపాలనాదక్షుడు, రాజనీతిజ్ఞుడు మర్రిచెన్నారెడ్డి

ఆయనను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి

చెన్నారెడ్డికి ఘననివాళులర్పించిన పలువురు రాజకీయ ప్రముఖులు

కవాడిగూడ, జనవరి 13, ప్రభాతవార్త: గొప్ప పరిపాలనాధ్యక్షుడు, రాజనీతిజ్ఞుడు మర్రిచెన్నారెడ్డి అని ఆయనను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు రాజకీయ ప్రముఖులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. చెన్నారెడ్డి మెమోరియల్ రాక్‌గార్డెన్‌లో ఆయన పేర మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆయన జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకువచ్చి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి శతాబ్ధి జయంతి ఉత్సవాలు ఆదివారం ఇందిరాపార్కులోని మర్రిచెన్నారెడ్డి మెమోరియల్ రాక్‌గార్డెన్‌లో ఆయన సమాధి, విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు, మాజీ గవర్నర్ రాంమోహన్‌రావు, కేంద్ర మాజీ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు బండారు దత్తాత్రేయ, ఎంపిలు కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, టి.సుబ్బిరామిరెడ్డి, నందిఎల్లయ్య, తెలంగాణ రాష్ట్ర మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, జస్టిస్ సుభాషన్‌రెడ్డి, కాంగ్రెస్ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ చక్రపాణి, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు షబ్బీర్‌అలీ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడవెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నారెడ్డి తనయుడు మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి, మాజీ మంత్రులు గీతారెడ్డి, డి.కె.అరుణ, పొన్నాల లక్ష్మయ్య, గడ్డం ప్రసాద్‌కుమార్, కనుమూరి బాపిరాజు, ఉమావెంకట్రామిరెడ్డి, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ఆచార్య కోదండరాం, మాజీ పార్లమెంటు సభ్యులు, గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ గోల్కొండ రాజ్‌కుమార్‌లు ఆయన సమాది వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ చెన్నారెడ్డి జీవితం పట్టువిడుపులతో ఉండేదన్నారు. గొప్ప పరిపాలనాదక్షుడు, రాజనీతజ్ఞుడు అయిన చెన్నారెడ్డి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు.శాసన సభలో ప్రతిపక్షాల దాడిని హుందాగా సీకరించిన ముఖ్యమంత్రుల్లో చెన్నారెడ్డి ఒకరని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధనకోసం నేటి యువత పాటుపడాలన్నారు. మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మాట్లాడుతూ తనతో విభేదించేవారిని సైతం అనుకూలంగా మలచుకునే విలక్షణమైన వ్యక్తి మర్రిచెన్నారెడ్డి అని అన్నారు. ఆయన కొందరివాడు కాదని, అందరివాడని కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెక్రటేరియట్‌లో చేయాల్సిన సంతకాలు సభలు, సమావేశాలకు వెళ్ళే సందర్భాల్లో చేసేవారన్నారు. తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం మర్రిచెన్నారెడ్డి చేసిన పోరాటం ఎనలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా వారందించిన సేవలు మరువురానివని కొనియాడారు. శతజయంతి సందర్భంగా యావత్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఘనమైన నివాళులర్పిస్తుందన్నారు. వారి ఆశయాల సాధనకై ఆయన చూపిన బాటలో పయనిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్‌లో మర్రిచెన్నారెడ్డి ఒక మొనగాడని అన్నారు. ఆయన జీవితంపై ఒక పుస్తకం రావాల్సిన అవసరం ఉందని, ఆయన జీవిత చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియజెప్పాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి ఎమ్మెల్యేలను గౌరవించే గొప్పవ్యక్తిత్వం చెన్నారెడ్డిదన్నారు. కేంద్ర మాజీ మంత్రి, ఎంపి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ అన్ని విషయాలపైనా పూర్తి అవగాహన ఉన్న నాయకుడు చెన్నారెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఉన్నత పదవుల్లో రాణించి వాటికి వన్నెతెచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి మరుగునపడిన తెలంగాణను తెరపైకి తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే మర్రిశశిధర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో పార్టీ ఉన్నప్పుడు ధైర్యంగా నిలబడి అధికారంలోకి తీసుకువచ్చారని గుర్తుచేశారు. శతజయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆయన జీవిత చరిత్రను ప్రజలకు తెలియజేస్తామన్నారు. జనం మధ్యన జీవించిన గొప్ప నాయకుడు చెన్నారెడ్డి అని ఎంపి టి.సుబ్బిరామిరెడ్డి అన్నారు. మర్రిచెన్నారెడ్డి నేటి తరానికి ఆదర్శమని, ఆయన సిద్దాంతాలు, ఆశయాలకు కట్టుబడి పనియేయాలని యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తాను పంపిన సందేశంలో పేర్కొన్నారు. దైవజ్ఞశర్మ, చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు మర్రిరవీందర్‌రెడ్డి, ఆదిత్యరెడ్డి, పురోవర్‌రెడ్డి, హేమ, సరళాదేవి, పిసిసి అధికార ప్రతినిధి బిజ్జుశత్రు తదితర చెన్నారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళుర్పించారు. అంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, అనువ్రత్‌సమితి, మీడియా కౌన్సిల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు దప్పట్లు పంపిణీ చేశారు.

3న చెన్నైలో వైల్డ్ వారియర్స్

'కిల్లర్ మీటర్ అబ్‌స్టకిల్' కోర్సు రేస్



చెన్నైలో అబ్‌స్టకిల్ రేస్‌లో సోమ్‌దేవ్ వర్మ

చెన్నై, జనవరి 13, ప్రభాతవార్త : వైల్డ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న చెన్నైలోని కోవలంలో 'కిల్లర్‌మీటర్ అబ్‌స్టాకిల్' కోర్సు రేస్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం చెన్నైలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైల్డ్ వారియర్స్ కో-ఫౌండర్, భారత టెన్నిస్ స్టార్ సోమ్‌దేవ్ వర్మ వివరాలను వెల్లడించారు. సాహస క్రీడల పేరిట రూపొందించిన ఈ రేస్‌ను చెన్నైలోని ఈసీఆర్ రోడ్డులోని కోవలం బీచ్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక కి.మీ. విస్తీర్ణంలో నిర్వహించనున్న ఈరేస్‌లో 15 రకాల సాహసంతో కూడిన అంశాలు ఉంటాయన్నారు. ఉదాహరణకు సన్నటి చెక్కపై నడంటం, ఎత్తైన గోడఎక్కడం, బురద నేలలో పాకడం తదితర అంశాలుంటాయని పేర్కొన్నారు. యువతీ యువకులకు వేర్వేరుగా నిర్వహించనున్న ఈ పోటీల్లో తొలి మూడు స్థానాలు పొందినవారిని మేటోమనీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలియజేశారు. ఇందులో పాల్గొనేవారు పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం **www.wild-warriorrace.com** అనే వెబ్‌సైట్‌లో సంప్ర దించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎలైట్ అబ్‌స్టాకిల్ రేసర్ విక్రం మీనన్, ఈవెంట్ ఎగ్జిక్యూటింగ్ ఎక్స్‌పర్ట్ అరుణ్ కార్తిక్, మౌంటైనర్ వరుణ్ గుణశీలన్ పాల్గొన్నారు.

పాండ్యా, రాహుల్‌పై కేంద్ర మంత్రి స్పందన

ఢిల్లీ: ఓ టివి షోలో క్రికెటర్లు హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై వివాదం ఇంకా రగులుతూనే ఉంది. వారి వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ బిసిసిఐ షోకాజు నోటీసులు జారీ చేసింది. పాండ్య ఇప్పటికే ఆ వివాదంపై క్షమాపణలు కోరారు. అయితే త్వరలో జరగబోయే ఐసిసి ప్రపంచకప్‌లో ఆడకుండా వారిద్దరిపై వేటు వేయాలంటూ వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్ర సహాయమంత్రి బాబుల్ సుప్రియో స్పందించాడు. వారిని తీవ్రంగా శిక్షించవద్దంటూ ఆదివారం ట్విట్టర్ వేదికగా మంత్రి...పాలకుల కమిటీ సభ్యురాలు దయానా ఎడులిజ, ఇతర అధికారులను కోరారు. వారిని తొలగించడం వల్ల భవిష్యత్తులో మిగతా క్రీడాకారులు బాధ్యతాయుతంగా ఉంటారని కొంతమంది భావిస్తున్నారని, కానీ అది వారి కెరీర్‌ను నాశనం చేస్తుందని ఆ ఆలోచనలను ఆయన తోసిపుచ్చారు. వారు చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు. కానీ, చిన్నవయసు వారిని సరైన మార్గంలో పెట్టడానికి మీరు ప్రయత్నించాలి.



సుప్రియో

కఠినమైన చర్యల వల్ల వారి భవిష్యత్తు నాశనమవుతుంది. శిక్షించడానికి, జీవితాన్ని నాశనం చేయడానికి మధ్య ఒక చిన్న గీత ఉంటుంది. సీనియర్లను నేను చేసే అభ్యర్థన ఏంటంటే... మీ వయసు రీత్యా నిర్ణయాలు తీసుకోండి. జెంటిల్‌మెన్ అండ్ లేడీస్ అని దయానా ఎడుల్జి బృందానికి సూచించారు. న్యాయ నిపుణుల బృందం తీసుకోబోయే నిర్ణయం మీద ఈ ఇద్దరు ఆటగాళ్ల భవితవ్యం ఆధారపడుతుంది.

రాహుల్, పాండ్యా తీరును తప్పుపట్టిన హర్భజన్

న్యూఢిల్లీ: రాహుల్, పాండ్య తీరును హర్భజన్ సింగ్ తప్పుబడుతున్నారు. ఒకవేళ వాళ్లిద్దరూ మ్యాచ్‌కు హాజరయ్యేట్లయితే క్రికెటర్ ప్రయాణించే బస్సులో రావడానికి వీల్లేదని తెగేసి చెప్పేశారు. రాహుల్, పాండ్య నా దరిదాపుల్లో ఉండటానికి వీల్లేదు. ఎందుకంటే మ్యాచ్ వీక్షించేందుకు బస్సులో నాభార్య, కుమార్తె కూడా ఉంటారు. వారున్నప్పుడు రాహుల్, పాండ్యాలకు బస్సులో అనుమతిం చడాన్ని నేను ఒప్పుకోను. వారిని చూసి నా కుటుంబం ఏమనుకుంటుంది.? ఆడవాళ్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తప్పు. ఇలాంటి విషయాలను స్నేహితులతో ఉన్నప్పుడు కూడా మాట్లాడుకోం. అలాంటిది వారు ఏకంగా టివి కార్యక్రమంలో మాట్లాడేశారు. ఇప్పుడు హర్భజన్, అనిల్‌కుంబ్లే లేదా సచిన్ టెండూల్కర్ కూడా ఇలాగే మాట్లాడుకునేవాళ్లేమో అని అభిమానులు అనుకుంటారు కదా... అని ఆగ్రహం వ్యక్తం చేశారు భజ్జీ.



రెండో వన్డేలో గిల్, శంకర్‌కు స్థానం





న్యూఢిల్లీ: ఓ టివి కార్యక్రమంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి సస్పెన్షన్‌కు గురైన కెఎల్ రాహుల్, హార్థిక్ పాండ్యా స్థానాలను శుభ్‌మన్ గిల్, విజయ్ శంకర్‌లు భర్తీ చేశారు. ఆస్ట్రేలియాతో రెండో వన్డే అడిలైడ్‌లో మంగళవారం జరగనుంది. అయితే గిల్ న్యూజిలాండ్ టూర్‌లో జరగబోయే ఐదు వన్డేలు, మూడు టీ20ల కోసం జట్టుతో కలుస్తాడు. శంకర్ ఆస్ట్రేలియాతో జరగనున్న రెండో వన్డేలో ఆడతారు. మరోపక్క పాండ్యా, రాహుల్‌లపై విచారణ త్వరగా ముగించాలని పాలకుల కమిటీ సిఓఏ ఛైర్మన్ వినోద్‌రాయ్ భావిస్తుండగా, సిఓఏ సభ్యురాలు డయానా ఇందుకు నిరాకరించారు.

జిమ్నాస్టిక్స్‌లో కాంస్యం నెగ్గిన తెలంగాణ అమ్మాయి



పుణె: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ అమ్మాయి గుండ్లపల్లి మేఘన రెడ్డి కాంస్య పతకాన్ని సాధించింది. అండర్-21 రిథమిక్ జిమ్నాస్టిక్స్ ఆల్ అరౌండ్ విభాగంలో మేఘన 39.30 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. అదితి దండేకర్ (మహారాష్ట్ర- 46 .40 పాయింట్లు) స్వర్ణం సాదించగా... కిమాయ కదమ్ (మహారాష్ట్ర- 41పాయింట్లు) రజతక పతకం గెల్చుకుంది. బ్యాడ్మింటన్ అండర్-17 బాలుర సింగిల్స్‌లో తెలంగాణ కుర్రాడు గంధం ప్రణవ్ రావు స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించారు. సెమీఫైనల్‌లో ప్రణవ్ రావు 21-19, 12-21, 21-12తో టుకుమ్ లా (అరుణాచల్ ప్రదేశ్)పై గెలుపొందాడు. నేడు జరిగే ఫైనల్లో రవి (హరియాణా)తో ప్రణవ్ తలపడతాడు.

అంబటి రాయుడిపై ఐసిసి ఫిర్యాదు

సిడ్నీ: టీమిండియా క్రికెటర్, హైదరబాద్ ఆటగాడు అంబటి రాయుడిపై ఐసిసికి ఫిర్యాదు అందింది. శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో రాయుడు రెండు ఓవర్లు బౌలింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే రాయుడి బౌలింగ్ యాక్షన్ అనుమానాస్పదంగా ఉందని మ్యాచ్ రిఫరీ ఐసిసికి ఫిర్యాదు చేశాడు. దీన్ని స్వీకరించిన ఐసిసి... రాయుడు మరో 14 రోజుల్లో బౌలింగ్ యాక్షన్ నిరూపించుకోవాలని పేర్కొంది. రెండు ఓవర్లపాటు బౌలింగ్ చేసిన అంబటి రాయుడు 13 పరుగులు ఇచ్చాడు. ఇక ఈ వ్యవహారంపై బిసిసిఐ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. కాగా మంగళవారం జరిగే వన్డే కోసం ఇరు జట్లు అడిలైడ్ చేరుకున్నా యి. తొలి వన్డేలో భారత్ 34 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే.



అడిలైడ్‌లో కోహ్లీసేన బిజీబిజీ



అడిలైడ్: రెండో వన్డేకోసం భారత క్రికెట్ జట్టు ఆదివారం అడిలైడ్ చేరుకుంది. ఈనెల 15న ఆతిథ్య ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. తొలి వన్డేలో ఆసీస్ బౌలర్ల దెబ్బకు కుదేలైన భారత బ్యాటర్లు నెట్స్‌లో కఠోర సాధన చేయనున్నారు. అడిలైడ్ వన్డేలో భారత్ గెలిస్తేనే...సిరీస్‌లో నిలుస్తుంది. రెండో వన్డేలోనూ చేతులెత్తేస్తే ఇంకో వన్డే మిగిలుండగానే ఆసీస్ సిరీస్ కైవసం చేసుకుంటుంది. ఈనేపథ్యంలో ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. అందుకు తగ్గట్లుగా కోహ్లీసేన వ్యూహాలు రచిస్తోంది. తొలివన్డేలో టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ వైఫల్యం సమీక్ష చేస్తోంది. సిరీస్ ఆరంబ పోరులోనే కంగారూలు భారత్‌కు ఊహించని షాకిచ్చారు. తొలి వన్డేలో టీమిండియా 34 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 0-1తో వెనుకంజలో నిలిచింది.



రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త కోచ్

ముంబయి: ఐపిఎల్ తొలి ఎడిషన్ విజేత రాయల్స్ కొత్త కోచ్‌ను ఎంపిక చేసింది. టీమిండియా మాజీ మెంటల్ కండిషనింగ్ కోచ్ ప్యాడీ ఆప్టన్‌ను తిరిగి తన బృందంలో చేర్చుకుంది. గతంలోనూ ఆయన నాలుగుసార్లు రాజస్థాన్‌కు కోచ్‌గా పనిచేశాడు. ఆయన శిక్షణలో 2013లో ఆ జట్టు సెమీస్ చేరుకుంది. అదే ఏడాదిలో శ్రీశాంత్ సహా ముగ్గుర్ని పోలీసులు అరెస్టు చేయడంతో జట్టు పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. అప్పుడే ఛాంపియన్స్ లీగ్ టీ20 ఫైనల్‌కు చేరుకుంది. ఆప్టన్ కోచింగ్‌లో మంచి అనుభవం ఉంది. ఐపిఎల్, బిగ్‌బాష్, పిఎస్‌ల వంటి లీగుల్లో జట్లకు మార్గ నిర్దేశకుడిగా ఉన్నారు. బిగ్‌బాష్‌లో సిడ్నీ థండర్స్‌కు నాలుగేళ్లు కోచ్‌గా ఉండి 2016లో విజేతగా నిలిపారు. అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టన్‌తో కలిసి టీమిండియాకు మెంటల్ కండీషనింగ్ కోచ్‌గా పనిచేశాడు. వారి ఆధ్వర్యంలోనే భారత్ 2011 ప్రపంచకప్ గెలి చింది. ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌ల అగ్రస్థానంలో నిలిచింది. 2011-14 వరకు దక్షిణాఫ్రికా పర్ఫా మెన్స్ డైరెక్టర్‌గా పనిచేశాడు. 2012లో ఆ జట్టు టెస్టు, వన్డే, టీ20ల్లో ఒకేసారి అగ్రస్థానంలో నిలిచింది.

న్యూజిలాండ్‌లో అరంగేట్రం ఛాన్స్ మంచిదే : శుభమన్ గిల్

న్యూఢిల్లీ: న్యూజిలాండ్ గడ్డపై భారత జట్టులోకి అరంగేట్ర ఛాన్స్ దక్కుతుండటంతో చాలా ఆనందంగా ఉందని యువ క్రికెటర్ శుభమన్‌గిల్ వెల్లడించాడు. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో వివాదాస్పదంగా మాట్లాడిన హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్‌పై బిసిసిఐ సస్పెన్షన్ విధించగా వారి స్థానంలో విజయ్ శంకర్, శుభమన్ గిల్‌కు సెలెక్టర్లు అవకాశమిచ్చారు. ఈ ఇద్దరూ త్వరలోనే టీమిండియాతో చేరనున్నారని గురువారం వెల్లడించిన బిసిసిఐ... న్యూజిలాండ్‌తో ఈనెల 23 నుంచి జరగనున్న ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌లోనూ జట్టుతోనే కొనసాగుతారని స్పష్టం చేసింది. దీంతో...న్యూజిలాండ్ పర్యటనలో శుభమన్ గిల్ భారత్ జట్టులోకి అరంగేట్రం చేసే అవకాశం దక్కబోతుందని వార్తలు వస్తున్నాయి.



భారత జట్టు నుంచి పిలుపు రావడం, న్యూజిలాండ్ పర్యటనలో అరంగేట్రం ఛాన్స్ దక్కబోతుండటంపై శుభమన్ గిల్ స్పందించాడు. గత ఏడాది న్యూజిలాండ్ వేదికగానే అండర్ 19 ప్రపంచకప్ జరగగా...ఆ టోర్నీలో మెరుగ్గా రాణించిన శుభమన్ 63, 90 నాటౌట్, 86, 102 నాటౌట్, 31 పరుగులతో మెరిశాడు. అంతే కాకుండా...ఇటీవల భారత్-ఏ జట్టు తరుపున ఆ దేశంలోనే పర్యటించి ఫామ్ చాటుకున్నాడు. ఈ నేపథ్యంలో....ఒక వేళ అక్కడే టీమిండియాలోకి అరంగేట్రం ఛాన్స్ వస్తే...? సత్తా చాటుతానని ఈ యువ క్రికెటర్ చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్ టూర్‌లో అరంగేట్రం అవకాశం దక్కితే అది నాకు అదనపు బలం అవుతుంది. గత ఏడాది అక్కడ అండర్ 19 ప్రపంచకప్‌లో ఆడిన అనుభవం ఉంది. కాబట్టి...బ్యాటింగ్ పరంగా నాకు పెద్దగా ఇబ్బందులు ఎదురుకాకపోవచ్చు. అయితే...తొలిసారి టీమిండియాకి ఆడే సమయంలో ఒత్తిడిని దరిచేరనీయకుండా జాగ్రత్త తీసుకుంటానని శుభమన్ గిల్ వెల్లడించాడు.

అటవీ సంపద రక్షణ అందరి బాధ్యత : మేరీకోమ్

డిస్పూర్ (అస్సోం): ప్రపంచకప్ నంబర్‌వన్ మహిళా భాక్సర్ మేరీకోమ్ మొట్ట మొదటిసారి అసోంలోని కజిరంగా వన్య ప్రాణి సంరక్షణ కేంద్రంలో పర్యటించారు. తోటి పర్యాటకులతో కలిసి ఏనుగు అంబారీ ఎక్కి కజిరంగా అందాలను ఆస్వాదించారు. పార్కుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆమె...అటవీ జంతువులు, సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇటీవల ఆరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించిన మేరీ...48కిలోల విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకు కైవసం చేసుకున్నారు.



ఆస్ట్రేలియా గడ్డపై లెక్క సరిచేస్తా: రోహిత్ శర్మ

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా గడ్డపై వన్డేల్లో తాను సెంచరీ సాధించిన అన్ని మ్యాచుల్లోనూ భారత జట్టు ఓడిపోవడంపై ఓపెనర్ రోహిత్ శర్మ స్పందించాడు. సిడ్నీ వేదికగా శనివారం ముగిసిన తొలి వన్డే మ్యాచ్‌లో 289 పరుగుల లక్ష్య ఛేదనకి దిగిన భారత్ జట్టు...రోహిత్ శర్మ (129 బంతుల్లో 10ఫోర్లు, 6సిక్సర్లతో 133) శతకం సాధించినా ఆఖరికి 254/9కే పరిమితమైంది. దీంతో 34 పరుగుల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా జట్టు మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలవగా రెండో వన్డే మంగళవారం ఉదయం జరగనుంది. ఆస్ట్రేలియా గడ్డపై వన్డేల్లో అత్యధిక శతకాలు బాదిన విదేశీ క్రికెటర్ల జాబితాలో...ఇప్పటి వరకు వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం వివిఎన్ రిచర్డ్స్ మూడు శతకాలతో టాప్‌లో ఉండగా...నిన్న నాలుగో శతకం బాదిన రోహిత్‌శర్మ ఆ రికార్డుని కనుమరుగు చేశాడు. అయితే...ఈ నాలుగు వన్డేల్లోనూ భారత్ జట్టు పరాజయాన్ని చవిచూసింది.



2015లో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన వన్డేలో 138 పరుగులు చేసిన రోహిత్...ఆ తర్వాత 2016లో పెర్త్ వేదికగా జరిగిన రెండు వన్డేల్లో 171 నాటౌట్, 124 పరుగులతో సత్తాచాటాడు. నిన్న సిడ్నీలోనూ 133 పరుగులు చేశాడు. కానీ...జట్టుని గెలిపించలేకపోయాడు.

సీఐఎస్ఎఫ్ వాక్‌థాన్

ఉత్సాహంగా పాల్గొన్న కేంద్ర రక్షణ బలగాలు

ప్రారంభించిన పోర్టు చైర్మన్ కృష్ణబాబు



సీఐఎస్ఎఫ్ వాక్‌థాన్‌లో పాల్గొన్న పోర్టు చైర్మన్ ఎంటీ కృష్ణబాబు తదితరులు

ప్రభాతవార్త, విశాఖపట్నం: సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) భద్రత కారణంగానే ప్రభుత్వ ఆస్తులు దొంగల పాలు కాకుండా చేస్తున్నారని విశాఖపట్నం పోర్టుచైర్మన్ ఎంటీ కృష్ణబాబు అన్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) గోల్డెన్ జూబిలీ ఉత్సవాలలో భాగంగా ఆదివారం బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన వాక్‌థాన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కీలకమైన పరిశ్రమల రక్షణ బాధ్యతను చేపట్టడం నిజంగా అభినందనీయమన్నారు. కేంద్ర రక్షణ బలగాలు విశాఖలో పెద్దఎత్తున ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వ ఆస్తులకు ఎలాంటి నష్టం లేకుండా రక్షణ కల్పిస్తున్నారని వెల్లడించారు. 1969లో కేవలం మూడు బెటాలియన్లతో ప్రారంభమైన సీఐఎస్ఎఫ్ నేడు 1.50 లక్షల సిబ్బందితో దేశంలోనే నెంబర్1గా ఉందన్నారు. కీలకమైన మౌళిక అంశాల రక్షణలో సీఐఎస్ఎఫ్ పోషిస్తున్న పాత్ర ప్రశంశనీయమన్నారు. 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఐఎస్ఎఫ్ అధికారలకు పోర్టు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. వాక్‌థాన్‌లో సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఆర్పీఎఫ్, కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీస్, ఐబీ, స్థానిక పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూజికల్ మాస్ పీటీ, యోగా, మోటివేషనల్ డాన్స్‌లు అందరినీ అకట్టుకున్నాయి. మోటివేషన్ డాన్స్‌లో భాగంగా కేంద్ర బలగాలు చేస్తున్న డాన్స్‌కు పోర్టు ఛైర్మన్ కూడా కొద్ది సేపు డాన్స్ చేయడంతో ఈ కార్యక్రమానికి మంచి ఊపు వచ్చింది. మ్యూజిక్‌కు తగ్గట్టుగా అంతా డాన్స్‌లు చేయడాన్ని బలగాలు ఆసక్తిగా తిలకించాయి. బీచ్‌రోడ్డులోని కాళిమాత ఆలయం నుంచి పార్కు హోటల్ జంక్షన్ వరకూ వాక్‌థాన్ సాగింది. ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ జయప్రకాస్ ఆజాద్, పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పీఎల్ హరనాథ్, సీఐఎస్ఎఫ్, హెచ్‌పీసీఎల్ ఈడీ, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఐజీ, హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎయిర్‌పోర్టు డైరెక్టర్, ఆర్పీఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్, ఐటీబీపీ కమాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌లో జింబాబ్వే టీమ్ టూర్ రద్దు?

ఐపిఎల్ ఎఫెక్ట్

న్యూఢిల్లీ: ఐపిఎల్ 2019 సీజన్‌కి ముందు భారత్‌లో పర్యటించాలని ఆశించిన జింబాబ్వే టీమ్‌కి చుక్కెదురయ్యేలా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్ ఆడుతున్న భారత్ జట్టు...ఈనెల 18న పర్యటన ముగించుకుని న్యూజిలాండ్‌కి వెళుతుంది. అక్కడ 23 నుంచి ఐదు వన్డేలు, మూడు టీ20లు ఆడి...ఫిబ్రవరి 10న టూర్ ముగించుకుని భారత్‌కు వస్తుంది. వెంటనే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 13వరకు మళ్లీ ఆస్ట్రేలియాతో ఇక్కడ రెండు టీ20లు, ఐదు వన్డేల సిరీస్ ఆడనుంది. మార్చి 13 తర్వాత జింబాబ్వేతో భారత్ ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడాలని బిసిసిఐ తొలుత షెడ్యూల్‌ని రూపొందింది. కానీ...సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపిఎల్ 2019 సీజన్‌ని రెండు వారాలు ముందుకు జరిపిన బిసిసిఐ...మార్చి 23 నుంచే టోర్నీ ప్రారంబమవుతుందని ఇటీవల ప్రకటించింది. దీంతో...కేవలం 10 రోజుల వ్యవధిలో జింబాబ్వేతో సిరీస్ ఆడటం కష్టంకానుండటంతో ఆ పర్యటనని రద్దు చేయాలని బిసిసిఐ యోచిస్తోంది.

ఆస్ట్రేలియా క్రికెటర్ జోకు నిజమైన వేళ..

అడిలైడ్: అరంగేట్రం వన్డేలో తొలి ఓవర్‌లోనే వికెట్ తీశాడు ఆసీస్ పేసర్ జేసన్ బెరెన్ డార్ఫ్. లక్ష్య ఛేదనలో శిఖర్ ధావన్‌ను ఔట్ చేసి భారత్‌ను రెచ్చగొట్టాడు. కాగా మ్యాచ్ మొదలవ్వడానికి ముందు తాను వేసిన జోకు తర్వాత నిజమైందని బెరెన్ డార్ఫ్ అన్నాడు. తొలి ఓవర్ విసిరేటప్పుడు కాస్త ఆందోళన పడ్డా. జాగ్రత్తగా బంతులు విసిరా. ఈ అనుభవం చాలా బాగుంది. తొలి ఓవర్ సాగిన విధానం చూస్తే ఇంతకన్నా నేనింకేమి ఆశించను. అరంగేట్రం వన్డేలో తొలి ఓవర్‌లోనే వికెట్ తీయడం నాకిష్టమని కొంతమందితో జోక్ చేశా. అదిప్పుడు నిజమైంది. ఆందోళనను అధిగమించేందుకు అదొకదారని బెరెన్‌డార్ఫ్ అన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.